


శ్రీ మద్రామాయణ కథా సుధా లహరి

ప్రమాధి : జనవరి 2000

ప్రతులు : 2000

హక్కులు రచయితవి.

**వెల : రూ. 120-00**



ప్రతులకు :

శ్రీమతి దేవులపల్లి ప్రభావతిగారు

W/o శ్రీ దేవులపల్లి చెంచు సుబ్బయ్యగారు

శ్రీ లలితా కవితా నికేతనము

ఇంటి నెంబరు 2-186-1 టీచర్స్ కాలని

ఆదోని (కర్నూలు జిల్లా)

నాయీ "శ్రీమద్రామాయణ కథా సుధా లహరి" శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానమువారి ఆర్థిక సహాయముతో మతసంబంధ మయిన పుస్తక ప్రచురణ సహాయ పథకము క్రింద ప్రచురింపబడినది.

శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారులు తమ ఆర్. ఓ. సి. నం. ఎడిట్–6/168/91 తేది 14-1-1992 ప్రకారము నాయీ గ్రంథప్రచురణార్థము ఆర్థిక సహాయమును మంజూరు చేసిరి, నాయీ గ్రంథముద్రణమునకు సహకరించిన తిరుమల తిరుపతి దేవస్థానము వారికి కృతజ్ఞతాంజలులు.

శ్రీ వేంకటేశ్వరస్వామివారి దివ్య పదారవిందములకు సభక్తికముగా సాష్టాంగ దండప్రణామము లొనరించుచున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారిగారికి, సంపాదకుల వారికి సౌహార్దిక కృతజ్ఞతాభివందనములను సాదరముగాసమర్పించు కొనుచున్నాను,

— రచయిత.

# విషయసూచిక


| క్రమసంఖ్య | విషయము | పుటసంఖ్య |
|---|---|---|
| 1. | తొలిపలుకు | |
| 2. | మహాదాత శ్రీ విత్తా భీమయ్యశ్రేష్ఠిగారి వంశ పరిచయము | |
| 3. | శ్రీ మద్దేవులపల్లి వంశవర సత్కల్ప వృక్ష వర్ణనము | I to xvI |
| 4. | వాల్మీకి స్తుతి | |
| 5. | హనుమత్ప్రార్ధన | |
| 6. | రామాయణ ప్రశస్తి | |
| 7. | వివిధ దేవతాస్తోత్రములు | |
| 8. | అంకితము | |
| 9. | గాయత్రి రామాయణము | |
| 10. | బాలకాండ | 1 |
| 11. | అయోధ్యాకాండ | 46 |
| 12. | అరణ్యకాండ | 88 |
| 13. | కిష్కింధాకాండ | 102 |
| 14. | సుందరకాండ | 129 |
| 15. | యుద్ధకాండ | 223 |
| 16. | శ్రీరామ పట్టాభిషేకము | 277 |


...o...

# తొలి పలుకు

శ్లో॥ వేదవేద్యే పరేపుంసి జాతే దశరథాత్మజే
వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షాద్రామాయణాత్మనా॥

వేదవేద్యుఁడగు నా పరమ పురుషుఁడు దశరథనందనునిగా జన్మించగా నా వేదములు వాల్మీకి మహర్షి నోటి నుండి జాలువారి శ్రీమద్రామాయణ మహా కావ్యముగా రూపు దాల్చినవి.

ప్రపంచ మంతా అజ్ఞానాంధకారంలో అలముటించుచు అనాగరిక జీవనం గడుపుచున్న రోజులలో మన ప్రాచీన మహర్షులు వేదాల నాదాల వినిపించారు. సత్యాన్వేషణం చేసి తమ దివ్యానుభూతుల నానంద పారవశ్యంతో నుపనిషత్తులుగా గానం చేశారు. కమనీయ కవితా ఖండికలుగా లోకాని కందించారు.

శ్లో॥ "వాల్మీకి గిరి సంభూతా రామసాగర గామినీ
పునాతి భువనం పుణ్యా రామాయణ మహానదీ".

ఆదికవి వాల్మీకి యను మహోన్నత పర్వతముపై నుండి జన్మించి రామ సాగరగామినియై ప్రవహించిన పావన రామాయణ మహాస్రవంతి సకల భువనములను గాపాడును. ఆ మహోత్తుంగ పర్వతం వంటి వాల్మీకి మహర్షి. ఆ మహాకవి మహోన్నత మానవతామూర్తి. మహోత్తమ త్యాగమూర్తి, మహిత సద్ధర్మమూర్తి యయిన శ్రీరామచంద్రుని దివ్య గాథను ప్రపంచానికి ప్రముఖంగా చాటి చెప్పాడు. భవ్య భారతీయ పవిత్ర సంస్కృతి సాంప్రదాయాలను లోకాని కెరిగించాడు.

తన రామాయణాన్ని అవి ప్రతిబింబించే మాణిక్య దర్పణంగా రూపొం దించాడు. మహోన్నత గుణ సమ్మితుడైన మానవోత్తముడు మహా పురుషుడై మాధవుడవుతాడని నిరూపించిన దివ్యావతారమే శ్రీరామావతారం. ఎందరో మహా కవిచంద్రులు సంస్కృతాంధ్రము లలో శ్రీమద్రామాయణాన్ని మహా కావ్యాలుగా రసవంతంగా రమణీయంగా రచించారు. ప్రపంచ సాహిత్యాలన్నింటిలో రామా యణ మహా కావ్యం స్థానమేర్పరచుకొనినది. మన దేశంలోని బౌద్ధ, జైన వాఙ్మయాలలోను, తదితర ఆగ్నేసియా దేశాలలోను కొలది మార్పులతో రామాయణ గాథ ప్రాముఖ్యాన్ని సంతరించుకొనినది. మానవోత్తముడైన శ్రీ రామచంద్రుడు సుగుణాభిరాముడై సకల మానవ మానస మందిరాలలో నిత్య నివాసుడైనాడు. మన దేశంలో రామాలయం లేని కుగ్రామం గూడా లేదంటే అతిశ యోక్తి కాదు.

శ్లో॥ "క్వసూర్య ప్రభవో వంశః క్వ చాల్ప విషయా మతిః
తితీర్షు ర్దుస్తరం మోహాత్ ఉడుపేనాస్మి సాగరం."

సూర్య ప్రభవమైన రఘువంశ మెక్కడ? అల్ప విషయమైన నా ప్రజ్ఞ ఎక్కడ?" అని కవికుల తిలకుడైన కాళిదాస మహాకవి సవినయంగా తెలుపుకొనినాడు. మరి అల్పుడనగు నేనెక్కడ. రామా యణ కావ్య రచన ఎక్కడ?

శ్రీ భద్రాద్రి శ్రీ రామచంద్ర సుప్రభాత రచనతో నా హృదయ మందిర సుస్థిత సుందర రాముని నిదుర మేల్కొల్పినాను. ఆ సుప్రభాతము రికార్డు గావింపబడి బహుళ ప్రచారము నంది భక్త జన ప్రశంసల నంది యున్నది. నేను పావన రమణీయ రామాయణ

పారాయణం ప్రతి దినం చేయుటం నా పూర్వ పుణ్య సత్ఫలంగా భావిస్తాను.

ఆ సకల సుగుణ రత్నాకరుని పవిత్ర గాథను ఆంధ్రంలో హృద్య పద్య రసవత్కావ్యంగా వ్రాయ వలయునను కోరిక నాకు బాల్యము నుండి బలీయముగా నుండి, యా స్వామి పరిపూర్ణానుగ్రహంతో నేటికి నెరవేరినది. శృంగేరి పీఠాధిపతులు జగద్గురుకరేణ్యులు పూజ్యపాదులు శ్రీ భారతీ తీర్థ స్వాములవారి యనుగ్రహ పూర్వకమగు శుభాశీస్సులతో, కీ. శే. దివాకర్ల వేంకటావధానిగారి ప్రోత్సాహంతో నే నీ పవిత్ర కావ్య రచనమున కుపక్రమించితిని. వాల్మీకి రామాయణ గాథ ననుసరించినను రసపరిపోషణోచితములగు వర్ణనలయందును, సరస సన్నివేశ పరికల్పమునందును ఉత్తమ కవితా సాంప్రదాయముల ననుసరించి కొంత స్వతంత్రించితిని. ఆపాత మధురమైన సుకుమార సుందర పద ప్రయోగ విన్యాసం నా రసవత్కావితలో లాస్యం చేసింది. వర్ణనా వైదగ్ధ్యమిందు సవిలాస దరహాసం చేసింది. ఉక్తి వైచిత్రి రసజ్ఞుల ఉల్లానికుల్లాసాన్ని కలిగిస్తు అందాల హరివిల్లులా రంగుల రంగరించింది. సరాగాల సుధామధురాల పదాలు మందార మకరందాల జల్లులు గురిపించగా సంగీత సాహిత్యాలు సరసన సరసంగా నాట్యం చేశాయి. చల్లని తెలివెన్నెల జల్లుల్లా హాయిని గలిగిస్తాయి.

ఉ. "తేట తెనుంగునన్ దెలియ దీయని తేనెల సోనలోయనన్
పాటిగ మంచి కప్పురపు వాసనలో విరితావులోయనన్
మీటిన వీణ తంత్రులన మేలిమి వెన్నెల జల్లులోయనన్
నీటగు నాదు పద్యములు నెమ్మి బఠించిన హాయి కల్గెడున్."

శా. "ఛందో బద్ధముగాఁ గవిత్వ రచనన్ సల్పంగ నాసక్తియే
యెందున్ గన్పడనట్టి యిట్టి తరి నేనెంతో ప్రియంబంది ఆ
నంద స్ఫూర్తిఁ బవిత్ర భక్తి సుఖ శాంత ప్రాప్తికీ గ్రంథ మి
ట్లందం బొప్పగ రామగాథ నిల స్తోత్రార్హంబుగా వ్రాసితిన్."

నా రామాయణ కావ్య రసవన్మనోహర పద్యాలను విని మిగుల నానందించి గ్రంథ ముద్రణమునకుఁ బ్రోత్సహించిన కవి పండితులకు కృతజ్ఞతాంజలులు సమర్పించు చున్నాను. ముద్రణకుఁ బూర్వమే నా రామాయణంపై పలు సభలలో సాహిత్యోపన్యాసం చేశాను. రసజ్ఞులగు శ్రోతలు ప్రశంసల వర్షం కురిపించారు. అభినందన సుందర నందన శుభకర వరహారి చందనా లర్పించారు. ఆదరాభిమాన మధుర మందార మల్లికా సురుచిర సుమాల మాలికా సహస్రాల సమర్పించారు. సత్ప్రశంసాపూర్వక కమనీయ కవితా కర్పూర నీరాజనా లర్పించారు. కర్నూలు జిల్లా రచయితల సంఘము వారు సన్మానించారు. కర్నూలు ఆకాశవాణి కేంద్రము వారు నా రామాయణ పద్యాలను ప్రసారం చేశారు. నా కృషి ధన్యమైనందుల కానందిస్తున్నాను. ఇది నా హృదయ శృంగ సంజనిత పరమ పవిత్ర మహిత లలిత భక్తి కవితా భాగీరథి. రసజ్ఞ హృదయ కేదారముల భక్తి రస ప్లావిత మొనరించినచో నా కృషి ధన్యం.

నా యీ గ్రంథ ముద్రణమునకు హార్దికముగా, నార్థికముగా సహకరించిన తి. తి. దేవస్థానము వారికి, తెలుఁగు కళా సమితి తరఫున సహాయ మందించిన కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి డా॥ వి. నాగేశ్వర రావు, ఎం. ఎస్. సి. (పి. హెచ్.డి) Tech గారికి, ఆదోని

పుర ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, మహాదాతలు మహారాజశ్రీ విస్తా భీమయ శ్రేష్ఠి గారికి కృతజ్ఞతాభినందనము లర్పించు చున్నాను.

నా యీ రమణీయ రామాయణ రసవత్కావ్య కవితా కన్యను శ్రీరామచంద్ర పావన పాదారవిందములకు సభక్తికముగా సమర్పించుకొనుచున్నాను.

ఓం తత్సత్.

సర్వం శ్రీ పరమేశ్వరార్పణమస్తు.

భక్తజన విధేయుఁడు,

కవికిశోర, మధురకవి, భక్త కవిరత్న

**దేవులపల్లి చెంచు సుబ్బయ్య, ఎం. ఏ.**

భాషా ప్రవీణ.

—0—

శ్రీ రాజ రాజేశ్వర్యై నమః

# అభినందన మందారాలు

కవితా కిరీటి - కవి జహాపన — గని

**కలుగోట్ల విజయాత్రేయ** — కర్నూలు. (జిల్లా)

8 12-1992.

ఉ. దేవులపల్లి దుగ్ధ శరధి ప్రభవ ప్రతిభా ప్రభావ సం
భావిత చంద్రికా మృదుల పార్వణ సాంద్ర కళా సుధారస
ప్లావిత రోహిణీ ప్రణయ పాలిత లాలిత శీతకాంతి సం
సేవిత సాహితీ విజయ శేఖర! కొమ్ము ప్రియాభినందనల్. 1

ఉ. తేట తెనుంగు బాట చిటి తేనెల సోనలు జాలువారఁ బ
న్నీటి కణాలు చిప్పిలి వినిర్మల మోహన సాహితీ శుభా
ర్భాటము చౌకళించిన భవత్కవితా కమనీయ కల్పనా
ధాటి ప్రసన్న నందన వితాన పరీమళరోచి సుబ్బయా! 2

గీ. స్నేహ సురభిళ సుమధుర చెంచు సుబ్బ
యాభిధ కవివరా! భవదార్ద్ర సాహి
తీ విరాజ విన్యాస సందీప్త భావ
విరళ తరళిమ సుధలు జొప్పిలు వయస్య! 3

చం. సముచిత పాత్ర చిత్రణ రసాంచిత వృత్తవిధాన రీతి మం
జిమ వికసించు శయ్య నవ శీఘువు తొల్కాసలాడు ధార అం

దము కవితా సుగంధము ముదమ్ములు చిమ్మెడు తావకీన కా
వ్యము రఘురాముగాథ విజయ ధ్వజమెత్తుత చెంచుసుబ్బయా!

మ. సరసంబైన సమాస సంపద రసస్వారస్య సత్కల్పనా
విరళస్ఫార కళా పరిమళము రీవిన్ మీరు గండేభ సం
చర గంభీర పదాను గుంఫనము విశ్వాసించె రామాయణో
త్తరళస్మేరవికాస వీచికల హృద్యస్ముగ్ధ పద్యార్ణవా! 5

చం. రసములు పొంగులెత్తి సవిలాసముగా విహరించి సొంపులన్
విసరిన రామచంద్రుని నవీన కథాగతి చెక్కినావు మేల్
మిసిమి కడాని పోగర నమేయ కళా కలనా ప్రవీణతల్
ముసిరిమెరుంగుమీరగఁబ్రమోదముఁగూర్చితి చెంచుసుబ్బయా!

గీ. ఉభయ భాషా ప్రవీణత లుట్టిపడగ
సుందరానంద భావనల్ శోభిలంగ
దివిజ గంగా తరంగ సందీప్త ధార
మలచినాడవు రమ్య రామాయణమ్ము. 7


ఉ. తీయగ హాయిఁగొల్పు రస తేటుల ఝాంకృతి చెల్వుమీర మం
దాయత గంధవాహ లలితాంచిత చంచల సౌరభమ్ము సం
దీయక సంచరించిన మదేభ మరాళ మనోజ్ఞరీతి రా
మాయణమున్ రచించిన భవత్ప్రతిభావతి నుగ్గడించెదన్. 8

మ. నటదీశాన జటాజుటీతట పటన్నాకాపగా లాస్య సం
ఘటనా చాతురి కందళించు కవితా కల్యాణ లావణ్య సో
త్కట సౌందర్యము సందడించిన భవద్రామాయణోదాత్త ధీ
విటపిచ్ఛాయల నార్షభారతి జగద్విఖ్యాతి నార్జించుతన్. 9

శుభాభినందనములతో

భవదీయుఁడు,

కలుగోట్ల విజయాత్రేయ.



మహారాజశ్రీ విత్తా భీమయ్య శ్రేష్ఠిగారు - శ్రీమతి సరోజమ్మగారు

జననము : 20-12-1931

అసుండి, బళ్ళారిజిల్లా, కర్ణాటక.

తల్లిదండ్రులు : తండ్రి : కీ॥శే॥ విఠ్ఠా దొడ్డ హనుమంతప్ప

తల్లి : శ్రీమతి ,, లింగమ్మ గారు

ధర్మపత్ని : శ్రీమతి సరోజమ్మగారు

అన్నలు : i కీ॥శే॥ విఠ్ఠా సుబ్బయ్య సెట్టిగారు. బళ్ళారి

ii కీ॥శే॥ అంజినయ్య సెట్టిగారు, ఆదోని

తమ్ములు : i శ్రీ విఠ్ఠా క్రిష్టప్ప గారు, ఆదోని

మాజీ మున్సిపల్ ఛైర్మన్, ఆదోని

ii శ్రీ ,, లక్ష్మీనారాయణ సెట్టిగారు, బళ్ళారి

| కుమారులు : | కోడండ్రు : |
|---|---|
| 1. డా॥ విఠ్ఠా సురేంద్రబాబు B E M.S, Ph.D. Adoni Gold Medalist | శ్రీమతి " నిర్మలబాబు M Sc. Adoni |
| 2. శ్రీ " ప్రదీప్‌కుమార్ B E M.S. (U.S A.) బర్మింగ్ హామ్, అలబమా రాష్ట్రము | శ్రీమతి " సుమ ప్రదీప్ కుమార్ B.Sc. (U.S.A.) |
| 3. శ్రీ " రమేష్ కుమార్ B.E., (Chem) | శ్రీమతి " రాధికా రమేష్ M.Sc. Adoni |
| 4. శ్రీ " మురళీధర్ B.E. (Inst) | శ్రీమతి '' శ్రీలతా మురళి M.Com. Adoni |
| 5. శ్రీ " కృష్ణకుమార్ B.B.M. బళ్ళారి | శ్రీమతి " ఇందిరా కృష్ణకుమార్ B.A. |

| అల్లుడు : | కుమార్తె : |
|---|---|
| శ్రీ వేమా గోవిందరాజు B.Com., | వి. సూర్యప్రభ, B.A. |

# మహాదాత

## శ్రీ విఠ్ఠా భీమయ్య గారి వంశ పరిచయము

సీ. రతనాలు రాజిల్లు రాయల సీమలో
నందాలు చిందు నానందసీమ
కర్నూలు జిల్లాలో కమనీయమై యొప్పు
నాదోని పురవరమందు వెలసె
నార్యవైశ్యవరకులాబ్ధి సుధాకరుఁ
డౌదార్య ధుర్యుఁ డాధ్యాత్మికుండు
సకలసత్సౌ భాగ్యసముపేతుఁడున్నత
సద్భావ పూర్ణసౌజన్యమూర్తి

గీ. మాన్య సౌశీల్య కారుణ్య మండనుండు
చారుతరకీర్తి సజ్జన చక్రవర్తి
సుకవి సురసాల మున్నత సుగుణ ధనుఁడు
శిష్టుఁడగు విఠ్ఠ భీమయ్య శ్రేష్ఠి వరుఁడు. 1

గీ. మధువు లొలికెడి పలుకుల మధురమూర్తి
చారు దరహాస భాసుర చంద్రముఖుఁడు
సిరుల విరులను విరిసిన సురల తరువు
శిష్టగుణపుష్టి భీమయ్య శ్రేష్ఠివరుఁడు. 2

కం. శ్రీమద్వైశ్య కులాంబుధి
సోముఁడు గరుణా హృదయుఁడు సుగుణాత్ముండున్

శ్రీమతి సరోజమ ధవుఁడు
భీమయ సానకుల గోత్రవిమలుం డరయన్. 3

మ. సరసోదాత్త గుణాకరుండు మృదుల స్వాంతుండు శాంతుండు భా
సురధీమంతుఁడు కీర్తిమంతుడు మహాశుద్ధాంత రంగుడు శం
కరపాదాంబుజ భక్తితత్పరుఁడు సత్కారుణ్యపూర్ణుండు శ్రీ
కరుఁడా భీమయసెట్టి వర్యుఁడలరున్ గల్యాణ సౌజన్యుఁడై. 4

సీ. వినయాల విరజాజి విరివాసనలవాడు
చిరునవ్వు వెన్నెలల్ చిందువాడు
పలికిబొంకనివాడు పలుకు తేనెలవాడు
కలిమి వెల్గులు చిల్కు కులుకువాడు
పరులకిచ్చెడివాడు పరులఁగోరనివాడు
పదిమందికిని మంచిపనులవాడు
పసిడి పండినవాడు పసిమిచాయలవాడు
మిసిమిచూపుల జాలి మేలివాడు.

గీ. మల్లెమొల్లలవలె మంచి మనసువాడు
జనుల ఘనమైన జేజేలు గొనినవాడు
మేల్మి గుణముల నలరెడి మేటివాడు
సిరులఁగురిసెడి భీమయ్య శ్రేష్ఠిగారు. 5

గీ. అరయ విర్థ దొడ్డ హనుమంతప్పలింగ
మాంబికా పుత్రుఁడితడు సుబ్బయ్యసెట్టి
అంజినయ్య సెట్టికిఁ దమ్ముఁ డన్నయగును
ప్రథిత కిష్టప్ప లక్ష్మీనారాయణులకు. 6

గీ. అమ్మహాత్ముని యర్ధాంగి యమలశీల
భర్తృసద్భక్తి భరిత సంభావ్య చరిత
సద్గుణోపేత సత్యసద్ధర్మ నిరత
శాంత సుస్వాంతసతి సరోజమ్మగారు. 7

గీ. పతికి నన్నింట నీడైన పరమసాధ్వి
కన్నతల్లి యర్థులకల్లఁ గల్పవల్లి
వాసనలమల్లి సుగుణాల పాలవెల్లి
తగ సరోజమ్మ దివ్యసౌందర్యవల్లి. 8

కం. శ్రీమంతులు ధీమంతులు
రామాంకిత శాంతమతులు రమణీయగుణుల్
సామాజిక సేవాప్రియు
లామాన్యు లుదారహృదయు లనఘులు భువిలోన్. 9

గీ. సాధుశీల పవిత్ర ప్రశస్తచరిత
సతి సరోజాంబికనుగూడి శాంతమూర్తి
విఠ్ఠ భీమయ శ్రేష్ఠి దేవేరి గారి
తోడ నొప్పెడి శివుఁడనఁ దోచునెపుడు. 10

శా. ఆపుణ్యాత్ముల పుత్రులుత్తములునై ఔదార్యసంపూర్ణులై
దీపింపన్ వరవిద్యలన్ జదివి సద్ధీమంతులై రున్నతిన్
వ్యాపారంబును బెంపుఁజేయ సిరులున్ వర్ధిల్లె వారింటిలోఁ
గాపుండెన్ దగ శ్రీవిధాతృసతులున్ గామ్యార్థముల్ గూర్చుచున్.

సీ. ఆపుణ్యదంపతు లాచరించిన భవ్య
భాసుర సత్కీర్తి ఫలములనగ
హరివర పంచాయుధములనంగఁ
దగ సురపంచ పాదపము లనగఁ
గల్గిరేవురు సుతుల్ ఘన సువిద్యాభూషి
తేంద్రుండు వాగ్మి "సురేంద్రబాబు"
నిర్మల సౌశీల్య "నిర్మలన్" బెండ్లాడె
వాణిజ్య వేత్తయై వాసికెక్కె

గీ. మాన్యుఁడైన "ప్రదీపకుమారు" "సుమను"
బరిణయంబాడె నమెరికా కరిగి స్థిరత
"నలబమా" రాష్ట్రమందున నలరుపురము
పరగు "బర్మింగు హాములో" వాసముండె. 12

గీ. మహిత గుణుఁడు "రమేశకుమారు"ఁడరయ
నింజనీరింగు సత్విత్య నెల్ల నేర్చి
రమణి "రాధికా" రమణుఁడై ప్రథితిఁగాంచె
జనకుతో నుండి యన్నింట సహకరించు. 13

ఉ. "శ్రీమురళీధరుండు" దగ శ్రీమతిగాఁ గొనె "శ్రీలతా" సతిన్
వారనురాగ పూర్ణసువిభాసుర మానసరాజ హంసలై
పేరిమి నుందురా బుధుఁడు విజ్ఞుఁడు "కృష్ణకుమారుఁడు"న్
శ్రీరమమైన "యిందిర"ను శ్రీప్రియదర్శినిఁ బొందెఁబత్నిగన్. 14

గీ. వారి మురిపాల వలపులపంట యగుచుఁ
బరగు ప్రియపుత్రి "సూర్యప్రభాకుమారి"
రమ్యగుణరాజు "గోవిందరాజు"కిచ్చి
పరిణయము సల్పిరత్యంత వైభవముగ. 15

సీ. విద్యాన వద్యుఁడై విజ్ఞుఁడై ప్రాజ్ఞుఁడై
బాల్యంబు నందునే వాసికెక్కెఁ
గరుణార్ద్ర హృదయుఁడై కమనీయ గాత్రుఁడై
సజ్జనమైత్రిఁ బ్రశస్తికెక్కె
సౌభాగ్యనిలయుఁడై సౌజన్య శీలుఁడై
వాణిజ్య నిపుణుఁడై ప్రథితుఁడయ్యె
సుకవీంద్ర సురభియై సుగుణాల జలధియై
త్యాగధర్మాసక్తి ఖ్యాతికెక్కె

గీ. మధుర మధురస మాకందమంజుమూర్తి
ప్రవిమల పరోపకార పరాయణుండు
సత్యనిష్ఠాగరిష్ఠుఁడౌ శాంతమూర్తి
శిష్టగుణవృష్టి భీమయ్యశ్రేష్ఠివరుఁడు. 16

సీ. బళ్ళారిలో నార్యవైశ్య సంఘంబున
కధ్యక్షుఁడై యుండి ఖ్యాతిఁగాంచె
వాసవీ విద్యాప్రశస్త సంస్థకు నధి
పతియౌచు గౌరవ భాగ్యమందె
తల్లిదండ్రులపేర స్థాపించి విద్యావి
శిష్ట సంస్థను సుప్రసిద్ధిఁగాంచె

ఘనతతో రోటరీ క్లబ్బున కధ్యక్షుఁ
డౌచు బళ్ళారిలో యశము నందె

గీ. వివిధ మండల రాష్ట్రీయ వినుత మహిత
భవ్యసంస్థల కధ్యక్షు వర్యుఁడగుచుఁ
బ్రముఖవాణిజ్య వేత్తయై వాసిఁగాంచె
శిష్టుఁడగు విఠ్ఠ భీమయ శ్రేష్ఠివరుఁడు. 17

గీ. ప్రముఖ కర్ణాటకాంధ్ర రాష్ట్రంబులందె
కాక దేశమందెల్ల విఖ్యాతిఁగాంచి
వసుధ దేశవిదేశముల్ పర్యటించె
నమెరికాకేగి వాణిజ్యమరసివచ్చె
శిష్టుఁడగు విఠ్ఠ భీమయ్య శ్రేష్ఠివరుఁడు. 18

గీ. అన్ని విధముల ననుకూలమైన సతిని
నరయఁ దనమాట జవదాట నట్టిసుతులఁ
జెలఁగి పెరిగి తరగని సుశ్రీలఁ గలిగి
వెలుగు భీమయ్య శ్రేష్ఠి సద్విమల గుణుఁడు. 19

సీ. అమ్మహాత్ముని పత్నియనుకూలవతిహిత
సతి సరోజమ్మ ప్రశస్త చరిత
అలరార నార్యవైశ్య మహిళామండలి
కధ్యక్షురాలౌచు యశముఁగాంచె
వృత్తివిద్యాకేంద్ర విలసిత భవనంబు
బళ్ళారిఁ గట్టించి ప్రథితిఁగాంచెఁ

జెలువొందు శ్రీశాంతి శిశువిహారున కామె
యధ్యక్షురాలయ్యె నమలశీల

గీ. మరియు నార్యవైశ్య మహిళా మండలికినిఁ
జెలగి యధ్యక్షురాలౌచు సేవఁజేయు
నలర నాదోని పురమున నతివ లెల్ల
భీమయ శ్రేష్ఠి పత్నిని వినుతిఁజేయ. 20

గీ. పుట్టినింటికి మరియును మెట్టినింటి
కామె వన్నెను వాసిని నలరఁదెచ్చె
నామె యడుగిడిన శుభంబులన్ని జరుగు
మధుర మంగళ మంజుల మహిత చరిత
సద్గుణోపేత సతి సరోజావధూటి. 21

గీ. భక్తవరుఁడగు భీమయ ప్రతిదినంబుఁ
బత్నితోఁ గూడి రామభూపాలవరుని
వసుధ తనయుని సౌమిత్రి వాయుసుతునిఁ
గ్రమతఁ బూజించి రామనామమును వ్రాయు. 22

మ. అరయన్ "భీమయ" ఆంజనేయ వరపాదాబ్జంబులన్ నమ్మి సుం
దర సన్మంగళ విగ్రహంబునకు నిత్యంబింటఁ బూజావిధుల్
వరసత్పుత్రులఁ బత్నిఁ గూడి సలుపున్ భక్తిన్ బవిత్రాత్ముఁడై
స్థిరవాసుండై వాయునందనుఁడు ప్రీతిన్ బ్రోవ నెల్లప్పుడున్. 23

మ. అమలోదాత్త మహామనీషి వరభీమార్యుండు సద్భక్తితోఁ
బ్రమదంబందుచు వేంకటేశ్వరలసత్ప్రఖ్యాత వాసంబుపై

రమణీయాద్భుత గోపురంబరయ నిర్మాణంబుఁ గావించెఁ గూ
రిమినాదోని పురంబునన్ జనులు గీర్తింపంగ నా మాన్యునిన్.24

గీ. రాజరాజేశ్వరీ మందిరంబునందు
దివ్యముగ శివాలయమును దీర్చిదిద్ది
భక్తి సద్భావపూర్ణుఁడై పరమభక్తి
ధనము నర్పించెఁ బ్రీతినౌదార్యమూర్తి. 25

గీ. ప్రీతిఁగన్యకా పరమేశ్వరీ మనోజ్ఞ
మందిరంబున నగరేశ మహిత నిలయ
మందు సుందర మార్బిలి నార్యవరుఁడు
స్నిగ్ధభూతల నిర్మాణ నిరతుఁడగుచు
నందముగఁ గట్ట ధనమతడంతనిచ్చె. 27

గీ. అరయ శ్రీలక్ష్మీనారాయణాలయంబు
సురుచిరంబుగ నాదోని పురమునందుఁ
గట్టస్నిగ్ధపాషాణ భూ కల్పనంబు
సలుప ధనమిచ్చె సద్గుణ చారుమూర్తి. 27

గీ. పార్వతీ పరమేశ్వర భవ్యరమ్య
విగ్రహ ప్రతిష్ఠోత్సవ వేళ వేడ్క
“చండిహోమంబు” సలిపిరా చారుశీలు
రాసరోజాంబికా భీమయార్యులరయ.

ఉ. వారల పుత్రరత్నములు పత్నులఁగూడి ప్రసన్నమూర్తులన్
గూరిమి, దల్లిదండ్రులను గొల్చుచు భక్తిని షష్ఠిపూర్తినిన్

భూరి మహోత్సవం బలర భూసుర భాసురమంత్ర పూతమా
తీరున వైభవంబుగను ధీరులు సల్పిరి మెచ్చనెల్లరున్. 29

గీ. ఆంజనేయాలయంబును నధిక భక్తి
గోడెహాళునఁ గట్టించెఁ గోర్కెమీర
అతడు బళ్ళారి నగరేశ్వరాలయవర
శతవర్షమహోత్సవ సమయమందు. 30

గీ. భీమయార్య సరోజమ్మ విహిత మహిత
మధుర మంజుల కల్యాణ మండపమును
గట్ట లక్షల ధనమును ఘనత నిచ్చె
దానకర్ణునిగా నెంచ ధరణి జనులు. 31

శా. విద్యాసంస్థలకెంతొ యార్థికముగా విజ్ఞుండు సాయంబునున్
హృద్యంబౌఁ గతిసల్పె సత్కళలకున్ హేరాళమౌరీతిగా
నాద్యుండౌచును నిచ్చెనిచ్చె సహకారార్థంబులాధారమై
విద్యాభూషణుఁడాంధ్రభోజుఁడనగా భీమార్యుఁ డొప్పారెడున్.

గీ. త్యాగమూర్తి మహాదాత యామహాత్ముఁ
డవనిఁ జేయని పుణ్యకార్యములు లేవు
సత్కవీంద్రుని నన్నిట్లు సత్కరించి
మత్కృతంబగు రమ్య రామాయణంబు
ముద్రణము సల్ప ధనమిచ్చె ముదముతోడ. 33.

మ. నను శ్రీరామపదారవింద మధుపాన ప్రీతసుస్వాంతునిన్
ఘన సద్రాఘవ సుప్రభాత రచనాఖ్యాతున్ మహాశ్రీగిరిం

ద్ర నివాసార్పిత మల్లికార్జున సుపద్యస్తోత్ర నిర్మాణ ద
క్షుని శ్రీ పంచదశీ సుమంత్ర మహితస్తోత్ర ప్రకల్పోత్తమున్.

గీ. మహిత మాంధ్రశివానంద లహరి లలిత
తత్త్వగర్భితానంద సుధాలహరి వి
శిష్ట కవిని రామాయణ శ్రేష్ఠకావ్య
కర్తనగు నన్ను భీమయ్య గౌరవించి. 35

శా. శ్రీమద్రామ కథా సుధాలహరినిన్ మచ్ఛ్రేష్ఠంబునౌ కావ్యమా
శ్రీమంతుడు పఠింపగా విని మహాప్రేమంబుతో భక్తితో
నామాన్యుండనె భవ్యకావ్యమిది నేనర్థంబు ముద్రింపగా
స్వామీ! యిచ్చెద స్వీకరింపుడని సౌజన్యంబు శోభిల్లగన్. 36

గీ. జానకీలక్ష్మణ హనుమత్సహితుడైన
రఘుకులాంబుధిచంద్రుడా రామభద్రు
డాయురారోగ్య భోగభాగ్యాధికముల
భవ్యశుభముల జయముల వారికిచ్చు. 37

గీ. రామ సత్కథా కావ్యముద్రాపక వర
భీమయార్య వంశసుకల్ప వృక్షమవని
ఖ్యాతమై సువిస్తారమై వ్యాప్తమయి ప్ర
వృద్ధమై ప్రశస్తంబయి వెలుగు గాక! 38

సమస్త సన్మంగళాని భవంతు.

—0—

గ్రంథకర్త



ప్రభుత్వ అవార్డు గ్రహీత

కవికిశోర, భక్తకవిరత్న, మధురకవి

# శ్రీ దేవులపల్లి చెంచు సుబ్బయ్య ఎం.ఏ.

భాషాప్రవీణ

ఉ. పావన రామచంద్ర పదపంకజ సన్మధు పానలోలుఁడన్
పావని పాదసేవకుఁడ భక్తిరసాంచిత హృద్యపద్య స
ద్భావరసాన్వితాంధ్ర వరభాసుర సద్రచనా ప్రియుండ నా
నావిధ సంస్కృతాంధ్ర రచనా పదనేష్టుఁడసుబ్బయాఖ్యుఁడన్.

మాతృ దేవో భవ

పితృ దేవో భవ



తండ్రి — తల్లి

**శ్రీ దేవులపల్లి వేంకయశర్మగారు, శ్రీమతి లక్ష్మీనరసమ్మగా**

గీ. పరమ సద్గుణ నికురంబ నరసమాంబ
వినయ సౌశీల్య సౌజన్య వేంకయార్యుఁ
బూజ్యులౌ తల్లిదండ్రులఁ బుణ్యమతుల
మదినిఁ దలచెద సద్భక్తి మాన్యగుణుల.

# 39 మద్దేవులపల్లి వంశ వరసత్కల్పవృక్ష వర్ణనము.

గీ. శ్రీవిరాజితు లౌదార్యచిత్తు లెపుడు
వేదవేత్తలు విజ్ఞులు విబుధ వరులు
మహిత జపత పోనుష్ఠాన మాన్యవరులు
ప్రాజ్ఞులగు వారు దేవులపల్లి వారు. 1

ఉ. భాసుర కాకతీయ పరిపాలనమందున రాజపూజ్యులై
భూసుర చంద్రులై నిగమ భూషణులై మహి వేద బోధనా
భ్యాసమొనర్పగాఁ బ్రభుని యానతి సాగర తీర భూమికిన్
వాసము నోరుగల్పురముఁ బాయుచు వచ్చిరి సత్కృతార్థమై.

మ. తెలఘాణ్యులే బుధులగ్రగణ్యులనుచున్ ధీమంతు లౌదార్యధు
ర్యులు సౌజన్యులు మాన్యులంచు జన
పూజ్యుల్ స్వాములంచెల్లరున్
గొలువన్ దేవులపల్లి వారలిట సద్గోత్ర ప్రసిద్ధ ప్రజా
విలసత్కీర్తి సుచారు చంద్రికలచే విస్ఫారులై రొప్పగన్. 3

మ. వర కౌండిన్యస గోత్ర సంభవుఁడు సత్పాండిత్య సన్మాన్యుఁడున్
బరమోదాత్తచరిత్రుఁడుత్తముఁడుసంభావ్యుండు సుబ్బయ్య శ్రీ
కరుఁడా మాన్యనుసచ్చమాంబికనుసత్కల్యాణ సౌభాగ్యనున్
మురిపం బొప్పగఁ బెండ్లియాడె జనులా
పుణ్యాత్ము శ్లాఘింపగన్. 4

ఉ. ఆ మధుమంజు మూర్తుల మహావర సద్వ్రత సత్ఫలంబుగాఁ
ప్రేమఫలంబుగాఁ బొడమె వేంకయ వేద సుశాస్త్ర పండితుం
డామహనీయ మూర్తి విమలాన్వయ వర్ధనుఁడామహోత్తమున్
శ్రీమధురాకృతిన్ సతిగఁ జేకొనెఁ బావని శేషమాంబికన్.

గీ. పుష్పగిరిపీఠ శంకర పుణ్యపురుష
వరుల మెప్పించి వేదవిద్వాంసుఁ డగుచు
'బట్టిపాడు'న భూదాన భాగ్యమందె
నమలుఁ డాపుణ్య మూర్తి వెంకావధాని. 6

ఉ. వెంకవధాని శేషమల ప్రేమఫలంబుగఁ బుట్టె మాన్యుఁడా
శంకర పాద పద్మవర సన్మధు సంతతపాన మత్తుఁడున్
వేంకట శైలనాథవర వీక్షణ వర్ధితుఁ డుత్తముండు హృ
త్పంకజ భక్తిబంధురుఁడు ప్రాజ్ఞుఁడు చెంచవధాని చూడగన్.

గీ. అమ్మహాత్ముఁడు పెండ్లాడె నమల చరిత
భర్తృ పదభక్తి భరితను భవ్యశీల
వేంకమాంబను శ్రీహరి వేడ్కమీరఁ
బ్రీతి శ్రీసతి గైకొను రీతిగాను. 9

గీ. అరయ నవని 'గంగప్పాలె' మందు నెలయు
"స్వామి కందాళ్ళ కోయ నప్పనమలార్య
పూజ్యరామానుజా చార్య" పుణ్యపురుషు
లమ్మహాత్ముని రావించి యాదరమునఁ
బ్రథితు నాస్థాన వేదవిద్వాంసుఁ జేసె. 8

ఉ. వారికిఁ బుట్టి రిర్వురిలఁ బాత్రులు పుత్రులు సత్పవిత్రులున్
పేరగు చెంచు సుబ్బయయు వేంకట సుబ్బయ రామలక్ష్మణుల్
కూరిమి నన్నదమ్ములనఁ గూడియు నుండగ నాద్వితీయుఁడై
గౌరవమందు సుబ్బయకుఁ గల్గిరి చెంచయ సుబ్బరాయుఁడున్.

మ. వర సద్దేవులపల్లి వంశవిలసత్ పాథోధి రాంకేందుఁడున్.
బరమోదాత్త మహామనీషి గుణసంభావ్యుండు గారుణ్యసా
గరుఁడా మాన్యుఁడు చెంచుసుబ్బయ
మహాఖ్యాతుండునై యొప్పుచున్
హరిలక్ష్మిన్ గొనురీతి లక్ష్మమను దా నర్ధాంగిగాఁ బొందుచున్.

మ. సతి లక్ష్మమ్మను గూడి వేదముల సచ్ఛాస్త్రంబులన్ నేర్పుగా
హితమున్ గోరుచు నేర్పెనెందరికో సాహిత్యార్థ సంధాతయై
సతతంబున్ మహిఁ బుణ్యకార్యముల విస్తారంబుగా సల్పుచున్
క్షితి విఖ్యాతినిఁ బొందెనా ఘనుఁడు సుశ్రీలెల్ల వర్ధిల్లగన్. 12

ఉ. ఆవర పుణ్యదంపతుల కన్నిటఁ దుల్యులు ధర్మమూర్తులున్
బావన వంశవర్ధనులు వారికిఁ బుట్టిరి పుత్రులేవురా
శ్రీవిభునాయుధంబులనఁ జెల్వుగ శంభు ముఖంబులో యనన్
దేవసుపంచ భూజముల తీరున సన్నుతి కెక్కి చిద్ధరన్. 13

మ. జనమాన్యుండగు చెంచు సుబ్బయ ధరన్ సౌజన్య విస్ఫూర్తితో
దనరన్ సుందర సత్తటాకము దాఁ ద్రవ్వించె క్షేత్రంబునం
దున నాటించెను బెక్కు వృక్షముల నాతోయంబులన్ ద్రావియా
వన భూజంబుల నీడలందు శయనింపన్ బోదురెల్లప్పుడున్.

చ. నరసయపాలె మందున జనంబు ఘనంబుగ భక్తిఁ గొల్వఁగాఁ
బరహిత మెప్డు గోరుచును భవ్యమనంబున ధర్మ కార్యముల్
నిరతము సల్పుచా బుధుఁడు నిత్యము మారుతి సేవఁ జేయుచున్
ధర రమణాఖ్య సత్కృతిని ధన్యత నంకితమందె మెప్పుగన్.

మ. పరగన్ జెంచయ ఆదిశేషయయు సుబ్రహ్మణ్య మావేద భా
స్వరుఁడౌ సుబ్బవధాని వేంకయయు
సత్ప్రాజ్ఞుల్ సుతుల్ సుబ్బమాం
బరహిన్ జెంచమ ఆదిశేషమయు సంభావ్యంబుగా బిడ్డలై
ధరఁ గౌండిన్యస గోత్ర వర్ధనులునై ధర్మాత్ములై రున్నతిన్.

ఉ. ఆసుతపంచకంబున మహాసుగుణాఢ్యుఁ డమోఘ చిత్తుఁడున్
భూసురవంశ భూషణుఁడు భూరి వదాన్యుఁడు భూజనార్చితుం
డాసకలాగ మార్థ విదుఁడన్వయ వర్ధనుఁ డాత్మవంతుఁడున్
భాసుర భర్గ భవ్యపద పంకజ సన్మధు పానచిత్తుఁడున్. 17

మ. కరుణా సాగరుఁడాది శేషయ లసత్కార్య ప్రియుండౌచు సో
దరు సంప్రీతినిఁ జూచె వేంకయను వాత్సల్యంబుతోఁ బుత్రులం
దరఁ బెంపొందగఁ జేసి వారలను విద్యావంతులన్ జేసె నెఁద
రికో యాశ్రయ భాగ్యమిచ్చె ఘనుఁడా ధన్యుండు సౌజన్యుఁడై.

మ. మహితుండా త్రిపురాంతకేశ్వరునికిన్ మాన్యంబుగా మాన్యుఁడై
విహితంబైన పొలంబు నర్పణము సంప్రీతిన్ దగన్ సల్పి యా

మహిలో ధన్యతఁ గాంచె వేదవిదుఁడై మంత్రార్థ నిష్ణాతుఁడై
అహాహా! ఎంతటి పుణ్యమూర్తి యొగదా!
యా శేషయార్యుండనన్ . 19

చం. వరగుణుఁడాది శేషయకు నన్నిటఁ దుల్యుఁడు దమ్ముఁడా మహే
శ్వర వరపాద పద్మ మధుపాన సుమత్త లసద్వి రేఫమా
సురతరువర్ధి కోటికిల సూరిజనస్తవ నీయుఁ డార్యుఁడా
స్ఫురదఖిలాగమజ్ఞుఁడు సుపూజ్యుఁడు వేంకయశర్మ చూడగన్.

చం. విరిసిన మల్లెపూలవలె వెల్గుచుఁ దావుల గుప్పుచొప్పుచున్
విరివిగఁ బుచ్చపూలవలె విచ్చిన చల్లని పండు వెన్నెలన్
గురిసెడి చందమామ యన గొప్పగు కమ్మన కప్పురంబుగా
సిరులను బూయు వేలుపుల చెట్టన వేంకయ వెల్గు మంచిగా.

మ. విమలస్వాంతుఁడు వేంకయార్యుఁడు వెసన్ వేదంబులన్ నేర్చియున్
గ్రమతన్ సేద్యము వైద్యమున్ దగినమార్గంబంచు ధర్మంబుగాఁ
బ్రమదం బొప్పగ నెంచి చేసె సిరులన్ బండించె క్షేత్రంబులన్
దమకాధారమటంచు నెంచి జనులంతా భక్తిశ్లాఘింపగన్.

మ. పరమోదారుఁడు వేంకయాఖ్యుఁడు దగన్ బద్మావతిన్ వేంకటే
శ్వరుఁడొప్పారగఁ బత్నిగాఁగొనిన తేవన్ వేడ్కఁ బెండ్లాడెఁదా
నరసాంబన్ జగదంబికా పదలస న్నాళీక సేవావ్రతన్
వరసంభావ్య గుణోజ్జ్వలన్ బరమ భవ్యస్వాంత సాధ్వీమణిన్.

చం. ఫలముగ లక్ష్మి నర్సమకుఁ బ్రాజ్ఞుఁడు వేంకయశర్మ కొప్పుగా
గలిగిరి పుత్రరత్నములు ఖ్యాతిగ ముగ్గురు బిడ్డలిర్వురున్
జెలువుగఁ జెంచుసుబ్బయయు శ్రేష్ఠుఁడు విజ్ఞుఁడు విశ్వనాథమున్
వెలయగ రామలింగమును వేంకట సుబ్బలక్ష్మియున్. 24

శా. ఆ పుణ్యాత్ముల జ్యేష్ఠపుత్రుఁడను నేనౌదార్య ధుర్యుండ బా
లాపాదాబ్జ మరంద పానరతుఁడన్ లాలిత్య సాహిత్య స
ద్రూపాకర్షిత భావుకుండఁ గవితా రోచిష్ణుఁడన్ జిష్ణుఁడన్
శ్రీపాత్రుండను జెంచుసుబ్బయను నే శ్రేష్ఠుండ నాచార్యుఁడన్.

మ. కరుణా పూరిత శాంతచిత్త విలసత్కల్యాణ సౌజన్య సం
భరితోదార పవిత్రశీల లలితా పాదార్చనాసక్తభా
సుర సచ్చిత్త ప్రభావతీ సతి పతిన్ సుస్వాంతయై దైవస
ద్వర భావంబునఁ గొల్చు నన్నుఁ బ్రియభావం బొప్ప సత్పత్నియై.

ఉ. సుందర రామపాదముల శుద్ధమనంబున నమ్మి నెమ్మియా
సుందర కాండమున్ జదివి సుందరరాము ననుగ్రహంబునన్
సుందరు శ్యామసుందరుని సూనునిగా నిలఁ బొందినాము శ్రీ
సుందరమందిరంబుఁ గడు సుందరమౌఁ గతిఁ గట్టినామిటన్
సుందరరామ గాథ నిటు సుందర రీతిని వ్రాసినా నిలన్. 27

మ. ధర విఖ్యాతినిఁ బొందె సత్కవిగ నాతమ్ముండు సౌమ్యుండు భా
సుర సౌజన్యుఁడు విశ్వనాథము డగన్ సుశ్లోకుఁడౌ గోత్రముం

డుదు ధీమంతుడు రామలింగము కుమారోదాత్త భావంబుతో
వరు శేషాఖ్యుఁడు దత్తతన్ గొనియె సద్వంశాభి వృద్ధ్యర్థమై.

ఉ. దేవులపల్లి వంశవర దివ్య సుధాంబుధి పూర్ణచంద్రులున్
భావన పార్వతీ రమణ భవ్య పదాంబుజ భక్తిసాంద్రులున్
గోవిదుఁడైన వేంకయను గోమల మానస నర్సమాంబికన్
భావమునందు మ్రొక్కెదను భక్తిఁ బూజ్యులఁ దల్లిదండ్రులన్.

ఉ. పావన రామచంద్ర పదపంకజ సన్మధు పానలోలుఁడన్
భావని పాదసేవకుఁడ భక్తిరసాంచిత హృద్య పద్యస
ద్భావరసాన్వితాంధ్ర వరభాసుర సద్రచనా ప్రియుండ నా
నావిధ సంస్కృతాంధ్ర రచనా పఠనేష్టుఁడఁ జెంచుసుబ్బయన్.

చ. ప్రతిదిన మామనోజ్ఞ రఘురామ ధరాసుత లక్ష్మణాప్తమా
రుతి సుపవిత్ర విగ్రహ సురూప సమర్చన లబ్ధ శాంతసం
యుత మతినై పవిత్ర మహిమోజ్జ్వల సుందరకాండ దీక్ష సం
తత పఠనంబు చేతఁ బరతత్త్వ మెఱుంగఁ దలచు భక్తుఁడన్.

మ. అదియేమో! మరి పూర్వపుణ్య ఫలమో యా రామ భూపాల ది
వ్యదయా ప్రాప్తమొ? నేనెఱుంగనది
మత్స్వాంతాబ్జ పీఠంబునన్
బదిలం బౌచును నిల్చె రాఘవుఁడు నా బాల్యంబు నందెసడి స
మ్మది రామాయణ భవ్యకావ్యవర నిర్మాణేచ్ఛ వర్ధిల్లగన్.

గీ. భవ్య భద్రాద్రి వరరామ భద్రదేవ
సుప్రభాతంబు వ్రాసితి స్తోత్రఫణితి

సంస్కృతంబున సత్కవి జనులు మెచ్చ
మధుర సంగీత బద్ధమై మహిత మయ్యె. 33

గీ. "భక్తి కవిరత్న" యని పిల్వ భక్త జనులు
"కవి కిశోరంబు"గా నెంచఁ గవిజనంబు
"మల్లికార్జున శతకంబు" మహిత గతిని
బౌద్ధ కథ "శుభ స్వప్నంబు" వ్రాసినాఁడ. 34

గీ. "వివిధ దేవతా స్తోత్రముల్" పెక్కు కృతులు
"శ్రీశివానంద లహరి"ని శ్రేష్ఠముగను
మధురముగ వ్రాసి పేర్గాంచిన "మధుర కవి"గఁ
దనర "రామాయణ కథా సుధా లహరి"ని
రమ్య కావ్యంబుగా నిట్లు వ్రాసినాఁడ. 35

కం. సుందర కాండను వ్రాసితి
సుందరముగఁ దెలుఁగులోన సుకవుల మెచ్చన్
ముందగు వెనుకటి కాండల
నందముగా వ్రాసితిట్టు లందరుఁగోరన్. 36

కం. రామాంకితముగ భక్తిని
రామాయణ మాంధ్ర భాష రచియించితినే
రాముఁడు పలికింపగ నా
స్వామి కథల నూరుఁ బలుకు పలుకునఁదేనెల్. 37

చం. తెలుఁగున హృద్య పద్యములఁ దేటగ వ్రాసితి రామగాథ నా
పలుకులఁ బాగుగాఁ జదివి పద్యము నర్థము భావరమ్యతన్

దెలియుడీ యాంధ్రులార! యివె తెల్పెద
వందనముల్ మునంబునన్
దెలుపుడు తప్పులున్ననుదిట్టక నొప్పుల మెచ్చు డెప్పుడున్.

కం. సురసాల మధుర సురుచిర
సురసాలము, సుకవుల వర సుఫలద విలసత్
సురసాలము, ధారాళము,
సురవరసుసరిత్ప్రవాహ సుందర మరయన్. 39

గీ. ఆంధ్ర నందన సుందరోద్యానసీమ
భక్తిసౌరభ్య ఘుమఘుమల్ పరిఢవిల్ల
మధుర మధురస మొల్క సన్మహిత లలిత
నవ్య కావ్యకల్పకమును నాటినాడ. 40

మ. రమణీయంబుగ హృద్యపద్యములనే రామాయణం బాంధ్ర భా
ష మహోదాత్తత వ్రాసినాడ నిదినా
సద్భాగ్య మాం బూర్వ పు
ణ్య మహావైభవ మాం ప్రబంధ కవితా వ్యాహార సద్వైఖరిన్
సుమతుల్ మెచ్చగ సద్రసాభ్యుచితమై శోభింప స్తుత్యార్హమై.

కం. ఊరెయ్యది? ఆడోనిక
పేరో? సుబ్బయ్య యింటిపేరేమిట మా?
ధారుణి దేవులపలివార్
పేరందినకృతి? వరరఘు విభు చరితంబో. 42

## వాల్మీకి స్తుతి

తే. "రామ" "రామా"యనుచు మధురంబుగాను
పాడెడి మధురాక్షరంబుల మధువు లొలుకఁ
గావ్య కవితా సుకల్ప శాఖంబు పయినిఁ
గూయుచుండెడి వాల్మీకి కోకిలమును
మదిని సద్భక్తి భజియింతు ముదము తోడ.

తే. కావ్యకవితా వనవిహారి, నవ్య దివ్య
భవ్య సన్మార్గ సంచారి, పరమపుణ్య
మూర్తి, వాల్మీకి ముని సింహము వచించు
రామగాథాసుధలఁ గ్రోలి భూమినెవడు
గోరి పరమ పదంబునుఁ జేరకుండు?

తే. రామగాథా సుధా సాగరంబు నెపుడు
తనర నానందమునఁ బొంగి త్రాగి త్రాగి
తనివి తీరని వాల్మీకి మునివరేణ్యుఁ
గలుష రహితుని మదిభక్తిఁ గొలుతు నెపుడు.

## హనుమత్ప్రార్థన

తే. నా గోష్పదంబుగ నెంచి జలధిదాటి
మశకముల వోలె దనుజుల మట్టుపెట్టి
దివ్య రామాయణ సుమాల రత్నహారముఁ
జెలఁగు పవమాన తనయుని భక్తిఁ దలతు.

గీ. అంజనాదేవి నందను నమిత తేజు
జానకీ శోకనాశను వానరేంద్రు
ననఘు లంకా భయంకరు నక్షదమను
విమల గుణవంతు హనుమంతు వినుతిఁ జేతు.

గీ. సాగరంబవలీలలగఁ జెక్కఁ దాటి
మించి సీత శోకాగ్ని శమింపఁ జేసి
యా యనలమున లంకనే యంతఁ గాల్చి
వచ్చిన మహాత్ము హనుమంతు కీర్తిఁ దలతు.

గీ. పాటలాననుఁ బావనుఁ బవన తనయుఁ
గాంచనాచల కమనీయ ఘనసు దేహుఁ
బారిజాత పాదప మూల భవ్యవాసు
భక్తి భావింతు హనుమంతు స్వాంతమందు.

గీ. ఎచట రామసంకీర్తనం బెసగ జరుగు
నచట శిరమున నంజలి నలర నుంచి
కనుల నానంద బాష్పముల్ గారుచుండ
మ్రొక్కు దనుజహాంతకుఁ గపి ముఖ్యుఁ దలతు.

గీ. వాయు సమవేగు ధీమంతు వాయుపుత్రు
వగమనోజవు వానర వర్యు ధీశు
దనుజదమను జితేంద్రియుఁ దలనుంచి
రామ దూతను బ్రణుతింతు రమ్యగాత్రు.

## రామాయణ ప్రశస్తి

గీ. పరమ పావన వాల్మీకి పర్వతమున
జనన మందియు శ్రీరామ సాగరమునఁ
గలియు పుణ్యరామాయణ కావ్యనది
భువనముల బ్రోచుఁ గావుతఁ బూజ్యమగుచు.

గీ. వేదవేద్యుఁడౌ పురుషుండు విబుధ వరుల
బ్రోవ దశరథ సుతుఁడౌచు భువినిఁబుట్ట
వెలసె సాక్షాత్తుగా నాది వేదములిల
మాని వాల్మీకి నోట రామాయణముగ.

ఉ. రాముఁడు దల్లిదండ్రి రఘురాముఁడు.
మిత్రుఁడు దమ్ముఁ డన్నయున్
రాముఁడు రక్షకుండు జయరాముఁడు బంధువు గుర్వుదైవమున్
రాముఁడు దిక్కు సర్వమని రమ్య గుణాత్ముని భవ్యనామునిన్
రాముని జానకీ పతిని రాజలలాముని భక్తి నమ్మితిన్.

గీ. అతుల బలవంతు స్వర్ణశైలాభ దేహు
దనుజ వనపావకు గుణ నిధాను జ్ఞాని
వానరోత్తము శ్రీరామ భక్తముఖ్యు
వాతజాతుని హనుమంతు భక్తిఁ దలతు.

తే. తనర వనచరుండైన రత్నాకరుండు
మరమరా యని జ్ఞానియై మహితమైన
రమ్యరామాయణము వ్రాసి ప్రథితిఁ గనియె
"రామ! శ్రీరామ!" యనిన మాత్రంబుచేత
నైహికాముష్మికార్థంబు లందు టరుదె?

కం. రామాయణ పారాయణ
మాముష్మిక ఫలము లిచ్చు నానందమునన్
రామసుధా రసపానము
కామితముల నిచ్చి కాచుఁ గలుషము లణచున్.

కం. రామునిఁ బావన చరితుని
మామక మానస మనోజ్ఞ మందిర మహితున్
శ్యామల కోమల దేహుని
భూమిసుతా పతినిఁ దలతు భువినే భక్తిన్.

## విఘ్నేశ్వర స్తుతి

ఉ. ఏనుగు మోమునున్ గలిగి యిద్దరు తల్లుల ముద్దు బిడ్డడై
మానుగ నెక్కి తేజిపయి మన్ననలందుచు వెల్ల వల్వలన్
బూనిచి నాల్గు చేతులను మ్రొక్కెడి వారి పనుల్ను గూర్చు నా
వీనులు చేటలై వెలుగు వేలుపుఁ గొల్చెద నుల్లమందునన్.

## శివ స్తుతి

మ. వరపద్మాసన సంస్థితుండగుచు సంభావ్యంబుగాఁ జంద్రునిన్
శిరమందున్ ధరియించి మించి సురసంసేవ్యాంఘ్రి రాజీవుఁడై

గిరిజన్ దాలిచి వామభాగమున సంకీర్తింపఁగా గంగనే
కరుణన్ బూని జటాకలాపమున భక్తశ్రేణినిన్ బ్రోచు నా
పరమోదార కృపాకరున్ హరుని నేఁ బ్రార్థింతు నెల్లప్పుడున్.

## శ్రీ రాజరాజేశ్వరీ స్తుతి

శా. శ్రీమద్దివ్య మనోజ్ఞ మోహన ముఖిన్ శ్రీరాజరాజేశ్వరిన్
శ్యామాభన్ సకలాగమాంతరనుతన్ సౌందర్య సంశోభితన్
వామాక్షిన్ మధుకైటభప్రశమనిన్ భక్తార్తి సంహారిణిన్
కామాక్షిన్ బ్రణుతింతు సంతతము నేఁ గారుణ్య పాథోనిధిన్.

## వాణీ స్తుతి

ఉ. శ్వేతసరోరు హాసనము ప్రీతినిఁ గూర్పఁగఁ గూరుచుండియున్
చేతను వీణఁ బట్టి సురసేవితయై వరపద్మ నేత్రియై
శ్వేతమనోజ్ఞ దేహయయి శ్రీముఖియై నవశుభ్ర వస్త్రయై
ఖ్యాతిగ బ్రహ్మరాణియగు నాసతి భారతిఁ గొల్తు నెప్పుడున్.

## లక్ష్మీ స్తుతి

శా. శ్రీమత్క్షీర పయోధిరాజ తనయున్ శ్రీరంగ ధామేశ్వరిన్
శ్రీమద్విష్ణు హృదబ్జ పీఠనిలయున్ హ్రీంకార మంత్ర ప్రియన్
శ్రీమచ్చంద్ర సహోదరిన్ శివకరిన్ శ్రీపద్మ సంశోభితన్
శ్రీమన్మంగళ దివ్యకామ ఫలదన్ శ్రీలక్ష్మిఁ బ్రార్థించెదన్.

## శ్రీ రా మ స్తు తి

ఉ. ధారుణి రాకుమారుఁడయి తాటకిఁ గూలిచి మౌని యజ్ఞమున్
రతఁగాచి జానకి సతిన్ గొని, పత్నిని
లక్ష్మణుఁ గూడి కానలన్
గోరి చరించి సీతకయి కోతులఁ బంపి కపీంద్రుఁ గూడి సం
హారము సల్పి రావణు ధరాత్మజఁ దెచ్చిన రాముఁ గొల్చెదన్.

## హ ను మ త్ప్రా ర్థ న

మ. అవలీలన్ బవమాన వేగముఁ దానంభోనిధిన్ దాటి సుం
దర లంకాపుర మందశోకవని సీతాసాధ్వినిన్ గాంచి భూ
వరు క్షేమంబులఁ దెల్పి కూల్చి యరులన్ బట్నంబు సేకాల్చి వా
నర యూథంబులఁ గూడి పోరి దితి సంతానంబునున్ జంపి యా
తరుణిన్ జేర్చి ముదంబుఁ గూర్చు రఘు
దూతన్ మారుతిన్ గొల్చెదన్.

## పూ ర్వ క వి స్తు తి

మ. పరగన్ సంస్కృతమందు నాదికవి యా వాల్మీకినిన్ వేదముల్
సరిగాఁ గూర్చిన వ్యాసు భాసు కవితాకాసార హంసంబునౌ
వర దండిన్ గవి కాళిదాసును మహా వాక్ప్రౌఢు శ్రీహర్షునిన్
జరితాత్మున్ భవభూతి భారవిని నే స్వాంతంబునన్ గొల్చెదన్.

ఉ. ఆది కవీంద్రచంద్రుఁడగు నార్యుని నన్నయఁ దిక్కయజ్వనున్
మోదముతోడ నెఱ్ఱనను బుణ్యచరిత్రుని బోతరాజు వి
ద్యాదయితుండుగాఁ బరగు నాపిన వీరన భాస్కరార్య శ్రీ
నాథునిఁ బెద్దనన్ సుకవి నాచన సోమునిఁ బ్రస్తుతించెదన్.

## అంకితము

మ. కనులన్ జూపుల సద్దయారసము చిన్కన్ సుందరాస్యంబునం
దున భాస్వద్దరహాస చంద్రికల కాంతుల్ నిండ శాంతంబు మో
మున స్పష్టంబుగఁ గానుపింప నవసమ్మోదంబుతో సీత నా
యనుజున్ గూడి వెలుంగు రామునకుఁ గావ్యశ్రీని నర్పించెదన్.

## గురుస్తుతి

మ. విమలాద్వైత మత ప్రబోధ మహిమన్ వేదాంత సద్బోధనన్
సుమనః ప్రస్తుత కీర్తి శంకరుఁడు సుశ్లోకుండు పాషండ ధూ
ర్తమతానీకములన్ జయించి యిల విధ్వంసమ్ముఁ గావించి ధ
ర్మ మహా పీఠములిందు నిల్పె మతధర్మంబెల్ల గాపాడగన్
సుమతిన్ శంకర సద్గురూత్తముని సంస్తుత్యున్ మదిన్
గొల్చెదన్.

—0—

# గాయత్రీ రామాయణము

శ్లో॥ తపస్స్వాధ్యాయ నిరతం తపస్వీ వాగ్విదాం వరమ్
నాదర పరిపప్రచ్ఛ వాల్మీకిర్ముని పుంగవమ్.॥ (1-1)

శ్లో॥ సహత్వా రాక్షసాన్ సర్వాన్ యజ్ఞఘ్నాన్ రఘునందనః
ఋషిభిః పూజితస్సమ్యగ్యథేంద్రో విజయీ పురా. ॥ (1-24)

శ్లో॥ విశ్వామిత్ర స్సధర్మాత్మా శ్రుత్వాజనక భాషితమ్।
వత్సరామ ధనుః పశ్య ఇతిరాఘవ మబ్రవీత్.॥ (1-32)

శ్లో॥ తుష్టా వాస్యత దా వంశం ప్రవిశస్య విశాం పతేః।
శయనీయం నరేంద్రస్య తదాసాద్య వ్యతిష్ఠత.॥

శ్లో॥ వనవాసం హి సంఖ్యాయ వాసాంస్యాభరణానిచ।
భర్తారమనుగచ్ఛన్త్యై సీతాయై శ్వశురో దదౌ॥ (2-125)

శ్లో॥ రాజా సత్యం చ ధర్మశ్చ రాజా కులవతాం కులమ్।
రాజా మాతా పితా చైవ రాజాహితకరో నృణామ్॥ (2-152)

శ్లో॥ నిరీక్ష్యస ముహూర్తం తు దదర్శ భరతో గురుమ్।
ఉటజే రామ మాసీనం జటామణ్డల ధారిణమ్॥ (2-176)

శ్లో॥ యది బుద్ధిః కృతా ద్రష్టు మగస్త్యం తం మహామునిమ్।
అద్యైవ గమనే బుద్ధిం రోచయస్వమహామతే॥ (3-11)

శ్లో॥ గచ్ఛశీఘ్రమితో రామ సుగ్రీవం తం మహాబలమ్।
వయస్యం తం కురు క్షిప్ర మితో గత్వాద్య రాఘవ॥ (3-103)

శ్లో॥ దేశకాలౌ భజస్వాద్య క్షమమాణః ప్రియాప్రియే।
సుఖదుఃఖ సహః కాలే సుగ్రీవ వశగో భవ॥ (4-42)

శ్లో॥ వంద్యాస్తేతు తపస్సిద్ధా స్తపసా వీతకల్మషాః।
ప్రష్టవ్యా చాపి సీతాయాః ప్రవృత్తిర్విన యాన్వితైః॥ (4 69)

శ్లో॥ స నిర్జిత్య పురీం శ్రేష్ఠాం లంకాం తాం కామరూపిణీమ్
విక్రమేణ మహాతేజా హనూమాన్ కపిసత్తమః॥ (5-12)

శ్లో॥ ధన్యా దేవాస్స గంధర్వాః సిద్ధాశ్చ పరమర్షయః
మమ పశ్యంతి యే నాథం రామం రాజీవలోచనమ్॥ (5-38)

శ్లో॥ మజ్జలాభి ముఖీతస్య సా తదాసీన్మహాకపేః।
ఉపతస్థే విశాలాక్షీ ప్రయతా హవ్యవాహనమ్॥ (5-72)

శ్లో॥ హితం మహార్థం మృదు హేతు సంహితం
వ్యతీత కాలాయతి సంప్రతి క్షమమ్॥
నిశమ్య తద్వాక్య ముపస్థిత జ్వరః
ప్రసఙ్గవానుత్తర మేత దబ్రవీత్॥ (6-18)

శ్లో॥ ధర్మాత్మా రాక్షసాం శ్రేష్ఠః సంప్రాప్తోఽయం విభీషణః।
లఙ్కైశ్వర్యం ధ్రువం శ్రీమానయం ప్రాప్నోత్యకణ్టకమ్॥
(6-56)

శ్లో॥ యోవజ్రపాతాశని సంనిపాతా
న్నచుక్షుభే నాపిచచాల రాజా
సరామ బాణాభిహతో భృశార్త
శ్చచాల చాపం చ ముమోచ వీరః॥ (6-71)

శ్లో॥ యస్య విక్రమ మాసాద్య రాక్షసా నిధనం గతాః
తం మన్యే రాఘవం వీరం నారాయణ మనామయమ్॥ (6-89)

శ్లో॥ న తేదదృశిరే రామం దహన్తమరి వాహినీమ్।
మోహితాః పరమాస్త్రేణ గాంధర్వేణ మహాత్మనా॥ (6-111

శ్లో॥ ప్రణమ్య దేవతాభ్యశ్చ బ్రాహ్మణేభ్యశ్చమైథిలీ।
బద్ధాఞ్జలి పుటాచేద ముచాచాగ్ని సమీపతః॥ (6-173)

శ్లో॥ చలనా త్పర్వతేన్ద్రస్య గణాదేవాశ్చ కంపితాః
చచాల పార్వతీ చాపి తదాశ్లిష్టా మహేశ్వరమ్॥ (7-22)

శ్లో॥ దారాః పుత్రాః పురం రాష్ట్రం భోగాచ్ఛాదన భోజనమ్।
సర్వమేవా విభక్తంనో భవిష్యతి హరీశ్వర॥ (7-32)

శ్లో॥ యామేవ రాత్రిం శత్రుఘ్నః పర్ణశాలాం సమావిశత్
తామేవ రాత్రిం సీతాపి ప్రసూతా దారకద్వయమ్॥ (7-71)

శ్లో॥ సత్యమేతద్ విదిత్వాతు శ్రోతవ్యం నియతాత్మభిః
గాయత్ర్యాశ్చ స్వరూపం తద్ రామాయణ మనుత్తమమ్॥

శ్లో॥ ఇదం రామాయణం కృత్స్నం గాయత్రీబీజ సంయుతమ్
త్రిసంధ్యం యః పఠేన్నిత్యం సర్వపాపైః ప్రముచ్యతే.

గాయత్రీ రామాయణము సంపూర్ణము.

—0—

# కళ్యాణ కారక యంత్రరాజము

యంత్రరాజాయ విద్మహే వరప్రదాయ ధీమహి తన్నోయంత్రః ప్రచోదయాత్

# కళ్యాణ ప్రద మంత్ర రాజము

**ఓం ఐం హ్రీం శ్రీం కామేశ బద్ధ మాంగళ్య సూత్రశోభిత కంధరాయై నమః**

**అవివాహితులైన వారు స్త్రీ పురుష భేద రహితంగా ఎవరైనా సరే తమ గోత్ర నామాలపై తమ ఆర్థిక పరిస్థితిని అనుసరించి యీ క్రింది లోహాలపై ఏ లోహంపై అయినా యంత్రాన్ని చెక్కించుకుని సిద్ధిచేసిన యంత్రాన్ని ధరించి మండల, ద్విమండల, త్రిమండల దీక్షాకాలం పై కళ్యాణ కారక మంత్రాన్ని జపించి అనంతరం ఉమామహేశ్వర స్తవాన్ని మూడు సార్లు పారాయణ చేసుకుని శుభాలను పొందవచ్చును.**

| | | |
|---|---|---|
| వాదీ వెండిపై ధారణా యంత్రం | రు. | 150-00 |
| త్రిలోహాలపై | రు. | 300-00 |
| బంగారంపై | రు. | 3,500-00 |


వివరాలకు :

**పురాణపండ రాధాకృష్ణమూర్తి**

జయశ్రీటాకీస్‌రోడ్-హోటల్ సూర్య ప్రక్కన

డోర్ నెంబర్ 29-6-13 డి, రాజమండ్రి-4.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

ఓం శ్రీపరబ్రహ్మణే నమః
శ్రీ మహా గణాధిపతయే నమః
శ్రీ గురుభ్యో నమః

# శ్రీమద్రామాయణ కథా సుధా లహరి

## బాలకాండ

కం. శ్రీ మనోమోహన మంగళ
కోమల దివ్యస్వరూప! కోసలభూపా!
శ్యామల నీరదదేహా!
రామా! రామాభిరామ! రఘుకులసోమా! 1

కం. శ్రీ రఘురాముని పావన
చారిత్రము నారదుండు సంతోషమునన్
గోరి యెరింగించె నిటు ల
పారత వాల్మీకి మునికి ధార్మిక మతికిన్. 2

సీ. తగఁ దపస్స్వాధ్యాయ తత్పరునిఁ దపస్వి
వాగ్విదు నారదు భక్తిఁ గాంచి
వాల్మీకి సన్ముని ప్రమదంబున నడిగె
సాంప్రతము జగతి సద్గుణుండు
ధర్మజ్ఞుఁడు సదా కృతజ్ఞుండు విబుధుండు
సర్వభూతహితుఁడు సత్యవాది
ఆత్మవంతుఁడు ఘనుఁ డనసూయకుండెవ
రనగఁ దెలిపె సురమునివరుండు

గీ. ప్రథితుఁ డిక్ష్వాకు వంశప్రభవుఁడు వాగ్మి
బుద్ధిమంతుండు సద్ధర్మమూర్తి బలుఁడు
సత్యసంధుండు సకల ప్రజాహితుండు
రాముఁ డనఘుఁడు రామాభిరాముఁడనియె. 3

కం. సరయూ తీరమునందున
సురుచిరవైభవము తోడ సురపుర మనగన్
ధరణీ భూషణమగుచును
స్థిరత నయోధ్యాపురంబు చెలగుచు నుండెన్ 4

గీ. మను వినిర్మితమైన యా మహితపురము
రమ్య సువిశాల కోసల రాజధాని
శత్రుదుర్భేద్యమగుచుఁ బ్రశస్తమగుచుఁ
గోటగోడల బురుజులఁగూడి యొప్పు. 5

గీ. అచటి సౌధంబు లంబర మంటుచుండు
సుందరోద్యాన వనములు శోభఁ గూర్చుఁ
జారు కాసారముల్ సంతసంబుఁ గూర్చు
వెలయు క్రీడాగృహంబులు వింతఁగూర్చు. 6

సీ. అచటి భూసురులు వేదాభ్యాస జడుఁడైన
బ్రహ్మకు విద్యనేర్పంగఁ జతురు
లచటి రాజులు కేవి హరిహరాదులకైనఁ
గదన విద్యలనెల్లఁ గరుప నిపుణు
లచటి వైశ్యులు ధనమప్పుగా మెప్పుగా
నెంతైన ధనదునకీయ దక్షు
లచటి శూద్రులు పంటలన్నింటిఁ బండించి
ప్రజల యాకలిమంటఁ బాపఁగలరు

గీ. వివిధ కళలకు శారదా పీఠమగుచు
సకల సౌభాగ్య మంగళ సదనమగుచుఁ
బొసగఁ బాడిపంటలు పొంగిపొరలుచుండఁ
బ్రథితిఁగనె నయోధ్యాపురవరము ధరణి. 7

గీ. నిర్ఝరులు పార నొప్పుచు నింగినంటి
ధరను దిరిగెడి గిరులన సురగజంబు
సరకుసేయక మయి మదజలము గార
మందయానంబుల నలరు మత్తకరులు. 8

గీ. శీఘ్రగమనంబుఁ జిత్రవిచిత్రగతులఁ
గలిగి రవిరథ సప్తాశ్వములను మించి
భవ్య కల్యాణ పల్యాణ బద్ధ భద్ర
పటు జవన హయంబులు పురిఁ బ్రబలియుండు. 9

గీ. గురుతరోన్నత స్యందనకోటి పురిని
లలిత రథ్యాల హాటకా కలిత లసిత
వాటికలనేగఁ జూర్ణముల్ పైకిలేచి
భాను కిరణాళిఁ గాంచన ప్రభలనింపు. 10

ఉ. సుందర చంద్రకాంత మణిశోభితసౌధ తలంబు లందు నా
నందముతోడఁ గన్యకలు నాట్యము సల్పగ దివ్యభామినుల్
చందన గంధులన్ గనుచు సంతసమందుచు సత్ప్రసూనముల్
చిందగఁ బైనఁ జల్లెదరు చిత్రముగా జనులెల్ల జూడగన్. 11

ఉ. తాల రసాల సాల వట దంత తమాల లవంగ లుంగ హిం
తాల కపిత్థ చందన కదంబ మధూక శిరీష నింబ త
క్కోల పలాశ ముఖ్య తరుకుంజ సముజ్జ్వల పుష్పమంజరీ
జాల సుగంధ బంధుర విశాల వనావళి యొప్పు నప్పురిన్. 12

గీ. చారు చంపక మల్లికా సరళ వకుళ
కుందమందార కల్హార కుముద జలజ
కరక కరవీర కురవక క్రముక ముఖ్య
పుష్ప సురభిలోద్యానముల్ పురినిఁ జెలఁగు. 13

గీ. వివిధ శస్త్రాది విద్యా ప్రవీణులగుచు
సమర చాతుర్య గాంభీర్య శౌర్య వీర్య
ధుర్యులై రిపుగర్వ విదారకోరు
బాహుబలభాసితులు పురి ప్రముఖ భటులు. 14

సీ. నలినాక్షి ! నాకిమ్ము నల్లకల్వల దండ
రాతిరి రమ్మోయి రవ్వ కాఁడ !
పూబోఁడి ! గోరంట పూబంతు లిత్తువా
వడి వాడి చెడునోయి పడుచువాఁడ !
ఇంతిరో ! యీ లతమేల పుష్పింపదు ?
వర్షముల్ లేవోయి వన్నెకాఁడ !
ముద్దియ ! యీతమ్మి ముద్దాఁడ నిత్తువ ?
అందరు చూతురా ? అందగాఁడ !

గీ. వెలది ! దాచిన విరియిమ్ము వేళరమ్ము
తరుణి ! నీ పుష్పలతఁగొందుఁ దగునె కొనఁగ ?
ననుచుఁ బుష్పలావికలతోఁ గొనుచు విరులు
విటులు నర్మోక్తులాడుదు రిటుల నగుచు. 15

గీ. అలరుబోఁడులు గులుకు చాతుర్యర మొలక
మొలక నవ్వుల పువ్వులఁ జెలఁగి రువ్వి
వలపు చూపుల తూపులఁ గలత రేప
మరులుగొని చేరి విరివిగా విరులుగొనుచుఁ
బలుకరింతురు మన్మధ భటులు విటులు. 16

మ. సరయూతీర విహారవేళఁ దరుణుల్ సంతోష మొప్పారగా
వరభూషాంబరముల్ వటిన్ వదలి
మేల్ వస్త్రంబు లర్ధాంగముల్
సరిగన్ గన్పడఁ గట్టి యొండొరులు
హస్తంబుల్ దగన్ బట్టుచున్
దిరుగన్ చన్నులు చొకళించు మునుగన్
దీపించు లావణ్యముల్. 17

మ. పురకాంతల్ జలకంబులాడి మయిపై పూతల్ పటీరంబు క
స్తురి బొట్టుల్ గుచసీమనుండు పునుగున్ దోయంబులన్ జేరి బం
ధురగంధంబులు వ్యాప్తినొంద జలముల్ దోరంపు గుంభంబులన్
గరితల్ గొంచును వత్తురా నడుము గుల్కన్ గుబ్బలల్లాడగన్.18

గీ. వేదవేదాంగవేత్తలు విబుధవరులు
కవులు గాయకులు నటులు ఘనులు వివిధ
భవ్యకావ్యేతిహాస భావజ్ఞు లెలమి
నయ విశారదులు గల రనఘులు పురిని. 19

గీ. దానజలములు కరి మదధార లెపుడు
కారి పారుచు నేరులై కలయ నదినిఁ
గప్పురపు తావి ఘుప్పునఁ గమ్ము కొనగ
సరయు వరదల సురనది సమతఁగాంచు. 20

మ. సరయూ హ్రాదిని సారసారణుల సస్యశ్యామలంబై కడున్
బురిఁ గేదారములందు ధాన్యములు బల్
ముక్కారులున్ బండగా
సిరులున్ వానలజల్లులై కురియగా శ్రీమంతులై భూసురుల్
వరయజ్ఞంబులఁ బుణ్యకార్యముల నొప్పన్ జేతు రెల్లప్పుడున్.

కం. శ్రీకరమై శుభకరమై
ప్రాకట వైభవయుతమయి రమణీయంబై
నాకపురంబున కెనయై
సాకేతపురంబు వఱలు జగతి నుతింపన్. 2

ఆ.వె. వనజభవుని నగర వైభవంబును బొంది
భవుని వెండికొండ ప్రభలఁ గూడి
కమల విభుని నగర కలిమినిఁ గలిగియు
భువి నయోధ్యపురము పొలుపుఁ గాంచె. 2

గీ. తత్పురంబేలు ఱేఁడు సద్ధర్మమూర్తి
శౌర్య గాంభీర్య చాతుర్య ధైర్య వీర్య
విమల మంగళ గుణగణ విలసితుండు
ప్రథితుఁ డతఁడు దశరథ భూపాలవరుఁడు. 2

సీ. తన భవ్య సత్కీర్తి ఘనచారుచంద్రికల్
జగముల వ్యాపించి శాంతిఁ గూర్ప
తన దాన విస్ఫూర్తి తగఁ గల్పకము మణిన్
సురభినిఁ జీకట్ల స్రుక్కఁ జేయ
తన శౌర్య సందీప్తి దినకర బింబమున్
వెలవెలఁ బోఁజేసి వెలితిఁ గూర్ప
తన నీతి విభవంబు ధరనెల్ల జనులకు
సంతత సంతోష సౌఖ్యమీయ

గీ. తన మహితగుణ పారిజాత ప్రసూన
లలిత పరిమళ మంతట నలముకొనుచు
ముదముగూర్ప రహి యయోధ్యపురము నేలు
చారుతరమూర్తి దశరథ చక్రవర్తి. 2

సీ. ఆదరింప దెప్పు డవినీతి చరితుల
నాదరించుఁ గవుల నార్యవరుల
రక్షింప దెప్పుడు రాజవిద్రోహుల
రక్షించు శరణన్న ప్రబలరిపులఁ
గరుణింప డేరీతిఁ గలుష వర్తనులను
గరుణించు నర్థులఁ గల్పకముగ
భయమంద డరుసుల భంజనంబునఁ ద్రుంప
భయమంద సత్యంపు పలుకు పలుక

గీ. చేరి పోషింప డార్గురు వైరివరుల
భక్తిఁ బోషించు సతతంబు బ్రాహ్మణులను
సూర్యవంశాబ్ధిచంద్రుండు శౌర్యధనుఁడు
ధర్మపాలన దక్షుండు దశరథుండు. 26

గీ. రమ్య దశరథ రాజేంద్ర రాజ్యమందు
సర్వసంపదలొప్పఁ బ్రశాంతిరొప్ప
సతత సద్ధర్మ వర్తన చరితులగుచు
సౌఖ్యములఁ దేలుచుందురు సకల జనులు. 27

గీ. కోరి యల త్రిశక్తులను జేకొనిన యట్లు
మాన్య సౌజన్య కౌసల్య మహిత చరిత
భవ్య సౌందర్య కైకేయిఁ బరమసాధ్విఁ
గుల పవిత్ర సుమిత్రఁ గైకొనియె సతుల. 28

శా. శ్రీమంతంబగు నా యయోధ్య పురమున్ శ్రేష్ఠుండు ప్రాజ్ఞుండునున్
ధీమంతుండగు ఱేడు పంక్తిరథుఁడున్ దేజంబుతో నేల స
త్ప్రామున్ బత్నులు ముప్వురున్ గొలుతురా కౌసల్య కైకేయి యా
భామారత్నము నా సుమిత్ర సతి సౌభాగ్యంబులన్ దేలుచున్.

గీ. మధుర లీలను సతులతో మదన కదన
గతులఁ దేలుచు శృంగార చతుర వచన
రచన లలవడ భోగముల్ రహి వహించె
చారుమూర్తి యా దశరథ చక్రవర్తి. ౩౦

సీ. మహితులౌ ధృష్టియు మంత్రపాల విజయా
శోకుల్ జయంతుండు సుమతియైన
యర్థసాధకుఁడు మహాత్ముఁడు సిద్ధార్థుఁ
డనఘుఁడైన సుమంత్రుఁ డనఁగఁ బరగు
సప్తసంఖ్యాకులౌ నాత్మసచివులెల్ల
బాయకఁ దననెప్పు భక్తిఁ గొలువ
సప్తమూర్తి యుతుఁడౌ నా శంభుఁడో యన
శశ్వదైశ్వర్య విస్ఫారుఁ డగుచుఁ

గీ. వెలిగి జనులను గన్నబిడ్డల విధాన
భాసురేక్ష్వాకు సద్వంశ వార్ధిపూర్ణ
చంద్రుఁ డౌచుఁ బాలించె రాజ్యంబు మిగుల
ధర్మమార్గానువర్తియై దశరథుండు. ౩౧

గీ. ప్రాజ్యసామ్రాజ్యధుర్యుఁడై ప్రభువరుండు
సరస శృంగారచతురుఁడై సతులఁగూడి
సకల సౌఖ్యంబు లందుచు సంతసమున
సుతుఁడు లేడని మదిలోన సుమతి తలచి. ౩౨

గీ. అరయ "పుంనామ నరకంబు"నందు నుండి
కాచువాఁడిలఁ బుత్రుండుగాదె జగతి!
పాత్రుఁడగు పుత్రుఁడున్న సంభావ్యముగను
వెలిగి చరితార్థమౌఁ దండ్రి జీవితంబు. ౩౩

కం. సుగతిని గలిగించు సుతుఁడు
జగమునఁ గలిగించు మోదము సరిగ "నపుత్ర
స్యగతిర్నాస్తి" యటంచున్
నిగమంబులు పల్కఁగాదె నిర్మల ఫణితిన్. 34

గీ. అనుచుఁ జింతించి యంత ధరాధిపుండు
శిష్ట గుణు శ్రేష్ఠుఁ గాంచి
యభిమతంబును దెలుపంగ ననియె రాజ!
ఇష్టఫలమందు పుత్రకామేష్టి సలిపి. 35

మ. అని యాశిష్ట మునీంద్రుఁడున్ బలికి
ఋశ్యశృంగు నాధ్వర్య మం
దున యాగంబును సల్పుమన్న జననాథుం
డా పుత్రా మంత్రులన్
జనులన్ గూడియు నిశ్చయించెఁ గ్రతువున్
సల్పంగ సద్భక్తి నా
మునిచంద్రున్ గొనివచ్చె శాంతిసతితోఁ
బుణ్యాత్ము మోదంబునన్. 36

కం. శాంతా కాంతాయుతుఁడై
సంతోషముతో మహర్షి చనుదెంచంగా
నింతులతోఁ గూడి ధరా
కాంతుఁడు మణిపీఠినుంచి ఘనముగఁ గొలిచెన్. 37

గీ. రాజమందిరంబందున రాజవరుఁడు
భక్తి నమ్మహర్షి వరదంపతుల నుంచి
వారి యానఁ గ్రతువున కేర్పాట్లు సలుప
మంత్రివర్యుల నియమించె మనుజ విభుఁడు. 38

గీ. ప్రథితమౌ దివ్య శుభముహూర్తంబునందు
విమల వేదస్వరూపులు విప్రవరులు
యాజకులు మునియానతి యాగమపుడు
విధివిధానంబుగా మొదల్ పెట్టిరచట. 39

గీ. యాగ నిర్వహణోచిత వ్యంజనాది
సకలవస్తు సంభారముల్ సక్రమముగ
నచట సమకూర వివిధ దేశాధిపతులు
విభుని పిలుపున కలరి వేవేగరాగ. 40

గీ. భక్ష్యములు భోజ్యములు లేహ్యపాయసములు
చోష్యములు వివిధాపూప సూపములను
శుచియు రుచియును గూర్ప భూసురులు మెసవి
ప్రీతి సంతృప్తిఁ గాంచిరి విమలమతులు. 41

గీ. పావనామల ధూమమంబరము నిండ
సుస్వరయుత వేదరవంబు సుభగమగుచు
శ్రావ్యముగను గర్జిల్లగ సవనశిఖియుఁ
దాండవంబాడె నాయజ్ఞకుండమందు. 42

ఉ. శ్రీరమణీ మనోహరుఁడు శ్రీహరి భాసుర శేషశాయియై
క్షీరపయోధినుండ సరసీరుహ జాత సమేతులై సురల్
చేరి పదాబ్జముల్ గొలువ శ్రీపతి వారి భయంబుఁదీర్చె సం
హారమొనర్ప రావణు మహాత్ముఁడు పుట్టె
దనంచుఁ బల్కియున్. 43

గీ. కమలగర్భునిఁ గూర్చి రాక్షస విభుండు
దపము సలిపెడి తరి మున్ను తనకు మరణ
మెవరిచేత లేకుండగ నెఱుకపఱచు
నాడు తెలుపంగ మఱచెను నరులఁగపుల. 44

గీ. చంప రావణు సదవకాశంబు గల్గె
భయము వలదింక దశరథ ప్రభువరుండు
క్రతువు సద్భక్తి సంతాన కాంక్షతోడ
సలుపుచున్నాడు సురలార! చెలువుమీర. 45

కం. నరరూపంబునఁ బుట్టెద
నరనాయకుఁడౌ దశరథనాథుని యింటన్
సురలార! పుట్టుడిక వా
నరులై భల్లుకము లౌచు నయముగ భువిలోన్. 46

గీ. అనుచుఁ గరుణతో శ్రీహరి యానతీయ
వనజ గర్భాది సురవరుల్ భక్తితోడ
విష్ణుపావన పాదార విందములకు
వందనములు సల్పి జని రానందమొప్ప. 47

ఆ.వె. పుణ్యహోమమందుఁ బూర్ణాహుతీయంగ
సకల జనులు మ్రొక్కి జయమనంగ
నంత వింతఁ గూర్చ నగ్నిహోత్రుఁడు వచ్చి
పాయసాన్న కనక పాత్రనిచ్చె. 48

మ. "ధరణీనాయక! పాయసాన్నమును సద్భక్తిన్ ప్రసాదంబుగాఁ
బరమానందముతోడఁ బత్నుల కికన్ భక్షింపగా నిమ్ము శ్రీ
హరి పుత్రాద్భుత భవ్యగాత్రులును
బుణ్యాత్ముల్ మహావీరులౌ
వర పుత్రుల్ ముదమొప్పఁ బుట్టెదరయా
పాత్రంబు గొమ్మా" యనన్. 49

గీ. పాయసాన్న పాత్రంబును బాత్రుఁ డనుచుఁ
బతికి నీయ సంప్రీతిని సతులఁ బిలిచి
రెండు సమభాగముల్ చేసి ప్రేమనిచ్చె
నపుడు గౌసల్యకును గైకమాత్మజకును. 50

గీ. వారు తమ కిచ్చినట్టి యా పాయసమును
సమము సగమును జేసియు సవతియైన
సతి సుమిత్రకు నిచ్చి సమ్మతినిఁ దినగ
గర్భవతులైరి వింతగాఁ గాంతలంత. 51

సీ. మేల్మి బంగారుకు మెఱుగు పెట్టిన యట్లు
కనకాంగులకు దేహకాంతులొప్పెఁ
దెలికల్వ రేకుల వెల్లు వెన్నెలవోలె
నింతుల కనులు దెల్పెక్కి మెఱసెఁ
గాంచనాద్రుల మీఁది ఘనసంచయము మాడ్కి
చెలుల చన్మొనలంచు నలుపుమించెఁ
బుట్టపై శయనించు భుజగంబు రీతిగా
వనితల నూగారు నునుపుదోఁచెఁ

గీ. గమల నయనల నడుములు గాననయ్యె
మత్తగజయానల నడలు మందమయ్యెఁ
బ్రమదలకు నంత వేవిళ్ళు ప్రచురమయ్యె
దశరథ సతులు గర్భముల్ దాల్చునపుడు. 5[illegible]

కం. శ్రీమంతమయిన మంగళ
సీమంతంబును సతులకు శ్రీలను గూర్పన్
భామారత్నము లందరు
ప్రేమంబున సల్పిరంత విధ్యుక్తముగన్. 5[illegible]

సీ. కల్యాణి సౌశీల్య కౌసల్య సౌజన్య
చైత్రమాసమున వసంతమందు
శుక్లపక్షంబున శుభకరమైన పు
నర్వసు యుక్తమా నవమి తిథిన

భానువాసరమందు భవ్య కర్కాటక
లగ్నంబునందున లక్షణముగ
నారాయణాంశతో శ్రీరాము నభిరాము
నిందీవరశ్యాము నింతి కనియె.

గీ. భద్రలక్షణుఁ గైకేయి భరతుఁగనియె
వరపవిత్ర సుమిత్ర యిర్వురను సుతులఁ
గనియె లక్ష్మణు శత్రుఘ్ను లనఁగఁబరగు
దివ్యరూపులఁ బిదప నా దివిజు లలర. 54

మ. సురలా కల్పకసత్ప్రసూనముల సంశోభించు దోసిళ్ళతో
విరివానల్ గురిపించి రంత భువిపై వేవేగ దేవాంగనల్
పరమానందముతోఁడ బాడిరటు శ్రావ్యంబుగా గీతముల్
వరనాట్యంబులు సల్ప దుందుభి సురావంబుల్స
మ్రోగెన్ గడున్. 55

గీ. పొంగె సురగంగ యుల్లాసమున మునింగి
మోదజలధి ముల్లోకముల్ మునిగి తేలె
మునుల మానస జలజముల్ దనర విరిసె
సుతుల నల్వుర ముగ్గురు సతులు గనఁగ. 56

మ. అరయన్ శేషుని యంశ లక్ష్మణుఁడు
చక్రాంశాన శత్రుఘ్నుఁడున్
మురిపంబొప్ప సుమిత్రకున్ బొడమిరా
పుత్రుల్ సుపాత్రుల్ దగన్
భరతుం డొక్కఁడు గైకకున్ గలిగె సత్ప్రాజ్ఞుండు శంఖాంశచే
హరియే పుట్టెను రాముఁడై దనుజ సంహారంబుఁ గావింపగన్.

గీ. భవ్య పూర్వ సత్పుణ్యార్థ ఫలములైన
పుత్రులను నల్వురను గని మోదమంది
ధన కనక వస్తు వాహన ధాన్యములను
విప్రవరులకు నిచ్చె సంప్రీతి విభుఁడు. 58

గీ. పది దినంబుల పిదప భూపతికిఁ బురుడు
వెడలె నా వశిష్ఠాదుల వేడ్కఁ బిలిచి
జాతకర్మాది సకల సంస్కారములను
దగిన రీతిని జరిపించె దశరథుండు. 59

గీ. రమణి కౌసల్య సుతునకు రాముఁడనుచు
బడతి కైకేయి పట్టికి భరతుఁడనుచు
లలి సుమిత్ర నందనులకు లక్ష్మణుండు
మరియు శత్రుఘ్నుఁ డనుచు నామముల నుంచ. 60

గీ. రాము సుకుమారు మదనాభిరాము శ్యాము
నమల శుభనాము సూర్యవంశాబ్ధి సోము
లలన లంత బంగారపూయెలల నునిచి
యూపుచును జోలపాడిరి యువిదలిట్టుల, 61

కం. జోజో! పద్మదళేక్షణ!
జోజో! సుకుమార! ధీర! జోజో! శ్యామా!
జోజో! దశరథనందన!
జోజో! మదనాభిరామ! జోజో! రామా! 62

గీ. హృద్య వేదాది విద్యానవద్యులగుచు
సకల శస్త్రాస్త్ర విద్యల శాస్త్రములను
వివిధ కళలను నేర్చి ప్రవీణులైరి
మహిత దశరథ రాజకుమారులంత. 63

మ. సరిగా నల్వుర పుత్రులన్ దశరథక్ష్మాజాని ముద్దాడుచున్
మురిపం బొప్పగఁ జూచుచుండఁ గళలన్
మోదంబుతో నేర్చి యా
సురసంసేవ్యులు శుక్లపక్షశశులై శోభిల్లి వర్ధిల్ల భూ
వరుఁడా రామునిఁ బ్రాణమో యనఁగనున్
వాత్సల్య సంపూర్ణుఁడై. 64

సీ. మంత్రులు బుధులు సామంతులు బ్రాహ్మణుల్
హితులుఁ జారులు పురోహితులు గవులు
నటులు పౌరులు దండనాథులు బంధువుల్
పరివార జనములు వైణికులును
వందిమాగధులుఁ బౌరాణికోత్తముల్
గణికలు సద్భటుల్ గాయకులును
దగు నాసనంబులఁ దనరారుచుండగ
సతులుండ సరసన సతులఁగూడి

గీ. అలర సింహాసనాసీనుఁ డగుచు మిగులఁ
ప్రస్తుతుల నంది యింద్రవైభవముతోడఁ
గోసలేంద్రుండు గొలువుండఁ గుశికసుతుఁడు
వచ్చి దీవింపఁ బల్కె నా ప్రభువరుండు. 65

కం. స్వామిరా! తమ యాగమనము
చే మామక మాసనంబు చెలువుగఁ బొంగెన్
శ్రీమంతమయ్యె రాజ్యము
మా మందిరము శుభదమయి మహితంబయ్యెన్. 66

గీ. అరయ నర్ఘ్యపాదంబుల నధిక భక్తి
యిచ్చి పూజించి యాసనం బిచ్చి వచ్చి
యాగమన కారణము విభుఁడడుగఁ దెలిపె
యజ్ఞరక్షణవిధము మహర్షి యంత. 67

గీ. అనగ భయమంది దశరథ జనవిభుండు
బాలుఁ డితడు దనుజుల నేపగిదిఁ జంపు
రామచంద్రునిఁ బంపఁగోరంగ వలదు
ఆర్య! నేవత్తుఁ గ్రతురక్షణార్థమింక. 68

గీ. అనుచుఁ బంక్తిరథుఁడు వల్కవినుచు నవ్వి
పలికె గాధేయుఁ డోరాజ! భయము వలదు
బాహుబలగర్వమత్తులు పాపులైన
దనుజులకు జంప రాముఁడే తగును వినుము. 69

మ. అని రాజేంద్రుని నూలుకొల్పి తనతో
నారామ సౌమిత్రులన్
గొని గాధేయుఁడు వోవుచున్ దగఁ
బ్రియోక్తుల్ వల్కుచా కాననం
బున మోదంబునఁ దెల్పె బలాతి బలలన్ ముఖ్యం
బులౌ విద్యలన్
ఘనుఁడా రాముని కంతఁ దాటకినిఁ జక్కన్
జూపె ఘోరాకృతిన్. 70

గీ. కౌశికుఁడు చూపి యా దైత్యకాంతనచట
జంపు మనఁగఁ గాకుత్స్థుండు సత్వరముగ
జాపమెక్కుపెట్టియు నొక్కసాయకమున
నురముపై వేయఁ గూలెను సురలు వొగడ. 71

గీ. దనుజ వనితను వధియింప మునివరుండు
మిగుల నానందమందుచు మేటి వీరు
రామచంద్రునిఁ బొగడుచుఁ గ్రమముగాను
సాగి నడచుచు వాతినాశ్రమముఁ జేర్చె. 72

గీ. దినమణి కులమణి యయిన ధీరవరుని
రాముని హరినీలమణి సత్ప్రభలఁగాంచి
జపతపంబులు వదలి యాశ్చర్యమొప్పఁ
బరవశులయి రయ్యాశ్రమ పరమ మునులు. 73

కం. మునివరుఁ డంతట రాముని
గని యనియె వినుము రఘువర! క్రతు దీక్షను బా
వనవిధిని స్వీకరింతునె?
దనుజుల మాయల నడంచి తప్పకఁ గనుమా! 74

కం. క్రతువటు మొదలయి సాగగ
శ్రుతిరవములు మ్రోయ హోమ సుపవిత్రాగ్నిన్
నుతియింప బుట్టి మంటల
మితముగఁ బైకెగసి పొగలు మింటను నిండన్. 75

కం. వినువీధి నిలిచి యఱచుచు
దనుజులు మారీచఖలుఁడు దాగి సుబాహుం
డును రక్తమాంసము లటు
ముని యజ్ఞస్థలముపైన ముదమునఁ జల్లన్. 76

మ. వినువీధిన్ గల రాక్షసాధముల సంవీక్షించి రాముండు చ
య్యనఁ జాపంబును నెక్కుపెట్టి పయి లక్ష్యం బందుఁ జూపుంచుచున్
ఘనబాణంబుల నాసుబాహుని మృతున్ గావించి మారీచునిన్
వనధిన్ నీటఁబడంగ వేసె దనుజుల్ పారంగ వేగంబునన్. 77

శా. నిర్విఘ్నంబుగ యజ్ఞసత్క్రియల నన్నింటిన్ సమాప్తంబుగా
దుర్వారోజ్జ్వల బాహువిక్రమ సమేతుండై శ్రీరామ చం
ద్రోర్వీనాథసుతుండు గావ విజయం బొప్పారఁ గావించియున్
గీర్వాణుల్ వినుతింపఁ గౌశికుఁడు సంకీర్తించె శ్రీరామునిన్. 78

గీ. మయునిఁ గరమున నిమురుచు మరల మరల
శిరము మూర్కొని రామునిఁ జేర్చిఁ గూర్చి
యక్కునను లక్ష్మణుఁ బొగడె నమ్మహర్షి
మునులు ముదమందఁ గన్నీరు కనులజార. 79

గీ. జనక జనపతి సీతకు ననుగు సుతకుఁ
బరిణయముఁ జేయనెంచి యేర్పాటుఁ జేసి
వేడ్కతో స్వయం వరమటఁ బిలువఁ బనిచె
మీరు రండు పోదము రాకుమారులార!
అనిన వారలు మునిచంద్రు ననుసరింప. 80

గీ. రామలక్ష్మణు లటు వెంటరాగఁ గదలి
పోవుచు వని విశ్వామిత్ర మునివరుండు
కథలఁ జెప్పుచు శ్రమమెందుఁ గలుగనీక
సాగిపోవంగ నొక్క యాశ్రమముఁ గనిరి. 81

గీ. ఆశ్రమ ప్రాంతమునకు వారరుగు దెంచఁ
బరమ పావన శ్రీరామ పాదపద్మ
రజము సోకగ నొకరాయి రమణి యౌచు
వచ్చి పదముల వ్రాలె లావణ్యరాశి. 82

గీ. ఆశ్రమాగతులైన యా యతిథివరులఁ
గొలిచితినఁ గందమూల సత్ఫలములిచ్చెఁ
గాంత, గౌతముండును వచ్చి గౌరవించి
ప్రీతిగ నహల్యను సతిగ స్వీకరించె. 83

వ. పరమానందము దోడఁ గౌశికుఁడు సంభావించి శ్రీరామునిన్
పరుణోత్కత్ష మహల్యగా నెరిగి "చిత్రంబయ్యె శ్రీరామ! నీ
వరపాదంబుల ధూళిసోకి యిటులన్ బాషాణమే కాంతగా
స్థిరమై నిల్చెఁ బదంబులన్ గొలువగా సిద్ధించు నిష్టార్థముల్.

గీ. పరమ పావనములు సౌఖ్యభాజనములు
శుభకరంబులు లలితముల్ సుందరములు
పాపహారములు నీపదపంకజములు
భక్తిఁ గొలువఁ బ్రాప్తింపవే ఫలములెల్ల. 85

గీ. అనుచుఁ గొనియాడి దశరథ తనయు నిటుల
గాధిపుత్రుండు చెప్పె నా కాంతఁ గూర్చి
సతి నహల్య నింద్రుఁడు గోరి జారుఁడగుచుఁ
బొంద నలిగి గౌతముఁ డిరువుర శపించె. 86

గీ. అనుచు నాసతి వృత్తాంతమంతఁ దెలిపి
మెల్లగా ముని వారితోఁ మిథిలఁ జేర
నెరిగి యెదురేగి జనక భూవరుఁడు ప్రీతి
స్వాగతముఁ జెప్పి గొనివచ్చె సాదరమున. 87

చం. జనకుడు రామలక్ష్మణుల శౌర్యము, ధైర్యము, సాహసంబు నా
మునివరుఁ డంతయున్ దెలుప మోదముతోడ నెరింగి వారిఁ బా
వన వర యజ్ఞ భూమికడ భవ్యవనంబున వాసముండఁగాఁ
బనిచియు నన్నిఁ గూర్చి తగువారల నంపెను గౌరవింపగన్.

శా. ఆ రాజేంద్రుఁడు వారి కుత్తమ సపర్యల్ ప్రీతిఁ గల్పింపగా
నా రేయెల్లను హాయిగా గడిపి మర్నాడర్హ కృత్యంబులన్ రా
వారా ముందుగె పూర్తి చేసుకొని విశ్వామిత్ర మౌనీంద్రుతో
శ్రీరాముండును లక్ష్మణుండు జనిరా శ్రీయజ్ఞ సద్భూమికిన్.

సీ. అంగ వంగ కళింగ బంగాళ నేపాళ
భూపాల తనయులు పొలుపుమీర
కాశ్మీర బర్బర గాంధార ఘూర్జర
రాజనందనులు దర్పంబు వెలుగ

సౌవీర సౌరాష్ట్ర సాళ్వ కేరళ చోళ
నరపాల సుతులు విన్నాణ మొప్ప
కరహాట కర్ణాట గౌళ మహారాష్ట్ర
మనుజేంద్ర పుత్రులు ఘనత దోప

గీ. వత్స మత్స్య మద్ర కుకుర పాండ్య పౌండ్ర
మాళవ కురు సింధు విదర్భ మగధ కాశ
ఛేది పాంచాల ద్రవిడాంధ్ర చేరకొంక
ణాది రాజపుత్రులు వచ్చిరలర సిరులు. 90

ఉ. ఆ మిథిలా పురంబున స్వయంవర చారు మహోత్సవంబునన్
భూమిసుతన్ గ్రహింపగను భూపకుమారులు మారులో యనన్
సామజముల్ దురంగములు స్యందనముల్ దగ నందలంబులున్
బ్రేమ యెలర్ప నెక్కి యటు వేగగ వచ్చిరి వైభవంబునన్.

గీ. వివిధ దేశ సమాగత వీర ధీర
శూర సుందర రాజకుమార వరులు
చేరి లసిత సింహాసనాసీను లయిరి
మహిత లలిత స్వయంవర మంటపమున. 32

ఉ. ఆ రమణీ లలామ నవయౌవన కోమల పుష్పగాత్రి యం
భోరుహ చారునేత్రియుగ పూర్ణశశాంక మనోజ్ఞ వక్త్ర, శృం
గార విలాస భాసుర, సుకాంచన నాసిక హంసయాన, యా
ధారుణి జాత సీత, సుమధామముఁ దాల్చి నిల్చె నచ్చటన్.

ఉ. భూవరుఁ డంత లేచి యల భూపకుమారుల నెల్లఁ జూచి, సం
భావనతోడఁ బల్కె నరపాలక బాలకులార! స్వాగతం
బో వర వీరులార! యిటులొప్పుగ మీరరుదెంచ మానసం
బీవిధిఁబొంగె మద్వ్రతము లెల్ల ఫలించె వినుండు శ్రద్ధగన్. 91

సీ. ఇది 'సునాభ' యను మహేశ్వరుని ధనువు
దేవరాజను బూర్వ భూవరుండు
గురుతరంబగు దీని సురవరు లీయంగ
గ్రహియించె మాయింట రమణ కెక్క
దీని నెత్తగలేరు తిలకించి యెవ్వార
లెక్కు పెట్టంగ లేరొక్క రేని
పెక్కండ్రు తెచ్చిరీ వింటి నిచ్చోటికి
సీతమ్మ కదలించె చిన్ననాడె

గీ. చక్కనీవింటిఁ బైకెత్తి యెక్కుపెట్టు
వీరవరు నీ స్వయంవర వేళ నింక
సద్గుణోపేత మాసీత సమ్మోదమునఁ
గోరి వరియించు రాజకుమారులార! 95

కం. శివధనువును సంధింపగ
నవనీశ్వర సుతులు వచ్చిరతి రభసమునన్
భువిపైఁ బాదము లూనుచుఁ
దవులుచుఁ గదిలింపలేకఁ దల్లడమందన్. 96

కం. కోదండము నెత్తెదమని
మోదంబున వచ్చి పట్టి మూల్గుచు నెత్తన్
మీదను బడవేసుకొనుచు
మీదులు చూడగ నవ్విరి మెల్లగ జనముల్. 97

సీ. రాజులైన యీపాత బూజు పట్టిన వింటి
నెక్కుపెట్టగ నొక్కలెక్కయేమి?
త్రిప్పెదఁ బైకెత్తి తుప్పను దులిపెద
గొప్పగా నొప్పెద నిప్పుడింక

నీ మేటి కీపాటి యీ పోటి యేమిటి?
నా పాటి కీచోట సాటి యెవరు?
వీరుండ ధీరుండ విజ్ఞుండఁ బాతురింప
వీరెల్ల జూడంగ వింటినొంతు

గీ. నసుచు నరుదెంచి భుజముల నప్పళించి
గట్టిగా నడుమునఁ దగ దట్టి కట్టి
పంట్లు బిగియించి ధనువును బైకి నెత్తఁ
బోయి పై వేసుకొని పారిపోయె నొకడు. 98

గీ. ఇటుల ముక్కంటి వింటిని నెత్తఁబోయి
భంగపడుచును శృంగభంగంబుగాఁగ
వచ్చి రటు సిగ్గుతోఁ దలల్ వంచుకొనుచుఁ
నెల్ల మొగముల్ దొరలు వెన్ దిరిగి మరల. 99

చం. జనకవిభుండు లేచి యనె శంకరచాపము నెక్కుపెట్టి నా
తనయను బెండ్లియాడఁగల ధారుణిపాలక పుత్రులెవ్వరీ
జనమున లేరె? బాధ యగు సభ్యుల శోభితులైన వీరులే
కనపడకుండ టబ్బురము గార్ముక మెక్కిడ రండు ముందుకున్.

చం. అన విని కౌశికుండు దరహాస సుభాసుర శాంతిసుందరా
ననమునఁ జారుచంద్రికలు నవ్యరుచుల్ విరబూసి చల్లగా
మనమున నున్న భావముల మర్మముఁ దెల్పుచు
నొప్పు చూపులన్
జనవర నందనోత్తముని శ్యాముని రామునిఁ జూచె నంతటన్.

ఉ. ఆముని సుప్రసన్న రుచిరామల భావసుపూర్ణ దృక్కులన్
శ్యామలకోమలాంగుఁడు ప్రశాంతముగాఁ గని మందహాస మా
మోమున మోసులై మొలువ ముందుగ మౌనికి
భక్తి మ్రొక్కి యా
రామను నొకకంటఁ గని రాముఁడు చాపముఁ జేరి చూచుచున్.

మ. ఘననీలోత్పల నీలకోమల లసద్గాత్రుండు శ్రీరాముఁ డా
జననాథాత్మజు లెల్ల వేడ్కఁగనగాఁ జాపంబుఁ బై కెత్తి యా
య్యనఁ దావంచుచు శింగిణిన్ దొడిగి బాహాశక్తితో లాగినన్
దునిగెన్ శర్వశరాసనం బెగసి వార్ధుల్ మ్రోయ
ఘోషంబునన్ 103

గీ. ఫెళ్ళుఫెళ్ళను రవమున విల్లు విరుగ
ఘణఘణా యని గంటలు గదలి మ్రోగ
ఝల్లు ఝల్లన నుల్లము జనకసుతకుఁ
జటచటా యని చప్పట్లు సభను మ్రోగె. 104

గీ. రాము నెమ్మోముఁగాంచి యారమణి సీత
శిరము వ్రాల్చుటకును ముందె సిగ్గుతోడ
నొకరి మొగమును నొకరటు లొరిగి తిరిగి
కనుచు వంచిరి తెల్ల మొగాల దొరలు. 105

గీ. వికసితాంభోజ లావణ్య విలసితంబు
దివ్య శతకోటి సూర్య సందీప్తమయిన
రామవదనంబు నరయుచు రమణి సీత
జనకుఁడును మున్గిరానంద జలధిలోన. 106

గీ. విరుల వానలు దివినుండి కురిసి మెరిసె
విబుధ వధువుల గానముల్ వినగఁ జెలగె
భవ్య మంగళతూర్యారావంబు నెఱసె
నచ్చరల నాట్యములు దోచె నాక్షణంబ. 107

చం. మునివరుఁగాంచి భూవరుఁడు మోదముతోననె భర్గచాపమున్
మనుజుల కెక్కుపెట్టగను మాన్యవరా!
భువి సాధ్యమే? యితం
డినకుల సంభవుండగు నరేశ్వరపుత్రుఁడు గాఁడు విష్ణువే
యని మదినెంతు వీనికి ధరాత్మజ నిచ్చెద నిశ్చయంబుగన్. 108

గీ. భవ్య భవదీయ సత్కృపా భాగ్యమలర
మా కుమార్తెల నలువుర మాన్యవతుల
దశరథేంద్రుని నలువురు తనయులకును
వేడ్క నిచ్చెదఁ బిలిపింతు విభుని ననుచు. 109

మ. ముని యామోదముఁ బొంది పత్రికను
సంమోదంబుతోఁ బంపినన్
దన భాగ్యంబుగ నెంచి పంక్తిరథుఁ డంతన్
బత్నులన్ బుత్రులన్
ఘనులన్ మంత్రుల బంధు మిత్రులను సత్కళ్యాణ
కార్యార్థమై
జనసంఘంబులఁ గూడి యా మిథిలకున్
సంభావ్యుఁడై వచ్చెనన్. 110

గీ. వైభవంబున వచ్చిన పంక్తిరథుని
వేడ్క నెదురేగి కొనివచ్చి విధినిఁ గొలిచి
యర్ఘ్యపాద్యంబు లిచ్చియు నాదరించి
సకల సౌఖ్యంబులను గూర్చె జనక విభుఁడు. 111

గీ. కౌశికుఁడు వశిష్టుఁడు భూకాంతు జనకు
దశరథేంద్రుడు వివాహోచితంబు లయిన
విధుల సల్ప డనంగ వేవేగ నపుడు
పెండ్లి కొడుకును జేసిరి ప్రీతి రాము. 112

గీ. కమల నయనాభిరాము శృంగారరాము
రవికులాంబుధిసోము శ్రీరాము శ్యాము
రత్నపీఠంబుపై నుంచి రమణులెల్ల
మధుర రవములఁ బాడిరి మధువు లొలుక. 113

గీ. మొలకనవ్వులు మొగమున నలరుచుండఁ
గలికి చూపులు మరుని తూపులను నొంచఁ
గులుకు కుచములఁ బయ్యెదల్ జెలువుఁజూప
వేడ్కఁ గలిగించి రతివలా వేళనచట. 114

చం. కరములఁ గంకణంబు లటు ఘల్లున మ్రోయగ రత్నహారముల్
మెరయుచు గబ్బిగుబ్బలకు మేలగు మధ్యన నాట్యమాడగన్
బిరుదుల పైని వేణి బలు వేడుకఁ జిందులు ద్రొక్కఁగొను సుం
దరముగ నాడ నొక్క చెలి తైలముఁగొంచుఁదలంటె వేడుకన్.

గీ. ప్రమదమందుచుఁ బల్లవపాణి యొకతె
పాదుకల రామ మృదు పాద పద్మములకుఁ
దొడిగె గంధామలకముంచెఁ దుమ్మెదలను
గాంతులను మించు నెరులపైఁ గాంత యొకతె. 116

గీ. మంగళస్నాన మొనరింప మగువ యొకతె
వరున కొప్పైన సన్నంపు వలువలిచ్చె
చెలగి నలినాక్షి యొక్కతె నలుగువెట్టె
స్నానమాడించె నొక చారు చంద్రవదన. 117

సీ. తడియొత్తెఁ జక్కఁగాఁ దరళాక్షి యొక్కతె
చంద్రికా ధవళవస్త్రంబు తోడ
ధరియింపగానిచ్చెఁ గరియాన యొక్కతె
యమలంబులైన పీతాంబరములఁ
గలపంబు లలదెను ఘన కుచ యొక్కతె
సిగవైచె నెఱులను జెలువ యొకతె
తిలకంబుఁ దీర్చెను గలకంఠి యొక్కతె
సొంపుగా నుదుటఁ గస్తూరితోడ

గీ. సరగ సంపంగి క్రొవ్విరి సరులఁ దురిమె
సుమలతాతన్వి సిగలోన సురుచిరముగ
రత్నహారంబు మెడవేసె రమణి యొకతె
రవి కులాంబుధి చంద్రుఁడౌ రాఘవునకు. 118

గీ. అగరు ధూపంబులను నించె నతివ యొకతె
మకరకుండలములఁగూర్చె మగువ యొకతె
రత్నకంకణములఁదొడ్గెఁ బ్రమద యొకతె
స్వర్ణకోటీరముంచెను భామ యొకతె. 119

గీ. మంచి మౌక్తికహారంబు మగువ యొకతె
ముద్దుటుంగరంబు వ్రేళ్ళ ముగ్ధ యొకతె
తారహీరహారంబులఁ దరుణి యొకతె
పద్మరాగ పతకమును బడతి యొకతె. 120

గీ. కనక సూత్రంబుఁ గటిపైనఁ గలికి యొకతె
మధుర సుందర మల్లికా మాలలొకతె
మరకత స్ఫీత భుజకీర్తులరయ లలన
లందముగను శృంగారించి రంగకముల. 121

గీ. ధళధళిత సిత నిజవర తరళ సరళ
రుచిర సంవీక్షణోజ్జ్వలరోచు లెలమి
దివ్య దీపికా విస్తార భవ్యరుచులు
చెలిమిఁజేయంగఁ బాడుచుఁ జెలియలిడిరి
రమ్య మాణిక్య చిత్ర నీరాజనముల. 122

కం. ధరణీ జాతను సీతను
దరుణీ మణులెల్లఁగూడి తగు మణిపీఠిన్
గరములఁ బట్టుచు నుంచిరి
శిరమున నక్షతలు వేసి చెలువారంగన్. 123

సీ. సంపంగి నూనెతో సరసాంగి యొకర్తె
తలయంటెఁ దనరంగ ధరణి సుతకు
నవమృగ మదముల నలినాక్షి యొకర్తె
నవ్యగంధము నింప నలుగుఁబెట్టె
జవ్వాది యటకలి జవ్వని యొకతిచ్చె
జలకంబులార్చె గొజ్జంగి నీట
తళుకు నెమ్మేని పైఁదడియొత్తె సఖియొర్తు
కట్టంగ హొంబట్టు బట్టలిచ్చెఁ

గీ. గురులఁజందన సాంకవాగరు సుగంధ
భరిత ధూప ధూమంబులన్ బడతి యొకతె
నింపె నిగనిగ లొప్పగా నెరులు దువ్వి
కొమ్మ యొకతె పాపటఁ దీర్చి కొప్పుగట్టె. 124

గీ. జనక నందనకొక శుభ్ర జలజనేత్రి
పొంకముగఁ గమ్మ కస్తూరి బొట్టుపెట్టె
సుందరీమణి సొంపైన సోగ కనులఁ
గాటుకను దీర్చె నీటుగాఁ గలికి యొకతె. 125

గీ. కాంత నునుముద్దు చెక్కిళ్ళ గరిత యొకతె
మకరికా పత్రముల మృగ మదము తోడ
విరహి జనములపై దండు వెడలునట్టి
స్మరుని ముందెత్తు ధ్వజమన సరగ వ్రాసె. 126

గీ. పద్మగంధి యొకతె గంధ బంధురముగ
బాగ శ్రీచందనముఁ బూసెఁ బడతి మేన
మానినీ మణి పదముల మగువ యొకతె
క్రొత్త లత్తుక హత్తెను గోమలముగ. 127

గీ. కలికి యొక్కతె వజ్రాల కమ్మదోయి
కన్య కర్ణంబులకుఁ బెట్టెఁ గాంతులొప్ప
ముదిత యొకతె ముక్కున కీడె ముద్దుగూర్ప
తళుకు ముత్యాల ముక్కెరఁ దన్వికంత. 128

గీ. కలికి కుచముల మధ్యనఁ జెలియ యొకతె
పద్మరాగంపు పతకంబుఁ బ్రౌఢినుంచ
నలరెఁ దూర్పు పడమటి కొండలకు నడుమ
వెలుగు సూర్యమండల మనఁ జెలువుమీర. 129

గీ. కంకణము లందియలు చిరుగజ్జె లరయ
వలయములు రుచిరోర్మికల్ పట్టెడలను
హారహారంబులొప్పు ముత్యాలసరులు
మణులఁ దీగెలఁ దొడిగిరి మగువలంత. 130

గీ. చక్కగాఁ బెట్టెఁ జక్కని చుక్క యొకతె
ప్రక్కనును లేత బుగ్గపైఁ జుక్కనొకటి
మించు టద్దంబుఁ జూపింప మెలత యొకతె
మెఱుపు తీగగఁ గనుబట్టె మెఱుగు బోడి. 131

గీ. ధరణి నందన మాణిక్య దర్పణంబు
నరసి వృద్ధ పురంధ్రుల కధిక భక్తి
మ్రొక్కి యాశీస్సులను గొంచు నొక్క పెద్ద
పైడి ముక్కాలి పీటపైఁ బరగుచుండెఁ
గమల పీఠంబుపై వెల్గు కమల యనగ. 132

గీ. ఇటుల లావణ్యవతి సీత నింతులెల్ల
లలిత సర్వాంగకముల నలంకరింప
సానవట్టిన మన్మథ సాయకముగఁ
గనుల పండుగఁ జేసెనా కమల వదన. 133

సీ. రంభాదులను మించు రమణీమణుల్ వార
కాంతలు ముందరఁ గదులు చూడ
సుమ చందనాంబర సురుచిర భూషణ
కలితలై భూసుర కాంతలరుగఁ
బటహ కాహళ శంఖ పణవ మర్దళ వేణు
వీణాధ్వనుల నింగి పిక్కటిల్ల
మందయానలు మంజు మంజీర రవములు
ఘల్లుఘల్లున మ్రోగఁ గదలిరాగ

గీ. బంధు మిత్రులు హితులు సద్భటులు నడువ
తండ్రి ముందుండ వెనువెంటఁ దల్లులుండ
వైభవంబునఁ గళ్యాణ భవనమునకు
భద్రగజమెక్కి వచ్చెనా భద్రమూర్తి. 134

గీ. రాజమార్గాన శృంగార రాము శ్యాము
నద్భుతోత్సవ మూర్తిని నల్లనరసి
చారు సౌధాగ్రభాగ సంచారులైన
పౌరసువధువు లనిమిష వధువులైరి. 135

గీ. అబ్బురముగ నాకర్ణాయతాక్షులైన
మగువలా సుకుమారుఁ గుమారు రాము
మారవర రూపుఁ జూచుచు మరల మరలఁ
బైట జారుట నెరుగకఁ బ్రతిమలైరి. 136

గీ. స్నానమాడి సన్నంపు వస్త్రంబుఁ గట్టి
కంచుకముఁ దాల్చ మఱచిన కలికి యొకతె
కరము లెత్తుచు రాముపై విరులఁజల్లి
కుంభకుచనని తలచకఁ గూర్మి నిలిచె. 137

గీ. తాటకిని జంపినాడట తరుణి యితడు
దనుజులను గూల్చినాడట తపసి మఖము
గాచినాడట రాతినిఁ గాంతఁ జేసి
నాడట గదమ్మ ! బాలుఁడే చూడ నితడ
టంచుఁ గనుచు రామునిఁ బల్కి రచటి సతులు. 139

ఉ. మామిడి తోరణాలు సుమ మంజరు లల్లన నంటి కంబముల్
గోముగ నారికేళముల గుంపగు మట్టలు చల్వపందిరుల్
దామర పూలరాసులు ముదంబును గూర్చెడి రంగవల్లికల్
శ్రీమహితంబులై పురినిఁ జెల్వుగఁ గన్పడె సీత పెండ్లికిన్.

గీ. వరవశిష్టాది పూజ్యులు భవ్య మధుర
వేదమంత్రంబులఁ జదువ విబుధవరులు
నా యరుంధతి మున్నగు నతివలెల్ల
సేసలను జల్ల రాముఁడు చేరె నటకు
భవ్య వరవాద్య ఘోషలు పరిఢవిల్ల. 140

గీ. మణి మయోజ్జ్వల కల్యాణ మంటపమున
గనక కమనీయ పీఠికన్ గాంతలంత
శుభకరుండగు రాముఁ గూర్చుండఁబెట్టి
వధువు సీతను గైకొని వచ్చిరటకు. 141

ఉ. కన్నుల వెల్గు వెన్నెలలఁ గాయగ విచ్చిన మోము దమ్మిలో
వన్నెలచిన్నెలొప్పఁ జెలువంబగు బుగ్గల సిగ్గు మొగ్గలై
కన్నులకింపు నింప నును గౌనల నాడగఁ బైడి బొమ్మయై
సన్నపు వల్వ మబ్బులఁ బొసంగెడి మించన సీత వచ్చినన్.

గీ. భువన మోహన సుందర మూర్తి యైన
రాము నిందీవరశ్యాము రమణి సీత
యటులె యింతలో కన్నుల నంత నింపఁ
జూచు చుండెను ముదమందఁ జూచువారు. 143

గీ. విమల కమనీయ కళ్యాణ పీఠికందుఁ
జేరి సిగ్గుతోఁ దలవంచి కూరుచున్న
జానకీ వధూమణి ముఖ జలజమందు
రాఘవుని చూపు తుమ్మెదల్ రహిని వ్రాలె. 144

గీ. శుభకరంబుగ వారల చూపులల్లఁ
గలసి మైమర్వ మేనెల్లఁ బులకరింప
మొలక నవ్వులు మోముపై మొలకలెత్త
వేడ్క జనకుండు మధుపర్క విధులఁదీర్చె. 145

గీ. ప్రథిత రామాభిరాముఁడౌ రాఘవునకుఁ
గామితార్థము సిద్ధింపఁ గాళ్ళు కడిగి
"రామ ! నా సుత భూజాత రమ్య చరిత
సీత సద్ధర్మచారిణిన్ జేరి కొనుము. 146

గీ. వేడ్క నగ్నిసాక్షిగ నింక స్వీకరింపు
మనుచు రహి ధారవోయంగ జనక విభుఁడు
విబుధు లాడుచుఁ బాడుచు విరుల వాన
జల్లుఁ గురిపింప దుందుభుల్ సరగ మ్రోగె. 147

గీ. అంతఁ దెరఁదీయ జానకీ కాంత కాంత
లలిత రుచిరేక్షణంబులు చెలగి రామ
భవ్య పాదారవిందాల వ్రాల సీత
చెక్కుటద్దాల వ్రాలెను జెలుని చూపు. 148

ఆనటు మాత్న వధూవరులా వశిష్టు
ాజ్ఞ గంకణంబులఁ దాల్చిరపుడు వేడ్క
ిరములకుఁ బైనఁ దగ గుడ జీరకముల
ముద్దుటగ నుంచి రెల్లరు ముదము నంద. 149

మునులు ముత్తయిదువలును జనులు దవిలి
ుభములను గోర మాంగళ్య సూత్రమంత
జానకీ కంఠసీమ సౌజన్యమూర్తి
మూడు ముళ్ళను వేసెను ముదము తోడ. 150

మంచి ముత్యాల దోయిళ్ళ ముంచి ముంచి
మోద జలధినిఁ గనువారి ముంచి ముంచి
మించి తనదౌ పై చేయి గావించు కొనుచు
వరుఁడు తలఁబ్రాలు పోసెనా వధువు మీద. 151

కల్యాణి జానకి కమలామలాంజలిన్
గమనీయ పద్మ రాగంబులగుచు
శ్రీరామచంద్రుని శిరముపై నలరుచు
సురుచిర మల్లికా సుమము లగుచు
జానుచుఁ గోమల శ్యామల తను కాంతి
లసిత భద్రేంద్ర నీలంబులగుచు
ధర జారి పడి దివ్య ధావళ్య దీప్తితో
విమలమౌ విరజాజి విరులు పగుచు

వివిధ వర్ణంబులఁ జెలంగి వేడ్క మించి
ాముమాల కనులకు శోభఁ గూర్చి
సుందరాంగి జానకీ సుందరాంగి
దివ్య శిరమునఁ జోయు ముత్యంబు లొప్పె. 152

గీ. మధుర మంగళవాద్య సన్మంజు రవము
లంతటఁ జెలంగ బుధుల శ్రావ్యంబులైన
వేద నినదంబు లొప్పగ విబుధవరులు
విరులఁ జల్లిరి దివినుండి వేడ్కమీఱ. 153

గీ. రాఘవుని కరస్పర్శచే రమణి సీత
వింత శోభతోఁ జెలంగెఁ బ్రియము గూర్ప
బ్రహ్మముళ్ళను వేసియు వారి నొక్క
పీఠమునఁ గూరుచుండఁగఁ బెట్టి రపుడు. 154

ఉ. రెప్పలు వ్రాల్ప కెల్లరటు శ్రీ రఘురాముని జానకీ సతిన్
గొప్పగు వేడ్క ముచ్చటగఁ గోరి కనుంగొన రెండు కండ్లటుల్
మెప్పుగఁ జాలకుండెఁ గడు మెల్లగ వేల్పు నెలంతలొప్పగన్
జెప్పక వారిఁ జేరి కనఁ జెల్వుగ వారినెరుంగ రెవ్వరున్. 155

గీ. పరగ శ్రీరామ కల్యాణ వైభవమును
వరుస నా చతుర్ముఖుఁడును బంచముఖుఁడు
షణ్ముఖుఁడు జూడఁ బలు కనుల్ చాలకుండె
విబుధపతి చూడఁజాలవా వేయికనులు. 156

గీ. కనక పీఠంబుపై నొప్పు జనక తనయ
దాశరథిఁగాంచి ముదమంది ధరణి పతులు
బంధుమిత్రులు కౌశేయ వస్త్రములను
మంచి భూషణంబులఁ జదివించి రపుడు. 157

గీ. విధివిధానంబుగా నగ్నిఁ బ్రేల్చి కొలిచి
చెలువుగఁ బ్రదక్షిణంబులఁ జేసిరపుడు
సుభగమగు నవ్య కళ్యాణ శోభతోడ
రమ్యమగురీతి జానకీరాములచట. 158

గీ. తీయతీయని పలుకులఁ దేనెలొలుక
గౌరి కళ్యాణమును గూర్చి కమల హారుల
పరిణయంబును గూర్చియుఁ బాడిరంత
వృద్ధులగు ముత్తయిదువలు వేడ్కమీర. 15

గీ. అవ్విధంబున జనక ధరాధిపుండు
తనయ నూర్మిళ సౌమిత్రి కొసరనిచ్చి
తమ్ముఁడగు కుశధ్వజుని నందనల నిచ్చి
భరత శత్రుఘ్నులకుఁ బెండ్లి సరగ సలిపె. 16

గీ. లక్ష్మణుండూర్మిళను శుభ లక్షణాంగి
భరతుఁడా మాండవినిఁ జారు పద్మముఖిని
ప్రీతి శత్రుఘ్నుఁడు శ్రుతకీర్తిని ముదాన
వేడ్కఁ బరిణయంబాడిరి విమలగుణులు. 16

గీ. రమణిఁ గన్యకామణి ననురాగవల్లి
నమల లావణ్యరాశి నా యనని సుతను
సీత నరయుచు వలపులు చిలుకఁ బలికె
రహిని రామాభిరాముఁడౌ రాఘవుండు. 16

చం. వలచి వరించినాను నిను బల్లవపాణి స్వయంవరంబునన్
నిలిచి మహేశచాపమును నేర్పుగ నెత్తి కదల్చి విర్చినా
నళికులవేణి! నీ వరకరాంబుజమున్ గ్రహియించినాను నా
వలపుల చిల్కవేల యిఁకఁ బల్కవనన్ బతి సీత యిట్లనెన్.

ఉ. నీలపయోధరాకృతిని నీరజనేత్రు శశాంకవక్త్రు భూ
పాలసుతున్ గనుంగొని యపార ముదంబున శర్వచాపమున్
దాలిమి నెక్కుపెట్టఁగల ధన్యుఁడటంచు మదిన్ దలంచితిన్
మేలగు గోర్కెతీరె నిక మేలములాడకుమా ప్రభూ! యనెన్

చం. జనకుండంతట వేల భద్రకరులన్ సద్వాజులన్ బెక్కు స్యం
దన సత్పంక్తుల శ్వేత ఛత్రముల ముత్యాలన్ సురత్నంబులన్
ఘనమౌ కాంచన భూషణంబుల నసంఖ్యాకంబులౌ గోవులన్
ధనమున్ దానరణంబు లిచ్చి పనిచెన్ దాసీ జనానీకమున్.

గీ. ప్రథిత రాఘవ కళ్యాణవైభవంబుఁ
గాంచి ముదమంది వెడలె నా కౌశికుండు
వందనంబులఁగొంచు నవ్వారిఁ గనుచు
శ్రేయములఁగోరి వారి నాశీర్వదించి. 166

కం. జననీజనకుల ననుజుల
జనక సుతల, బంధుహితుల జనసంఘములన్
గొనుచు రఘువరుఁడు దరలగ
విని యా కలకలము నంత వేగముతోడన్. 167

గీ. అచటి కేతెంచి రాఘవు నడ్డగించి
పల్కె నీరీతి "ఓరి ! ఎవ్వడవు నీవు ?
ధనువు సరముల ఘనముగఁ దాల్చినావు
భయము లేదేమి ? యెరుగవే పరశురాము ? 168

గీ. పరశురాముండు క్రుద్ధుఁడై పంక్తిరథునిఁ
గాంచి మీరెవ్వరన భీతిఁ గడు వడంకి
దశరథుండను నే నయోధ్యా ప్రభుండ
రాముఁడీతండు సుతుఁడన రమ్మటంచు. 169

కం. రాముఁడ నేనుండగ మరి
రాముఁడ వీవెవడవోరి రణ మొనరింపన్ ?
రా మరి బలమును జూపగ
రామా ! రారా యనంగ రాఘవుఁడనియెన్. 170

కం. పరమ పవిత్రుండవు భూ
సురవరుఁడవు భార్గవ కులశోభితుఁడ
ధరఁ బూజ్యుఁడవగు నీతో
మరి రణమేరీతిఁ జేతు మాన్యచరిత్రా ! 171

గీ. అనుచుఁ బలికిన భార్గవుండనియె నిట్లు
బ్రాహ్మణుఁడ నంచు నాపైని భయము భక్తిఁ
జూపగా నేల ? రా వేల ? శూరుఁడవుగ !
మత్కుఠారము చేఁ జంపి క్ష్మాపసులను
రక్తతర్పణ మిచ్చితి రక్తిఁ బితకు. 172

గీ. పురహరుని వాని తనయునిఁ బోరఁ బరగ
గెలువఁగలవాఁడ నీవటఁ జెలఁగి హరుని
పుచ్చుపట్టిన వింటెనిఁ గాని విఱిచి
గొప్ప మొనగాఁడ ననుకొనఁగఁ దగునె ? 173

మ. హర చాపంబును బట్టి త్రుంచితివి బాహాశక్తితో నీవు నా
హరిచాపంబిక నెక్కుపెట్టు మనగా నా రాముఁడుత్సాహ భా
సురవక్త్రుండయి వింటివంచి కొనయుంచున్ బట్టిమోపెక్కఁ దన్
విరులన్ జల్లుచుఁ బాడి యాడి రమరుల్ విన్వీధి మోదంబునన్.

గీ. ధనువు నెక్కుపెట్టి దశరథ తనయుండు
లాగి నాకుఁ జూపు లక్ష్యమనగ
ధరణి కశ్యపునకు ధారవోసితి నేను
పదము లేల ? పుణ్య పథము గనుము. 175

గీ. అనుచు జమదగ్ని పుత్రుండు వినుతిచేయఁ
గరుణతో వాని కోరిక నరయఁదీర్చి
పరమ పావన రాఘవ పాదయుగళ
ముల కనఘుఁడు ప్రదక్షిణంబులను సలిపె. 176

గీ. భవ్యరామ బాహాపటుత్వ ప్రసిద్ధ
సత్త్వమును గాంచి యాశ్చర్య చకితుఁడగుచు
దనదు తేజంబు దశరథ తనయుఁ జేర
బరశురాముఁడు శ్రీరాముఁ బ్రస్తుతించె. 177

కం. శ్రీమన్నారాయణుఁడవు
రామా ! నీ జయము నాది ప్రమదంబయ్యెన్
క్షేమము లయ్యెడు నీకని
రాముండు మహేంద్రగిరికి రయమున వెడలెన్. 178

సీ. రాముండు భార్గవ రామునిపైఁ గెల్వ
నానందమునఁ బొంగి యనుగు పుత్రు
వాత్సల్యమునఁ బరిష్వంగంబుఁ గావించె
ధైర్యంబునకు మెచ్చి దశరథుండు
సతులు మిత్రులు హితుల్ సుతులు వెంటనె రాఁగ
సన్మంజు వాద్య ఘోషంబు చెలఁగ
సాకేతపురి చేర సౌధాగ్రముల నున్న
పుర వధూరత్నముల్ పూలఁజల్లి

గీ. జానకీరాములను గాంచి సంతసింప
భరత లక్ష్మణ శత్రుఘ్న వధుల వారి
వధువులను జూచి మెచ్చిరి పౌరజనులు
సంతసించిరి పురమహోత్సవముఁ గాంచి. 179

గీ. మహితులైన వశిష్ఠాది మాన్యవరులు
శుభముహూర్తము నందున సురుచిరముగ
సతులతో నొప్పు దశరథ సుతుల కంత
నిల గృహప్రవేశంబుఁ జేయించి రెలమి. 180

గీ. అమ్మహోత్సవాగత వసుధామరులకు
వర వశిష్ఠాదులకు గో సువర్ణ వస్త్ర
వస్తు వాహనంబుల నిచ్చి ప్రభువరుండు
సుతులఁ గోషంప్రశ ప్రమొక్కించె శుభకరముగ. 181

కం. ఫలితాంబూలంబుల శుభ
ఫలితంబులఁగోరి పుణ్యవతులకు భక్తిన్
విలసద్వర దంపతులకుఁ
జెలువుగ నిప్పించి రపుడు స్త్రీజన మచటన్. 182

మ. పురమందంతట వేడ్కఁ బౌరజనులా పుణ్యోత్సవోత్సాహులై
పరమానందముతోడ నెల్లెడల రంభా స్తంభముల్ దోరణాల్
విరిదండల్ దగు చల్వపందిరులు సంప్రీతిన్ వెసన్ ముగ్గులన్
సరిగాఁ గూర్చి యలంకరించిరి మహా
సౌందర్యమున్ గూర్చుచున్. 183

ఉ. ఆ పురమంత మోదమున నా రఘురాముని ధారుణీ సుతన్
భూప కుమారులన్ సతులఁ బుణ్యఫలంబుగఁ గాంచి ధన్యులై
భూపతి రాముఁడంచు“జయ మంగళనామ!మనోఽభిరామ! శ్రీ
భూపలలామ ! రామ ! జయ పూజ్యగుణా !” యని
ప్రస్తుతించుచున్. 184

గీ. మల్లెమొల్లల విరజాజి మాలికలను
బొగడ పొన్నలఁ జెంగల్వ పూలసరుల
మధుర మందార మాధవీ మాలతులను
బొసగ సంపెంగ దండల ముదముతోడ
భక్తి నర్పించిరా వధూవరుల కపుడు. 185

గీ. పురము నందంతఁ బ్రభునాజ్ఞం బొయ్యి మరల
వెలుగనీయక నుత్సవ వేళఁ గ్రమత
నధిక లల్పులన్ భేద మావంతలేక
చెలగి సంతర్పణంబును జేసిరంత. 186

ఉ. తీయని సన్నమైన కడు తెల్లని బియ్యపుటన్నమప్పడాల్
దీయని చారు కూరలును దీయని లడ్డులు భక్ష్యభోజ్యముల్
పాయసమొప్పులేహ్యములుపప్పులుపచ్చడులప్పముల్ సుహాల్
నేయియుఁ బెర్గు పుగ్గెములు నేర్పుగఁ దృప్తిగఁ బెట్టిరచ్చటన్.

గీ. క్రమత గృహ దేవతారాధనమును సలిపి
తల్లి దండ్రులకును మ్రొక్కి తత్తదుచిత
భవ్య సత్కారములఁ బ్రియ బంధు హితులఁ
దనిపి రాఘవుఁడొక శుభదినమునందు. 188

సీ. మదకీర శారికల్ మణిమంటపంబున
మదన శాస్త్రార్థ క్రమంబుఁ దెలుప
రంగారు బంగారు రంగు కీల్బొమ్మలు
సరసంబుగాఁ బనుల్ సలుపుచుండ

పవమాన గతుల విపంచి మించి మధుర
రాగముల్ పల్కు సంభ్రమముఁ గూర్ప
వజ్రమయ స్తంభ భవ్య మయూఖముల్
సాంద్ర చంద్రికలీన సంతతంబు

గీ. పద్మరాగ వితర్దికల్ ప్రభలు నింప
నబ్జమణి కుట్టిమం బలరారుచుండ
నింద్రనీల కవాటము లింపుఁగూర్ప
రాఘవుఁడు కేళికా మందిరంబుఁ జేరె. 189

మ. వరసౌవర్ణపు కోళ్ళ పట్టెలు లసత్ వజ్రంబులున్ రత్నముల్
స్ఫురదంభోజములున్ లతల్ విరులు సంశోభింప హంసల్ గరుల్
స్మర దేవుండు రతీసమేతుడఁయిదూశ్చర్యంబునన్ గూర్పగన్
సరసోదాత్త సుచిత్ర శిల్పముల మంచంబందు రాజిల్లగన్.

ఉ. సుందర చిత్ర వస్త్రములఁ జొక్కపు టల్లిక లుల్లసిల్లగా
నందపు హంసతూలికల హాయినిఁగూర్చెడి తల్పమందునన్
జందన మత్తరుల్ విరులు చాల సుగంధము నింప స్వాంతమా
నందముతోడఁ బొంగ నరనాథ తనూజుఁడు పవ్వళింపగన్.

గీ. రాజవదనలు రాజీవరమ్యనేత్రి
రమణి సీతను గనుగొని "రాకుమారి !
రమ్ము రాముని కడకు రావమ్మ చెల్లి !
సకల సౌఖ్యంబులను దేల సరసిజాక్షి ! 192

గీ. అనుచుఁ జెలియలు నెమ్మది జనక సుతను
ముద్దు మొగమునఁ బూయగ మొలకనగవు
కనుల వలపుల వెన్నెల కాంతులొలుకఁ
బొంగి సిగ్గటు ప్రేమ దోబూచులాడ. 193

గీ. ముదిత ముదమునఁ బతిఁగూడ ముందునడచు
సిగ్గుతో వెన్కకును బోవు శిరము వంచి
ముందునకు వెన్కకును బోవు ముగ్ధ మనము
దూగుటూయెల వలె నూగెఁ దొలగు చపుడు. 194

గీ. ముద్దుగుమ్మను బంగారు ముద్దుబొమ్మ
నంచనడకల బెడగుల నలరు నతివఁ
గలువ కన్నుల కన్నెను గలుకులంతఁ
గరముఁనుబట్టి తోడ్కొని కదలి వచ్చి. 195

గీ. "జాగుసేయఁగఁ దగదమ్మ శయ్య నధిపు
డెదురు చూచుచు నుండెనో యింతి" యనుచుఁ
బ్రీతి మేలంపు మాటలఁ బ్రియముగూర్చి
సతినిఁ జేర్చిరి కేళికా సదనమునకు. 196

గీ. అంత నింతులచ్చోట సీతమ్మ నునిచి
సురటిఁ గొనివత్తునని యొక్క సుదతి వెడలె
నద్దమును దెత్తునని యొక్క యతివ యరిగె
మరలి వత్తుమని జనిరా మగువలెల్ల. 197

ఉ. రాముని మోముఁగాంచి యనురాగముతోడ శిరంబువంచి యా
రామ పసిండి బొమ్మ యనఁ బ్రక్కననిల్వఁగ రామచంద్రుఁడా
భామినిఁ గౌగిలించి ప్రియవాక్యములాప్పగ శయ్యఁ జేర్చి యా
శ్యాముఁడుసీతఁగూడి రతిసౌఖ్యములన్ముదమందె నయ్యెడన్.

సీ. ప్రణయ రమణీ లలామాభిరామమైన
మధుర లావణ్య కాసార మధ్యసీమ
రమ్య శృంగార రఘురామ రాజహంస
మప్పు డోలలాడుచునుండె నతి ముదాన. 199

గీ. చంద్రముఖుఁడగు శ్రీరామచంద్ర విభుని
చారు కోమల శ్యామల సదమలాంగ
కముల సంటిన జానకీ కనక దేహ
మలరె జలదంబులోని మించనగ నపుడు. 200

గీ. సమ్ముదమున సీతారామచంద్రులంత
నతుల శృంగార నందనోద్యాన సీమ
రమ్య విమల కాసార తీరములఁ దిరుగు
చలరఁ గ్రీడించిరటఁ గృతకాద్రులందు. 201

గీ. సుందరోద్యాన సీమలో సుదతిఁగూడి
మధుర మధుమాస వైభవ మహిమఁజూడ
ప్రకృతి పులకించి ప్రమదానఁ బ్రభునిఁగాంచి
ప్రసవ వృష్టిని శుకపిక రవము లలర
స్వాగతముఁదెల్ప సీతతో నసియె విభుఁడు. 202

ఉ. ఓ యనురాగవల్లి! రుచిరోజ్జ్వల కాంచన కల్పవల్లి! యీ
కేయని పుష్పమంజరులఁ దేనెలఁగ్రోలెడి తేటి పంక్తులన్
జోయగ మెప్పఁజూచితివ సుందరి! యందన సీత చూడగా
నా యరవిందనేత్రుఁడు ముఖాబ్జము ముద్దులముంచెనమ్మదిన్.

మ. ధరణీ నందన తాక పుష్పలత సీతారాముఁ డర్ధాంగితో
సరసోక్తుల్ పచరించుచున్ బలికె నో చంద్రాస్య! నీవంటగా
మరి నీ కంటగుఁగాదె! పుష్పవతినిన్ మమ్మంటగారాదు ముం
దర మున్గన్నుఁ జరింప స్వేదజలమంతన్ నిండఁదాకెన్ వడిన్.

ఉ. రాముఁడు సీతతోడ మది రంజిల దాఁగుడుమూఁతలాడుచున్
భామిని కండ్లు గప్పి వనవాటి నికుంజములందు దాఁగ "శ్రీ
రామ! మనో౽భిరామ! రఘురామ! వనంబున నెందు దాఁగితో
స్వామి!" యనంగ రాఘవుఁడు చయ్యనఁ
కండ్లను మూసె నవ్వుచున్. 205

ఉ. "నీ నగుమోమునున్ గనక నిల్వఁగఁజాల నిమేషమైన రా
మా! నను వీడి దాఁగకుమ మల్లియతీవెల మధ్యనుంటివో
మౌన మదేల? బేలనగు మానినిఁ జూడవ మోహనాంగ! నీ
దానను జూడుమా!"యన ముదంబునఁ గౌఁగిలిఁజేర్చె జానకిన్.

చం. వెదకఁచు వచ్చి రాఘవుని వేడుకఁ బట్టుకొనంగ సీతతో
ముదమునఁ బల్కెనో సుదతి! ముందర నీవిరితేనె కాల్వలన్
గదియుచు నెట్లు దాటితివి కల్కి! పథంబునఁ బుష్పధూళిచేఁ
బదములు వాక్కెనోర్చెనొకో! భామిని! సాహసమేల నీకిటుల్.

ఉ. వారిజమిత్రవంశ వరవార్ధి శశాంకుఁడు సీతతోడఁగా
సార జలంబులన్ మునిగి స్నానములాడుచు వేడ్క నామెపై
నారెకు నీళ్ళుజల్ల సరసంబున జానకిమోము మూయగాఁ
గోరి కరంబులెత్తఁ గనెఁ గోమలి చన్నులు బాహుమూలముల్.

గీ. ప్రణయ మూర్తులా పుణ్యదంపతులు చతుర
సరస సంభాషణంబుల సాగి నూత్న
మహిత సువసంత శోభను మదిని మెచ్చి
రంత సుమలతల్ చూపించి కాంతుఁడనియె. 209

ఉ. రాముఁడు సీతతోడ మది రంజిల దాగుడుమూతలాడుచున్
భామిని కండ్లు గప్పి వనవాటి నికుంజములందు దాగ "శ్రీ
రామ! మనోఽభిరామ! రఘురామ! వనంబున నెందు దాగితో
స్వామి!" యనంగ రాఘవుఁడు చయ్యనఁ
గండ్లను మూసె నవ్వుచున్. 205

ఉ. "నీ నగుమోమునున్ గనక నిల్వఁగఁజాల నిమేషమైన రా
మా ! నను వీడి దాగకుమ మల్లియతీవెల మధ్యనుంటివో
మౌన మదేల? బేలనగు మానినిఁ జూడవ మోహనాంగ! నీ
దానను జూడుమా!"యన ముదంబునఁ గౌఁగిలిఁజేర్చె జానకిన్.

చం. వెదకుచు వచ్చి రాఘవుని వేడుకఁ బట్టుకొనంగ సీతతో
ముదమునఁ బల్కెనో సుదతి! ముందర నీవిరితేనె కాల్వలన్
గదియుచు నెట్లు దాటితివి కల్కి! పథంబునఁ బుష్పధూళిచేఁ
బదములు వొక్కనోర్చెనొకొ! భామిని! సాహసమేల నీకిటుల్.

ఉ. వారిజమిత్రవంశ వరవార్ధి శశాంకుఁడు సీతతోడఁగా
సార జలంబులన్ మునిగి స్నానములాడుచు వేడ్క నామెపై
నారెకు నీళ్ళుజల్ల సరసంబున జానకిమోము మూయగాఁ
గోరి కరంబులెత్తఁ గనెఁ గోమలి చన్నులు బాహుమూలముల్.

గీ. ప్రణయ మూర్తులా పుణ్యదంపతులు చతుర
సరస సంభాషణంబుల సాగి నూత్న
మహిత సువసంత శోభను మదిని మెచ్చి
రంత సుమలతల్ చూపించి కాంతుఁడనియె. 209

ఉ. రాముఁడు సీతతోడ మది రంజిల దాగుడుమూతలాడుచున్
భామిని కండ్లు గప్పి వనవాటి నికుంజములందు దాగ "శ్రీ
రామ! మనోఽభిరామ! రఘురామ! వనంబున నెందు దాగితో
స్వామి!" యనంగ రాఘవుఁడు చయ్యనఁ
గండ్లను మూసె నవ్వుచున్. 205

ఉ. "నీ నగుమోమునున్ గనక నిల్వఁగఁజాల నిమేషమైన రా
మా! నను వీడి దాగకుమ మల్లియతీవెల మధ్యనుంటివో
మౌన మదేల? బేలనగు మానినిఁ జూడవ మోహనాంగ! నీ
దానను జూడుమా!"యన ముదంబునఁ గౌగిలిఁజేర్చె జానకిన్.

చం. వెదకుచు వచ్చి రాఘవుని వేడుకఁ బట్టుకొనంగ సీతతో
ముదమునఁ బల్కెనో సుదతి! ముందర నీవిరితేనె కాల్వలన్
గదియుచు నెట్లు దాటితివి కల్కి! పథంబునఁ బుష్పధూళిచేఁ
బదములు వాకనోర్చెనో కో! భామిని! సాహసమేల నీకిటుల్.

ఉ. వారిజమిత్రవంశ వరవార్ధి శశాంకుఁడు సీతతోడఁగా
సార జలంబులన్ మునిగి స్నానములాడుచు వేడ్క నామెపై
నారెకు నీళ్ళుజల్ల సరసంబున జానకిమోము మూయఁగాఁ
గోరి కరంబులెత్తఁ గనెఁ గోమలి చన్నులు బాహుమూలముల్.

గీ. ప్రణయ మూర్తులా పుణ్యదంపతులు చతుర
సరస సంభాషణంబుల సాగి నూత్న
మహిత సువసంత శోభను మదిని మెచ్చి
రంత సుమలతల్ చూపించి కాంతుఁడనియె. 209

# శ్రీమద్రామాయణ కథా సుధా లహరి

## అయోధ్యా కాండ

కం. శ్రీరమణీ ప్రియ రమణా !
మారీచదమన ! శశాంక వదన మనోజ్ఞా !
కారుణ్యామృత సాగర !
శ్రీరామా ! దివ్యనామ ! సీతారామా ! 1

గీ. సతత హరినామ కీర్తనాసక్తుఁడైన
నారదుండు ప్రాచేతసుఁ జేరి కోరి
శ్రావ్యముగ నంతఁ గర్ణరసాయనముగ
రమ్యమగు రీతిఁ దెల్పెను రామగాథ. 2

సీ. దశరథ భూజాని ధర్మమార్గంబున
ధరణిఁ బాలించుచు నరయనొక్క
దినమునఁ గొలువుండి ఘనులు మంత్రులు హితుల్
గొలువంగ రావించెఁ గూర్మి జనుల
శిష్టుఁడగు వర వశిష్టునితోఁ బల్కె
ధర నేలితిని నీతిఁ దప్పకుండఁ
గనుగొంటి ప్రజలను గన్నబిడ్డల రీతి
వైరులఁ గూల్చితి భండనమున

గీ. రాజ్యపాలనపై ననురక్తి తగ్గ
రామచంద్రుని రాజుగాఁ బ్రేమతోడఁ
జెలగి పట్టాభిషేకంబుఁ జేయఁదలతు
నింక సుముహూర్తమును నిర్ణయింపు డనగ. 3

గీ. భరత శత్రుఘ్ను లిరుపురుఁ బంక్తిరథుని
యాజ్ఞ కేకయ దేశంబునందుఁ బ్రీతి
మాతులుని యింట వసియింప మమతనేగి
సకల సుఖములఁబొందుచుఁ జక్కనుండ. 4

ఉ. వీరవరుండుసుందరుఁడువిజ్ఞుఁడు సౌమ్యుఁడు మాన్యుఁడుత్తమో
దారుఁడు ధీరుఁడున్న ఘుఁడు ధర్మరతుండుఁ బవిత్రశీలుఁడున్
భూరి కళావిశారదుఁడు భూతదయాహృదయుండుఁ గీర్తివి
స్తారుఁడునైన రాఘవుఁడు సర్వజన ప్రియుఁడయ్యె నయ్యెడన్.

గీ. భవ్య సకల సద్గుణ సుసంపన్నుఁడయిన
రామునకుఁ బ్రాజ్య రాజ్యభారంబునంత
నప్పగించఁగఁ దలచి ధరాధిపుండు
ప్రజల మంత్రులఁ దగ నభిప్రాయ మడిగె. 6

గీ. హితులు మంత్రులుఁ గుల పురోహితులు మిగుల
సంతసించుచు నందఱు సమ్మతింప
రేపె శుభముహూర్తంబని ప్రియముగొలుప
గురు వశిష్ఠుఁడు దెల్పె నా కొలువునందు.

శా. శ్రీరామున్ యువరాజుఁ జేయఁగ గురుశ్రేష్ఠున్ వశిష్ఠున్ మునీం
ద్రారాధ్యున్ సుముహూర్తమున్నడిగి బ్రహ్మానందపూర్ణుండునై
యా రాజేంద్రుఁడు సత్ప్రజానుమతిఁ గార్యార్థప్రయత్నంబులన్
బ్రారంభించియునుండె వేగ సలుపన్ పట్టాభిషేకంబునున్. 8

కం. రామునిఁ బిలువ సుమంతుని
క్షేమంతునిఁ బంప నతఁడు దెలిపియు వేగన్
రామునిఁ గొంచును దశరథ
భూమీశుని కడకు వచ్చె మోదముతోడన్.

కం. పుత్రునిఁ గని భూపాలుఁడు
పాత్రుండవు రాజ్యమీవు పాలనఁ జేయన్
ధాత్రినిఁ బట్టము గట్టెద
శాస్త్రోచిత విధిని సల్పు సత్కార్యంబుల్. 10

గీ. అనుచు శ్రీరామచంద్ర పట్టాభిషేక
వర శుభ మహోత్సవోచిత భవ్యముఖ్య
సకల కార్యముల్ శీఘ్రంబ సలుపు డనుచు
నల సుమంత్రాది మంత్రివర్యులను గోరె. 11

సీ. దశరథు నానతిఁ దగ మంత్రివర్యులు
పట్టాభిషేకంబు వైభవముగ
సలుప నేర్పాటులఁ జక్కగాఁ జేయంగ,
బురము మెప్పె సురవర పురమువోలె
రాముఁడీ శుభవార్త రయమునఁ దన తల్లి
కౌసల్యకును దెల్పెఁ గడు ముదాన
నానంద జలధిమై యంతరంగము పొంగఁ
గౌఁగిటఁ జేర్చె రాఘవుని నామె

గీ. మధుర మంగళగానముల్ మందిరమునఁ
జెలఁగ దాన ధర్మంబులఁ జేసెఁ బ్రీతి
రామ పట్టాభిషేకపు రమ్య వార్త
రాజ్యమంతట వ్యాపించెఁ బ్రముఖమగుచు. 12

కం. పరమానందము తోడను
బురమున జనులెల్లఁ బొంగి పురవీధులలో
దిరుగుచుఁ బాడుచు నాడుచుఁ
బరవశమందిరి రఘుపతి ప్రభువగు నంచున్. 18

మ. పురమందంతట నీళ్ళు చల్లి తనరన్ ముత్యాల ముగ్గుల్ రచిం
చిరి హృద్యంబుగఁ బౌరకాంతలు వెసన్ జిత్రంబులన్ వేసి భా
స్వరకుడ్యంబు లలంకరించిరి మహాద్వారంబులన్ దోరణాల్
విరిమాలల్ బలుగట్టి రద్భుతముగా వేడ్కన్ ముదంబొప్పగన్.

గీ. పురిని ప్రతివారు దమయింటి ముందు రహిని
చలువ పందిళ్ళు వేసిరి చక్కగాను
చేరి కట్టిరి మామిడి తోరణముల
నరటి కంబంబులను సిల్పిరందముగను. 15

గీ. పుడమి తనయకుఁ గొన్ని రామునకుఁ గొన్ని
మధుర సుందర మల్లికామాలికలను
బ్రమదమందుచుఁ బ్రమదలు భక్తినల్లి
దర్పణము సేయ వారికి నద్భుతముగ. 16

గీ. అందముగ నయోధ్యా పురమంత మిగుల
ముచ్చటగను ముస్తాబైన ముదితవోలెఁ
గానుపించంగఁ గైకేయి కారణంబు
దాసివలన నెరింగి ముదంబు నందె. 17

గీ. బాగు బాగు వినగ బంగారు నా తండ్రి
ముచ్చటయిన నాదు ముద్దు బిడ్డ
రమ్యగుణుఁడు ఘనుఁడు రాముండు శ్యాముండు
రాజపీఠమెక్కి రాజ్యమేలు. 18

గీ. రామపట్టాభిషేక వార్తను నెరింగి
దాసి మందర కౌసల్య ధామమునకుఁ
బోయి యామె యానంద విస్ఫూర్తిఁ గాంచి
మదిని సహియింపఁజాలక మరలివచ్చి. 19

కం. శయనాగారము నందున
శయనించిన కైక లేపి "జడమతి వౌచున్
భయమే లేకిట్లుంటివి
రయమున లెమ్మ రఘువిభుఁడు రాజౌ" ననగన్. 20

ఉ. ఆపలుకాలకించి మనమందున సంతస ముల్లసిల్లగా
దాపునఁ గూరుచుండుమని తామణిహారము నీయ "నీవయో
పాపము పిచ్చిదానవుగ త్వత్సుతునిన్ బ్రభుఁ జేయుమంచికన్
భూపునిఁ గోరుమమ్మ! వరముల్ దగనీయగ గుర్తు చేయుమా!

కం. అన విని కైకేయి పలికెఁ
"దనయులు రాముఁడు భరతుడు దనర సమానుల్
మనమున భేదము లేదిక
"వినవే" యనఁ గుపితయగుచు వివరించె నిటుల్. 22

ఉ. రాముఁడు రాజుగాఁ దగడు రాజగుచో భరతుండు భృత్యుఁడై
రామునిఁ గొల్వగా వలె ధరాసుత కెప్పుడు సేవఁ జేయగా
నీమము తోడనుండవలె నిక్కము కోడలు మీరు నిత్యమా
శ్యాముని కన్నతల్లి కనుసన్నల మెల్గకఁ దప్పదమ్మ రో!" 23

గీ. అనుచు మందర పలికిన నాలకించి
కైక యనియె రాఘవునకుఁ గలుగుగాక!
సకల శుభములు జయములు సంతతంబు
సమముగాఁ జూచుఁ దమ్ముల సద్గుణుండు. 24

సీ. కైక మాటలు విని కలవర పాటుతోఁ
బలికె నా దాసి వాక్ప్రౌఢి తోడ
కోమలి ! నీవింకఁ గోపగృహమునకు
వేగ వెడలుము నీ విభుఁడు వచ్చి
నిన్ను లాలింపంగ మున్ను శంబరునితో
సమరమందున నీదు సాయమునకు
మెచ్చి నీకప్డు దానిచ్చిన వరముల
రెంటినిఁగోరుమీరీతి నీవు

ఉ. రాజ్య పట్టాభిషేకంబు రాఘవునకుఁ
గాక భరతునకే జరుగంగ వలయు
వల్కలములఁ దాల్చుచు వనవాసమతఁడు
చెలగి పదునాలుగేఁడులు సలుపవలయు. 25

గీ. దాసి మంథర దుర్బోధఁ జేసి మిగుల
నసహనంబును గూర్పఁ బట్టాభిషేక
మాపఁ దలచెను కైకేయి యాగ్రహమున
ధవుని వరములఁ గోరంగఁ దలచె నంత. 26

ఆ.వె. అంతలోన వచ్చె నాయంతి పురికినిఁ
దరుణి కైకఁజూడ దశరథుండు
భూషణములు వీడి మూలనఁ బడుకొన్న
సతినిఁగాంచి విభుఁడు శయ్యఁజేరి. 27

ఉ. కోపమదేలనే కుసుమకోమల గాత్రి! ప్రియంబుగా సఖీ !
నాపలు కాలకింపవ? మనంబున నీకు విచార మేలా? నా
వైపిటు చూడవా కలికి! పల్కుమ చిల్కల కొల్కి! నీవికన్
దాపరికంబు లేక డుగు తప్పక దీర్చెద నో తలోదరీ! 28

ఆ.వె. అనినఁ గైక పలికె "నవనీంద్ర! నాకోర్కె-
దప్పకుండఁదీర్తుఁజెప్పుమనిన
విన్నవింతుఁగాని వేరైన వివరింపఁ
బత్నికోర్కెఁ దీర్పఁబతియె తగును"

ఆ.వె. అనిన దశరథుండు వినుమంచు వాక్రుచ్చె
"వినుము ప్రాణసఖియ ! వేరదేల ?
ప్రాణసముఁడు సుతుఁడు రామచంద్రునిపైన
శపథమొనర వాంఛ సరగఁ దీర్తు" 30

చం. అనవిని పల్కెఁగైక వసుధాధిప ! శంబరు తోడఁ బోరునా
డనువుగ నిన్నుఁ గావ ముదమందుచు నాకు వరంబు లిచ్చినా
రనఘ ! తలంచి యివ్వుడిక యా భరతున్ దగరాజుఁజేసియున్
వనముల కల్ల రాఘవునిఁబంపుడు రెండు వరంబుఁలా జుమీ"

గీ. రామునికిఁ బట్టమును గట్టరాదు మరియు
వల్కలంబులతో వనవాసమతడు
పోయి పదునాలుగేండ్లటు చేయవలయు
భరతుఁ ప్రభువుగా నిల్పవె వరము"లనిన 32

ఆ.వె. పిడుగువంటి మాట వినినంత జనపతి
వివశుఁడౌచుఁ బడియె నవనిపైనఁ
గొంతతడవు పిదపఁ గోలుకొంచును లేచి
పలికె నిట్లుఁ గోరవల దటంచు. 33

మ. తరుణీ ! నీవిటు కోరగాఁ దగునె ? వృద్ధాప్యంబునన్ జేష్ఠుడౌ
వరపుత్రున్ రఘురాముఁగానలకు బంపన్ నాకు సాధ్యంబె? యీ
వరముల్ గోరకు ప్రాణతుల్యుఁడగు నా పాత్రుండు లేకున్న చో
ధరపై నిల్వఁగఁ జాలఁ గోరకికఁ బాదాలంతటి ప్రార్థించెదన్. 34

గీ. అనుచు విలపించుచు సతి పదాంబుజముల
వ్రాలి ప్రార్థింపఁ గైకేయి పతిని లేపి
కనికరము లేక విభునితో ననియె నీవు
పరమసత్యవ్రతుడవుగ ! వరములిమ్ము. 35

గీ. కైక పలుకులు వినుచు భూకాంతుఁడపుడు
రామ! శ్రీరామ! రవికుల సోమ! యనుచు
మిగుల విలపించి విడిచెద మిమ్ము నేను
బంధముల వదలుఁడు నీవు భరతుఁడనియె. 36

గీ. ముదిత పలుకులు ములుకులై మదినినాట
వలదు కోరకు మని మరి బ్రతిమిలాడి
ఫలితమును లేక యేమి చెప్పగను లేక
మూర్ఛనొందుచుఁ బడిపోయె ముసలి రాజు. 37

సీ. శ్రీరామపట్టాభిషేక మహోత్సవా
గతులౌ వశిష్టాది ఘనులు చూచి
రాముండు దశరథ రాజేంద్రుఁ డాసభా
భవనంబు నందుఁగన్పడక యున్న
మంత్రిసుమంత్రుని మనుజేంద్రుఁ గొనిరాగఁ
బంప నరిగెఁ గైక భవనమునకు
విషయమంతయుఁదెల్పి విని మిన్న కుండెను
నిశ్చేష్టుఁడై తేడు నిర్మలముగ

గీ. మంత్రితోఁ బల్కెఁ గైకేయి మనుజవిభుఁడు
రాత్రి పట్టాభిషేక పేర్పాట్లఁ గూర్చి
యరయ నాలోచనముఁ జేసి యలసె రాముఁ
బిలిచి రమ్మన విభునాజ్ఞ వెడలె నతడు. 38

గీ. మంత్రి పుంగవుఁ డైన సుమంత్రుఁ డంత
శ్యాముఁడగు రాము కడకేగి జనకు నాజ్ఞఁ
దెలుప నరుదెంచ జనులెల్ల తెలిసి విరుల
రాఘవుని పైనఁ జల్లిరి ప్రమద మొప్ప. 39

గీ. రాముఁ డరుదెంచి దశరథ రాజవరునిఁ
గాంచి మ్రొక్కంగఁ "రామ! శ్రీరామ! యనుచు
నధిక బాధా ప్రపూర్ణుఁడై యలమటింపఁ
గారణం బేమని యడిగెఁ గైకనపుడు. 40

కం. కేకయ నందన పలికెను.
గాకుత్స్థతిలక! తపసిగఁ గానల యందున్
నీకన్నతండ్రి యానతిఁ
బైకొని పదునాలుగేండ్లు వసియింపవలెన్. 41

ఆ.వె. కైక మాట విన్న కౌసల్య తనయుండు
భక్తి మ్రొక్కి పలికె" వందనములు
నాన్న యాజ్ఞ నేను నయమొప్ప నోయమ్మ!
కానలందు నుండఁ గదలి పోదు. 42

ఆ.వె. నాన్న యాననేను నయమొప్పఁ దప్పక
నిప్పులోన దూకు దొప్పుగాను
విషముఁ ద్రాగనెపుడు వెరవను నేనింకఁ
జేరి జలధిఁ బడగ సిద్ధమమ్మ! 43

గీ. అమ్మ ! భరతునిఁ బిలిపింపు నెమ్మితోడ
సర్వమర్పింతు ననగఁ గౌసల్య తనయుఁ
గాంచి కైకేయి పల్కె నీ క్షణము నందె
వనములకుఁ బొమ్ము నీవున్న వగచు విభుఁడు. 44

గీ. మూర్ఛితుండైన తండ్రికి మ్రొక్కి మరలి
కైకకును జెప్పి కౌసల్య కడకు నేగి
"వనములకుఁ బోదు దీవించి పంపుమమ్మ!
జనకు నాజ్ఞను జవదాట" ననుచుఁ బలుక. 45

ఆ.వె. కొడుకు మాటవిన్న కోమలి కౌసల్య
మూర్ఛనంది లేచి ముద్దు కొడుకు
ముఖముఁ గాంచి ఏడ్చి మోహంబుతో వానిఁ
గౌగలించి వగపు కడలి మునిగె. 46

గీ. అచటి కరుదెంచి సౌమిత్రి యంత యెరిగి
అన్న యడవుల కరిగెద ననిన పలుకు
వినుచు ములుకులై మదిఁ గ్రుచ్చుకొనఁగఁ బలికె
"నంతఁ దప్పేమి చేసెనో యమ్మ! యన్న
ప్రభుని భరతు ద్రుంతు ననుజు రాజుఁ జేతు" 47

గీ. అనగఁ గౌసల్య పల్కెనో యనుగు తనయ!
కైక మీతండ్రి మాటగాఁ గపటరీతిఁ
బలుకుచున్నది తండ్రి ! నా పలుకు వినుము
కానలకుఁ బోకు నాయాజ్ఞ కన్నతండ్రి; 48

మ. అనగా లక్ష్మణుఁగాంచి రాఘవుఁడు
కైకమ్మన్ బ్రభున్ దండ్రినిన్
విను నిందింపగ రాదయా! జనక సంప్రీత్యర్థమై భక్తితో
వనవాసంబున కేగువాఁడ, దగు నేర్పాట్లన్ని కావింపుమా!
అనఘా! యీ పితృ వాక్యపాలనమె
నాకానందమున్ గూర్చెడున్. 49

కం. వనముల కేగఁదలచిన
తనయుని దీవించి పంపెదగఁదల్లియటుల్
జనకుని యానతిఁ దానిక
వనముల కేగెదనటంచుఁ బత్నికిఁ దెలిపెన్. 50

చం. జనకుని యానఁ గానలకు జానకి! నే జనువాఁడ నీవికన్
జననినిఁ జూచుకొమ్ము కడు జాగ్రత్తగా భరతుండు రాజగున్
నను బొగడంగఁ బోకుము మనంబున నైపరు సద్ధనాఢ్యులున్
విను పదునాలుగేండ్లపయి వెనక్కు తప్పక వత్తునో సఖి! 51

మ. అనినన్ జానకి ఆర్యపుత్ర! యిది మీకౌచిత్యమున్ గూర్చునే
వినునే నొంటి [నయోధ్య నిన్ వదలి నిర్భితిన్ వసింతేగతిన్?
ఘనమౌ స్వర్గ సుఖంబు లల్పములుగా కాంతుండు లేకున్నచో
వనవాసంబున కేనువత్తు వినుమా! ప్రార్థింతుఁ బ్రాణేశ్వరా!

మ. ధరణీ నందనతోడ రాముఁడ్వనైఁగాంతారంబులన్ నీవయో
చరణాలుంతువె? సింహముల్ శరభముల్ శార్దూలముల్ దిర్ఘ భీ
కరమై దుర్గమమై దవానల మహాక్రాంతమై రాక్షసా
కరమై విస్తృత కంటకావృతమునై కన్పించుఁ గాంతామణీ!

గీ. విభుని పలుకుల జానకివినుచుఁ బలికెఁ
బిగికి వలె దించి సతినిట విపినములకు
నొక్కడవె పోవఁ దలచితి వక్కజముగ
సతికిఁ బతివెంట నుండుటే సౌఖ్యకరము. 54

చం. అని తననొంటిగా విడిచి యవ్విపినంబులకున్ విభుండికన్
జనునని యెంచి యూపుకొనజాలని శోకము పొంగి పొర్లగా
జనకజ కౌగలించికొని చారు ముఖాంబుజమున్ గనుంగొనన్
గనులను జారునశ్రువులఁ గాంతుండుదుడ్చి శిరంబు దువ్వుచున్

గీ. విభునిఁ జూచి ప్రాణేశ్వరి వెక్కి వెక్కి
కనులఁ గన్నీరు మున్నీరు గాగ నేడ్వఁ
బ్రియ సఖియ నలనోదార్చి ప్రియముఁగూర్చి
వెంటఁ గొని పోదునని పల్కె విపినములకు. 56

గీ. అంత సౌమిత్రి శోకించు చామనోజ్ఞ
రామపాదార విందాల వ్రాలి యశ్రు
పాద్యమునఁ గడ్గి పల్కెనే వనములకిక
వత్తుననఁ బెద్దల నడుగ వలయుననియె. 57

గీ. రామ వనవాసగమన వార్త పుర మంతఁ
దెలియ నెల్లరు దశరథుఁ గలికి కైక
నమిత పరుషోక్తులను దిట్టి యనఘురాము
శ్రేష్ఠు సుగుణాల వాలుఁ గీర్తించిరపుడు. 58

మ. సతులన్ గూడి విషాదపూర్ణ ముఖుఁడై చైతన్య హీనుండునై
పతియే పంక్తిరథుండు పండుకొని సంభాషింప కందుండగా
సతిఁ సౌమిత్రిని గూడి రాఘవుఁడు దా సద్భక్తితోఁ దండ్రియా
నతితోఁ గానల కేగగాఁదలచి యంతన్ వచ్చె నచ్చోటికిన్.

గీ. తండ్రి యనుమతిఁ గోరంగ దశరథుండు
నన్ను బంధించి ప్రభుఁడవై కన్నతండ్రి!
రాజ్యమింకఁ బాలింపుము రామచంద్ర !
కానలకుఁ బోకుమనఁ గైక కదలు మనియె. 60

ఆ.వె. అచటనున్న వారలామెను నిందింప
ధనము సేనతోడఁ దరలు మనుచు
దశరథుండు పల్కఁ దగదనెఁ గైకేయి
వల్కలములఁ దాల్చె వనితతోడ. 16

ఆ.వె. వల్కలములఁ దాల్చు వైనంబు దెలియక
రమణి సీత నిలువ రఘువరుండు
పట్టు చీరెపైనఁ బట్టి వానినిఁ జుట్ట
రాణులేడ్చిరంత రమణిఁ గాంచి. 62

గీ. మంత్రి వరుఁడు సుమంతుడు మనుజవిభుని
యాన నరదంబుఁ గొనివచ్చి యచట నిలిపె
రాఘవుఁడు సీత సౌమిత్రి ప్రభువరునకు
రాణులకు మొఁక్కి యెక్కిరా రథమునచట. 63

గీ. పుత్రుఁ గాంచి సుమిత్ర "ఓపుణ్యచరిత!
చెలఁగి నడవిన యోధ్యగాఁ దలచుమయ్య
ఎరిగి వదినను నన్నుగా నెంచుమయ్య !
ఇంక రాముఁ దండ్రిగను భావించు మయ్య
సుఖముగాఁ బోయి రండ"నె సుదతివారి 64

గీ. అంజలి ఘటించి రాఘవుఁ డచటివారి
కందరకు మ్రొక్కి వనముల కరుగుచుంటిఁ
దప్పులున్న మన్నింపుడి దయ నెరింగి
అనగ విలపించుచును వారి వెనుకఁ జనిరి. 65

గీ. నారచీరలఁ దాల్చి నాతి సీత
సోదరుఁడు వెంటనడువంగ సుముఖుఁడగుచు
గానలకు నేగు రఘురాముఁ గాంచి జనులు
దల్లడిల్లిరి శోక సంతప్తులగుచు. 66

గీ. సకల శస్త్రాస్త్రముల నుంచి స్యందనమున
సీతరామలక్ష్మణులు నాసీనులయిరి
ప్రథిత మంత్రి సుమంత్రుఁడు రథముఁ ద్రోలఁ
బోయెఁ గనుచూపు మేరను ముందు దాటి. 67

మ. పురమందంతట వార్త ప్రాకె "రఘురాముండేగె సౌమిత్రితో
ధరణీ నందనతో వనంబుల కయోధ్యా పట్టణంబే యికన్
మరి శూన్యంబుగ నుండెనంచు" బురిలో మార్గంబులన్ గుంపులై
పురవాసుల్ విలపించుచున్ వివశులై మూర్ఛిల్లి రావీథులన్.

గీ. రాఘవుని స్యందనము వెంట రాజవరుఁడు
రాణులు సుమిత్ర కౌసల్య రాగ రామ!
రామ! నను వీడి పోదువా? రథము నాపు
డనుచు నరచుచుఁ బరుగిడ నాపరయిరి. 69

మ. వివశుండై పడిపోవ భూవరుఁడు దేవేరుల్ విషాదంబుతో
ధవుఁ గొంపోయిరి రాజసౌధమునకున్ దల్పంబు నందుంచినన్
రవివంశాంబుధిపూర్ణ చంద్ర! గుణసాంద్రా! రామభద్రా! సుతా!
భువి జీవింతునె తండ్రి! నిన్నెడలి నీ మోమింక నేఁ జూతునా?

గీ. అనుచు రాముని బిలచుచు నరచుచున్న
రాజవరుఁగాంచి భయమంద రాణులంత
దనను గౌసల్య మందిరంబునకు నుంప
వేగఁగాని పొంపనుచుఁ గోరె విభుఁడు వారి. 71

గీ. రాఘవుఁడు లేని శూన్యపురంబు పగలె
యంధకార బంధురమయ్యె నందు జనులు
తిండి తీర్థముల్ లేక దిక్కులేని
వారమని యెంచి శోకించు వారలైరి. 72

ఉ. రాముని స్యందనం బటులరణ్య పథంబునఁ బోవ వెంట నా
శ్యాముని వీడఁజాలకఁ బ్రజల్ గడువృద్ధులు బాలురందరా
స్వామియె జీవమంచు వడిఁబారుచు రాగ నయోధ్య కేగుడీ
నేమరి వచ్చెదన్ జనుడి నిక్కమటంచును బల్కె రాముఁడున్

గీ. రథము వెనువెంట బరుగెత్తు ప్రజలఁగాంచి
మిగుల జాలి కల్గగ దిగి మెల్లగాను
సతినిఁ దమ్ములఁగూడి యూజనుల తోడ
నడచి విభుఁడు చేరెఁ దమసా నది తటంబు. 14

మ. తమసాతీరమునందు రాఘవుఁడు సంధ్యాకాల కృత్యంబులన్
విమల స్వాంతము దోడఁ దీర్చుకొని సంప్రీతిన్ ధరాజాతతో
భువిపైఁ గోమల పర్ణశయ్యపయి నే భోజ్యంబులున్ లేక నం
బువులన్ ద్రాగి పరుండె నా జనులటన్ భూశయ్య నిద్రింపగన్

గీ. మాన్యులను బావనులను సౌజన్యవరుల
వసుధపైఁబడి నిదురించు పౌరజనులఁ
జూపి సౌమిత్రితోఁ బల్కె సుఖము లేక
వచ్చు వీరిని వదలి పోవలయు నిచట. 76

గీ. తమ్ము మంగీ కరింపగఁ దాను లేచి
ముందె సీతాసమేతుఁడై పోయె మంత్రి
యరదమును ద్రోల లక్ష్మణుఁ డధివసింప
వదలి పౌరులను దమసా నదిని దాట. 77

గీ. ప్రొద్దునే నిద్ర లేచిన పురజనంబు
సీత రాముని లక్ష్మణున్ జెలగి చూచి
యెందుఁగానకఁ దోచక నేడ్చి యేడ్చి
తిరిగి తిరిగియు వెనుదిర్గి పురికిఁజనిరి. 78

ఉ. కోసల రాజ్యసన్నదులఁ గొండల శ్యామల శాద్వలంబులన్
భాసుర సుందరాటవుల భవ్యవనంబుల భద్ర భూములన్
వాసిగ భిల్లవాసముల వన్యమృగంబులఁ బాదపంబులన్
హాసమనోజ్ఞ వక్త్రుఁడయి యల్లనఁ జూపె విభుండు సీతకున్ 79

గీ. కొండ కోనల దాటి వాగులను దాటి
గోమతీనది దాటి కాకుత్స్థ వరుఁడు
కోసలకు దక్షిణపు హద్దగుచును బారు
స్యందికానదిఁ జేరి బాష్పములు గార. 80

గీ. మంత్రి వరసుమంత్ర! సరయూ మహిత తీర
శిష్ట నవపుష్పితారామ సీమలందు
వేడ్క విహరింతునో? లేదో? వినుమటంచుఁ
బలికి మ్రొక్కె నయోధ్యకు సెలవుఁ గోరి 81

సీ. సీతాసమేతుఁడై శ్రీరామ చంద్రుండు
వనవాస మొనరింప వచ్చెననుచు
జనపదవాసులౌ జనులు దుఃఖించుచు
వెనువెంటఁ జనుదేర వెనుక కంపి

దుర్గమారణ్యమందు నడచుచును బోయి
సంధ్యవేళకు నల్ల నిషాదపురము
శృంగబేరపురముఁ జేరి గంగా తటిన్
బావన హింగుదీ పాదపముల

సీ. నీడ శిబిరము వేయించి నిలువనపుడు
దశరథేందుని హితుఁడు సద్ధర్మ గుణుఁడు
ఘననిషాద జనవిభుఁడు ఘనుఁడు గుహుఁడు
బంధు మిత్రులఁగూడి సద్భక్తి వచ్చె 82

ఉ. వచ్చిన రామలక్ష్మణుల వల్కలధారులఁ గాంచి వీరయో
యిచ్చటి కిట్లు వచ్చుటి ది యేమని యెంచి నిషాద వల్లభుం
డచ్చటికేగి మ్రొక్కిడి యాత్మవిషాదము నిండ భక్తితో
ముచ్చట స్వాగతంబు లిడమోదముతో రఘురాముఁడంతటన్

గీ. స్నిగ్ధ సౌహార్ద భావవిశిష్ట విమల
చిత్తుఁడై కౌఁగలించుచు క్షేమమడిగి
గుహునిఁ బ్రీతి సంభావించి కోరి తండ్రి
యాజ్ఞనిట్టుల వచ్చితి మనుచుఁ దెలుప. 84

గీ. భక్తిసద్భావపూర్ణ సుస్వాంతు డగుచు
రామ! మానిషాద శుభద రాజ్యమునకుఁ
బ్రభుఁడవై ప్రమోదంబుతోఁ బ్రథితిఁ గనుచు
మమ్ముఁ బాలింపు మంచును నెమ్మిఁ గోర 85

గీ. నాన్న యానతిచేఁ బదునాలుగేండ్లు
నిష్ఠ వనవాస మొనరింప నిరుపమాన
రాజ్యవిభవంబు వదలి యరణ్యములకు
వచ్చినాడ నేనెట్లు మీ ప్రభుఁడ నగుదు? 86

గీ. అనుచు జలములఁ గ్రోలి యర్ధాంగితోడ
నేలఁ దృణశయ్యపైఁ జేరి నిదురఁ బోవ
మంత్రి గుహుఁడు రాముని గూర్చి మాటలాడ
భద్రముగఁ జూచె సౌమిత్రి వారి రాత్రి

కం. సూర్యోదయ మైనంతనె
సూర్యకులాంబుధి శశియటఁ జూచి సుమంత్రున్
ధైర్యంబుగ వనవాసము
నార్యా! చేతుమిక మీరలరుగుడు పురికిన్ 88

గీ. ముసలి దశరథ పాదార విందములకు
వందనంబులఁ దెలుపుడీ! వారికింక
శోకమును మాన్పి విన్నవించుడు పిరానఁ
బురికి రాగల మీ దీక్ష పూర్తి కాఁగ 89

గీ. అనుచు  ల్లుల సమదృష్టి నరయు మనుచు
భరతునకుఁ దెల్పుడు జనకు బాగఁజూచి
చెలఁగి సుఖపెట్టు మంచును దెలుపు డనఁగఁ
బలికె సౌమిత్రి యామంత్రి వరుని తోడ. 90

గీ. జ్యేష్ఠుఁడగు రాముఁ బట్టాభిషేకపాత్రు
నార్యు నిర్దోషి నడవుల కంపనేల?
తండ్రియే నాకు ద్రోహియా దశరథుండు
రాజ్యపాలనార్హుఁడు గాడు రాజు కాడు. 91

గీ. అనుచు సౌమిత్రి పలుక రామాధిపుండు
తమ్ముఁ డాడిన మాటలఁ దండ్రి కిటుల
విన్నవించి మనస్సు నొప్పింపకనుచుఁ
బలుక శోకించుచును మంత్రివరుఁడు పోయె. 92

చ. జడలను వల్కలంబులను జక్కగఁ దాలిచి రామలక్ష్మణుల్
పుడమికుమార్తె రాగఁ జని పొల్పుగ స్వర్ణదిదాటగాగుహున్
బడవను దెమ్మనన్ గొనుచు వచ్చిన మెచ్చుచు వారలెక్కఁడా
నడపుచు నావ ముందునకు నవ్వుచు రాముని తోడ నిట్లనెన్.

ఉ. రామయసామి! వింటిమయ రాతిని నీ పదధూళి నాతిగా
గోముగఁ జేసెనంచుఁగనుగొంటిమయా నిను నాదు నావ యిం
కేమగునో యెరుంగనయ యేటికిఁ గడ్గెద నేటి నీటితో
రామయ నీదు పాదముల రావయ యంచును గడ్గె భక్తితో.

గీ. గుహుని వీడ్కొని వారలా కోనలందుఁ
గందమూలంబులఁ దినుచుఁ గదలి నడచి
సంధ్య వేళకుఁ జేరిరి సత్పవిత్ర
జాహ్నవీ యమునా నదీ సంగమమును. 95

ఉ. రాజ కులైక భూషణుఁడు రాముఁడు దమ్మునితోడ నా భర
ద్వాజమునీశ్వరాశ్రమ నివాసముఁ జేరి మునీంద్ర సత్పదాం
భోజములన్ గనుంగొనుచు మ్రొక్కగ
మెచ్చుచు మౌని చంద్రుఁడా
రాజ కుమారులన్ జనక రాజసుతన్ దగ గౌరవించుచున్. 96

గీ. కందమూలంబు లాదర గౌరవములఁ
బ్రీతి నాతిథ్య మీయగ స్వీకరించి
రాత్రి యచ్చోటనే యుండి ప్రమద మొప్పఁ
బ్రొద్దుననె లేచి మునియంపఁ బోయి ముందు. 97

గీ. యమున దాటి వనంబుల నరిగి యరిగి
చిత్ర కూటంబు సువిచిత్ర శిష్ట వనముఁ
జేరనచట మందాకినీ తీరమందు
భక్తి సౌమిత్రి నిర్మించెఁ బర్ణశాల. 98

మ. ధరణీజాతను రామలక్ష్మణులఁ గాంతారంబులన్ దించి యీ
పురికిన్ వచ్చిన మంత్రిపుంగవునితో భూపాలుఁడా రాముఁడున్
మరి క్షేమంబె ? కుమారుఁ డేమనియె ?
నో మంత్రీంద్ర ! వాక్రుచ్చుమా !
త్వరగన్ మాకన సర్వమున్ దెలిపె సంతాపంబుతో వారికిన్.

గీ. రాణి కౌసల్య బాధతో రామ ! రామ !
యనుచు నా సుమంత్రునిఁగాంచి యార్యవర్య
రాఘవుండుండు వీనికి శీఘ్రంబుగాను
నన్నుఁగొని పోండటంచును నాతి యేడ్చె. 100

సీ. శోకించి శోకించి భూకాంతుఁడా రాత్రి
ముని శాప వృత్తాంతమును దలంచి
కౌసల్య సతికిట్లు కర్మ ఫలంబును
బ్రతివార లనుభవింపగ వలయు
వినుమంచుఁ దెలిపెను వేటకై పెడలితి
వర్షర్తువందున వనములకును
సరయూనదికిఁ జెంత జలపాన మొనరించు
సామజ శబ్దంబు సరగ వినుచు

గీ. శబ్దవేదిఁ బ్రయోగింప సరయు చెంత
వినగనయ్యె హా హా కార విపుల రవము
మనుజునిగ నెంచి భీతితో ముందుఁబోయి
ముని కుమారునిఁ గాంచితిఁ బుడమిపైన. 101

మ. శరమా దేహమునందు గ్రుచ్చుకొని నేశబ్దంబు లక్ష్యంబుగా
సరిగాఁగొట్టగఁగారె రక్తమిలనే సామీప్యమున్ జేరగా
మరణావస్థగతుండునై పడిన యా మాన్యుండు నన్ గాంచి యో
ధరణీనాయక! యేలఁగొట్టితిరిటుల్ ధర్మంబె మీకారయన్?

సీ. రాజేంద్ర ! ధర్మ సంరక్షకులో మీరు
నిష్కారణంబుగా నిరపరాధి
నంధులౌ పితరుల నతిభక్తి సేవించు
వనవాసిఁ బావను మునికుమారుఁ
దల్లిదండ్రుల కిప్డు దాహంబుఁ దీర్పఁగ
జలములఁ గొనివచ్చు సత్యచరితు
నన్ను గొట్టితి విట్లు నారాచమున వృద్ధ
పితరుల గతియేమి ? వేగ వెడలి

గీ. వారి దాహంబుఁ దీర్చుమో వసుధనాథ !
అనుచు శ్రవణుఁడు చనిపోయె నంబుపాత్రఁ
గొనుచు నావృద్ధులకు నీయ తనయ ! రాగ
మిగుల నాలశ్యమైన దేమిటికిఁ దండ్రి ? 103

గీ. అనగ నులుకు పలుకు లేక నట్లెయున్న
నీవు మా శ్రవణుండవు కావు తెలుపు
మెవ్వఁడవు నీవనగ వృద్ధులిట్టులంటిఁ
బూజ్య ! దశరథుఁడ, నయోధ్యాపుర విభుండ. 104

కం. సరయూ తీరము నందున
సరిగాఁ బాత్రమును ముంచ శబ్దము వినుచున్
గరి యని తలచుచుఁ గొట్టితి
శరమున ధరఁగూలి పడియె శ్రవణుండంతన్. 105

గీ. సుతుఁడు మృతుఁడయ్యెనని విని శోక తప్త
హృదయులగుచును విలపించు చిలను దొరలి
మరలి శ్రవణ నందన ! మము ధరణి వదలి
పోతివా ? దిక్కెవరు మాకు పుత్ర ! యింక ? 106

గీ. అనుచు శోకించుచును వారు తనయు కడకుఁ
దమను గొనిపొమ్మనగ వృద్ధ దంపతులను
శీఘ్రముగ సుతుని కడకుఁ జేర్చి తేను
శవము కడఁబడి యేడ్చిరి చాల సేపు. 107

మ. తమ ఏకైక సుతుండు చచ్చెనని సంతాపంబుతో నేడ్చుచున్
మము వృద్ధాప్యమునందువీడి చనినన్ మాకింక దిక్కెవ్వరి
వమరత్వంబును బొందినావ? సుగుణాఢ్యా! మాకు జీవింపగా
నిమిషంబేనియు సాధ్యమే? వసుధలో నీవిందు లేకుండినన్.108

చం. అనుచును బుత్రశోకమున నామునిదంపతులేడ్చి యేడ్చి యి
ట్లనిరి ధరాధిపా!వినుమయా! మము వృద్ధులఁజూచునొక్కఁడౌ
దనయునిఁ జంపి శోకమునఁదల్లడ మందగఁ జేసినావు నీ
వును సుతశోకమంది యసువుల్ విడువంగల విట్లు మావలెన్.

మ. అని ప్రాణంబులు వీడిపోవ దహానం బచ్చోటనే నం
దను దోడన్ దగసల్పి దుఃఖమున నంతన్ జేరి తిచ్చోటికిన్
ముని శాపంబునఁ బుత్రశోకమిటులన్ బొందంగ నాకయ్యె రా
ము నరణ్యంబుల కంపుచున్ బ్రతుకనే పుత్రుండు లేకుండినన్.

గీ. అనుచుఁ గౌసల్యకీరీతి మునికుమార
మరణ విషయంబు వృద్ధ దంపతుల శాప
కారణంబును దెలిపి దుఃఖమున మునిగి
పుత్రుఁడగు రాముఁ దలచుచుఁ బుడమిఱేఁడు. 111

గీ. రఘుకులాంబుధి చంద్ర! శ్రీరామచంద్ర!
మాన్య! సౌజన్య కారుణ్య మహిత చరిత!
ఎచట నుంటివో తండ్రి! నేనెరుగ ననుచు
నసువులను బాసె నవనీంద్రుఁ డర్ధరాత్రి. 112

గీ. అంతిపురమునఁ గాంతలు గాంతుఁ డంత
విగతజీవుఁడయ్యె ననుచు వినుచు మిగులఁ
గ్రౌంచ వధువులవలె విలపించి రంత
పతి వియోగము సతికి దుర్భరముగాదె ! 113

సీ. దహన సంస్కారంబుఁ దగురీతి సల్పగా
దనయులు లేరంచుఁ దలచి యపుడు
తైలభాండమునందుఁ దడపుచు శవముంచి
భరతునిఁ బిలిపింప భటులఁ బంప
రయమునఁ గేకయ రాజ్యంబుఁ జేరియు
భరతుని దర్శించి వారలంత
మహిత వశిష్ఠ సుమంత్రాది మంత్రుల
సందేశముల్ భక్తి సరిగఁ దెలిపి

గీ. రమ్య సౌవర్ణ రత్నహారంబు లిచ్చి
తాతకును, మామకును నీయఁదమరి కంపె
ననగ దుస్స్వప్న బాధ మదినిఁ దొలంగఁ
తల్లిదండ్రుల నడిగి సోదరుల నడిగె. 114

గీ. దూత లతిభక్తి భరతునితోడ ననిరి
ముఖ్యకార్య నిమిత్తమై పుణ్య చరిత !
తమ రయోధ్యకు రండు సత్వరముగాను
శ్రేయములఁబొంది వెలుగు సుశ్రీలతోడ. 115

గీ. కేకయాధిపుఁడంత సత్కీర్తిమంతు
భరతు నాశీర్వదించుచుఁ దిరిగి త్వరగ
భరత రమ్మటంచును బల్కి వైభవముదోడఁ
బంపె వెనువెంటఁ జన బరివారమంత. 116

ఆ.వె. కపులు బుధులు హితులు గాయకుల్ వైణికుల్
నటులు, భటులు, పురజనంబు రాగ
రథము లెక్కి కరితురంగంబు లెక్కియు
గిరుల నదుల దాటి పురముఁ జేర. 117

చం. భరతునిఁ గాంచి పౌరులటఁ బ్రక్కకుఁ ద్రిప్పిరి సన్ముఖాబ్జముల్
పురము విషాదపూర్ణమయి పోడిమి తప్పెను రాజవీథులం
దరయఁగ సందడెల్లఁ గరువయ్యెను శూన్యముగాఁ గనంబడెన్
భరతున కంత వింతయయి స్వాంతము దుఃఖముతోడ నిండినన్.

గీ. భరతుఁడంతఁ జింతాకుల స్వాంతుఁడగుచు
రాజమందిరమున కేగి రాజవరుని
జాడ నెందును గానక జనని కైక
భవ్య భవనంబునకుఁబోయి భక్తి మ్రొక్క. 119

ఆ.వె. మాత కైక తాత మామల కుశలముల్
ప్రేమతోడ నడుగ విన్నవించి
జనకు విషయ మడుగ జననియు వాక్రుచ్చె
మరణమందెఁ బ్రభువు మాన్యుఁడనుచు. 120

ఆ.వె. అనగ వినుచు భరతుఁ డతి దుఃఖపూర్ణుఁడై
వెక్కి వెక్కి యేడ్చి వివశుఁడయ్యెఁ
దల్లి నడిగె రామధరణీంద్రుఁ డేడని ?
అటవి కేగె ననుచు నమ్మ పలికె. 121

ఉ. వారలఁ బంపి కానలకు వారి వియోగము సైపఁజాలకన్
భూరమణుండు వీడి చనిపోయెను గోసలరాజ్యమున్ దగన్
గోరిక మీద నేలుమికఁ గోరితి నేను వరంబు లిట్టులన్
ధారుణి నాధునాజ్ఞమెయి ధన్యుఁడవై తివి తండ్రి! రాజవై.

మ. అనుచున్ గైక వచింప బాధపడి రాజ్యాకాంక్షయే లేకఁ దా
నను రాగంబునువీడి పల్కె నిటులో యమ్మా! మహాపాపివై
జనవంద్యుండగు రాముననన్న నటు నీచంబైౖ స్వార్థేచ్ఛతో
వనవాసంబున కంపినావు జనకున్ స్వర్గంబుకున్ బంపితే. 123

గీ. నీకతంబునఁ బాతకీ! నేడు చూడు
మహిత రఘుకుల సత్కీర్తి మంటఁగలిసెఁ
బట్టి నిన్నుఁ జంపినను బాపంబు లేదు
ఛీ ఛి నీవెంత పాపాణ చిత్తవకట! 124

గీ. జ్యేష్ఠుఁడగు రాఘవుండే విశిష్ట గుణుఁడు
రాజ్యపాలనార్హుఁడు నేను రామపాద
పద్మదాసుఁడను మనకుఁ బ్రభువతండె
ప్రథితుఁడు పితృతుల్యుఁడు రఘురామవిభుఁడు. 125

గీ. అనుచు నీరీతి భరతుఁడు జనని కైక
నధిక శోకాగ్రహంబుల నరచి తిట్టె
మంత్రివర్యులు వచ్చి క్షేమంబు లడిగి
విభునకు దహన సంస్కార విధము దెలుప. 126

గీ. దహన సంస్కారముల్ సల్పి దశరథునకు
శ్రాద్ధ కర్మాది విధులను సక్రమముగ
భరతుఁ డతి భక్తితోఁ జేయఁ బ్రాజ్ఞులైన
హితులు మంత్రులు బుధ పురోహితులు గూడి. 127

చం. భరతునిఁగాంచి వారలిటుఁ బల్కిరి రాజకుమార! నీవికన్
స్థిరమతి రాజ్యమేలుము విశిష్ట విధంబున నన్న రాఘవుం
డరిగెను గానసంబులకు నర్కకులాబ్ధి సుధాకరుండవై
ధరణిని ధర్మమార్గమునఁ దప్పకఁ బాలనసేయుమా! యనన్.

కం. అన విని తగదని భరతుఁడు
ఘనుఁడగు నగ్రజుని రాముఁ గల్యాణ గుణున్
వనముల నుండి యయోధ్యకు
వినుఁడేఁ బిలుచుకొనివచ్చి విభునిగఁ జేతున్. 129

సీ. పరమ పావన సూర్య భవ్య కులాచార
పరిపాలనము సేతుఁ బ్రాజ్ఞుఁడైన
రామచంద్రుఁడె తగ రాజ్యపాలనఁజేయ
రండు పోదము పిల్వ రాఘవులను
రాజ్యమంతయు రామరాజ్యంబు దమ్ముండ
శ్రీరామచంద్రుని సేవకుండ
మాయన్న రాముండు మా తండ్రియే మాకుఁ
బూజ్యుండు భువనైక పుణ్యగుణుఁడు

గీ. స్వామి భక్తులార! అమాత్యవర్యులార!
అనుచు భరతుఁడు మంత్రుల జనుల బుధుల
మునుల రాణుల సేనల ముందుఁగూడి
యడవి నడచుచు గుహుని రాజ్యంబుఁజేరె. 130

సీ. శృంగబేరపురంబుఁ జేరంగ వారలు
సైన్యంబుఁజూచి నిషాద విభుఁడు
భరతుండు సేనతోఁ బావను శ్రీరాము
వధియింప నిచటకు వచ్చె ననుచు
శస్త్రంబులను దాల్చి సైన్యంబు నిలువంగ
నావలఁ బెక్కింటి నదిని నిలిపె
నప్రమత్తంబుగా నరయుఁ బంచును దెల్పి
భరతుని కడకేగి పలకరించి.

గీ. భక్తి భరతు నాహ్వానించి భవ్యగుణుఁడు
గుహుఁడు వారల రాకను గూర్చి యడిగి
రాముని కడకుఁజేర్తు మీరలను వేగ
నిటకు మీరేల వచ్చితి రింతమంది ? 131

గీ. అనగ భరతుఁడు వివరించె సాదరముగఁ
గోసలాధిపుఁ జేయంగఁగోరి పురికి
భక్తి రామునిఁ గొనిపోవ వచ్చినాము
నిజము నమ్ముమన గుహుండు నెమ్మితోడ. 132

గీ. అచట రాముఁడు వసియించి నట్టి స్థలము
హింగుదీ పాదపమునీడ నింపుగొలుపు
పర్ణతృణ శయ్యఁ జూపించె భరతుఁ డచట
రాత్రి శయనించెను బరివారంబుతోడ. 133

గీ. జడల వల్కలంబుల దీక్షఁ జక్కఁదాల్చి
వాసియై భరద్వాజాశ్రమంబుఁ జేరె
గుణవిశిష్టుఁడు మిత్రుఁడౌ గుహునితోడ
రామ సందర్శనేచ్ఛతో రమ్య గుణుఁడు. 134

గీ. భరతుఁడా భరద్వాజుని భక్తిఁగొలిచి
పురికి రామునిఁ గొంపోవఁ బూజ్యవర్య !
వచ్చినామన వారల మెచ్చి యచటఁ
బ్రీతి నాతిథ్యమిచ్చె నా విమలమూర్తి. 135

ఉ. రామునిజాడఁ దెల్ప మునిరాజును బ్రస్తుతి చేయు చెల్లరున్
క్షేమముగా వనిన్ నడచి చేరిరి శీఘ్రమె చిత్రకూటమున్
వ్యోమమునందుదుమ్మెసగిపొల్చుచుఁ గ్రమ్మెమ్ము గాళిపక్షులున్
భూమిని భీతిఁబారగను భూపకుమారులు వింతఁజూచుచున్.136

గీ. అన్న యాజ్ఞఁ జెట్టెక్కి రామానుజుండు
భరతుఁ డరుదెంచెఁ జతురంగ బలముతోడ
మనల వధియింప శీఘ్రంబె ధనువుఁ గొనుడు
భరతుఁ గైక మందరను జంపంగ వలయు. 137

సీ. సౌమిత్రి భరతుని సంహరింపగఁ బూన
సుగుణుండు మనలను జూడవచ్చె
సౌభ్రాత్ర సద్భావ సంశోభితుఁ డతండు
ప్రాజ్ఞుండు నిర్దోషి భరతుఁ డనగ
రాముని పలుకులఁ బ్రేమతో నాలించి
యనుజుండు మారుమాటాడకుండె
భరతశత్రుఘ్నులు పరివారమును వీడి
పర్ణశాలను జేరి పరగనచట

గీ. భద్రవేదికపై నొప్పు భవ్యరూపు
రమణి సౌమిత్రి సహితుఁడౌ రామభద్రుఁ
గాంచి బాధతోఁ గన్నీరు కనుల జార
వివశుఁడై పడియె భరతుం డవనిపైన. 138

గీ. భ్రాతృ సద్భావపూర్ణుఁడౌ రాఘవుండు
ఘనుని భరతునిఁ బైకెత్తి కౌగిలించె
నొకరి నొకరటుఁ జూచుచు నొక్కపెట్టు
వార లేడ్చిరి వగపంతఁ బైకిఁబొంగ. 139

సీ. రాముండు దశరథు క్షేమంబు లడుగగాఁ
బరిదేవనంబున భరతుఁడనియె
జనకుండు నీవట్లు వనముల కేగ దు
స్తరమౌ వియోగంబు సైపలేక

స్వర్గస్థుఁడయ్యెనో సౌజన్య మందిర !
నీ వయోధ్యకు వచ్చి ప్రోవవలయు
రాజువై రక్షింపు రాజ్యంబు నని పల్కఁ
దండ్రి మృతికిఁ గడు తల్లడిల్లి

గీ. క్షణము నిశ్చేష్టుఁడౌచు విషాదపూర్ణ
చిత్తుఁడై యేడ్చె రాముండు చేరి గంగ
హింగుదీ ఫలంబులు దెచ్చి యిల నమర్చి
చెలఁగి పిండప్రదానంబుఁ జేసెఁ బితకు. 140

ఉ. రాముఁడు పర్ణశాల కటు రాగ వశిష్ఠునితోడ నెల్లరున్
శ్యాముని఼ఁ జూడవచ్చిరటు సమ్మదినాగురు మాతృమూర్తులన్
ప్రేమమెలర్ప మ్రొక్కఁలిడి వేగఁగుటీరముఁ జేర్చి నింతలో
నా మహితస్థళంబునకు నల్లన వచ్చిరి పౌరబాంధవుల్. 141

ఉ. పౌరులు మంత్రిబాంధవులు పర్ణకుటీరము ముందు నుండగా
శ్రీరఘురామపాదములఁ జెల్వుగ మస్తకముంచి మ్రొక్కుచున్
సారగుణోన్నతుండు జనసన్నుతుఁడౌ భరతుండు భక్తిఁ బెం
పారగఁ బల్కెనో రవికులాన్వయసాగర చారు చంద్రమా! 142

మ. వనవాసంబున కంపి మిమ్ముల మహాపాపంబుఁ జేసెన్ మనం
బునఁ గోపంబునువీడి యమ్మనుగృపాపూర్ణుండవై చున్ క్షమిం
చి ననున్ బ్రోవుమయోధ్యకున్ దిరిగిదే శీఘ్రంబుగా రండుమా
కునుసంతోషముఁ గూర్పరాజువయి సంక్షోభంబుఁ జల్లార్చుమా!

మ. అని పాదంబులనంటి భక్తిమెయి నిట్లర్థించు కైకేయి నం
దను శ్రీరాముఁడు కౌఁగిలించి భరతా! తప్పేమిలేదయ్యా! నే
వనవాసంబున కిట్లు తల్లిదండ్రులను బంపన్ వచ్చితేఁ గాని యే
యనుమానంబును లేదు తప్పనకుమయ్యా! తండ్రి! నీవిట్టులన్.

చం. జనకునియాన రాజ్యమును జక్కఁగ ఛత్రపునీవ నేలుమా
వనమునఁ జెట్లనీవ నిటవాసముఁ జేసెదఁ దమ్ము లిర్వురున్
మనకిటు లొక్కరొక్కరె క్రమంబున సేవలుచేయువారికన్
మన మిల సత్యధర్మముఁ మానుగ రక్షణసేయగావలెన్. 145

గీ. మానమును బూని భరతుండు మాన్యవర్యు
నోర్మి విసిగింపఁజాలక నూరకుండె
బంధుమిత్రులఁ బౌరుల భవ్యరీతి
నాదరించుచు రాతిరి యంత గడిపె. 146

గీ. మరల భరతుండు రాఘవు మరిమరి యటు
రాజ్యమేల నయోధ్యకు రమ్మటంచుఁ
బ్రతిమిలాడుచు పహాసినై వనములందు
నానరఁ బదునాలుగేండ్లు నేనుండు ననియె. 147

గీ. భరతసంప్రార్థనంబు నిష్ఫలము గాగ
నా వశిష్టాది మునులు మహాత్ములైన
మంత్రివర్యులు దల్లులు మాన్యవరులు
రమ్మటంచును జెప్పిరి రాజ్యమేల. 148

ఉ. వారల మాటఁగాదనుచు వారిజనేత్రుఁడు రాముఁడిట్లనెన్
భూరమణుండు కైకసుతు భూవిభుఁజేయ వరంబులిచ్చె నన్
గోరె వనాళినుండ జనకుండు దదాజ్ఞయె వేదవాక్యమాఁ
గోరను రాజ్యమే ననుజుఁగోరెద సమ్మది రాజ్యమేలగన్. 149

మ. అనగా వారు నిరాశఁజెంది రవివంశాంబోధి రాకేందునిన్
గను నొప్పింపగజాలకుండిర చటన్ గాకుత్స్థునిన్ జూచుచున్
ముని జాబాలి బుధుండు నాస్తిక మహాముఖ్యుండుభాషించె నీ
జనకుం డెవ్వరు? నీకు వానికిలలో సంబంధమే శూన్యమా.150

గీ. తండ్రి పరలోక గతుఁడయ్యెఁదగునె నీకు?
వాని పలుకుల నాచరింపంగ నిపుడు
తల్లిదండ్రు లెవ్వారన్నదమ్ము లెవరు ?
స్వార్థమే మిన్న సున్న పరార్థ మిలను. 151

గీ. చచ్చి ప్రాణము వదలిన జనకునకును
భువిని దేహంబు లేకున్నఁ బుణ్యకాంక్షఁ
బిండదానంబుఁ జేసినఁ బితకు నెటులఁ
జెందు లోకానఁ గాకుల కందుకాని. 152

గీ. నమ్మఁ బ్రత్యక్షమగుదాని నమ్మ కెపుడు
నీ వెరుగని పరోక్షంబు నిశ్చయంబు
ధరణి మృతుఁడౌచు లేని నీ తండ్రిమాట
మరచి రాజ్యమేలగ నీవు పురికిఁబొమ్ము. 153

గీ. అనుచు జాబాలి పలుకంగ నాలకించి
రాఘవుండనె ధర్మసంరక్షణంబు
నాకుఁ గర్తవ్య మనఘ ! నీ నాస్తికోక్తు
లాచరింపంగ జాల సత్యంబుగాను. 154

గీ. సత్య మీశ్వరుండగు భువి నిత్యమదియెఁ
దనర సత్యాశ్రితంబగు ధర్మ మెపుడు
సత్యమును వదలిన నేవి జగతి లేవు
సత్యమూలంబు సర్వంబు సత్యమిదియె. 155

గీ. అనగ జాబాలి యిట్లనె ననఘ చరిత !
నిన్న యోధ్యకుఁ గొంపోవ నిలిచియున్న
పౌరజనుల దుఃఖంబును భరత విభుని
భక్తిభావంబుఁ గని యిట్లుః బలికి తనియె. 156

గీ. గురు వశిష్ఠుఁడు రాఘవుఁ బురికి వచ్చి
యొనర రాజ్యపాలన చేయుమనుచు మిగుల
నెన్ని విధములఁ దెలిపిన మిన్నకుండి
యొప్పుకొనకుండెఁ దనమాట యొకటె యనుచు. 157

చం. భరతుఁడు భక్తిభావమున భద్రగుణాత్ముని రామభద్రునిన్
వరశుభశీలుఁగాంచి యనె వారిజలోచన నీదు పాదుకల్
పరమ పవిత్రముల్ గొని భవత్పద పంకజ సేవకుండనై
పుర పరిపాలనన్ సలుపఁబోయెద రామ! యనుగ్రహింపుమా!

మ. పదునాల్గేండ్లి టరణ్యవాసమును శేవన్ బూర్తిగావించియున్
ముదమొప్పన్ బురికేగుదెంచుము ప్రభూ! భూజాతసౌమిత్రులన్
బదముల్ గొల్చుచు వేఁటరాగమునినై పాలింతు నీరాజ్యమున్
మదినిన్ రాజుగ నెంతు రాననిన రామా! ప్రాణముల్ వీడెదన్.

చం. భరతుని పల్కులన్ వినుచుఁ బావనరాముఁడు గౌగిలించి సా
దరముగ రమ్యభవ్య మహితంబులు మాన్యపవిత్రపాదుకల్
భరతునకిచ్చి తప్పకటు వచ్చెదనంచుఁ బ్రతిజ్ఞఁజేసె నా
ధరణిజపైనఁ "గైకమను దల్లిని బాగుగఁజూడుమా!" యనెన్.

గీ. తల్లులకు గురువులకు సద్భక్తి మ్రొక్కి
యాప్తులగువారి బాధతో నంపలేక
కనులఁ గన్నీరు మున్నీరు కాగఁ బర్ణ
శాలఁజొచ్చెను దమ్ముండు సతియు రాగ. 161

గీ. భరతుఁ డంతట శ్రీరామపాదుకలను
భక్తి సద్భావపూర్ణుఁడై వైభవముగ
శిరముపై నుంచుకొని పోయి చేర్చెఁ బ్రీతి
నంద రరయ నంది గ్రామమందు మిగుల. 162

ఉ. పౌరులు మిత్రబాంధవులు పావనరాము పవిత్రపాదుకల్
ధారుణినేలు రాఘవ పదంబులటంచును భక్తినెంచగా
శ్రీరఘురామసోదరుఁడు శ్రీలను శ్రేయములెల్లఁగూర్చుచున్
వారిజనేత్రుపేరఁ బరిపాలనఁజేసెను గోసలావనిన్. 163

గీ. కరితురగ మల కలుషిత కాననమునఁ
జిత్రకూటము విడువంగఁ జింతఁజేయు
తరిని వృద్ధతాపసి తెల్పె ఖరునిఁ భీతిఁ
బోవుచుంటిమి వనిఏడి పొందు మీరు
దనుజ వాసంబు వని జనస్థాన మనగ.

గీ. జానకీ లక్ష్మణులఁగూడి కాననమునఁ
జిత్రకూటము వీడి పవిత్రమైన
మహిత మంత్రి మహర్ష్యాశ్రమంబుఁ జేరె
శుచిగ నాతిథ్య మత్త్యనసూయ లీయ. 165

## మాలిని

సకల సుగుణ ధామా ! సచ్చిదానంద సీమా !
ప్రకట విమల శీలా ! ప్రాభవాభోగ హేలా !
మకుట మణి విరాజా ! మాన్య సౌజన్య రాజా !
వికచ కమలనేత్రా ! వేద వేదాంత వేద్యా ! 166

# గ ద్య ము

ఇది శ్రీ సీతారామచంద్ర కరుణా కటాక్ష సంప్రాప్త కవిత్వ,
హృద్య విద్యా విచిత్ర, ఆపస్తంభ సూత్ర, కౌండిన్యస
గోత్ర, పవిత్ర, లక్ష్మీ నరసమాంబికా వేంకయశర్మ
సుపుత్ర దేవులపల్లి వంశ పయః పారావార
సంపూర్ణ పూర్ణిమా సుధాకర, సకల గుణరత్న
రత్నాకర, శ్రీ భద్రాద్రి శ్రీరామచంద్ర
సుప్రభాత, శ్రీశైల మల్లికార్జున శతక
ఆనంద సుధాలహరీ, శ్రీ మదాంధ్ర
శివానందలహరీ, శ్రీ రాఘ
వేంద్ర సు ప్ర భా తా ది
ప్రముఖ సద్గ్రంథ రచనా
ప్ర సి ద్ధ, విద్వజ్జన
విధేయ చెంచు సుబ్బయ
శర్మ నామధేయ ప్రణీతం
బయిన "శ్రీమద్రామాయణ
కథా సుధాలహరి" యను నిర్వచన
హృద్యానవద్య సత్పద్య కావ్యంబు
నందయోధ్యా కాండంబు.

శ్రీరస్తు                    శుభమస్తు                    అవిఘ్నమస్తు

# శ్రీమద్రామాయణ కథా సుధా లహరి

## అరణ్యకాండ

కం. శ్రీమద్భాను కులాంబుధి
సోమా! రఘురామ! విమల సురనుత నామా!
రామా! మేఘశ్యామా!
రామా! రణరంగ భీమ! రాజలలామా! 1

కం. సురమానీంద్రుఁడు గడు భా
సురముగ వాల్మీకి మునికి సుశ్లోకంబౌ
వర సీతారాముల స
చ్చరితంబును దెలిపెనిట్లు సంభావ్యముగన్. 2

ఉ. శ్రీ రఘురాముఁడంత సతి సీతను లక్ష్మణుఁగూడి పోయి వి
స్తార మహోగ్రకాననము దండకమున్ గని ముందుకేగగాఁ
జారు మహోన్నతామల విశాల సుసాల సమన్వితంబు సం
చార మృగాకరంబు వరసన్ముని వాసము గానుపించినన్. 3

గీ. మధుర సత్ఫల వృక్ష సంభాసురంబు
శుకపిక సుమంజు కూజిత సుందరంబు
వేద సుస్వరమంత్ర నినాద యుతముఁ
బావనంబగు సత్తపోవనముఁ గాంచి. 4

మ. పరమానందముదోడ రాఘవుఁడు సంభావ్యాశ్రమప్రాంతమున్
ధరణీనందనతోడ లక్ష్మణునితో దర్పంబొప్ప నేతెంచినన్
వర తేజోయుత మూర్తులన్ ఘనుల భాస్వత్సద్ధనుర్ధారులన్
స్ఫురదంభోజ విశాలనేత్రుల
మునుల్ మోదంబుతోఁ గాంచుచున్. 5

ఉ. వారికి స్వాగతంబనుచు వచ్చిరి మెచ్చుచు సత్తపోధనుల్
క్రూరనిశాచరాధములఁ గూల్చఁగఁ జాలినవారు బాధలన్
దూరము చేయు వారలని తోడ్కొని పోవుచు మా ప్రభుండవో
శ్రీరఘునాయకా! శరణు శీఘ్రము
దైత్యులఁ ద్రుంచుడో యనన్. 6

గీ. దండకారణ్యవాసులౌఁ దపసులిటుల
నసురులను జంపి మమ్ముఁ గాపాడు డనగ
నాశ్రమంబున నారాత్రి యధివసించి
ప్రొద్దుననె వారలడవికిఁ బోయిరపుడు. 7

కం. ఘోరవికారాకారుఁడు
భూరి మహోన్నత శరీర భూధరసముఁడున్
స్వైరారణ్యవిహారుఁడు
ఘోరవిరాధుండు వచ్చె భువనం బదరన్. 8

ఉ. వారలఁజూచి దానవుఁడు వచ్చి ధరాసుత నంతఁబట్టి మీ
రారయ నేల యీ రమణి వ్యర్థముగా నిట నిల్వ కేగుడీ
మీరలఁజీల్చి తిందు నన మేటిశరంబుల రామలక్ష్మణుల్
క్రూరుని బాహువుల్ దునుమఁగూలి ధరన్
బడె దైత్యుఁడార్చుచున్.

ఉ. శ్రీరఘురామలక్ష్మణులు సీతనుగొంచు విరాధుఁజంపి యా
కారడవిన్ జనంగ నటఁ గన్పడె యాశ్రమభూమి మాపునన్
వారినిఁగాంచి మౌని శరభంగుఁడు మోదముతోడ రామ! నా
కోరికతీరె మిమ్ముఁ గనఁగోరెద వీరలఁగావు మంచటన్. 10

కం. శరభంగుండంతట సు
స్వర వేదరవంబు సెలఁగఁ బ్రజ్వలదగ్నిన్
బరగంగఁ గలసిపోయెను
వరముని కర్పించిరంత శ్రద్ధాంజలులన్. 11

గీ. రమణి జానకి సౌమిత్రిరాగ వెంట
రాఘవుండు సుతీక్ష్ణాశ్రమంబుఁ జేరె
నాదరించి మునీంద్రుఁడా యడవినున్న
యసురులను ద్రుంచుమని చెప్పె నవ్విభునకు. 12

గీ. వారు మరునాటి ప్రొద్దున వనమునందు
సాగిపోవుచునుండగ జనకతనయ
విభునితోఁ బల్కెఁ బ్రాణేశ! వీరికొఱకు
వైరమేల? రాక్షసులతోఁ గోరి మనకు? 13

గీ. అనగ జానకీజాని యిట్లనియె సాధ్వి!
దుష్టునద్రుంచి జగతి సాధువులఁ బ్రోచి
ధర్మరక్షణ నాదుకర్తవ్య మిటుల
జగతి శరణాగత జనరక్షకుఁడ నేను. 14

గీ. వారలీరీతి దండక వనమునందు
సంచరించుచు నొక్కొక్క స్థానమందు
మూడు నాలుగు నెలలుండి ముందు కేగి
యేఁడెనిమిది నెలలు నిల్చుచు నేగిరిటుల. 15

గీ. దనుజపీడిత మునులను గనుచు వారు
తిరిగి పదియేండ్ల తదుపరి వరసుతీక్ష్ణుఁ
గలుసుకొన నగస్త్యమహర్షి కడకు వెడలి
వారి దర్శించు కొనుడని పలుక వారు. 16

గీ. విమల రమణీయ పరమ పవిత్రమైన
మహిత భాసురాగస్త్యాశ్రమముఁ జేర
జానకీరాములనల రామానుజులను
గాంచి వారికిఁ దెలిపె స్వాగతము వేడ్క. 17

గీ. మాన్యుఁడగు నమ్మహర్షి సౌజన్యభరిత
విమలసౌహార్ది కాదర ప్రేమ యలర
వారి కాతిథ్యమీయగాఁ బరమ భక్తి
ననియె రాఘవు డిట్లమ్మహర్షితోడ. 18

కం. ఆర్యా! మునివర్యా! మీ
రార్యావర్తమును వీడి యటవులకిటకే
కార్యనిమిత్తము ఘోరా
నార్యావని వచ్చితిరిటు నయముగ ననగన్. 19

గీ. అమ్మహర్షి రాఘవునితో ననియె నిట్లు
రాక్షసులు మహర్షులఁజంపి రక్తమాంస
ములనుఁ దినుచుండ రక్షింపఁబూని యిటకు
వచ్చితిని నభ్యతయు నేర్పి ప్రజలఁ బ్రోవ. 20

గీ. అనుచుఁ బలికి యగస్త్యుఁ డత్యాదరమున
విష్ణుదత్తమౌఁ జాపంబు వేడ్క నిచ్చి
యజుఁ డొసంగిన బాణంబు లమరనాథుఁ
డిచ్చినట్టి తూణీరంబు లిచ్చి యనియె. 21

గీ. "అనఘ! దైత్యసంహారార్థమై గ్రహించి
కానమున్న మహర్షుఁ గావుమయ్య".
అనుచు నాశీర్వదింపంగ నటకు రెండు
యోజనముల దూరంబున గోజవెడలి. 22

ఉ. వారలు గౌతమీతటినిఁ బంచవటిన్ గని సంతసించుచున్
జేరి వసింప యోగ్యమని చెల్వుగ నుండఁగఁ బర్ణశాలనున్
దీరమునందు గట్టుమని తెల్పఁగఁ దమ్ముఁడు భక్తిఁగట్టినన్
గోరి వసించె రాఘవుఁడు కోమలి సీతనుగూడి యచ్చటన్.23

గీ. ప్రసవకిసలయ కుట్మలఫలకలాప
శోభిత పలాశపంక్తుల సుందరముగఁ
బర్ణశాల నిర్మింపగఁ బంచవటినిఁ
బ్రమదమున నుండిరా రాఘవులును. 24

గీ. గౌతమీతీర సుందర కాననమునఁ
బుష్పిత నికుంజముల వేడ్క పూలనలర
మధుర మధురస పాన ప్రమత్తమధుప
గీతములవించు విహరించిరా తటముల. 25

గీ. కందమూల ఫలంబులఁ గడుముదాన
భక్తిఁగొనివచ్చి యన్నకు వదినకిచ్చి
మృదుల తృణపర్ణశయ్యల నిదురఁబోవ
బాగఁ గల్పించి సౌమిత్రి వారిఁగొలిచె! 26

గీ. పంచవటిలోన వారలు పర్ణశాల
ముందుఁ బ్రకృతిశోభనుఁ గాంచి ముగ్ధులగుచు
ముదముతోనుండ దానవ మోహనాంగి
సుందరాలంకృత యగుచుఁ జూడవచ్చె. 27

ఉ. వచ్చిన యామె రాఘవుని భాసుర సుందర దివ్యరూపమున్
మెచ్చుచుఁ జిత్తమందునఁ దమిన్
గనులార్పకఁ జూచుచున్ వడిన్
వచ్చి మనోహరా! విపినవాటిక కిచ్చటి కేలవచ్చితో
నచ్చితి మెచ్చితిన్ దెలుపు నన్నికఁ బత్నిగ స్వీకరింపుమా. 28

గీ. అనిన శ్రీరాముఁ డామెను గనుచు విషయ
మంతయుఁ దెలిపి "నీ వెవ్వరమ్మ! నన్నుఁ
గోరగానేల?" యనఁ బల్కెఁ "గోమలాంగ!
శూర్పణఖను రావణుఁడు నా సోదరుండు. 29

గీ. ఖరుఁడు దూషణుఁ డన్నలో వరమనోజ్ఞ!
వదులుమీ కురూపిని నిన్ను వలచి వచ్చి
కోరు నాతోడ హాయిఁగా జేరి యిచట
సకల సుఖములఁ బొందుమో చారుగాత్ర. 30

మ. అనగా రాముఁడుపల్కె శూర్పణఖతో నాకాంతయొకత్తె నా
యనుజుం డాతడు లక్ష్మణుం డొకడె భార్యన్ వీడి యున్నాడిటన్
గనుమా! సుందరుఁ బెండ్లియాడి యిక
సౌఖ్యంబందుమా! వెళ్ళుమా!
యనగా నామె సుమిత్రనందనునితో నాకాంక్షనన్ దెల్పినన్.

మ. విని దైత్యాంగనతోడఁబల్కె రమణీ! వేయేల మాయన్నకున్
నను బెండ్లాడిన సేవఁ జేయవలె నీ నాథుండ నేనైనచో
విను నాతో వదినమ్మకున్ సతము దేవీ దాసివై కొల్చుచున్
వనమందుండవలెన్ దలంచుమిక యెవ్వారర్హులో భర్తగన్?

ఉ. ఆలలనా లలామ విరహాతిశయంబునఁ దాపమోర్వగా
జాలక రాముఁగాంచి "స్మరసాయక ఘాటికిఁ దాళఁ జాలరా!
బాలనురా! ప్రభూ! విరహబాధను నేనిక సైపఁజాలరా!
ఏలర యీ చలంబు? నను నేలర బేలను గౌగిలించుచున్. 33

మ. అనుచున్ జానకిఁగాంచి శూర్పణఖ యా
యజ్ఞాక్షినిన్ మ్రింగగా
జన శ్రీరాఘవుఁ డంత లక్ష్మణునితో జక్కంగ నీ దైత్యకాం
తను దూరంబుగ బుద్ధిఁజెప్పి యిక నిర్దాక్షిణ్యభావంబునన్
గని పంపించు మనంగ ముక్కుసెవులన్
ఖండించె సౌమిత్రియున్. 34

ఆ. వె. ముక్కుసెవులఁగోయ మదిత దుఃఖించుచు
రక్తమంతఁగార రయముగాను
ఖరుఁడు దూషణుండు గాననంబున నున్న
చోటికేగి తెలిపెఁ జుప్పనాతి. 35

ఆ.వె. చెల్లి బాధఁజూచి చింతించి వారలు
రాముఁ జంపఁ బంపె రాక్షసులను
శూర్పణఖయు వచ్చి చూపించె రాముండు
బాణవృష్టి వారి వసుధఁగూల్చె. 36

ఉ. వారలుఁజావ శూర్పణఖవచ్చి సమస్తముఁదెల్పె నన్నకున్
వీరులతో ఖరుండు గడు విక్రమ మొప్పగవచ్చి తాకినన్
శ్రీ రఘురామ భూవరుఁడు సీతను లక్ష్మణుఁజూడు మంచుఁదా
ఘోరరణంబునందు వడిఁగూల్చెను దానవ సేననంతయున్. 37

సీ. ఆగ్రహంబున దూషణుఁ డరుగుఁదెంచి
రాఘవునితోడఁ బోరనారణమునందుఁ
త్రిశిరుని వధించి వానినిఁ దీక్ష్ణబాణ
నిహతుఁగావించె ఖరుఁడంత నిలిచిపోక. 38

చం. ఖరుఁడు మహోగ్రుఁడౌచు విశిఖంబులఁ గప్పి శరాసనంబుమై
మఱువునఁ ద్రుంచె రాఘవుఁడు మాన్యుఁ
డగస్త్య మునీంద్రుఁ డొప్పగన్
వరముగ నిచ్చినట్టి ఘనవైష్ణవ చాపముఁదాల్చి యింద్రు భా
స్వరశరమంత వేయ ఖరవక్షము దాకినఁగూలె వాఁడటన్. 39

సీ. రాఘవుఁడు ఖరదూషణ రాక్షసులను
వారి యనుచరగణములఁ బోర నొకఁడె
దునుమఁ బదునాల్గు వేలమందిని నగస్త్య
ముఖ్యమును లెరుంగుచు వచ్చి పొగడిరపుడు. 40

సీ. ఖరుఁడు దూషణుఁ డసురులు గలనఁ జావ
శోకపూరితచిత్తయై చుప్పనాతి
రావణుండున్న లంకకు రయముగాను
బోయి వివరించి చెవులను ముక్కుఁజూపె. 41

సీ. రాక్షసులనెల్ల మనవారి రణమునందు
రాముఁ డొక్కఁడె వధియించె రమణి సీత
భవ్య సౌందర్యశోభిత వానిభార్య
యపహరించి నీదానిగ నరయుమనగ. 42

సీ. శూర్పణఖ పల్కులను విన్న శూరవరుఁడు
రాజసుతవంచనేచ్ఛా పరాయణుండు
సకలదుష్ట మాయోపాయ చతురుఁడైన
రావణుండు మారీచు నాశ్రమముఁ జేరి. 43

సీ. మారీచునిఁ గాంచి "మిత్రమా! మాకునీదు
సాయమవసరమయ్యె దశరథసుతుఁడు
రాముఁడు ఖరదూషణ ముఖ్యరాక్షసులను
జంపె వాని పత్నిని దొంగిలింపవలయు." 44

మ. అన మారీచుఁడు నవ్వి పల్కె మును నన్నబ్ధిన్ బడన్ వేసె వా
నిని సామాన్యుఁ డటంచు నెంచకుము వానిన్
గెల్వ సాధ్యంబె? నీ
కును వైశ్వానర సన్నిభుం డతఁడు నీ కోపంబునన్ మానుమా!
కనుమా! రావణ! కోర్కితోఁ దాను
గోకన్ యుక్తమే నీ కిటుల్. 45

గీ. వీరుఁడగు రాఘవునితోడ వైరమేల?
నరుఁడుగాఁ డాతఁడు విబుధవరుఁడుగాని
తెలిసి తెలిసి వైరంబును దెచ్చుకొనకు
పగ తగునె బలవంతుఁడౌ వానితోడ? 46

గీ. మహి రకారాది మహితనామంబులైన
రథము, రత్నము లనివిన్న రాక్షసేంద్ర!
నాకు భయమగు రాముఁ డనంగ నింక
నెంత భీతియో చూచి నీ వెంచుమయ్య! 47

గీ. అనిన రావణుఁ డాతని కనునయముగ
వినయమొప్పగ వివరించి విపినమందుఁ
బంచవటికడ మృగమౌచు సంచరించి
సీతకాసక్తిఁ గూర్పుము చెలువుమీర. 48

గీ. నీవు నాయాజ్ఞఁ గాదన్న నిశ్చయముగ
నిన్ను వధియింతు శరమున నేర్పుమీరఁ
గనగ మృగమౌచు మెప్పించు జనకసుతను
రాఘవుఁడు వచ్చు నినుగాన రమణికొఱకు, 49

గీ. అనిన భయమున మారీచుఁ డసురవిభుని
యాజ్ఞ ధిక్కరింపగ లేక సాక్షణంబ
పంచవటిఁ జేరి వినువీధి స్వర్ణరుచిర
మృగముగానౌచు నందందు మేయఁజొచ్చె. 50

సీ. పసిడికాంతులనొప్పి పర్ణశాలకు ముందుఁ
బచరించి కన్నుల పండువగుచుఁ
గుప్పించి యెగురుచుఁ గొమరొప్పదూకుచు
వసుధఁ బండుచులేచి పరువులిడుచుఁ
బచ్చిక మేయుచు మచ్చికఁ దిరుగుచు
మూర్కొని చూచుచు ముందుఁ జనుచు
సొంపైన చూపులఁ జూచుచు నిలుచుచుఁ
బొదరిండ్లఁ గొమ్మలఁ బొడిచి యూపి

గీ. పూలరాల్చుచు బెదరుచు వాలమలరఁ
ద్రిప్పుచుఁ జెవులఁ గదలించి తిరుగుచురికి
పైకిఁ జూచుచు దొర్లుచుఁ బండుకొనుచుఁ
బారె నొయ్యార మొప్పారఁ బైడిలేడి. 51

గీ. పర్ణశాలకు ముందునఁ బరుగులిడుచు
మిసిమి బంగారు వన్నెలమించి వెలుగు
పసిడి జింకవంకనె సీత ప్రమదమంది
దాని సోయగమునుఁ జూపె ధవునకపుడు. 52

గీ. రామలక్ష్మణు లిరువురు రమ్యలీల
మెరుపుతీగగఁ దిరుగుచు మెరయుచున్న
కనకమృగ సుందరాకృతిఁ గాంచి మిగులఁ
బ్రమదమందిరి జానకీపతినిఁ గాంచి. 53

ఉ. వీరవరా! కనుంగొనుడు వెల్గులఁ జిమ్ముచు శాద్వలంబులన్
బారుచునొప్పు స్వర్ణమృగ భవ్యమనోహర దేహభంగిమల్
గోరెద దీనిఁ బట్టుకొని కోరిక మీరగఁ దెండు మీరికన్
గూరిమి దీని సాకెదను గోరికఁ దీర్చుడు ప్రాణవల్లభా! 54

శా. అనవిని రాఘవుండు జనకాత్మజతో ననె దేవి! యీ మృగం
బను గనఁ జిత్రమౌను వనభూమిని
దైత్యుల మాయయే యగున్
విను వాంఛింపకు దీని నీవనగ "వేవేగన్ ప్రభూ! తెండనన్
జనె సౌమిత్రిని నిల్పుచున్ శరములన్ జాపంబునున్ దాల్చుచున్.

ఉ. వేడుకతో వవేడ సతి వేడుకఁదీర్పగ రాముఁ డచ్చటన్
దోడుగ లక్ష్మణున్ నిలిపి తొందరగ ధనువందుకొంచు నం
దాడుచుఁ బారుచున్ గనుచు నందల ముందుకుఁ బారఁజూచుచున్
బోడిమి లేడి చెంగుమని పోవగ నొక్క శరంబు వేసినన్. 56

కం. సురపతి కులిశాహతి చే
ధరఁగూలెడి కులగిరివలె దైత్యాధముడు
దరచుచు మారీచాఖ్యుఁడు
శరనిహతుఁడౌచుఁ గూలె శాంబరిపోవన్. 57

మ. మరణావస్థగతుండునై మరల నా మాయావి మారీచుఁ డి
ట్లరచెన్ హా సతి! జానకీ! ధరసుతా!
హా లక్ష్మణా! యంచు శ్రీ
ధరు కంఠస్వరమో యనంగ విని సీతాదేవి భీతాత్మయై
పరమాపన్నుఁడునై విభుండరిచెఁ గాపాడంగఁ బో లక్ష్మణా!

మ. అనగా లక్ష్మణుఁ డంత నవ్వి భయమీ వందంగనేలా మదిన్
గనవే రామపరాక్రమంబు? గెలువంగాఁ జాలువారుండిరే?
వనజాతాసన వాసవాభవులు నిల్వన్ శక్యులే పోరగన్
వినుమో యమ్మ! నిశాచరాధముఁ డిటుల్ భీతిల్లగాఁ బిల్చెగా.

చం. అన విని జానకీ సతి మహాగ్రహలోహిత లోలనేత్రియై
కనుగొని లక్ష్మణున్ బలికెఁ గాంతుఁడు లేడని ద్రోహబుద్ధితో
ననుగ్రహియింపఁ జూతువిక నామది యోర్చునె ?
ద్రోహి! పొమ్మనన్
గనుల స్రవింప నశ్రువులు గాంచుచు వీనులుమూసి చేతులన్.

చం. హరి హరి! తల్లి నీవిటుల నాడఁగఁ జూడఁగ న్యాయమౌనె? న
న్నరయఁ బరీక్షఁ జేతువుగ అమ్మ! సుమిత్రగా నినున్
మరువకఁగొల్చు నా మదిని మంగళరూపిణి! దుష్టభావముల్
బొరయునె? అన్న నిన్వదలిపోకుమటంచును నాకుఁ జెప్పెడే. 61

గీ. పర్ణశాలను నిన్నొంటి వదలిపోవ
నన్నయాజ్ఞను మీరుట కమ్మ వెరతుఁ
దెలిసి నీమాటఁ గాదనఁగలనె తల్లి!
మూడు తలు దాటకు ముందు నివియె. 62

గీ. అన్న యరుదెంచువఱకు నీ వరుగకమ్మ!
పోయెదను నేను గడిమీరి పోకుమమ్మ!
ఆపదలురావు నమ్మ మాయన్నకమ్మ!
భయము వలదమ్మ! వదినమ్మ! వందనంబు. 63

గీ. అనుచు సౌమిత్రి వందన మాచరించి
యరుగ నంతటవచ్చె దశాననుండు
జడలఁదాల్చి కాషాయవస్త్రంబుఁ గట్టి
పాదుకల్ దొడ్గి దండంబుఁ బట్టి యటకు. 64

గీ. వచ్చి యొంటిగానున్న యా వసుధసుతను
జూచి భవతి భిక్షాందేహి సుమతి! నీవు
వనమునందేలయుంటి వెవ్వార వీవు ?
తెలుపుమన సీతవిషయంబుఁ దెలిపెనంత. 65

చం. హరహర! శంకర! అభవ! ఆర్తిహరా! పరమేశ్వరా! పరా
త్పర! హర! పార్వతీ హృదయపంకజ బంభర! సుందరేశ్వరా!
పురహర! తాండవప్రియ! అహీంభూషణ!
భాసుర! శ్రీమహేశ్వరా!
సురవరవందితా! యనుచు స్తోత్రముఁ జేయు
మునీంద్రుఁ గాంచుచున్. 66

కం. పావనుఁడగు మునివరుఁడని
పావని సీతాసతి కడు భక్తిని భిక్షన్
నీవారంబును గైకొని
యావాకిట రేఖలకడ నందేనిలచెన్. 67

కం. అరమోడ్పగు కన్నులతో
నయుచు భిక్షంబుఁ గడప కావలనుండె
తరుణీ! మాకీయఁదగదు
మరికొంచెం బిటులరమ్ము మానుగఁగొందున్. 63

మ. అని యా మాయాయతి పల్కగా సతియు మారాఘంగలే కంత ల
క్ష్మణు వాక్యంబుల దాటగా వెఱచియున్
గా స్తంత దాటంగ రా
వణుఁడా శ్రీసతి సీత నెత్తుకొని యార్భాటంబుతో వేగ స్యం
దనమందుంచియు వ్యోమగామియయి
స్వస్థానంబుఁ జేరన్ జనన్. 69

ఉ. దానవవల్లబుం డనియె ధారుణి నందనతోడ "భామినీ!
నేనసురాధినాథుఁడను నీవు భయంబును వీడుమింక నీ
వా నరు విస్మరింపు మిది యంతయు సుందరి! నీకు భాగ్యమా
మానినిఁగాను రావణుఁడ మానిని! రాణివిమై సుఖింపుమా!70

సీ. సురగరుడ సిద్ధగంధర్వ సురుచిరవర
సతులఁ జెరఁబట్టి తెచ్చితిఁ బతిని మఱచి
పతిగ నను స్వీకరింపుము భాసురాంగి!
నీకు సరిరారు వారలో నీరజాక్షి! 71

మ. అనగా జానకి భీతచిత్తయయి దైత్యాధీశుతో నిట్లనెన్
వినరా! మూఢుడ! దానవాధమ! యికన్ వేవేగ నిందుండియున్
జనుమా రాముని కంటఁబడ్డ మరి దుష్టా! నీవు జీవింప విం
కను వస్త్రంబున మూటఁగట్టెదవ యంగారంబు నజ్ఞుండవై. 72

సీ. అనిన దానవనాథుండు జనకసుతను
జూచి పల్కెను దుర్బలసుదతి! నీవు
వదలి విక్రమోపేతునిఁ బతిగ నన్ను
స్వీకరింపుమి యనినంత సీతయేడ్చె. 73

శా. హా రామా! ప్రభు! లక్ష్మణా! వినుడు మాయారూపి యౌ దైత్యుఁడో
క్రూరాత్ముండగు వైరియో యెవరొ నన్ గొంపోవుచున్నా డిటుల్
రావే కావగ వేగగా ననుచు సంప్రార్థించి నానాథుకున్
మీ రెల్లన్ దెలుపుండు వృక్షములు నెమ్మిన్ బక్షిసంఘంబులున్. 74

సీ. అనుచు నాకాశవీధిని జనకతనయ
మిగుల విలపించుచుండగ మింటనెగిరి
పోవుచున్న జటాయువు పొలతిఁగనుచు
సార్తరావంబు విని పోయె నామెఁగావ. 75

గీ. వేగ వినువీధి కెగసియు విహగరాజు
రావణునితోడఁ బోరి ఘోరంబుగాను
ధాత్రిపైఁ బడియెను క్షతగాత్రుఁడగుచు
రమణి సీతను గొనిపోయె రావణుండు. 76

గీ. నిస్సహాయురాలగు సీత నింగి నెవరుఁ
దనను గావగ రాకున్న ధరను నొక్క
పర్వతాగ్రముపైఁ గల వానరులను
గాంచి సొమ్ముల మూటగఁ గట్టి వేసె. 77

గీ. పతినిఁ దలచుచు విలపించు వసుధసుతను
రావణుండు దక్షిణసాగరంబుదాటి
వేగ వినువీధిఁ గొంపోయి వేడ్కఁజూపెఁ
బ్రీతి లంకాపురంబున విభవమంత. 78

మ. ధరణీనందనతోడఁ బల్కె నిటులన్ దైత్యేంద్రుఁడో సుందరీ!
పరమానందముతోడ రాణివయి సౌభాగ్యంబులన్ బొందు నీ
చరణాబ్జంబుల దాసుఁడన్ సుదతి సత్సౌఖ్యంబులన్ దేల్చు మా
తరుణీ! రమ్మనిపిల్వ రావణుని సీతాదేవి నిందించగన్. 79

గీ. ఆగ్రహోదగ్రుఁడై పల్కె నసురవిభుఁడు
గడువునొక్క సంవత్సరకాలమిత్తు
బాగఁ జింతించి రాణివై ప్రథితిఁగనుమ
టంచశోక వనంబున సామె నుంచె. 80

కం. వీరుండగు శ్రీరాముఁడు
మారీచునిఁగూల్చి వేగ మరలుచు రాకన్
దారిన లక్ష్మణుఁ గాంచుచుఁ
గారణ మేమిటకురాగ ఘనగుణ భద్రా! 81

గీ. సాధ్వి సీతనొక్కతెఁ బర్ణశాల నుంచి
యేల వచ్చితివయ్య నీ విటకునిటుల ?
ననగ సౌమిత్రి రామున కంతఁ దెలిపె
వారలాతురులై చేరఁ బర్ణశాల. 82

ఉ. ద్వారమువద్ద నిల్చిన సతి ధారుణి పుత్రిని సీత సీత యం
చా రఘురాముఁడున్ బిలువనా యమయపల్కక
యుండె లక్ష్మణున్
గోరెను జుట్టుప్రక్కలను గోసలిఁ జూడగ నెందుఁజూచినన్
వారిజనేత్రి కన్పడక వచ్చినవారలు గుంది రెంతయున్. 83

ఉ. జీవములేని దేహమనఁ జిత్తము నిల్పని కార్యమో యనన్
దేవతలేని దేవళము దీరున దర్పములేని రాజ్యల
క్ష్మీ విభవంబువోలె నల చెల్వగు వెన్నెలలేని రేయిగాఁ
బావని సీతలేని తమ వాసముఁ గాంచిరి రామలక్ష్మణుల్. 84

ఉ. గుండె గుభిల్లనంగ మదిఁగుందుచు నెందును సీతఁగాన కెం
దుండు నటంచుచున్ వెదకు చూరకఁ జూచుచు బర్ణశాలనున్
వెండియుఁ గొండకోనలను వేగనతోఁ బొదరిండ్లఁ దీవలన్
దండిగఁజెట్టు చేమలను దాలిమిఁజూచిరి రామలక్ష్మణుల్. 85

గీ. వెతలి వనమంతఁ దిరుగుచు వెదకి వెదకి
నిలిచి నలువైపు లెలుగెత్తి పిలిచి పిలిచి
తరుణిఁ గానక మనమునఁ దలచి తలచి
రాళ్ళు గరుగంగ విలపించె రాఘవుండు. 86

సీ. మాధవీలతలార ! మానినీమణియైన
సీతనుగానరే చెప్పరమ్మ !
చందనతరులార ! చందనశీతల
సుమగాత్రిఁ జూడరే చూపరమ్మ !

కుందంబులార ! మాకుందరదన విందుఁ
దిరుగంగ నరయరే తెలుపరమ్మ !
పాటలీతరులార ! పాటలగంధినిఁ
బావనిన్ జూడరే పలుకరమ్మ !

గీ. వారిజములార ! చూడరే వారిజాక్షి
రమణి రంభోరుఁగానరే రంభలార !
చంపకములార ! చూడరే చారునాస
సీత జాడను మీరైనఁ జెప్పరమ్మ ? 87

క. ఎచట నుంటివి ? జానకీ యేలరావు ?
పిలుచుచున్నను సఖి ! నీవు పలుకవేల ?
రమ్మ ప్రాణేశ్వరీ ! వేగరమణి ! యనుచు
సతినిఁ బిలుచుచు విలపించె జలజముఖుఁడు. 88

చం. అనుజునిఁగాంచి రాముఁడు మహా పరితాపముతోఁ బల్కె నే
జనకుని మానరాజ్యవరసౌఖ్యములన్ ద్యజియించి వచ్చి యీ
వనముల వాసముండినను వచ్చెను గష్టములెల్ల సోదరా !
జనకజ కానుపింప దిక సత్యము ప్రాణములన్ ద్యజించెదన్.

గీ. సీత నెడఁబాసి శూన్యమౌ జీవితంబు
కడుపఁజాలను లక్ష్మణా ! కాననముల
వదలి నీవయోధ్యకుఁ బొమ్ము ప్రాణసముఁడ
వయ్య ! దొరుకునే నీవంటి భ్రాతనాకు. 90

గీ. అనిన సౌమిత్రి యగ్రజు ననునయించి
విధి బలీయంబగు మనమే విధినినైన
నవనిజాతను వెదుక ధైర్యంబుతోడ
నరుగు టొక్కటే కర్తవ్యమనుచుఁ దెలిపి. 91

గీ. భూమినందనఁ గనుగొనఁ బోయి పోయి
కొండకోనలఁ దరులతా గుల్మములను
వెదకి యెందును గానక వెతలుచుండ
రాఘవుఁడు గాంచె నచ్చటఁ బ్రసవమాల. 92

గీ. పూలఁ గైకొని లక్ష్మణా! పుణ్యశీల
వేడ్క ధరియింపఁ దెచ్చితీ విరుల నేను
మాలగను గట్టి ధరియించె క్ష్మాతనూజ
ఎవరొ గొనిపోవ సుమమాల యిచటరాలె. 93

చం. అనుచు విచారపూర్ణుఁడయి యక్షుల నశ్రువులున్ స్రవింపగా
జనకజనంతరంగమునఁ జక్కఁగఁ దల్పుచు సాగి ముందుకున్
జనఁగఁ బదాబ్జ చిహ్నములు చాలుఁగఁ గన్పడె నందుఁజూడగా
మును గనుపించె ఛత్రమట ముక్కలునై ధనువెల్లఁదుంటలై.

ఉ. వారలుగాంచి వాని నట వారిజనేత్రిని దుష్టుఁ డెవ్వడో
కోరుచు ముచ్చిలించెఁ దగుగుర్తులు స్పష్టములౌ నటంచటుల్
శ్రీరఘురామలక్ష్మణులు సీతను దల్పుచు ముందు కేగగా
జేరువ రక్తమందుఁబడి చిక్కిన పక్షినిఁ జూచి రచ్చటన్. 95

గీ. పక్షములు గాళ్ళు తునిగిన పక్షిరాజుఁ
గాంచి శ్రీరామభద్రుండు దనుజమాయ
గాఁ దలంచి శిక్షింపగఁ గదలనంతఁ
బలికె నా ఖగవరుఁడు భూవరునితోడ. 96

గీ. కోసలేశ్వర! నాపైని గోపమేల?
తండ్రి! నీ తండ్రిమిత్రుండ ధనువు దించు
వినుము పేరు జటాయువు నను నెరుంగు
మయ్య! నన్నుఁ గొట్టంగను న్యాయమౌనె? 79

మ. జననాథోత్తమ ! జానకీ సతి మహాసాధ్వీమణిన్ దుష్టుఁడా
దనుజాధీశుఁడు రావణాసురుఁడు గాంతారంబునం దొంటిగాఁ
గని మాయాకృతియై వడిన్ గొనుచు నేగన్ సీత దైన్యంబుతో
నను బల్కుల్ విని వేగ నేగితినిఁ బోరాడంగఁ బౌలస్త్యుతో.

ఆ.వె. వానిఁ దాక నేను వాఁడి బాణంబులఁ
గాయమంతఁ గుచ్చి గాయపఱిచె
వెంటనంటి వాని వింటినిఁ గవచంబు
రథముఁ ద్రుంచనలిగి రావణుండు. 99

తే.గీ. కుపితుఁడై వాడి కత్తితోఁ గుమతియంత
నాదు పక్షంబులను బట్టి నఱకివైచె
ధరణిఁ గూలిపడితిని రక్తమున మునిగి
కనులఁ బ్రాణము లుండ నిన్ గనఁగనుంటి. 100

గీ. దక్షిణంబున కవనిజన్ దనుజ విభుఁడు
వేగఁ గొనిపోయె రాఘవ వినుమటంచుఁ
బ్రాణముల వీడె నంతటఁ బక్షిరాజు
వానిఁ గని రామలక్ష్మణుల్ బాధపడఁగ. 101

ఉ. సీత విముక్తికై దనుజుచే హతుఁడైన జటాయువున్ మహా
పూతచరిత్రు మెచ్చుచును బూజ్యునికిన్ దహనంబు సద్విధిన్
జేతమటంచుఁ గాష్ఠములఁ జేర్చి చితిన్ దగ నిల్పి కాల్చి వి
ఖ్యాతచరిత్రులేగుచలఁగాంచిరి ముందు మహోగ్ర రాక్షసిన్.

గీ. అపుడయోముఖి యను నొక్క యసురకాంత
ముందు వచ్చెడి సౌమిత్రి మోముఁగాంచి
కరములను బట్టి లాగుచుఁ గౌగిలించి
"రార ! ప్రియమార రమియింప రార :" యనఁగ. 102

గీ. అంత సౌమిత్రి కుపితుఁడై యసురకాంత
వటువెకట్టిగఁ బట్టుచు నసినిఁదీసి
దాని ముక్కుచెవుల రెండు స్తనములంటి
వేగఁ దెగవేయఁ బారెనా విపినభూమి. 104

గీ. రామలక్ష్మణులుఁ జనుచరణ్యభూమిఁ
బర్వతోన్నతదేహుని బాహుబలుని
సింహశార్దూల గజములఁ జేతఁ బట్టి
మ్రింగు దైత్యుఁ గబంధుని మేరఁగనిరి. 105

మ. కరముల్ సాచి కబంధ రాక్షసుఁడు దా కాంతారమధ్యంబునన్
సరగన్ బట్టెను రామలక్ష్మణుల వే సంతోష మొప్పారగా
నరచెన్ బిట్టుగ వారిఁ గోరి తిన నాహారంబుగా నెంచ సో
దరులా దైత్యుని బాహువుల్ నరకిరా స్థానంబునన్ గూలగన్.

గీ. భువినిఁగూలి కబంధుఁడు పూర్వజన్మ
సంస్మృతులు గల్గ వారల సన్నుతించి
వారి వృత్తాంతము నెరిగి వానరేంద్రుఁ
జేరి సుగ్రీవుతో మైత్రిఁ జేయుమనియె. 107

సీ. పంపానదీతీర పశ్చిమ భాగాన
మహిత మతంగాశ్రమంబుఁ జూపె
రామ దర్శనకాంక్షఁ బ్రాణంబులను దాల్చు
శబరి భక్తినిఁ దెల్పెఁ జక్కగాను
సుగ్రీవ వానర శుభకరవాసంబు
నచ్చోట ఋష్య మూకాద్రిఁజూపె
వానరవీరులు జానకి జాడను
దెలుపఁ గలరటంచుఁ దేటఁబఱచె

గీ. మరల మ్రొక్కి కబంధుఁడు మరణమొందె
వారు వానికి దహన సంస్కారములను
సలిపి యట విని ముందుకు సాగి నడిచి
యంతఁ జేరిరి వరమతంగాశ్రమమును. 108

గీ. శ్యామసుందరు రాకకై శబరి భక్తిఁ
గనులు గాయలుగాయగ వనిని నిలిచి
వేచి దారుల నెదురులు చూచి చూచి
రాముఁ డరుదెంచె నని విని ప్రమదమంది. 109

గీ. పరుగు పరుగున వడిఁబోయి పరమభక్తి
పావనామల రాఘవస్వామి పాద
పద్మముల వ్రాలి కన్నీటఁ బాద్యమిచ్చి
యున్నతంబగు చోటఁ గూర్చుండఁ బెట్టి. 110

గీ. ఒనర నడుగులకు మడుగులొత్తి భక్తిఁ
బూలఁ బూజించి, యానందమున మునింగి
మేను వణకగ నార్తితో మెల్లమెల్లఁ
బలికెఁ జూచుచు గద్గద స్వరముతోడ. 111

శా. స్వామీ! నీవటు చిత్రకూటమునకున్ సంప్రీతి నేతెంచగా
మామున్యాశ్రమ దర్శనంబున కిటన్ మాంభాగ్యముల్ పండగా
సౌమిత్రిన్ మరి కూడివత్తువని యాసక్తిన్ మతంగుండు ముం
దే మాకిచ్చటఁ దెల్పె నిన్నుఁ గనగా నిందుంటి రామప్రభూ!

ఉ. నేటికి నాదు జీవితము నిర్మలమైన తపంబుఁ బుణ్యమీ
వాటికయందు మిమ్ముఁగనఁ బావనమై ఫలియించె దేవ! యి
చ్చోటనె యేరి తెచ్చితిని చూడుము పండ్లను స్వీకరింపుమీ!
కోటినతుల్ గొనుండనగఁ గోరి భుజించిరి రామలక్ష్మణుల్.

మ. వన సంచారిణి వృద్ధయా శబరి సద్భక్తిన్ సమర్పింపగా
నిన వంశాంబుధి చారు చంద్రులటు గొంచింపైన పండ్లన్ దినన్
మనమందా మెప్రమోదమందే గడుసంభావించి ప్రార్థించుచున్.
దనవున్ దానిక వీడవేడి చితి దగ్ధంబయ్యె వారారయన్. 114

మ. తనువున్ వీడిన వృద్ధతాపసినిఁ జిత్తంబందు శ్లాఘించుచున్
మునివర్యాశ్రమభూమి సోదరులు సమ్మోదంబుతోఁ జూచి యా
వనమార్గంబునఁ బోయి పోయి కనిరాపద్మోత్పలా పూర్ణమున్
వనసంపూర్ణముఁ జిత్రపక్షియుతమౌఁ బంపాఖ్య కాసారమున్.

## మా లి ని

శరణు శరణు రామా! స్వామీ! సంగ్రామభీమా!
శరణు శరణు రామా! శర్వసంస్తుత్యనామా!
శరణు శరణు రామా! సత్పురీ సార్వభౌమా!
శరణు శరణు రామా! శాశ్వతానందధామా! 116

## గ ద్య ము

ఇది శ్రీ సీతారామచంద్ర కరుణాకటాక్ష సంప్రాప్త కవిత్వ, హృద్య విద్యావిచిత్ర, ఆపస్తంభసూత్ర, కౌండిన్యసగోత్ర, పవిత్ర, లక్ష్మీనరసమాంబికా, వేంకయశర్మ సుపుత్ర, దేవులపల్లి వంశపయః పారావార సంపూర్ణ పూర్ణిమా సుధాకర, సకలగుణ రత్న రత్నాకర, శ్రీ భద్రాద్రి శ్రీ రామచంద్ర సుప్రభాత, శ్రీ శైలమల్లికార్జున శతక, ఆనంద సుధాలహరీ, శ్రీ మదాంధ్ర శివానందలహరీ, శ్రీ రాఘవేంద్ర సుప్రభాతాది ప్రముఖ సద్గ్రంథ రచనాప్రసిద్ధ, విద్వజ్జన విధేయ, చెంచు సుబ్బయశర్మ నామధేయ ప్రణీతంబయిన "శ్రీ మద్రామాయణ కథా సుధా లహరి" యను నిర్వచన హృద్యానవద్య సత్పద్యకావ్యంబునం దరణ్యకాండంబు.

# శ్రీమద్రామాయణ కథా సుధా లహరి

## కిష్కింధా కాండ

కం. శ్రీ రఘురామా! వానర
వీర వరార్చితపదాబ్జ! విబుధేంద్రనుతా!
శూరా! శాంతాకారా!
వారిధి గంభీరధీర! వారిజనేత్రా! 1

గీ. పరమ పావన శ్రీరామ భవ్యగాథ
నద్భుతంబుగ నీరీతి నమరమాని
నారదుండు వాల్మీకికి నయముగాను
సుధలు గురియగఁ దెలిపెను సొంపుమీర. 2

గీ. స్వాంతమున కింపు నింపు వసంతశోభ
కలయ కాంతారమంతటఁ గానుపింప
జానకీకాంత విరహ విషాదపూర్ణ
చిత్తుఁడగు రాముఁ డనుజునిఁ జేరఁబిలిచి. 3

ఉ. ఎంత మనోజ్ఞమై చెలగు నివ్వని యిట్టులఁ జూడు లక్ష్మణా!
సంతసమొప్ప వచ్చిన వసంతునిఁ గాంతునిఁ బ్రేమఁగాంచి యీ
వింత సుమంబులన్ దనర వేడుకఁదాలిచి క్రొంజివుళ్ళ న
త్యంతముదానఁ బూనె రుచిరాంబరవైఖరిఁ జిత్రమయ్యెడన్. 4

సీ. చిగురుటాకుల నొప్పు చెంగావులను గట్టి
ఫలములన్ భూషల వరుసఁదాల్చి
పూలగుత్తుల బలుమొలక నవ్వులఁబూని
పైకరవంబులఁ బాటఁబాడి
పుష్పాడి గంధంబుఁ బోంకంబుగాఁ బూసి
కొమరొప్పఁ దేటులకొప్పుఁ గట్టి
తేనెల సోనల దివ్యాశ్రువుల నొప్పి
కలహంస నడకల నలరుచుండి

గీ. సిరుల కలువల కన్నులఁ జెలగుచుండి
తగులు దమ్మిల కరములఁ దనరుచుండి
ప్రియునిఁజేర ముస్తాబైన ప్రేయసి యన
నుల్లసిలె వసంత సమాగమోత్సవమున
వనమహాలక్ష్మి సర్వవైభవము మీర. 5

ఉ. శాలరసాలనాలముల వ్రాలుచుఁ గొమ్మలఁ బల్లవంబులన్
మేలుగ మెక్కిమెక్కి మది మించిన మోహముచే మిటారులన్
దాలిమిఁజేరి కౌగిళులఁ దామటుఁ జిక్కి ముదానఁబాడి స
ఖ్యేలనలీలఁ దేలి చెలగెన్ పికపంక్తులు చూడు మిచ్చటన్. 6

చ. తరుణులఁగూడి యాడి వడిఁదామలఁ బాడుచుఁబూలఁజేరుచున్
విరులను వ్రచ్చి దూరి మరి వీడుచు వ్రాలుచుఁ దేనెలానుచున్
మురిపము మీర మంజరుల ముద్దిడి గంధఫలిన్ స్పృశింపకన్
దిరిగెడి భృంగపంక్తులిటఁ దీయని యూహల రేపు నెప్పుడున్. 7

చం. తరువులపైనఁ జేరి తమతావులయందున నిల్చి కాంతలన్
సరసనఁ జేర్చుకొంచు సరసంబులఁ దేలుచు నాటపాటలన్
మురిపములొల్కఁబల్కుచును ముద్దుగఁదీయనిపండ్లమెక్కుచున్
సురత సుఖంబులందుఁ గడుఁ జొక్కెను జూడుము కీరపంక్తులన్.

సీ. చెలువైన మలయాద్రి శిఖరిపైఁ జందన
వనవాటికల లలి ప్రభవమంది
ఏలాలతలఁ దూగి యింపుగాఁ బొదరిండ్లఁ
బరిమళంబులఁ దేలి పరిఢవిల్లి
సారసాకరనీర సంచారదల్లహారుల
సరసంబుగా వేడ్కసాగి యూగి
మాలతీ మందార మాధవీ మల్లికా
పరిమళంబులఁబూని పరవశించి

గీ. కనక కమలోత్పలంబులఁ గలయఁదాకి
మధుర మధుకర శుకపికమంజు రవము
ప్రమదమును గూర్ప వెదురులఁ బల్కరించి
వచ్చె శీతల పవమాన బాలకుండు. 8

శాద్వలంబులఁజేరి సమ్మోదమున మున్గి
యనురాగమునఁ దేలె హరిణవితతి
ముదమునఁ బురివిప్పి మోహంబుతో నాడు
వనమయూరముఁ జేరె వలచి కేకి
అనురాగమునఁ జొక్కి యానందమున నంటి
హాయిగా విహరించె హంసయుగళి
విడి విడి రేయెల్ల విరహానఁ దపియించి
కోర్కె దీర సుఖించెఁ గోకవితతి

గీ. మధుర మధురస పాన ప్రమత్త లలిత
మహిత మధుపాళి శృంగార మధుమనోజ్ఞ
మంజుగానంబులఁ జెలంగె మదనదేవ
వేదముల వల్లె వేసెడి విబుధు లనగ. 10

ఉ. చల్లని పిల్లగాలులకుఁ జక్కఁగ రాలెడి పూలరాసు లిం
దెల్ల వసంతనాథునకు నింపుగ నీవనలక్ష్మి ప్రేమతోఁ
జల్లి యమర్చి నట్టి విరిశయ్యగఁ గన్పడు గాలి కూఁగుచున్
మెల్లగ సల్లితాగ్రములు మెచ్చుచు రమ్మనునట్లు తోఁచెడున్

గీ. విహగ కలకల రవములు వింతఁగూర్ప
వివిధ పశుపక్షి మిథునముల్ వేడ్కనుండ
సుందరారామ నవశోభ సొబగునింప
నింపుగఁ బ్రకృతి మది పులకింపఁ జేయు. 12

సీ. కమనీయ వికసిత కమలంబులను జూడ
పద్మజాత కోమలాంగములె దోఁచు
రాకేందు బింబమున్ రహి దివిఁ గనుగొన్న
రమణీముఖ కళావిభ్రమము దెలియు
సుమవల్లరులఁ జూడ సుమగాత్రి సుందర
గాత్రలావణ్యంబు గానుపించు
హరిణేక్షణంబుల నందంబు నరయగా
హరిణాక్షి చూపులే యనగఁ దెలియు

గీ. ప్రకృతియంతయు సీతయై భ్రాంతిఁగూర్చు
కుసుమ కుట్మలహాసంబు నెసగు భ్రమర
వరవిలాసంబు నను శోకవార్ధి ముంచు
శింశుపా పుష్పము లనల శిఖలె యగును. 13

గీ. ఈ ప్రశాంత వసంత మదేమొ కాని
కోర్కెమీర నానందంబుఁ గూర్పదయ్యె
మలయపవనంబు శుకపిక మంజుగాన
మింపుఁ గలిగింప దవనిజ యుండు లేక. 14

చం. అని జనకాత్మజాత విరహాతిశయంబున శోకపూర్ణుఁడై
దినకర వంశవార్ధి వీర దివ్య శశాంకుఁను చూచి పల్కఁగా
ననుజుఁడు లక్ష్మణుండు విని యాత్మ విచారము బొంగిపొర్లఁగా
మనమున నాపుకొంచిటుల మాన్యుఁడు ధైర్యముఁ జెప్పె నన్నకున్

ఉ. ఓ రఘురామ! వీరవర! ఉన్నతమేరు సమానధీర! నీ
వారయఁ జింతిలన్ దగునె యందరి రీతిటు? ధైర్యమందు మా
ధారుణి నందనన్ వెదకి తప్పకఁ గన్గొనవచ్చు నెక్కడోఁ
గూరిమి పాపశంకలను గూర్చుచు నమ్ముము రమ్ము లెమ్మికన్,

తే. వినుము మనమికఁ బోగొట్టుకొనిన యట్టి
వస్తువు నీతి జాగ్రత్తగా వసుధ వెదకి
పొందు విధమున వదినను బోయి వెదకి
చూడఁగలమన్న! రామన్న! చూడుమన్న! 17

తే. బలకరంబగు నుత్సాహ మలర జగతిఁ
బరగ నుత్సాహమును మించు బలము లేదు
సమధికోత్సాహవంతున కమరు నెల్ల
వసుధ దుర్లభమే మరే వస్తువైన ? 18

తే. విస్మరించుము గతమును వినుము నీవు
భావి నింక నాలోచింపవలయుఁగాదె
కాలమును బూని జానకీ సతిని వెదుక
నిమ్ము పోదము రామ! ధైర్యంబుతోడ. 19

మ. వెస సుగ్రీవునిఁ బోయిచూడవలె సంభావ్యంబుగా వానితో
మనమానందముఁబూని చేయవలె సన్మైత్రిన్ బ్రధానంబుగాఁ
జన యూథంబులఁ బంపు జానకిని గాంతారంబులన్ గన్గొనన్
మనకున్ సోదర! కార్యసిద్ధియగు రమ్మా పోదమచ్చోటికిన్. 20

మ. అనగా ధైర్యముఁబూని రాఘవుఁడు గార్యార్థంబు సౌమిత్రితో
వనమందున్ జని ఋష్యమూకగిరి నాప్రాంతంబునన్ జూచుచున్
వనమందున్ ముదమంద వారలనటన్ మార్గంబునన్ గాంచి చ
య్యన సుగ్రీవుఁడు భీతచిత్తుఁడయి శైలాగ్రంబునున్ జేరినన్. 21

గీ. అన్న యగు వాలిభయమున నరుగుదెంచి
యనుచరులఁ గూడి ఋశ్యమూకాద్రిపైని
భద్రముగ నుండె నాతడు భయము నంద
సచివవరుఁ డాంజనేయుఁడా సౌమ్యుఁ జేరి. 22

గీ. పలికె నీరీతి భయమేల వానరేంద్ర !
వారి వృత్తాంత మెరుగంగవలయు మనము
వాలి హితులని తలపంగ వలదు మీరు
వీరవరులకుఁ దగునె యీ పిరికితనము ? 23

ఉ. మారుతి శక్తియుక్తులు సమస్తమెఱింగిన భానుపుత్రుఁడ
వ్వారల నెవ్వరో తెలియఁ బంపెను పావని ధీరచిత్తుఁడై
చేరి యతీంద్రవేషమున శ్రీరఘురాముని వాని తమ్మునిన్
గోరిక తీరఁజూచి మరికొంచెము ముందుకుఁబోయిమ్రొక్కుచున్. 24

గీ. వినయ మొప్పారఁ బావని యనియె నిటుల
స్వాగతంబార్యులార ! మహాత్ములార !
భూరితేజులు వల్కలధారులైన
మునికుమారులో ? తెల్పుడీ శూరులార ! 25

గీ. భవ్య భవదీయ పాదసంస్పర్శకతనఁ
బావనంబాయె నీభూమి ప్రభువులార !
భువికి దివినుండి దిగివచ్చి ముదముతోడఁ
దిరుగు రవిసుధాకరులేమొ తెలుపు డింక. 26

గీ. వినయ వినమితగాత్రుఁడై ప్రియముగూర్చ
నింపుగా మరి మృదువుగా సొంపుకాగఁ
బలుకు పవమాన తనయుని పలుకులకును
మదిని ముదమంది వారలు మౌనమూన. 27

ఉ. వారలఁగాంచి పల్కెనిటు వాయుసుతుండు మహాత్ములార! మీ
రారయఁ బల్కరేల ? నను నన్యునిగా మది నెంచకుండుఁడీ!
ధీరులు మీరలెవ్వరికఁ దెల్పుడు ముందుగ వాయుపుత్రుడన్
గోరి కపీంద్రుఁ డంపగను గూరిమివచ్చిన యాంజనేయుఁడన్. 28

గీ. వానరుండగు కిష్కింధపాలకుండు
వాలి శుష్కాపవాద ప్రభావమునను
జేరి దేశబహిష్కృతుఁ జేసె నతని
సోదరుండగు సుగ్రీవు సుగుణచరితు. 29

గీ. వాలి బలశాలి పరమ సుశీలి యయ్యు
బయట కరుదెంచు సుగ్రీవుఁ బ్రబలుఁడగుచు
రణమునందున నిర్జింపఁ బ్రాణభీతి
వాలి చొరరాని యీ గిరి వాసముండు. 30

గీ. వాలి నోడించి సుగ్రీవుఁ బ్రభువుగాను
జేయు దక్షునకై నిరీక్షింతు మిచట
మిమ్ముఁ గనియెడి నామది సమ్ముదమున
నేలకో మీవశంబున కేగఁగోరు
నిను మయస్కాంతమును జేరు ననెడి రీతి. 31

ఉ. మీరలు ఋష్యమూకమును మేలిమి చేరగ సంశయంబునన్
గూరిమి వానరేశ్వరుఁడుగూడి యెరుంగఁబంపె వేషమున్
మారిచివచ్చితిచ్చటకు మాయను మానము దూరమయ్యెనో
ధీరవరేణ్యులార! యికఁ దెల్పెద స్వాగతవందనంబులన్. 32

ఉ. వానరవీరశేఖరుఁడు వాయుకుమారుఁడు ప్రౌఢి పల్కఁగా
మానసమందు మెచ్చుకొని మంజుసుధామధురోక్తులన్ గడున్
వీనుల విందుగా వినుచు వేదవిదుండని నిశ్చయించి య
వ్వానినిఁగూర్చి పల్కె రఘువర్యుఁడు తమ్మునితోడ నంతటన్.

గీ. పాత్రుఁడగు మిత్రు డంచు సౌమిత్రి తలచి
మందహాసంబుతో హనుమంతుఁ గాంచి
విబుధవర ! మేము దశరథ విభుని సుతుల
మితడు మాయన్న జానకీపతి ఘనుండు. 34

గీ. సూర్య వంశజులము మేము సోదరులము
అన్న శ్రీరామచంద్రుండు సన్నుతుండు
తండ్రి యాజ్ఞ నడవులకుఁ దరలివచ్చె
వల్కలంబుల ధరియించి పత్నితోడ
సోదరుఁడ లక్ష్మణాఖ్యుఁడ సుగుణచరిత ! 35

ఉ. పావని రామభద్రు ప్రియపత్నిని సీతను బంక్తికంధరుం
డీవనమందుఁ బంచవటి నింపుగ నుండగ మాయఁజేసి కొం
పోవగ నా జటాయువలపోరుచు నంబరమం దెదిర్చినన్
రావణుఁ డావిహంగము ధరంబడఁగూల్చెను ఖడ్గపాణియై. 36

గీ. ఆ విహగపతి వాక్యంబు లాలకించి
కని కబంధుని సుగ్రీవు ఘనత నెరిగి
సీత నరయుచు నీగిరిఁ జేరరాగఁ
బరిచయంబాయె నీతోడఁ బవన తనయ !
అనగ నానందమునఁ బొంగె ననిల సుతుఁడు. 37

గీ. శౌర్య ధైర్య గాంభీర్య విస్ఫారుఁడయ్యు
ధీరుఁడయ్యును సీతాసతీ వియోగ
బాధ భరియింపఁజాలక ప్రాజ్ఞుఁడయ్యు
రమణిఁ దలచుచు విలపించు రాముఁ గనుచు
వగచుచున్నాఁడఁ బిలచిన వత్తు మనిన. 38

గీ. రామసుగ్రీవు లిరువు రరణ్యసీమ
సతులఁ గోల్పోయి మిగుల విషాదపూర్ణ
చిత్తులై చిక్కియున్నారు చెలఁగి వీరు
చెలిమితోఁ గూడి మెలఁగినఁ గలుగు సుఖము. 39

గీ. అని మనంబునఁ దలఁచుచు నటులె కనుల
నార్పకుండగ నట నమ్మహాత్ముఁ గాంచి
ప్రణతులొనరించి భక్తిప్రపత్తు లొప్పఁ
బలికె మారుతి రామభూపాలుతోడ.

శా. శ్రీరామున్ గడుభక్తితోఁ గనుచు శ్రీసీతాపతీ! మంగళా
కారా! విష్ణ్వవతార మీవె దయతోఁ గావంగ నీ దీనునిన్
జేరందీసి కృతార్థుఁ జేయుటకునై చెల్వొంద నేతెంచినా
వా రామస్థలికంచు మ్రొక్కులిడి యా యజ్ఞాత్మునితో నిట్లనెన్.

గీ. వాలి హరియింపఁ బత్నిని గోలుపోయి
పురము వడి వీడి భయమంది గిరులఁ దిరుగు
కపివరుండు సుగ్రీవుండు గలతఁజెందు
సఖ్యమున మీకుఁ గార్యముల్ సాధ్యమగును. 42

గీ. రామలక్ష్మణులార! సత్ప్రభువులార!
రండు ఋష్యమూకాద్రికి రవిసుతుండు
వేచియున్నాఁడు మిముఁజూడ వేయికనుల
ననగ ముదమున హనుమంతు ననుసరించి. 43

గీ. వెడలి గిరిఁజేర మారుతి వేగనరిగి
విషయమంతయుఁ దెలుప వేవేగ వచ్చి
భువన మోహను రాము సత్పుణ్యపురుషుఁ
నరసి సాష్టాంగ వందన మాచరించి
యంజలి ఘటించి సుగ్రీవుఁ డనియె నిట్లు. 44

గీ. పుణ్యపురుష ! ధర్మస్వరూపుండవయిన
నిన్ను గనినంత మారుతి యన్న పలుకు
లన్ని సత్యము లనిపించె నార్యవర్య !
భాగ్యమగుఁగాదె మీ మైత్రి పరగ మాకు. 45

గీ. అనగ సుగ్రీవు ఋష్యమూకాద్రి నిలయు
సుగుణు హనుమదాది కపీంద్ర సుహిత సహితు
సూర్యనందను గూరిమి సూర్యవంశ
జలధి చంద్రుండు గౌగిలి నలరఁజేర్చె. 46

మ. అనగా నంతట వాయునందనుఁడు బ్రహ్మానందపూర్ణుండునై
యినవంశాంబుధిపూర్ణ చంద్రుఁడగు రాజేంద్రాత్మజున్ రాఘవున్
మనమందెంతొ నుతించుచగ్ని వెలిగింపన్ రామసుగ్రీవులా
యనలున్ సాక్షిగనెంచి చేసిరట సఖ్యంబున్ బ్రమాణంబుతో.

గీ. స్నిగ్ధ స్నేహార్ద్ర హృదయుఁడై శ్రీకరుండు
ఘనుఁడు రాముఁడు సుగ్రీవుఁ గౌగిలించె
శుభకరానంద సత్సుధాశ్రువులఁ దడిసి
పుణ్యఫలముగఁ దనువంత పులకరింప. 48

గీ. రాఘవేంద్రుండు స్నేహకరంబునెత్తి
వానరేంద్రునిఁ గరములఁ బట్టి తట్టి
పలికె శాశ్వతం బీస్నేహబంధ మింకఁ
బ్రాజ్ఞ! సుఖదుఃఖముల బాలు పంచుకొందు. 49

ఉ. ఆ నరనాథ నందనుల సాదరమొప్పగ నద్రిపై కటుల్
వానరనాయకుండు గడుభక్తినిఁ జేరిచెఁ బర్ణశయ్యపై
మానుగఁగూరుచుండనిడెమాన్యుఁడుమారుతిపుష్పగుచ్ఛముల్
దానవి లక్ష్మణుండుఁగొని తద్దయుమెచ్చె సమీరనందనున్. 50

ఉ. వారలఁగాంచి మోదమున వానరనాథుఁడు పల్కె భక్తితో
శ్రీరఘురామ! ఓ పురుషసింహామ! యంతఁ దెల్పె నీ
మారుతి చింతయేల యిక మోసుత జాడనెరింగి మీకికన్
వారిజనేత్ర నీయఁగలవారము నమ్మ మమ్ములన్. 51

మ. దనుజుండొక్కఁడువ్యోమమార్గమునఁ గాంతారత్నమున్‌బట్టి తాఁ
గొనిపోవంగను జూచినారమిట నాకున్ సీతగా నామె తో
చును శోకించుచు నామె భూషణములన్ జూడంగ నీయద్రిపై
ననఘా! వేసెను మూటఁగట్టి కనుమయ్యా! వాని మీకిచ్చెదన్.

గీ. అనుచు గుహలోని కేగి యా జనక తనయ
విసరివేసిన మూటను వేగఁ దెచ్చి
విప్పి ముందర వానర విభుడు నుంచఁ
గనుచు దుఃఖించె రాముఁడు గాంతవనుచు. ₹ B

గీ. శోకమున ముని లక్ష్మణున్ జూడుమనినఁ
దేలియ వామె కేయూర కుండలము లనఘు!
కాలియందెల నెరుగుదా కాంత నెపుడు
గొలిచి పాదార్చనంబును సలుపుక తన
ననగరాముఁడు విలపించె నతివఁ దలచి. 54

గీ. రమణిఁ దలచుచు విలపించు రామచంద్రు
నూరడించుచు సుగ్రీవుఁ డొనరఁ బలికె
బుద్ధిమంతులు నరపతుల్ పుణ్యపురుషు
లయిన మీరలు శోకింప కార్యవర్య!
ధైర్యమందుడు గూర్తు హితంబు మీకు. 55

న. శోకమున నాత్మ తేజంబుం జూడఁబోవు
శోకసంతప్తులకు నెందు సుఖము లేదు
జానకి నపహరించిన జాల్ముఁ గూల్చి
హితముఁ గూర్చెద శ్రీరామ! యింక నమ్ము. 56

చం. అన విని రాఘవుండు మనమందున శాంతముఁబూని పల్కెనో
ఘనవరమిత్రమా! వినుము గల్గెను ధైర్యము మంచిరీతిగన్
దనరఁగఁ బొందితిన్ మొదట తప్పక సాయము చేతునయ్య
కనగ ముదంబుతోడఁ గపికాంతుఁడు పల్కెను నిర్మలాత్ముఁడై.

గీ. కష్టసుఖములయందునఁ గలిమి లేమి
యందు దోషియు నిర్దోషి యయినఁగాని
మిత్రు డొనరించు సాయంబు మిత్రవర్య!
భవ్య భవదనుగ్రహము నా భాగ్యఫలము. 58

గీ. వానరపతికి వాలికి భయము నంది
నలుఁడు నీలుఁడు హనుమాను దలఘు బలుఁడు
జాంబవంతుఁడు నలుగురు సహకరింపఁ
బ్రాణములతోడ నుంటిని రామచంద్ర! 59

గీ. వాలిని వధించి భయమును బాపి నాకు
సాయమొనరింపుమో స్వామి! సత్వరముగ
ననగ జానకీ వల్లభుఁ డనియె నీకు
వైరమేలఁ గల్గెఁ దెలుపు వాలితోడ?
ననిన యంత సుగ్రీవు డిట్లనియె నపుడు. 60

సీ. కిష్కింధ నేలెడి కీశాధిపతి వాలి
బలశాలి మాయన్న ప్రథితవీరుఁ
డర్ధరాత్రమునందు నసురుండు మాయావి
దుందుభి వచ్చి దుందుడుకుగాను
సమరంబునకుఁ బిల్వ సంహరింపగ వాని
వాలియు నేనును వానిఁ దరుమఁ
బారిపోవుచు వాడు ప్రాణభీతిని నొక్క
కొండగుహను జొచ్చెఁ గుమతి యగుచు

గీ. ద్వారమున నిల్పి నను గుహన్ వాలి చొచ్చి
దనుజుతోఁ బోర భీకర ధ్వనులు సెలగె
రుధిరమును బారె విన్పించె రోదనములు
వాలి హతుఁ డయ్యెనని యెంచి వగచితేను. 61

గీ. మరలి రాకుండ దనుజుండు మార్గమందు
ద్వారమున కడ్డుగాగ గ్రావంబు నునిచి
అరిగి కిష్కింధపురికి నేనగ్రజునకుఁ
బారలౌకిక క్రియల సద్భక్తి సలిపి. 62

ఉ. వానరరాజ్య మేలగను వాలియు దానవులన్ వధించి వే
గానఁ జనంగ ద్వారమున గ్రావముఁ గాంచియు ద్రోహబుద్ధితో
నేనటుఁ జేసి తంచు మది నిశ్చయ మొప్పఁగఁ గ్రుద్ధమూర్తియై
తా నరుదెంచి కొట్టుచును దన్నుచునుండగ నోడి పారితిన్. 63

సీ. నాదు ప్రియపత్ని రుమను నన్యాయముగను
భార్యగాఁ గైకొనియె మహాపాపి యతఁడు
శాపమున వాలి చేరరాని శైలమందు
ననుచరులతోడ వసియింతు ననఘ చరిత. 64

ఉ. వాలిని సంహరించి కపిపాలకుఁ జేయుము నన్ను బ్రోవుమో
నీలపయోదదేహ! యన నెమ్మిఁ బ్రశాన్తుఁడు నోచు రామ భూ
పాలుఁడు వాలిఁ జంపెద నవశ్యముగాఁ
గులలక్ష్మియు, రాజ్యలక్ష్మియున్
దాలిమి నీకుఁ బ్రాప్తమగుఁ దప్పక నమ్ముము సూర్యనందనా!

సీ. అనిన సుగ్రీవుఁ డామాట లాలకించి
గిరుల బంతులు గానాడు దరులఁగూల్చి
గోలభునిఁ జంపె దుందుభిన్ గొట్టి చంపె
నట్టి వాలినిఁ జంప సాధ్యంబె నీకు? 66

సీ. అనుచు నిట్లు సంశయమును వ్యక్తపరుప
దుందుభి కళేబరమును గూలఁదన్ని
సప్తతాళంబులను గూల్చి శరము నొకటి
బలపరాక్రమంబులఁ జూపి వాలితోడ
రణము సలుపంగ సుగ్రీవు రాముఁ డంపె. 67

మ. పరమానందముతోడ భానుసుతుఁ డార్భాటంబుగాఁ బోర వా
నర రాజేంద్రుని వాలినిన్ బిలిచె భూనాథుండు చాపంబుతో
స్థిరుఁడై నిల్చెను జెట్టు చాటువన్ నిశ్చేష్టల్ గపుల్ జూడ సో
దరు యుద్ధంబునఁ గెల్చి వాలి తరుమన్ దాఁ జేరెమాతంగమున్.

గీ. రాముఁ డంతట యుద్ధపరాజితుండు
ఘాతిశాంగుఁడౌ సుగ్రీవుఁ గలయఁ జూచి
సోదరుల్ మీర లిరువురు నొక్కపోలిక
యున్నకతమున వధియింపకుంటి నేను. 69

గీ. నాగసుమమాల మెడలోన వేగఁ దెచ్చి
వాయునందనుఁ డుంచెను భానుసుతుఁడు
మఱుదినంబునఁ గిష్కింధ పురముఁ జేరి
పిలిచె వాలిని సమరంబు సలుపఁ గోరి. 70

గీ. రణము సలుపంగ రమ్మని రవి సుతుండు
పిలుఁ గ్రుద్ధుఁడై యుఱుముచు వేగ లేచి
పండ్లు పట పటఁ గొఱుకుచు వాలిపోవఁ
గాంచి తారాసతి పలికెఁ గాంతుతోడ. 71

మ. సమరంబందున నోడి పారి మరలన్ సంగ్రామమే సల్పగాఁ
గ్రమమొందుచు వచ్చె భానుసుతుఁ డారాముండు సాయంబుగా
మమకారంబున నిల్చె మాయ యగు నామాటల్ వినుండో కపీం
ద్ర! మహావీర! యటంచుఁ దారపలికెన్ దైన్యంబుతో వాలితో.

ఉ. రాముఁడు రాజనందనుఁడు రమ్యగుణాలయుఁ డంచు వింటి నా
శ్యామల కోమలాంగు సురసన్నుత సుందర పాదపద్మ నిన్
బ్రేమ మెలర్ప సాయమును వేడియుఁ బోరఁగ వచ్చె ధూర్తుఁడై
క్షేమముగాను పోరఁ జన శ్రీరఘురాముని నాశ్రయింపుమా!

గీ. అనఁగ భయమేల? ప్రియురాల! అబల! వినుము
భ్రాంతి చాపల్యమున నిట్లు పలుకఁదగునె?
రాముఁ డారక నన్నేల రమణి! చంపు?
చంపెదను నేను సుగ్రీవు సంగరమున. 74

గీ. అనుచు వాలియు రణభూమి కరిగి చెలగి
సూర్యనందను మర్దింప సూర్యవంశ
జలధి చంద్రుండు రాముండు శరము నొకటిఁ
గొనుచు గురిఁజూచి కొట్టంగఁ గూలె వాలి. 75

ఉ. వేదనతోడ నార్తుఁడయి విహ్వలుఁడై భువిఁ గూలి వాలి రా
మా! దయలేక నీ విటుల మాటున నిల్చియుఁ జంపఁబాడియే?
ఏ దురితం బెరుంగ నను నేల వధించితివో నరేంద్ర! నీ
వేదిటుఁగోరఁ దెచ్చి మరియుంపుగ ముందరఁ బెట్టువాఁడనే. 76

గీ. అనుచుఁ బలికెడి వాలిని సాదరమున
గనికరంబునఁ గాంచి భూకాంతుఁ డపుడు
భర్తయుండఁ గనిష్ఠుని పత్నిరుమను
దలచి పరిణయం బాడుట ధర్మమగునె? 77

గీ. కపికులంబునఁ బద్ధతి కాదు కాన
పాపివగు నీకు మరణంబు ప్రాప్తమయ్యె
వానరేంద్ర! మాయవతారఫలముగాదె!
మాటు లేకుండ మిమ్ముఁ జంపంగరాదు
విను మనగ వాలి యీరీతి విన్నవించె. 78

ఉ. హా రఘురామ! ఓయనఘ! ఆర్తినిఁ బాపుము పుణ్యరూప! సం
హారమొనర్చి నన్ను జరితార్థునిఁ జేసితివయ్య! జన్మమే
పారగ ధన్యమయ్యె నిక బాణము వేనెడలింపు మంగదున్
గూరిమినందనున్ నిలుపఁగోరెద నా యువరాజుగాఁ గడన్. 79

గీ. అనగ రాఘవుఁ డా వాలి తనువునంటి
శరముఁ బెరుకంగ సుగ్రీవు నరసి కనుల
నశ్రువులు గార సోదరా! యంగదునకుఁ
దండ్రి వీవ నీవె యనుచంతఁ దనువునంటి
తమ్మునకు నిచ్చి హారంబు ధరణిఁ ద్రావాలె. 80

గీ. అగ్రజుఁడగు వాలిపై నతఁడు వ్రాలి
పోతివా? యని పొగులుచుఁ బొరలి పొరలి
బిట్టుగానేడ్చెఁ గపులెల్ల వెదనుబొంద
సహజ రక్తసంబంధంబు చనునె జగతి? 81

గీ. ధవుని మరణవార్త విన్న ధర్మపత్ని
తార యరుదెంచి వేగ రక్తంపు మడుగు
నందు నున్నట్టి ప్రాణేశు నరసి యేడ్చెఁ
బతియె మృతుఁడైన గతియేమి పతికి జగతి? 82

ఉ. హా కపిరాజచంద్రమ! మహాబల! రావణగర్వహార! లో
కైకవిశిష్ట వీరవర! ఇంద్రకుమార! రణాంగణంబునన్
దేకువఁబోరి ఘోరముగ దేహముపీడితె? ఎన్నిమారులున్
శోకుమటంచుఁ జెల్పినను బోతివి నాహితమాలకించితే. 83

మ. అని తారాసతి యేడ్చుచున్ దిరిగి యన్యాయంబుగా నీవిటుల్
వనవృక్షంబుల మాటుగా నిలిచి నా ప్రాణేశ్వరున్ జంపితే
ఇన వంశాంబుధి చంద్రమా! తగునె? నీవేమా కిరాతుండవే?
తను మాంసంబును గోరితే? యిటులె సంస్థాపింతువే ధర్మమున్.

మ. కరుణాపూరిత చిత్తుఁడై పలికె నా కాకుత్స్థుఁ డా తారతోఁ
బరిపూర్ణంబుగ జన్మకర్మఫలసంబంధంబు దీరంగ నే
మరణం బాపయిఁ గల్గు జీవులకు దుర్మార్గంబుచే నీ విభుం
డరిగెన్ దేహము వీడి బాధవలదమ్మా! యంచు సుగ్రీవుతో.

శా. శ్రీరాముండట ప్రేమతోఁ బలికె సుగ్రీవా, యథారంబుగాఁ
ప్రారంభింపుము పారలౌకికపు కర్మంబుల్ దగన్ భ్రాతకున్
దారన్ జూడుము నెమ్మి యంగదుని బాధన్ దీర్చి శీఘ్రంబుగా
నీరాజ్యంబున నిల్వుమా! ప్రభువవై యీభూమిఁ బాలింపుమా!

గీ. అనగ రాముని యానగా నర్కసుతుఁడు
పారలౌకిక క్రియ లెల్ల భక్తిసలిపి
వాలిఁ దలచుచు నంగదు బాధమాన్పి
సతిగఁ గొనెఁ దారఁ గపుల యాచారమొప్ప. 87

గీ. ప్రీతి రాముండు మిత్రు సుగ్రీవునంతఁ
జెలఁగి కిష్కింధ రాజ్యాభిషిక్తుఁ జేసి
యంగదుని యువరాజుగా నందు నిలిపి
పర్ణశాల లక్ష్మణునితో వాసముండె. 88

గీ. అంత వచ్చెఁ బ్రావృట్కాల మవని యంత
జలమయంబయ్యె వర్షధారలను మిగుల
ధరణి జాతను వెదుకంగఁ దగదటంచుఁ
గపుల నంపరు రామలక్ష్మణులు దెలిసి. 89

గీ. సంతసమునఁ దారా రుమా సతులఁ గూడి
మదన కదన గతులఁ దేలి మహితలీల
మధుర పరిరంభణంబుల మధుర చతుర
వచన రచనల మోహానఁ బరవశమున
రేయి బవలుఁ గ్రీడించె సుగ్రీవుఁ డెలమి. 90

శా. శ్రీరాముండట లక్ష్మణున్ గనుచు సుగ్రీవుండు మోహంబుతోఁ
దారన్ గూడి రుమా సతీసహితుఁడై తానింక కర్తవ్యమున్
గోరం డాతడు విస్మరించె జని యా కోతిన్ దగన్ బిల్చి యా
వీరుండౌ కపి వాలి దుస్థితి నికన్ వేవేగ విన్పించుమా! 91

గీ. అనగ సౌమిత్రి కిష్కింద కరిగి వేగ
సరస శృంగారములఁ దేలు తరణి పుత్రుఁ
గాంచి వాలి వధించిన కాంత మహిమఁ
దెలియుమో కపీంద్ర! కనుల దెఱచుమింక. 92

కం. విని భయమున దారాసతి
వినయంబున వేడుకొంచు వివరింపగా
నినసుతుఁడు క్షమింపు మటం
చును జనె రయమున సుమిత్ర సూనునితోడన్. 93

ఉ. రాముని పాదపద్మముల వ్రాలుచు వేడెను నన్ను బ్రోవుమా
స్వామి! కృపార్హుఁడన్ విషయ సౌఖ్యరతుండను విస్మరించితిన్
నామది నీదు కార్యమును నమ్ముము వానరసంఘ మిప్పుడే
భూమిజఁ జూడఁ బంపెదను భూరి బలుండగు వాయుపుత్రుతోన్.

గీ. అనుచు సుగ్రీవుఁ డారాముఁ గనుచుఁ బలుక
వినుచు సుందర వదనారవిందమంత
చారు దరహాసరుచుల విప్పారియొప్పె
చంద్రికల వెల్గు సంపూర్ణ చంద్రుఁ డనగ. 95

శా. ధీమంతుండగు వాయునందనునితో ధీశాలి సుగ్రీవుఁ డా
భూమీజాత గనుంగొనన్ గపులనే భూమండలం బంతటన్
బ్రేమన్ బంపుము సేననంత నిటకున్ బిల్పించి వేగంబుగా
నా మాటల్ వినిపించి నల్దిశలకున్ నాసేన బంపుం డనెన్. 96

గీ. వానరు లెల్ల బిల్పించెఁ బవనతనయుఁ
డరుగుఁ దెంచ నసంఖ్యాకమైన సేన
ప్రస్రవణ పర్వతాగ్రంబు పైకిఁ బంపి
నాల్గు భాగంబులన్ జేసె నయముగాను. 97

గీ. నలుఁడు నీలుఁడు ముఖ్యవానరుల బలుల
వాయు తనయుఁడు నా జాంబవంతుఁడరయ
కేసరి సుషేణుఁ డంగద కీశపతులఁ
బ్రబల సైన్యంబులను గాంచి రవిసుతుండు. 98

గీ. ధరణిపై నున్న పురపర్వతముల నదుల
ద్వీపముల వనంబుల నెల్ల విశదపఱచి
మారుతినిఁ బిల్చి సత్కార్య మహిమఁ దెలిపి
సత్ప్రయత్నంబు సలుపుము సఫలమగును. 99

గీ. వానరుల నెల్లఁ బరికించి వారి వారి
పనులఁ బ్రకటించి కార్యసాఫల్య మెంచి
కానుకలఁ జెప్పి మాసంబు గడువు దెలిపి
ప్రకటనముఁ జేసి పంపెను రవిసుతుండు. 100

శా. ఆనందంబున వాయునందనుఁడటే యర్కాత్మజున్ గాంచి నీ
యానన్ శిరసా వహించి, ధర సీతాన్వేషణంబున్ దగన్
నేనా వానర వీరులన్ గలసి సన్నిష్ఠా గరిష్ఠుండనై
స్థానంబుల్ పరికించుచున్ సలిపెదన్ సత్కార్యదక్షుండనై.

సీ. ప్రాజ్ఞుఁడో వినతునిఁ బ్రాగ్దిశకును బంపె
శతసహస్ర కపి సంతతులతోడ
నంగదు మైందుని హనుమంతుని సుహోత్రు
గంధమాధను గజు గవయు ద్వివిదు
జాంబవంతాదుల సత్కపి వీరులన్
దక్షిణంబునకంపెఁ ధరణి వెదుక
పశ్చిమంబున కంపె బ్రాజ్ఞు సుషేణునిఁ
దరుచర గణముతోఁ దడవు లేక

గీ. వానరోత్తము శతబలిన్ బ్రముఖవీర
వరులతో నుత్తరంబున కరయఁబంపె
రామచంద్రుని యానతిన్ రవిసుతుండు
ధరణి జాతను వెదుకంగ ధరణియంత. 102

ఉ. పావన రామచంద్ర పదపంకజముల్ భజియించి భక్తి సం
భావనఁజేసి లక్ష్మణుని పాదములంటి భుజాగ్రమందునన్
భావనమూర్తులన్నిలిపి బాష్పములున్ స్రవియింప నాడుచున్
పావని కోతిగంతులిడి వారలఁద్రిప్పుచు హర్షమందుచున్. 103

గీ. పరమపావన మూర్తుల భక్తి దించి
పాదములనంటి సాష్టాంగపడుచు మ్రొక్కి
జన్మ సాఫల్య పుణ్య ప్రశస్త కార్య
నియమితుండను ధన్యుఁడ నేనటంచు. 104

కం. శ్రీకర ! రవికుల వార్ధి సు
ధాకర ! సీతాకళత్ర ! దశరథపుత్రా !
కాకుత్స్థవంశ తిలకా !
ప్రాకట కోసల విభువర ! రాఘవ ! రామా ! 105

కం. సేవించిన భావించినఁ
గావించిన నీదుపూజ ఘనవర శుభముల్
నీవే యిచ్చెదవట నన్
కేవించుము స్వామికార్య దీక్షాపరతునిన్. 106

గీ. అనుచు వినుతించు హనుమంతుఁ గనికరించి
రామలక్ష్మణుల్ దీవించిరా మహాత్ము
"రామకార్య నియుక్తుండవై ముదానఁ
బోయిరమ్ము విజయములఁ బొందిరమ్ము." 107

గీ. పూర్వ పశ్చిమోత్తర దిశల్ పోయి తిరిగి
సీతఁగానక వినత సుషేణ శతబ
లాదులు మరలి కిష్కింధ కరుగుఁదెంచి
విషయమును దెల్పిరా కపి విభున కంత. 114

గీ. కోతిమూకలు చెట్లెక్కి కొమ్మ కొమ్మ
రెమ్మ రెమ్మల వెదకి సీతమ్మ జాడ
కాన కెందును గుందుచుఁ గాననమునఁ
బోయి పోయి మహేంద్రంబు ముందుఁ గనిరి. 115

మ. ధరణీజాతను గానకెంతయును సంతాపంబునన్ వానరుల్
దిరుగన్ వాలిసుతుండుపల్కెను మహాదీక్షన్ మహేంద్రంబునన్
దరుణీరత్నము జానకిన్ వెదకుడా తల్లిన్ మహాభక్తితో
బరమానందము గల్గఁ గార్యవరసాఫల్యంబు చేకూరెడిన్. 116

గీ. అంగదుని పల్కులాలించి యగచరాళి
రామనామంబుఁ బాడుచు రయముగాను
జాంబవంతుండు ముందుంప జనని సీతఁ
గలయఁజూచిరి బండబండలను నిలిచి. 117

గీ. ఆ మహేంద్ర గిరీంద్రమునందుఁ గపులు
దిరుగుచును గాంచిరద్భుత దృశ్యమొకటి
కొండపైఁగొండ వలెఁబడి యుండినట్టి
పక్షములు లేని సంపాతి పక్షివరుని. 118

గీ. అబ్బురంబునఁగపులెల్ల నరయుచుండఁ
బవన తనయుండు దరిఁజేరి పక్షినాథు
డా జటాయువు సోదరుండనుచుఁ దెలిసి
తమ్ముడు గతించె నంచును దాను దెలుప. 119

గీ. రామకార్యార్థమై నీవు ప్రాణములను
వదలితివ తమ్ముడ! నిను గాపాడ నిటుల
పక్షములు వెన్ను కాలియుఁబడియునున్న
యన్ననైన సంపాతిని నన్ను విడిచి. 120

మ. అని శోకించుచు దూరదృష్టి నిక నా యబ్జాక్షి వీక్షించెదన్
వినుఁడో వానరవర్యులార! యనుచున్ వేవేగఁ బక్షీంద్రుఁడా
వనజాతాక్షిని రావణాసురుఁడు దా వంచించి గొంపోయి యుం
చెను లంకానగరంబునన్ వనమునన్ సీతన్న శోకంబునన్. 121

గీ. పుణ్యసత్కార్యధుర్యులై పోయి మీరు
ధరణిజాతను లంకలోఁ దిరిగి చూచి
మరలి రాగలవారలు మాన్యులార!
శుభము లగుఁగాక! మీకునో సుజనులార!
అనగఁ బావని వందన మాచరించె. 122

గీ. కలకలంబుప్పతిల్లఁగఁ గపులు మిగుల
రామ నామ గానంబు సత్ప్రమదమొప్ప
సలుపుచార్చుచుఁ జెట్లెక్కి సంకులముగ
నందుఁ దిరుగాడ నంగదుఁ డాగ్రహించి. 123

గీ. అరయఁ గర్తవ్య మెరుగని యజ్ఞులారా!
కలకలంబేల? ముందున్న జలధిఁ గనుడు
సరిగ శతయోజనంబులు సాహసించి
దాటఁ గల మేటివీరునిఁ దగ నెరింగి
నిర్ణయింపుడు సత్కార్యనిష్ఠు లగుచు. 124

వ. అనగా నిట్లనె జాంబవంతుఁడు మహార్హంబైన వాక్ప్రౌఢితో
వినుఁడీ! వానరులార! సాగరము గంభీరం బపారంబునౌఁ
గనగా శక్యమె దాటకన్ జలధి లంకాపట్టణం బింక ? నా
కును మోకాలున శైలమే నిలిచె నాకున్ లెక్కయే లేనిచోన్
జనువాడన్ బయి యేబదేను నిలువన్ సాధ్యంబె మధ్యంబునన్.

గీ. వానరశ్రేష్ఠు లందరు వారి వారి
యంతరంబులఁ దెల్పిరి యక్కజముగ
నిరువ దేబది యరువది యంత మేర
దుముకఁ గలమంచుఁ దెల్పిరి క్రమముగాను. 126

గీ. చెలఁగి తొంబది యామడల్ నిలువకుండ
నెగురఁ గలనని నీలాఖ్యుఁ డెరుకఁబరిచె
వినుచు మౌనంబుగానుండె ననిలసుతుఁడు
నిశ్చలంబౌను దోణకునే నిండుకుండ. 127

గీ. వారి పలుకుల నాలించి వాలిసుతుఁడు
జలధిదాటి యేగా లంకలో జనని సీతఁ
జూడ కెట్టుల సుగ్రీవుఁ జూచువార
మకట! మన కృషియంతెయు వ్యర్థమయ్యె. 128

ఉ. కొందరు వార్ధిమధ్యమునఁ గూలెడి వారలు లంకఁ జేరకన్
కొందరు లంకఁ దాటఁగల కోవిదులందరు వృద్ధులే కదా!
కొందలమందు డెందమికఁ గోమలి సీతను జూడ లంక కా
నందముతోడ బోఁగలుగు నాయకుఁ డెవ్వరో తెల్పుఁడంచనన్.

గీ. వాలి తనయుఁడు గడు దీనవదనుఁ డగుచుఁ
బలుక జాంబవంతు డప్పుడు పలికె నిట్లు
భయము వలదయ్య! యువరాజ! వాయుసుతుఁడు
గార్యసాధకుం డసమాన శౌర్యధనుఁడు. 130

గీ. అనుచు భక్తిని నరచుచు ననిలసుతునిఁ
గనుచుఁ బొగడుచు "జయవీర హనుమ" యనుచు
నలరఁ గనుల నానందబాష్పములు స్రవింపఁ
బూలఁ జల్లిరి యంజనీపుత్రుపైన. 135

గీ. వీరవానరశేఖర! ధీర! శూర!
స్వామి కార్యధురంధరా! వాయుపుత్ర!
వాయువేగ! జయంబు శుభంబు కలుగు
ననుచు వినుతించి రా వాయుతనయుఁ గపులు. 136

## మాలిని

వనచర వరసేవ్యా! భవ్యవాగీశవంద్యా!
దినకరకులదీపా! దేవ! శ్రీరామభూపా!
ఘనహరశరభంగా! కామితార్థప్రదాతా!
మనుజవరవరేణ్యా! క్ష్మాసుతాచిత్తచోర! 137

## గద్యము

ఇది శ్రీ సీతారామచంద్ర కరుణా కటాక్ష సంప్రాప్త కవిత్వ, హృద్య విద్యావిచిత్ర, ఆపస్తంభసూత్ర, కౌండిన్యసగోత్ర, పవిత్ర, లక్ష్మీమ్మ నుసమాంబికా, వేంకయశర్మ సుపుత్ర, దేవులపల్లి వంశపయః పారావార సంపూర్ణ పూర్ణిమా సుధాకర, సకలగుణ రత్న రత్నాకర, శ్రీ భద్రాద్రి శ్రీరామచంద్ర సుప్రభాత, శ్రీశైలమల్లికార్జున శతక, ఆనంద సుధాలహరి, శ్రీ మదాంధ్ర శివానందలహరీ, శ్రీ రాఘవేంద్ర సుప్రభా తాది ప్రముఖ సద్గ్రంథ రచనాప్రసిద్ధ, విద్వజ్జన విధేయ, చెంచు సుబ్బయశర్మ నామధేయ ప్రణీతంబయిన "శ్రీ మద్రామాయణ కథా సుధా లహరి" యను నిర్వచన హృద్యానవద్య సత్పద్యకావ్యంబునందుఁ గిష్కింధాకాండంబు.

# సుందరకాండ

## సుందరకాండ ప్రశస్తి

సీ. సుందరకాండంబు సుందర కావ్యంబు
సుందరకాండంబు సుందరంబు
సుందరుండా శ్యామసుందరుండనఘుండు
సుందరీమణి సీత సుగుణశీల
సుందరంబగు గాథ సుందరుండగు కపి
సుందరంబగు లంక శుభపురంబు
సుందరమంత్రంబు సుందరోద్యానంబు
సుందరంబబ్ధి యానందకరము

గీ. భవ్య రమ్య రామాయణ కావ్యమందు
బీజకాండంబుగా భువిఁబేరుఁబొంది
భక్తజన కల్పకంబుగాఁ బ్రథితిఁగనియె
సుందరంబగు నన్నియు సుందరమున. 1

ఉ. పాయక రామచంద్ర పదభక్తుఁడనై సుపవిత్రమైన రా
మాయణ దివ్యకావ్యమున మంగళ సుందరకాండమేను బా
రాయణ మెప్డొనర్చుచుఁ బరాత్పరు నమ్మి ప్రశస్తితోడ నా
రాయణనామ సంస్మరణ ప్రాణముగా మది సమ్మిలింపుగన్. 2

ఉ. ఎందరో సత్కవీంద్రు లీల నింపుగ వ్రాసిరి యాంధ్రమందునన్.
సుందరవైఖరిన్ సుఖద సుందరకాండ జగద్ధితంబుగన్
సుందరమైన గాథ యని సుందరరాముఁడె దైవమంచు నా
నందముతోడ వ్రాయుదిక నాపలుకుల్ మధురంబు లయ్యెడున్

## శ్రీ రా మ స్తు తి

కం. కౌసల్యా వరనందన !
భాసుర కోదండహస్త ! భార్గవవినుతా !
కోసలరాజవరేణ్యా !
వాసవ వందిత పదాబ్జ ! పావనచరితా !

కం. శంకర కార్ముకభంజన !
సంకటహర ! వాసవాది సంతత వినుతా !
పంకజలోచన ! పావన !
లంకాధిప దనుజ దమన ! లక్ష్మణవినుతా !

## హ ను మ త్ప్రా ర్థ న

గీ. సాగరం బవలీలగఁ జక్కఁ దాటి
మించి సీత శోకాగ్ని శమింపఁజేసి
యా యనలమున లంక నే యంతఁగాల్చి
వచ్చిన మహాత్ము హనుమంతు భక్తిఁ దలఁతు

శ్రీరస్తు　　　　　శుభమస్తు　　　　　అవిఘ్నమస్తు

# శ్రీమద్రామాయణ కథా సుధా లహరి

## సుందరకాండ

కం. శ్రీమద్దశరథ నందన!
కోమల కల్యాణగాత్ర! కోసలనాథా!
రామాభిరామ! రామా!
కామితదాయక! శుభకర! కరుణాధామా! 1

గీ. హరికి సమ్మోదమును గూర్చ నమరహాని
నారదుఁడు రామగాథ నింపారఁ దెలిపె
మిగుల నాసక్తిఁ జూపు వాల్మీకి మునికి
వాక్సుధావృష్టి నీరీతిఁ బ్రమదమొప్ప. 2

సీ. బలవిక్రమంబులు స్పష్టమై కనుపింపఁ
దనువంతఁ జెద్దఁ బెనిచి పెనిచి
అదురుచుఁ బగులంగ నామహేంద్రాచల
మంఘ్రిఘట్టనముల నదిమి యదిమి
భూషితభుజములఁ బోలుపార విదిలించి
కంధరంబుల నెంతో కదిపి కదిపి
పెనుగాడ్పులే చెట్ల పెంపు నొంపెడిరీతి
నూర్పుల బిట్టుగా నూర్చి యూర్చి

గీ. నిడుపుతోకన వెంట్రుకల్ నిక్కఁబొడిచి
నింగిఁ దాక నిటారుగ నిలిపి నిలిపి
మహిత బలవంతుఁ డా హనుమంతుఁ డంత
నబ్ధి దాటంగ నట సమాయత్తుఁడయ్యె. 2

చం. దినకరపుత్రునాజ్ఞ వడిఁ దీర్పఁగ వానరులందు ధీరుఁడై
అనితరసాధ్యమైన పని నబ్బురమంతగ నబ్ధిదాటుచున్
జనకజఁజూడ లంకకటుఁ జయ్యన నేగెడి వాయునందనున్
గనుఁచికఁ గార్యదక్షుఁడవు కమ్మని దీవనలిచ్చిరా సురల్. 3

శా. శ్రీరామున్ వినుతించి తొల్దొలుత నా సీతాసతిన్ దల్చియున్
ధీరుండై పవమానునిన్ జనకు భక్తిన్ వేడి సాయంబుకై
వారావారముఁజూచుచున్ భుజములన్ బైకెత్తుచున్ గుట్టుచున్
ధీరుండై తనయూరువుల్ జలధినిన్ వేవేగ లంఘింపగన్. 4

సీ. అచలమైనను మహేంద్రాచలము చలించెఁ
బుష్పిత తరులతల్ పుడమిఁగూలె
సుమగంధముల నిండి సుమరాసుల మునింగి
సుమపర్వతంబయ్యె సురుచిరముగ
మదజల ధారల మాతంగమో యన
వారిధారలు గిరిన్ గారిపారె
వికృతస్వరంబుల వివిధ భూతంబులు
విలపించుచును బారె వివిధ దిశల

గీ. శిలలుమండె సర్పంబులు చేరి కరువ
గంధశిలలూడిపడె నవ్యకాంతులమర
సిద్ధులు మునులెల్ల దివికి నెగురుచునొప్పఁ
బవన తనయుండు త్రొక్కు నా పర్వతమును. 5

మ. చరణంబుల్ గిరినూని నిల్పి చెవులన్ జక్కంగ రిక్కించియున్
వరదేహంబును బెంచి వంచి భుజముల్
ప్రకటన్ గటిన్ బూన్చి భా
సురవాలంబున్ ద్రిప్పి నింగి దగులన్ జూపబ్ధి పైనుంచి భీ
కరరావంబున సార్చి క్రుంగ గిరి వేగన్ బైకి లంఘించినన్. 6

కం. వినుమో! భల్లూకేశ్వర!
కనుడో కపిముఖ్యులార! కాంతామణి యా
జనకజఁ గనుగొని యుంగర
మనువుగ నిడి యానవాలు నరయఁగఁ జెప్తున్. 7

ఉ. ఆరయ లంకలోన జనకాత్మజయే కనుపింపకున్న నే
నేరుగ నిర్జరాలయము నేర్పునఁ బోయెదఁ జూచి లేనిచోన్
జేరెద లంకకున్ దిరిగి చెచ్చెర దుర్మతి రావణాసురున్
దూరుచు తేని చెంతకికఁ దోడ్కొని చేరగనీడ్చి తెచ్చెదన్. 8

గీ. బెదర దనుజులు రావణు మదమణంగ
వేగముగ లంక నంతయుఁ బెల్లగించి
అబ్ధి లంఘించి రామపాదాబ్జయుగళి
భద్రముగ నుంతు సద్భక్తిఁ బ్రణుతిఁ జేతు. 9

గీ. అనుచు హనుమానుఁ డినునకు జనకుఁడైన
యనిలునకు విధికింద్రున కధికభక్తి
మదిని శ్రీరామునకును నమస్కరించి
జలధి లంఘింపఁ దొడఁగెఁ బ్రశాంతుఁ డగుచు. 10

ఉ. వానరులెల్లఁ జుట్టుకొని భక్తిని సన్నుతులై వినమ్రులై
వానరవీరు మారుతిని వారకఁ జూచుచు "రామ! రాఘవా!
మౌని జనాభివందిత! రమాధవ! భంజన "భీమ! సద్గుణా!
భానుకులాబ్ధిచంద్ర! యని పాడగ నిండె రవంబు దిక్కులన్. 11

ఉ. వారిధిదాట వేగముగ వాయుజుఁ డాకసమందు లేవగా
నూరు భవానిలోద్ధతిని నూరక వృక్షము లన్నికూలె నా
భూరుహ పంక్తినుండి వడి పుష్పము లన్నియురాలె నద్రిపై
మారుతిపైనఁ గొన్నిపడె మార్గమునందను యాయులో యనన్.

కం. వారిధి రాలిన సుమములు
దారలు నింగిని వెలుగు విధంబున నుండెన్
భూరుహ పంక్తులు నీరధిఁ
గోరక కులిశాహతిఁబడు కుధరము లయ్యెన్. 13

సీ. గాలినీదుచుఁ దేలి కదులుచుఁ బోవంగ
నీలమేఘము రీతి నింగిఁదోఁచెఁ
పైకెగయు నలలపైఁ గదలిని నంటి
పోవంగ బడబాగ్ని వోలెనుండె
వినువీధిఁ బయనింప వినుతింప వెలుగొందె
రవిచంద్రులను మ్రింగు రాహువట్లు
రివ్వున వేగాన దవ్వులఁ బోవంగ
వరసుధఁ గొనఁబోవు గరుడునట్లు

గీ. విజిత మారుతవేగుఁడు వీరవరుఁడు
శైల కర్కశకాయుఁడై జలధిపైన
విహగపతివోలెఁ బయనించె భీకరోరు
పరిఘులాడించి జడించి వాయుసుతుఁడు. 14

సీ. శైలదేహుని బాహుపల్లత నంగుళుల్
పంచభోగోరగ భ్రాంతిఁగూర్ప
భీకరంబుగఁ గ్రాలు పింగాక్షి యుగ్మంబు
రవిచంద్రదీప్తి సత్ప్రభలనొప్ప
నరుణకాంతుల నలరు నానన తేజంబు
సాంధ్యరాగచ్ఛాయ సమతఁ దెలుప
మిన్నంటి మెరసెడి యున్నతంబగు తోక
అందాల హరిచాప మగుచు వెలుగ

గీ. తెలుపు కోరలఁ దనువును జెలగి చుట్టి
మరలు వాలంపు చక్రంపు మధ్యనుండి
దివ్య పరివేషమునుగొన్న దినకరునిగ
దివిని వెలుగొందుచుండెను బవనసుతుఁడు. 15

శా. ఆకాశంబున వాయునందనుఁడు దివ్యార్కప్రభామూర్తియై
కోకన్ దట్టి బిగించి గట్టిగను సంకోచంబులేకుండ నీ
తాకాంతన్ వడిఁ జూడఁబారునెడవింతన్ దేవదిక్పాలకుల్
వీకం జూచుచు నందఁజేసిరట సంప్రీతిన్ శుభాశీస్సులన్. 16

గీ. వనధి దాటుచుఁ బోయెడి వాయుసుతుని
సాగరుండలఁ గాంచి ప్రశస్తచరితు
భక్తిఁ బూజింప నాత్మగర్భంబునందు
నిలిచియున్న మైనాకునిఁ బిలిచి పలికె. 17

గీ. వార్ధి లంఘింప వచ్చెడి పవనసుతుఁడు
మిగుల నాయాసమున వచ్చు మేల్మితోడ
స్వాగతంబును జెప్పుచు సాదరమున
గొంత విశ్రాంతి నీవికఁ గూర్పవలయు. 18

మ. అని మైనాకుఁడు మారుతాత్మజునకర్ఘ్యం బిచ్చి పూజింపగా
జనగా నీరధి వారిపై కుబికి నాశ్చర్యంబుగాఁ బావనిన్
గను చడ్డంబుగ నిల్వ మార్గమున శృంగంబుల్ ప్రకాశింపగా
వనధిన్ ద్రోసెను వాయునందనుఁడు డా
వక్షంబునన్ గ్రుమ్ముచున్. 19

మ. నరరూపంబున వచ్చి మోదమున మైనాకుండు సద్భక్తితో
వరవీరా! ననులాంగఁ దీసితివి సౌభ్రాతృత్వ మొప్పారగాఁ
బరమానందముదోడ వేడెదను సత్పాత్రుండ మన్నింపుమా!
కరుణన్ జూడుము గోపగింప కనఘా! గాంభీర్య ధీరోన్నతా! 20

గీ. అరయ వజ్రాయుధంబున నమరవిభుఁడు
గిరుల పక్షంబులన్ దెగ నరకునపుడు
వాయుదేవుఁడు మీతండ్రి వసధియందుఁ
గరుణ ననుదించి కాపాడెఁ బరమపురుష ! 21

గీ. సాగరుం పంప వచ్చితి సద్గుణాత్మ !
నిలిచి నాపైని కొంతసేపలుపుతీర
మధుర పరిపక్వఫలముల మాన్యచరిత !
ఆరగించియు విశ్రాంతి నందుమనిన. 22

గీ. సంతసించితి నేనొక క్షణమునైన
నాగజాలను రామకార్యార్థినగుచు
నచ్చె నిచ్చు నాతిథ్యంబు మెచ్చినాను
ననుచు మైనాకుశిరమున హస్తముంచి
నిమిషమునఁబోదు నంచును నిర్గమించె. 23

ఉ. పావనిశైలవారిధులఁ బాయుచు వాయుపథంబునందు సం
భావనఁ గార్యసిద్ధిని శుభంబులఁ గోరుచుఁ బ్రస్తుతించుచున్
దీవెనలీయ మోదమునఁ దేలుచు నంబరమందు ముందుకున్
దేవగణంబు సన్నుతులఁ దెల్పగ నాగెను శీఘ్రగామియై. 24

గీ. గిరివరుండగు మైనాకు సురవిభుండు
సాదరంబునఁ గాంచి యయ్యబ్ధిమధ్యఁ
బవనసుతు నిల్వమనుటకు బ్రస్తుతించి
అభయ మియ్యదె అచల! నీ కనుచుఁ బలికె. 25

సీ. నీలాల నింగిలో నీలమేఘమువోలె
జనియెడి పవమాన తనయుఁగాంచి
సురవరుల్ సిద్ధ కిన్నరులు కింపురుషులు
సబ్బురమందుచు నర్కతేజు

బలవిక్రమంబులఁ బటు ధైర్య వీర్యముల్
వేగఁ బరీక్షింప నాగమాత
సూర్యమండలదీప్త సురసను గన్గొని
వారధి లంఘించు వాయుసుతుని

గీ. గగనమున నిల్పెను ముహూర్తకాలమనిన
రాక్షసాకృతిఁ దాల్చుచు రయముగాను
దీర్ఘదంష్ట్రల వక్త్రంబుఁ దెఱచి నిలచి
అధిక శర వేగమునఁబోవు నాంజనేయు. 26

గీ. అతివ మూర్భాటమును జూపి యడ్డగించి
"యమరులాహారముగను నిన్నంపిరోయి
నిన్ను భక్షింతు నిప్పుడే నిలువుమింక
వక్త్రమునఁ జేరుమీ"యన్న పవనసుతుఁడు. 27

చం. జనకుని యానఁగానలకు జానకితో ననుజన్మతో నయో
ధ్యను వడి వీడి రాఘవుఁడు దాఁజనియుండఁగ దండకాటవిన్
దనుజుఁడు రావణుండు వనితామణి సీతను లంకఁ జేర్పఁగా
జనకజ జాడఁజూడఁగను సాగరమున్ వడి దాఁటుచుంటిటుల్. 28

ఉ. జానకిఁజూచి రామునకుఁ జయ్యన క్షేమముఁ జెప్పి వచ్చెదన్
మానిని! యడ్డగింపకుము మూర్ఖమునన్ జననిమ్ము నన్న "నన్
వానరవీరు పల్కులను బ్రక్కకు నెట్టుచుఁ బారి మీదకున్
"బోనిక నిన్ను బ్రింగకయె పోదువె చేతికిఁ జిక్కి దక్కకన్.

గీ. వనజభవుఁ డిచ్చె నాకు నీవరముసుమ్ము!
వక్త్రమునఁజేర కీవు పోవంగలేవు!
అనుచుఁ బల్కంగ సురసనాయనిలతుఁడు
ఏది తెరువుమీ బ్రింగ నోరింక ననుచు. 30

సీ. పావని తనువంతఁ బదియామడలు పెంచ
నిరువది యామడల్ దరుణి తెరిచె
ముప్పది యోజనంబులు పెంచె మారుతి
నలుబది యామడల్ నాతి పెంచెఁ
గుపితుఁడై పెనిచెను గపివరుం డంతట
నేబది యామడ లెదిగి యెదిగి
అరువది యామడ లాయింతి తెరువంగ
హనుమ డెబ్బదికినిఁ దనువుఁ బెంచె

గీ. సురస ఎనుబది యామడల్ వరుసఁ దెరువఁ
దొంబదింటికి వాయుసుతుండు పెరిగె
పోఁతి శతయోజనంబుల పొడవుఁ దెరిచె
నంత నంగుష్ఠమాత్రుఁడై యనిలసుతుఁడు. 31

గీ, సురస వక్త్రంబునందునఁ ద్వరగ దూరి
రాహుముఖ వినిర్గతుఁడైన రాజువోలె
బయట కరుదెంచె నంతట వాయుసుతుఁడు
వెలది నిజరూపమున నిల్చి పలికె నిటుల. 32

గీ. దక్షతనయను సురసయన్ దాన నేను
నీదు బలపరాక్రమములు నిరుపమాన
బుద్ధి బలమును జూడఁగఁ బుణ్యపురుష!
సురలు గోరంగ వచ్చితి శూరవర్య!
పోయిరమ్ము! శుభములు పొందు నిన్ను. 33

మ. అని పల్కన్ బవమాన నందనుఁ డటే యాకాశమార్గంబునన్
వనధిన్ దాటుచు మేఘమాలికలు పోవన్ జీల్చుచున్ వీచునా
యనిలుం డోయన వాయువేగమునఁ గార్యాసక్తితోఁ బోవగా
గనియెన్ "సింహిక" యన్న రాక్షసి మహాకాయుండునా
మారుతిన్. 34

గీ. ఆకసంబున నెగురు నా యనిలసుతునిఁ
గాంచి సింహిక పెంచియుఁ గాయమంతఁ
గామరూపంబునను మ్రింగ గలయఁ జూచి
మదినిఁ దలచెను మరి మరి ముదముతోడ. 35

కం. ఎంతో కాలంబునకున్
సంతోషముఁ గూర్పగలై సద్భోజనమేఁ
బంతంబునఁ దిందుననుచుఁ
జెంతకు మైనీడఁబట్టె చెచ్చెరలాగన్. 36

సీ. నీలాలనింగిలో నీరధి లంఘింప
గాలిలో లీలగాఁ దేలిపోవు
పర్వతోన్నతదేహు వారిధిఁ ద్రోయంగ
బలవంతమునఁ దన్ను బట్టిలాగు
నెవ్వరో యని యెంచి యిరువైపులనుగాంచి
పయినను బరికించి వార్ధి నీట
వికృతానన యగుచు వేగంబుగాఁ దన్ను
మ్రింగఁ జూచెడి దాని నింగి నుండి

గీ. కాంచి ఛాయను గ్రహియింపఁ గలుగునదియు
సత్త్వసంపన్న యద్భుత జంతువనగ
సూర్యతనయుఁడు దెలిపిన సుదతి యిదియె
ననుచు నిశ్చయించెను దాని ననిలసుతుఁడు. 37

గీ. వాయు తనయుండు సింహికన్ బాగఁ జూచి
ప్రజ్ఞతో స్వరూప స్వభావంబులెరిగి
బాహువులఁ బట్టి మర్దించి బలముఁ జూపఁ
గాయమును-బెంచె వర్షర్తు ఘనమువోలె. 38

కం. తనువురు బెరిచెడి మారుత
తనయుంగని సింహికంతఁ దార్కొన ముఖమున్
ఘనరవమున గర్జించుచుఁ
దినగాఁ దెఱచెను భువియును దివియును దాకన్. 39

గీ. వజ్రదేహముఁ గుదియించి వాయుసుతుఁడు
చిన్నగా నణువుగ నోచుఁ జేరి దాని
వక్త్రబిలమునఁ జొచ్చియు వాడిగోళ్ళ
మర్మములఁజీల్చి 'సింహిక' - మరల నోరు
మూయులోపల బయటకు మున్నె వచ్చె. 40

గీ. గుండె లవియంగ సింహికన్ గూలఁదన్ని
వనధిలోఁ ద్రోసి వేవేగఁ బవనసుతుఁడు
పోవ వినువీధి కెగయగ వ్యోమచరులు
కార్యసాధకుండవు నీవు గమ్మటంచుః 41

గీ. మదినకుంఠిత ధైర్యంబు మహిత నిశిత
బుద్ధియును సూక్ష్మదృష్టియు భూరి తేజ!
చెలగి సామర్థ్యమను నాల్గు గలిగియున్నఁ
గార్యసాధకుం డగుఁగాదె కాంచనాంగ. 42

ఉ. వ్యోమచరుల్ నుతింపఁ గపి పుంగవుఁ డంబుధి దాటి సుందరా
రామముఁగాంచి పాదప విరాజిత తీరము సాగరంబునన్
గోముగ సంగమించు నవకోమలులౌ నది కాంతలన్ దగన్
శ్రీమహితంబు లంకనటఁ జేరుచుఁ గాంచెను ద్వీపరాజమున్.

గీ. గగనమంతయు నిండిన కాయమరసి
తనను దన వేగమునుగాంచు దైత్యులెల్ల
వేడ్కఁజూతు రటంచు వేవేగ హనుమ
సూక్ష్మరూపంబు ధరియించె సురుచిరముగ
హరి బలినిఁగోర వామనుం డయిన రీతి. 44

గీ. జలధి తీరంబునన్ లంబశైలశిఖర
మందు మెల్లగా వ్రాలెనా యనిల సుతుఁడు
విహగములు మృగంబులు మహాభీతినొంద
దేహమంతయు నంత విదిర్చికొనుచు. 45

మ. తరుసంఛన్నములైన శైలములు గాంతారంబు లుద్యానముల్
సరసుల్ సారసముల్ విహంగములు విస్తారంబులౌ వృక్షముల్
పరమానందముతోడఁ గాంచుచునుసంభావించుచున్ బోయి సుం
దర లంకాపురమా త్రికూటగిరిపైఁ దాఁజూచెఁ జిత్రంబుగా.

సీ. కాంచన మయమహాచుఁ గమనీయమైయొప్పు
ప్రాకారమావరింపంగఁ బురిని
శారద నీరద సన్నిభములు వర
గ్రహతుల్యముల్ రమ్యగృహము లమరఁ
బాండురోన్నత దీర్ఘబహువీధు లలరార
నట్టాలకంబులు నతిశయింప
చారు పతాక ధ్వజంబులు చెలువార
నల్లతాపంక్తుల నలలితముగ

గీ. చిత్రితంబులు నవసురుచిరములైన
స్వర్ణతోరణములు వెల్గ స్వర్గమందు
నలరు నమరావతీపురమనగ హనుమ
రమ్యమైన లంకానగరంబుఁ గాంచె. 47

గీ. శుభ్రములు శుభకరములు సురుచిరములు
నైన భవనాళి నొప్పి శైలాగ్రమందు
వెలుగు లంకాపురము వినువీధియందు
నెగురుచున్నదో యనఁ గ్రాలు నగరిఁజూచె. 48

సీ. వప్రములో సుందర ప్రాకారములో ఘన
ఘనంబులొచు విస్తారవైన
సాగరసలిలంబు సద్వస్త్రమై యొప్ప
శూలశతఘ్నులు సొంపుగాను
కేశంబులై యుండఁ గెలకుల బురుజుల
మస్తకంబునఁ గుసుమములు గాఁగ
లంకాపురంబంత లావణ్యరాశియౌ
స్త్రీరత్నమో యనఁ జెలగుచుండ

గీ. విశ్వకర్మ వినిర్మిత విభవపూర్ణ
వరమహాద్భుతపురమనఁ బవనపుత్రుఁ
డాకసంబంటు కైలాసమనుచుఁ దలచి
యుత్తరద్వారమును జేరె నుత్సుకతన. 49

గీ. ప్రముఖ దానవవీర సంరక్షితంబు
నబ్ధివలయితము నమోఘమైన లంక
శత్రుదుర్భేద్యము జయింపసాధ్యమగునె?
సామ దాన భేదంబులఁ జక్కఁబడునె? 50

కం. వానర వీరులలో రవి
సూనుఁడు నీలుఁడును వాలిసుతుఁడును నేనున్
దీనినిఁ జేర సమర్థుల
మీ నలుగురకే తగునని యెంచుచు మదిలోన్. 51

కం. కుముదాంగద సుగ్రీవులు
ప్రమదంబున మైంద ద్వివిదవానరబుఖ్యుల్
ప్రముఖుల్ సుషేణ కుశప
ర్వ మహితుఁడును గేతుమాలి ర గలరిటకున్. 52

గీ. ఇంకనుం గొంత ప్రొద్దుండు టెఱిగి హనుమ
అపుడె లంకఁ జొచ్చుట తగదనుచుఁ దలచి
శైలశిఖరాగ్రమందుఁ బ్రశాంతమతిని
నాగియుండెఁ బ్రదోషంబు రాగనంత. 53

గీ. సూక్ష్మరూపంబు నందున శూరవరుఁడు
పరగ మార్జాల మంతటివాఁడు నగుచు
దివ్యసౌధంబులను గల్గి దేవనగరిఁ
బోలు లంకఁ బ్రవేశింపఁ బోవుచుండె. 54

ఉ. వానర యూధముఖ్యుఁ డగు వాయుకుమారుఁడు లంకలోన నా
జానకిఁ జూడఁబోవునని స్వాంతమునందున సంతసించుచున్
దానభమందు వెల్గుచును దారలమధ్యనఁ బైకివచ్చుచున్
దాను సహాయమున్ సలుపఁ వచ్చె ననంగనుదోచెఁ జంద్రుఁడున్.

గీ. పురములోఁ బ్రవేశింపగఁ బోవువాని
వీరవరుఁ డగు హనుమంతు ధీరుఁ జూచి
వచ్చి నిలిచెను స్త్రీయాచుఁ బవనసుతుని
నడ్డగింపగ లంక మహోగ్రహమున. 56

గీ. ఎవ్వఁడవురోరి ? వనచర ! ఏల యిటకు
వచ్చితివి నీవు ? వచియింపు పనినిఁ దెలుపు
ప్రాణములపైన నాశను వదలినావా ?
పదర ! లంకలోఁ గాలు మోపంగ లేవు. 57

మ. అని పై కార్చుచు వచ్చు లంకిణిని ధైర్యంబొప్పఁగాఁ జూచి పా
వని ద్వారంబుననున్న నీవెవతెవో ? వాక్రుచ్చుమీ ! చెచ్చెరన్
గనగా లంకను వచ్చి నేను నిలువంగాఁ గారణం బేమిటో
వనితా ! తెల్పుము ముందుగా ననినవాక్పౌరుష్యమున్ జూపుచున్.

గీ. రావణునిఁ గొల్చు 'లంకిణి'-రాక్షసినిర
ఓరి ! దుర్బుద్ధి! మర్కటా ! పోర వందు
ముందు నన్ను జయింపకే పురముఁజూడ
దరముగాదుర నీకని తరుణియంతఁ
గరము లెత్తుచుఁ గొట్టెను గపివరిష్ఠు. 59

కం. కరమునఁ దరుణియుఁ బావని
యురమునఁ జఱచినఁ బెనుచుచు నొతలున్ దానున్
జురచురఁ జూచుచు లంకిణి
శిరమున మొట్టెను ముష్టినిఁ జిల్లి పడంగన్. 60

గీ. తల్లడిల్లుచు ముష్టిఘాతంబుచేత
జర్జరితదేహయై భువి జారిపడగఁ
దరుణులను జంపఁ దగదని తలచి మదిని
జాలిఁజూపె మహాత్ములు సచ్చరితులు. 61

గీ. గర్వమునువీడి గద్గద కంఠమునను
భీతచిత్తయై లంకిణి విమలచరితు
వినుతిఁ జేయుచు గెల్చితి వనఘ! నన్ను
బ్రహ్మ వరమట్లు ప్రాప్తించెఁ బరమపురుష ! 62

ఉ. వానర వీరవర్య! మును బ్రహ్మయొసంగెనయా! వరంబిటుల్
దానవి నన్ను గెల్చితివి తప్పదు మువ్వక లంక కేర్పడెన్
దానవ భర్తకున్ సకలదైత్యుల కింక వినాశకాలమున్
జానకిఁ జాడఁజూడగను జయ్యనఁ బొమ్ము శుభంబు నీకగున్.

కం. అని విని మదిఁ బొంగుచుఁ దన
తనువంతయు హ్రస్వము గను దగ సలుపుచునున్
హనుమంతుఁ డసుర నగరికిఁ
జనెఁ బ్రాకారమును దాటి జానకి నెదుకన్. 64

గీ. వైరిపురమున కేగుచో వామచరణ
మాదినుంచఁ దగునుగాన నటులెయుంచి
మంచి ముత్యాలఁ బుష్పాల మించి వెలుగు
రమ్యమౌ రాజమార్గానఁ బ్రమదమునను. 65

గీ. కదలి పోవుచుఁ జూచెనా కపివరుండు
వివిధ శస్త్రాస్త్ర ధరులునౌ వీరవరులఁ
బకపక యనెడి నవ్వుల ధ్వనుల మిగులఁ
దూర్యవాదంబుల వినుచుఁ ద్రోవఁ జనియె. 66

ఉ. సుందర మందిరంబులను సోయగమొప్పెడి సౌధపంక్తులం
దెందరో సుందరీమణుల నింపగు చావిడలన్ వనంబులన్
ముందున నాట్యశాలలను ముఖ్యుల యిండ్ల శివాలయంబులన్
బొందుగ వేదపండితులఁ బొల్పుగజూచె విచిత్రరూపులన్. 67

గీ. నాటవాడల నరయుచు వాయుసుతుఁడు
సీతనెందను గానకఁ జింతతోడఁ
బర్వతాగ్రము పైనున్న ప్రముఖమైన
రాజ మందిరంబును జూచి ప్రమదమందె. 68

సీ. పుండరీకంబులు మెండుగా నిండిన
పరిఖ యగాధమై పరగుచుండఁ
గాంచన మయభవ్య కమనీయ తోరణాల్
కళ్యాణ కరములై క్రాలుచుండఁ

దురగహేషల నవాభరణ రవంబుల
దివ్యవైభవ దీప్తిఁ దెలుపుచుండ
రథగజహయరాజి రమణీయ బహుయాన
వరవిమానంబుల వఱలుచుండ

గీ. మత్తమృగపక్షిలసితమై మహితమైన
సుందరంబగు ద్వారంబు శోభఁగూర్ప
నప్రమత్తులై దైత్యు లహర్నిశంబుఁ
గావ నొప్పు ప్రాసాదంబుఁ గనియె హనుమ. 69

గీ. పసిడి కోటల గోడలు పయిని వెలుగ
మిసిమి బంగారు మేడలు మిన్నుదాక
మంచి ముత్యాల రతనాల మాల లలర
నగరు చందన పరిమళ మందునింప
నందమగు నంతిపురమును హనుమ గనియె. 70

సీ. వీణారవంబులు వినపింప సుఖముగా
శయ్యాల నిదురించు సతిపతులను
జందనాదుల మేనఁ జక్కగా నలదుచు
సౌందర్యమును బెంచు సుందరులను
గామరూపంబులఁ గాంతల పైఁబడి
కామించి కలహించు కాముకులను
బతుల కౌగిలిలోనఁ బరవశంబున నున్న
యనురాగ వతులైన యంగనలను

గీ. బతులతో రతికిఁ దపించు భామినులను
మరలి మధుపాత్రఁ బైకెత్తు మదవతులను
నలసి నిదురించు పొలతుల నాగ్రహించు
నతివలను గాంచె హనుమంతుఁ డందునందు. 71

గీ. పతులఁ గూడుచు రతివేళ వసనములను
వదలు వనితల బంగారు వన్నెఁగాంచి
దివ్యసౌందర్యవతులయ్యు దేహకాంతి
విరహమునఁ దెల్లఁబారగ నరసె హనుమ. 72

గీ. ప్రియుల వెదకుచుఁబోయి సంప్రీతితోడఁ
గలసి సంభోగసుఖముల నలరు సతులఁ
బ్రియులతోఁగూడి గృహముల వివిధ గతుల
సురతములఁజొక్కు సుదతుల శోభఁగాంచె. 73

మ. పురమందంతటఁ జూచుచున్ దిరిగి యా పుణ్యాంగనా రత్నమున్
ధరణీజాతను జానకిన్ గనక సంతాపంబుతో నచ్చటన్
మరలన్ రావణ మందిరంబుఁ గనగామాన్యుండు వేఁబోవుచున్
దిరుగన్ సాగెను వీధులన్ గృహములన్ దీక్షన్ సమీక్షించుచున్.

సీ. కులపర్వతముఁ బోలు కుంభకర్ణుని యిల్లు
స్వర్ణనిర్మిత విభీషణు గృహంబు
మంత్రి ప్రహస్తుని మందిరంబును మహా
పార్శ్వ ధూమ్రాక్షుల భవనములను
మేఘనాధుని యిల్లు మేలైన శుకునిల్లు
సారణ సంపాతి పద్మములను
వజ్ర దంష్ట్రుని విరూపాక్షుని వేశ్మముల్
జంబు మాలి సుమాలి సౌధములను

గీ. వికట శఠవక్ర ఘనమత్త విఘనదంష్ట్రి
శోణితాక్ష విద్యున్మాలి సూర్యకేతు
రశ్మికేతు రోమశ వరబ్రహ్మకర్ణ
హస్తిముఖుల హర్మ్యంబుల హనుమ వెదకె. 75

గీ. ఇటుల నిల్లిల్లు గాలించి యింతలైన
కనుల వెదకుచు జానకిఁగానకెందు
విసిగి వేసారి రావణవేశ్మమునకుఁ
బోయె మరియొకసారి యా పొలతి వెదుక. 76

గీ. శూలముద్గర హస్తతా సుందరులను
శక్తి తోమరములఁ దాల్చి సంతతంబు
భవన రక్షణ మొనరించు భామినులను
గనియె నంగరక్షకులగు దనుజవరుల. 77

గీ. అందు రథగజ తురగ పదాతిదళము
లనిశమును నిల్చి కాచుట యరసి హనుమ
చిత్రశాలలఁ బొదరిండ్ల శ్రేష్ఠమైన
రమ్యకృతకాద్రి రతిమందిరములఁ గనియె. 78

కం. మందర పర్వత సమమై
సుందరమై వరమయూర శోభితమౌచున్
జందన సద్ధూపంబుల
మందిరమలరె ధ్వనుల సుర మందిర మనగన్. 79

సీ. సౌవర్ణ మణిమయ జాలముల్ మెరయుచు
నీరదవిభ్రాంతి నింగిఁగూర్ప
వివిధ విహంగముల్ విహరించుచున్ సొంపు
మెంపొనరించి సంప్రీతిఁగూర్ప
శంఖచాపాయుధ చంద్రాది సువిశాల
బహుశాల లలరారి ప్రతిథిఁ దెలుప
శౌర్య సమార్జిత స్వర్ణాది వరరత్న
పూర్ణమై నిలయముల్ పొలుపు నింప

గీ. మయ వినిర్మిత బహుశిల్ప మయమనంగ
మహిని సర్వగుణోత్తర మహితమనగ
దివ్యవైభవచిహ్నమై దీప్తమగుచుఁ
దనరు రావణ దివ్యసౌధంబుఁ గనియె. 80

సీ. నవరత్నఖచితమై నవపుష్ప లసితమై
కాంతలతో మేఘ కాంతిఁగూర్ప
బహుధాతు చిత్రమై పర్వతాగ్రము వోలె
సూర్యచంద్రుల వ్యోమశోభఁగూర్ప
హంసవాహన మహాచు నలరారుచున్ దివ్య
తేజంబుతో వెల్గి దీప్తినింప
గిరిపూర్ణమహా భూమి తరుపూర్ణమహా గిరుల్
పుష్పసంపూరిత భూరుహముల

గీ. రమ్య కేసర పత్ర సత్త్రసవములను
శుభ్ర వేశ్మంబులన్ గల్గి సురుచిరముగఁ
గమల భరితకాసారముల్ గాంతినింప
వనసముజ్జ్వల చిత్ర సంభావ్యమైన
పుష్పకాఖ్య విమానంబు పొలుపుఁగాంచె. 81

సీ. రజిత వైడూర్య విరాజిత రుచిర ప్ర
వాళ నిర్మిత చిత్ర పక్షు లమర
సురుచిర ంచువుల్ సువిలాస పక్షముల్
గల్గి కాముని సేనగా వెలుంగ
బహు రత్న నిర్మిత పన్నగ చిత్రముల్
శుభలక్షణాశ్వముల్ సొబగుఁ గూర్ప
కేసరోత్పల కర భాసురంబులు గరుల్
సారముల నిండి కాంతులీన

గీ. కమలములఁబూని కరములఁ గమలనిలయ
నిలువఁ జిత్రవిచిత్రమై చెలువు మీఱ
వరహిమాంత గుహాన్విత పర్వతముగ
నలరు పుష్పకంబున సీత నరయ దిరిగె. 82

గీ. శీఘ్రగామియు నధిపుని చిత్తమెరిగి
వాయువేగంబునను బోవు వాహనంబు
గాంచనోజ్జ్వల చిత్రప్రకాశితంబు
నైన పుష్పకంబును జూచె ననిలసుతుఁడు. 83

మ. హనుమంతుండటు పోయిపోయి రమణీయాగార మధ్యంబునన్
విలసన్మంగళ కాంతిశోభితము సద్విద్యున్మహా దీప్తికో
జ్జ్వలశాలాంతర భాగమున్ బ్రియసతీవాసంబు సంభావ్యమా
నిలయంబందున రావణాసురుఁగనెన్ నిద్రించు భద్రాంగునిన్.

గీ. రత్నదీప ప్రకాశంబు రమ్యరత్న
భూషణంబులకాంతులు భువనవినుత
భవ్యరావణతేజంబు భవనమంత
నింప నిప్పంటుకొనినట్టి నిలయమయ్యె. 85

గీ. అందుఁ బంచేంద్రియంబుల కధికతృప్తి
కలుగు వాయు సుందర దృశ్యములును గాన
భక్ష్యభోజ్యంబులును దివ్యపరిమళంబు
లా గృహమునందునఁ గొదువ యనగరాదు. 85

గీ. ద్యూత నిపుణులచే బరాభూతులగుచు
నలసి చింతించు జూదరులనగ నచట
రత్న కాంచన దీపముల్ రాత్రివేళ
నిశ్చలంబుగ వెలుఁగుచు నిలిచియుండు. 87

గీ. చిత్రవర్ణాంబరంబుల శ్రేష్ఠమైన
ఘన విభూషణ సుమమాలికలను దాల్చి
సుందరీ సహస్రంబు నానంద మొప్పఁ
గలసి శయనించిరా రత్నకంబళములు. 88

సీ. మధుపాన మత్తలై స్మరభావచిత్తలై
మధురంబుగాఁబాడి మరియునాడి
నిశ్చలంబుగనుండి నిశ్శబ్దముగ నందు
నిదురించు భామినుల్ నిర్మలముగ
హంసముల్ భ్రమరముల్ హాయిగా విహరించు
కమల వనమనంగఁ గానుపించె
పద్మినీ వరముఖ పద్మంబులన్ వ్రాలు
సరసిజంబు లనుచు షట్పదము

గీ. పుణ్యశేషంబుచే దిగి భువికి వచ్చు
తారలోయనఁ గాంతలు దనర నింగి
సాగు తారాసతులమధ్యఁజంద్రుఁవోలెఁ
బ్రమదలను గూడి శోభించె రావణుండు. 89

గీ. మధువుఁగ్రోలెడి వేళల మధురసురత
సమయములనిద్రవేళల సత్ప్రసూన
మాలికల నగలను దారుమారు చేసి
పరవశంబునఁ దాల్చిరా పద్మముఖులు. 90

సీ. తిలకముల్ చెదరిన చెలులు గొందరునుండఁ
గొందరిహారముల్ ముందుజారె
కొందరి వస్త్రంబు లందంబుగఁదొలంగి
కనువిందుఁ జేసెనుగాంతు లలర

వలిపముల్ గొందరి వక్షంబులను లేచి
కుచగిరుల్ స్పష్టమై గోచరింప
గొందరి సుదతుల కుచమధ్యమున నుండి
హారంబు లలరారె హంసలనగఁ

గీ. గోమలాంగములందుఁ గుచములందు
భూషణంబుల గీతలు భూషణములొ
యనగనుండెను గొందరి యంగకముల
నంతిపురమున నిదురించు నతివలందు. 91

గీ. మధువుఁ గ్రోలియు మత్తులై మగపటంచుఁ
దలచి సవతుల ముఖములఁ దనివి తీరఁ
బ్రేమఁ జుంబించు చుందురు ప్రియము గూర్ప
రావణుని కాంతలా మందిరంబునందు. 92

గీ. సుఖము రావణుండలసుప్తుఁడైన
రమణులను జూడవచ్చు నిర్జరు లనంగఁ
గాంచనోజ్జ్వల దీపసత్కాళికలచట
వివిధకాంతుల వెలుగును వేనవేలు. 93

గీ. వక్షముల బాహువుల రమ్యవస్త్రములను
శ్రోణుల శిరంబు లుంచియు సుఖసుషుప్తి
వారిలో వారలే కాంత భవనమందు
భ్రమరముల మాలవోలెను బవ్వళించి
కౌగిలింతల నుందురా కాంతలెల్ల. 94

గీ. రావణుండు వలచి వరించి రమణులందుఁ
గొందరినిఁబట్టి తెచ్చెను గొందరందు
మదనపరవశలై వాని మదినిఁగోరి
వచ్చు మోహనాంగులై ప్రియపత్నులగుచుఁ
బతినిఁగూడి సుఖింతురు ప్రమదమొప్ప. 95

ఉ. ఆ రమణీ లలామలను నారసి పావని యా ధరాత్మజే
వీరిని మించు రూపమున వీషటు హీనముగాఁగఁ జూచు నా
ధీరపవిత్ర శీలను సతీమణి సీతను రాముఁడెపుడాఁ
జేరి సుఖించునో యనుచుఁ జిత్తమునందుఁ దలంచెఁ గ్రమ్మరన్

సీ. నాట్యమయూరియై నటనమాడిన యింతి
నృత్త భంగిమ యందునిదుర వోయె
రమణి వీణాపాణి రమణునిగా వీణఁ
బయిఁగొని నిదురించె భ్రమసి మురిసి
కుంభవాద్యముఁ జంకఁగోమలి గొనియొప్పె
సుతుఁదోఁప నిదురించు సుదతివోలెఁ
బరిరంభణంబునఁ బటహంబుఁ బతియంచుఁ
బారవశ్యముఁ జెందెఁ బడతియొకతె

మురళి పతియని కౌఁగిట ముదిత తలఁచి
మద్దెలను బూని మదవతి మగని నెంచె
వివిధ వాద్యంబులను బూని వివశలగుచు
మందిరమున నిద్రించిరా మగువలెల్ల. 97

ఉ. ఆ దనుజేంద్రు మందిరము నంతయుఁజూచుచుఁ బోయిపోయి స
మ్మోదము తోఁపఁగాంచన సముల్లసితాద్భుత తల్పమందునన్
మేదుర దివ్యశోభనొక మేలిమి బంగరుబొమ్మయైన మం
డోదరి సుందరీమణిని నొప్పుల కుప్పను జూచెనచ్చటన్. 98

ఉ. ఆసతిఁగాంచి మారుతి ధరాత్మజయే యని సంతసించుచున్
భాసురమైన స్తంభములఁ బ్రాకుచు దూకుచుఁ గోతిచేష్టలన్
శ్రీసతి సీతయే యనుచుఁ జిత్తము నందున నెంచి ధన్యుఁడన్
భూసుతఁజేరి చూతునని పోయి తలంచె నీ గతిన్. 99

గీ. పతివియోగ బాధాపూర్ణ పరమసాధ్వి
సీత తినుచుఁ ద్రాగుచు శయ్యఁజేరి యిటుల
సుఖముగా నిట్లు పరునింట సుప్త యగునె?
కాదు జానకి దానవకాంత యీమె. 100

గీ. పరపురుషుఁడైనచో సురపతి [illegible]
జూడనొల్లని సీత విశుద్ధ చరిత
రావణుని కేళిగృహమున రాము మఱచి
చేరి యుండునా? నేభ్రాంతిఁ జెందితిటుల 101

గీ. కాదు కాదీమె జానకీకాంత యనుచుఁ
దప్పు తప్పంచు మదిని సీతనుస్మరించి
వేసికొని లెంపలను ముందువెదుకఁదలచి
పానశాలలోఁ జూచెను బవనసుతుఁడు. 102

గీ. అవని తనయను గానక ననిల సుతుఁడు
చేరి యంతఃపురంబు విచిత్ర రమ్య
మందిర లతాగృహానంద మందిరములఁ
గనుచుఁ గనుల నొత్తులుపెట్టుకొనుచు వెదకె. 103

సీ. సంపాతి తెలుపంగ జానకి లంకలోఁ
గలదని వచ్చితిఁ గడలిదాటి
రతనాల ముద్రిక రాముఁడీయగఁగొంచు
నానవాలుగఁ దెచ్చి తతివకీయ
వారిధి లంఘింప వానరుల్ పురిగొల్ప
వాయువేగంబున వచ్చితిటకు
నిల్లిల్లు దిరుగుచు నింతికై లంకలో
నింపుగా నంతఁగాలించితకట!

గీ. ఎందు వెదకిన సీత కన్పింపదయ్యె
నే ముఖంబునఁ గిష్కింధ కేనుబోదు ?
ఎటులఁ గనుగొందుఁ గపుల ? నేనేమి చేతు ?
ఏమి తెలుపుదు రామున కింక నేను ? 104

సీ. సీత లేదని విన్న శ్రీరామచంద్రుండు
హా సతీ ! యని వేగ నవనిఁ గూలు
నది గాంచి లక్ష్మణుండన్న ననుసరించు
భరతశత్రుఘ్నులున్ బడుదురవనిఁ
గౌసల్యయు సుమిత్ర కైకేయి మువ్వురు
వదలుదు రంతనే ప్రాణములను
సుగ్రీవుఁ డది గని శోకించుచును జచ్చు
ధరణిఁ గూలుదు రంతఁ దార రుమయు

గీ. ప్రభువు లేడని వానరుల్ బ్రదుక రెవరు
తనువు వీడును సీతకై జనకుఁ డంత
నిన కులంబంత నశియించు జనకు కులము
వానరుల వంశములును బాడౌనుగాదె ! 105

సీ. తీవ్రవేదనతోడ స్థిరచిత్తమును లేక
బహుదుఃఖపూరిత స్వాంతుఁడగుచుఁ
బ్రాణముల్ వదలెదఁ బ్రాయోపవేశమున్
జేసియు కిష్కింధఁ జేరనింకఁ
గాకున్నఁ గనిపించు గంభీర జలధిలోఁ
బడి యసువుల నిరిక విడుతు నేను
జీవింప నేలని పావని చింతించి
మరల నీ రీతిగా మదినిఁ దలచె

గీ. నాత్మహత్యకుఁ బాల్పడి నసువులిచట
వదలగానేల ? యల్పుని పగిదినేను
ధైర్యమును బూని మనమున స్థైర్యమంది
యాపదల నిల్చుటే గద ! యార్యపథము 106

గీ. యాగ పశువును వోలె నీ యసురుఁ బట్టి
యగ్ని కుండమునందీయ నాహుతులను
రాము సన్నిధిఁ జేర్చెద రయముగాను
దీరిపోవును గొంతైన ద్వేషమింక 107

గీ. ధరణి జాతను గనుగొన దాక నేను
విడువ లంకాపురంబును వీధి వీధి
మరల గాలింతు జానకీ మాతఁగనగ
ననుచు మదిలోనఁ దలచెనా యనిలసుతుడు 108

మ. ధరణీజాతను సంస్మరించుచును గర్తవ్యంబు నూహించుచున్
స్థిరసంకల్పము తోడ నందె కనగన్ సీతాసతిన్ దీక్షతోఁ
దిరుగన్ జొచ్చెనువాయుపుత్రుఁడుమహా
తీవ్రార్తితో నంతలో
స్ఫురియించెన్ మదిఁ గ్రొత్త యూహ వనిలో
శోధింప భావించుచున్ 109

గీ. అచటఁ బ్రాకార కుడ్యభాగా'గ్ర'మందు
సూక్ష్మరూపంబు నందుండి చూచె హనుమ
పుష్పితాశోక చంపకభూరుహముల
నర సెలతల గుల్మముల వనాంతరమున. 110

సీ. కనుపింప కుంజగాఁ దనువంతఁ గుదియించి
కుప్పించి తరులతా కుంజములను
దూకుచు నూపుచుఁ ద్రోయుచుఁ బారుచు
ఫలపుష్పముల భూమి పయిని రాల్చి
విహగంబు లెగురుచు వినువీధి కలకలా
రావముల్ సలుప మరల నదల్చి
భువిపైన రాలిన పూలరాసులపైనిఁ
గదలుచు వనమంతఁ గలయఁదిరిగి

గీ. సుందరాశోక వనశోభఁ జూచిచూచి
మదిని ముదమంది యరయుచు ముదిత నందుఁ
గానకెందును దాచెనో దానవ పతి
యనుచుఁ దలపోసి ప్రార్థించె నవని సుతను. 111

గీ. అయ్యశోక దివ్యారామమందు మధ్య
సుందరాద్భుత సౌధమున్ జూచె హనుమ
అదియుఁబగ డాలమెట్లతో నరయుచుండెఁ
జెలగి బంగారు వేదికల్ వెలుగుచుండె. 112

గీ. కాంచెనా చిరువెన్నెల కాంతులందు
దవ్వు దవ్వులఁ గనుపించు తరువులందు
సురుచిరాశోక వృక్షమున్ సుదతి యొకతె
శిరము వంచియునుంచ నా చెట్టుక్రింద 113

గీ. అచటఁబోగలు గ్రమ్మగ వెల్గు నగ్నివోలెఁ
గాంత రూపంబు మందమై కానుపించె
పసుపు పచ్చని జీర్ణమౌ వనమొకటి
మలినమయ్యును దాల్చెనా మగువ చూడ 114

గీ. శోకమున మున్గి కనుల నశ్రువులు గార
దీన వదనమై కృశియించెఁ దిండిలేక
ప్రియజనంబును గానక భీతహరిణ
మనగ దానవకాంతలఁ గనుచునుండె. 115

గీ. అసురకాంతలు గాపుండి యతివచుట్టు
నరయుచుండగ నెప్పుడహర్నిశంబు
ప్రల్లదంబుల భీతిలి ప్రాణవిభుని
మదినిఁ దలచుచు విలపించు మగువఁగనియె. 116

గీ. శోకనీరధి మున్గి యశోకవనము
మధ్య దానవాంగనలెల్ల మగువ నరయఁ
బ్రసవ విరహితమౌ లతారమణివోలె
గ్రహసమన్విత రోహిణీకాంతరీతి
నలరు జానకిఁగాంచె నా యనిలసుతుఁడు. 117

సీ. తననాథు నెడఁబాసి తనువంత కృశియింప
నతిభీతహరిణమై యడలుచుండి
కనులు గాయలుగాయఁగడుభీతి నరయుచుఁ
గన్నీరు మున్నీరుగాగ నేడ్చి
మలినాంగమున నెట్టి మండనంబును లేక
మారురూపును బొంది మదినిఁగుంది
తాపసివలె నొప్పి ధరణిపైఁ గూర్చుండి
నిట్టూర్పులను భీతి నిలిపి విడిచి

గీ. పతినిఁ దలచుట నిరతంబు వ్రతముగాగ
దేహకాంతులఁ బాపుచుఁ దిమిరమ్ములను
జంద్రవదనము బింబోష్ఠి సరసిజాక్షి
సాధ్వియైనట్టి జానకీ సతినిఁగనియె. 118

కం. వానర వర్యుం డంతట
జానకి సతిఁగాంచి వగచి సంప్రాప్తంబౌ
దీనతఁదలచుచుఁ గాలము
మానుగ దురతిక్రమంబు మహిలోననుచున్. 119

అవని తనయకు ననురూపమైన సుగుణ
రూపరేఖావిలాసముల్ రుచిరకాంతి
కలిగి రాముండు దగియుండెఁ గాంతునిగను
బతికిఁ దగినట్టి సతియౌను బడతిసీత 120

గీ. వాలిపాలితమైన యైశ్వర్యమంత
రాజ్యలక్ష్మియు గృహలక్ష్మి రమణిసీత
కతన సమకూరె సుగ్రీవ కపివరునకు
రామచంద్రుండు గరుణించి ప్రేమఁజూప 121

గీ. దనుజ కాంతల నరయకఁదరుల లతల
సుమఫలంబులఁ జూడక సుదతి సీత
మదిని నేకాగ్రచిత్తమై మహితభక్తిఁ
బతినిఁజూచుచు నుండెనా పరమసాధ్వి. 122

గీ. బంధు జనముల సుఖముల వదలి యిటులఁ
బరితపించుచు నున్నను బతినిఁ దలచి
ప్రియసమాగమ కాంక్షతోఁ బ్రీతిబ్రతుకు
రాము౦డీ సతిఁబొందియుఁ బ్రమదమందు. 123

ఉ. శారద నీరదంబులటు చిక్కఁగఁ గప్పగ నంబరంబునన్
జేరిన చంద్రరేఖ యనఁజెల్వగు యూథముఁ బాసి యొంటిగాఁ
బారుచుఁ దారితప్పియును బ్రాణభయంబున సింహభీతయౌ
వారణకాంతవోలె నిట వారక దుఃఖితయౌచు నుండెనే? 124

మ. అనుచున్ బావని ముందు కేగియును నాయజ్ఞాక్షి సీతాసతిన్
గనియెను గన్నులఁ జేర్చుచున్ మరల వేగన్
మూయుచున్ భీతితోఁ
గనుచున్ బ్రక్కలఁ జిత్తమున్ జెదరియున్
గంపింపగా దేహమా
వనితారత్నము దైన్యమూర్తికి భావంబందుఁ జింతించుచున్.

గీ. పతిని నెడఁబాసి దానవపతి పురాన
వనమునందున రాక్షస వనితల రయ
మదినిఁగుందుచు నుండె యీ ముదిత ఔర!
రామపత్నికి బ్రహ్మ యీ వ్రాత వ్రాసె. 126

సీ. కౌశేయ వస్త్రముల్ గట్టు కాంచనగాత్రి
మలినాంబరంబులమై నిఁదాల్చెఁ
గాంచన మణిభూషణాంచిత యగు తల్లి
శ్రేష్ఠమై మాంగల్య శేషయయ్యెఁ
బన్నీట జలకముల్ బచరించు పద్మాక్షి
ధూళి ధూసరియై తోచెనిచట
వేణీభరంబున విలసిల్లు నలివేణి
కురులెల్ల విరఁబోసుకొనియె నిటులఁ

గీ. దనువు గృశియించె నుపవాస ధర్మమునను
గనులుఁజిన్నవోయెను నీరు కారి కారి
ఎడద బెండయ్యె నూర్పులు విడిచి విడిచి
ఎంత దుర్దశ కన్గొనె కాంత యీపుడు! 127

కం. అని మనమునఁ జింతించుచు
హనుమంతుఁడు సీతఁగాంచి యనునయ మొప్పన్
ఘనుఁడగు రాముని క్షేమము
వినిపించి మగువ పలుకుల వినుటెట్లనుచున్ 128

సీ. పవమాన తనయుండు పరిపరి విధముల
మదిలోనఁ జింతించి మగువకడకు
నరుగుటెట్లని యెంచి యగముపై డాగియుఁ
బరికింపగను దెల్లవారవచ్చె
మంగళవాద్యముల్ మధురంబుగా మ్రోగ
శ్రావ్యమై వేదఘోషలు సెలంగెఁ
జామరంబులు శతస్వర్ణ దీపికలను
గరములఁ బట్టుచుఁ గాంతలంత

గీ. ముందు నడచుచు నుండగ ముదిత లతని
వెంటఁ జనుదేర దానవ విభుఁడు గదలి
మదనసముఁడౌచు మధుపాన మత్తుఁడగుచు
వసనమును బట్టి వనవాటి వచ్చుచుండె. 129

గీ. అయ్యశోక వనాంతరమందు నడచి
రమణి జానకీ సతి కడ రావణుండు
వచ్చి నిలువంగ భయభ్రాంత యగుచు
నూరువులఁ గప్పుచుఁ గరకుచోదరముల 130

గీ. బెదరి నలువైపు లరయుచుఁ బ్రియునిఁదలచి
వెక్కివెక్కియు నేడ్చుచు వివశయగుచు
సింహభీతయౌ హరిణమై సీతయుండ
ననునయోక్తుల ననియె నా యసుర విభుఁడు 131

గీ. సకలలోక మనోహరి! సత్యమేను
నిన్ను మోహించి యున్నాడ సన్నుతాంగి!
విను విశాలాక్షి! ప్రియతమా! ప్రేమతోడఁ
బ్రియునిగా గౌరవింపుము వేగ నన్ను. 132

గీ. అన్యకాంతా గమనము దైత్యాళికరయఁ
బరసతీహరణంబును భావ్యమగును
నన్నుఁగామింపకున్నచో నిన్నుఁదాక
భయము వలదింక ననుబొందు ప్రియముగాను 133

గీ. అఖిల నగర సమన్వితమైన భువినిఁ
బ్రీతి నీకొఱకు జయించి భీతిలేక
సంతసింపగ నీ తండ్రి జనకవిభుఁడు
చెలగి యర్పింతు ధాత్రిమండలమునంత. 134

ఉ. సుందరి! నన్వరింపుమిక శూరుఁడ నిర్జరులన్ జయించి
నందరిచేత మన్ననల నందితి వల్కలధారివై వనం
బందున బక్కచిక్కి కడుబాధలనందుచుఁదిర్గు మానవుం
డిందిటు రాగలండే? విడుమో ప్రియయాశను రాముపైనికన్.

గీ. నిన్నుఁగనినంత సతులపై నీలవేణి!
యిచ్ఛయే లేదు సాటి నీ కెవరు జగతి?
నంతిపురమున నుండుమీ యతివలెల్ల
భక్తి సేవింతు రెప్పుడు పద్మనేత్రి! 136

గీ. మధువుఁగ్రోలుమ మరిమరి మదినిఁగోరి
స్వేచ్ఛగా విహరింపుము శ్రీలు పొంది
యనుభవింపుము భోగాళి నతివ! నీవు
సుఖముగల్గ రమింపుము సుదతి! యింక. 137

సీ. ఇందుండి నీవింక నేవంకఁజనలేవు
నిక్కంబు నినుగాచు నేతయెవడు?
నీరాముఁడా రాడు నిర్భాగ్య దామోద
రుండెందుఁ దిరుగుచునుండు నొక్కొ!

ఉండెనో? ఊడెనో? ఊహింపు మీవాడు
రక్షింప నినుగోరి రాగలండె?
గ్రహములు దిక్పాల గణములు సురవరుల్
బరిచారకుల్ నాకు భవనమందు

సీ. హరియు, హరుఁడును బ్రహ్మ నాయాజ్ఞ లేక
సంచరింపంగ వెఱతురో సారసాక్షి!
అఖిలలోకైక వీరుఁడ నసుర వరుఁడ
విభునిగాఁ బొందుమీ నిను విడువనింక 138

గీ. అనుచు స్వోత్కర్ష తోడ నాయసురనాథుం
డధిపు శ్రీరాము నిందింప నాగ్రహించి
తృణసమానముగా నెంచి ధీరయగుచు
వాని లెక్కింప కిట్టులఁబలికె సీత. 139

శా. నీవీలాగున సిగ్గులేక పలుకన్ నీచాత్మ! యుక్తంబె? మా
యా వేషంబున రామలక్ష్మణులు లేరంచున్ గుటీరంబునన్
నీ వానాడు దలంచి దొంగవలె నీ నేర్పొప్పగా వచ్చియున్
వేవేగన్ గొనిపోతివే నెరుగుదున్ వేయేల నీ పల్కులన్. 140

మ. అని శ్రీరాము నెదిర్చి నిల్వగల ధీరాత్ముల్ జగంబందు లే
రవి నీవేమి యెరుంగవే? వినవె బ్రహ్మాదుల్ను దేవేంద్రుఁడున్
ఘనులా నిర్జర సంఘముల్ గలిసి దీక్షన్ గూడి పోరాడగాఁ
దనరన్ శక్యమె? స్వామితోడనిక కర్తవ్యంబు నూహింపుమా.

గీ. పుణ్యవంశంబునను బుట్టి పుణ్యమూర్తి
రామచంద్రుని పత్నినై ప్రథితిఁగంటి
పాపకర్ముఁడు మోక్ష సత్ప్రదముఁగోరు
తీరు సాధ్విని నను నీవు గోరుచుంటి. 142

గీ. రావణునినైపు పీపుంచి రమణి సీత
పరమ సాధ్వీని నను నీవు పత్నిగాను
గోరఁ దగదిల్లు ధర్మంబు కుమతి ఎరిగి
పొమ్ము సన్మార్గుఁడవు గమ్ము పొమ్మటంచు. 143

మ. మరియున్ రావణుతోఁ బల్కె నిటులన్ మర్యాదగాఁ బొమ్ము సుం
దర రామున్ శరణంబు వేఁడుమిఁక జిత్తంబందు నన్గోరినన్
దరిఁజేరంగను మృత్యువున్ బిలుచుటే తథ్యంబుగా నిప్పనే
మురిపం బొప్పగఁ గొంగునన్ ముడుచుటే మూర్ఖాత్మ !
పో పొమ్మికన్. 144

సీ. చిన్నారి బాలుఁడై చేరనీదకుదూకు
తాటకిన్ శరమున ధరణిఁగూల్చె
గాధేయు యజ్ఞంబుఁగాచి సుబాహుని
బాణమొక్కట ధరఁబడయనేసెఁ
దనపాదరజమునఁ దనరార రాతిని
నాతిగా నొనరించి ప్రీతిఁగూర్చె
వసుధ రాజన్యుల వదనముల్ వ్రాలంగ
మేటి వింటినిఁ బట్టి మేల్మి విరిచెఁ

గీ. గదలి పదునాల్గువేల రాక్షసులఁ దునిమె
సాగి ఖరదూషణాదుల సంహరించెఁ
గోరి మాయా మృగంబును గోలనేసె
రాజమాత్రుండె చూడ శ్రీరామ విభుఁడు. 145

గీ. అట్టి లోకైక వీరున కడ్డుగలదే ?
అబ్ధి యనసెంత ? యీ లంకయనగనెంత ?
అసుర వరులనసెంత ? నీ వనగనెంత ?
నీదు బలమెంత ? గనెదవు నీవె యింక. 146

గీ. అధముఁడవు నీవు గర్వించి యధిపుతోడఁ
బోరలేనని నీవింక బుద్ధి నెరిగి
శరణువేడుము రాముని శశక మరయ
మదపుటేనుగు తోఁబోరి మనునె వనిని ? 147

గీ. ధర్మమూర్తి శ్రీరాముని ధర్మపత్ని
నైన ననునిట్లు దుర్భాషలాడు చుంటి
నీదు నాలుక చీలక నిలిచియుండె
నాయువు నశించుఁ బరసతి నాత్మఁగోరి. 148

గీ. నా విభుండు సౌభాగ్య దామోదరుండు
శమ దమాన్వితుఁడౌదార్య సద్గుణుండు
తామసుండవు నిర్భాగ్య దనుజపతివి
హస్తిమశకాంతరము బతికరయ నీకు 149

మ. వినుమా ! రావణ! రామభూవరుఁడు సద్వీరాగ్రగణ్యుండు నీ
దనుజుల్ నీవొక లెక్కయే విభునకున్ దా వేగఁ బాథోనిధిన్
దనరన్ దాటుచువచ్చి మిమ్ములనికన్ దండించు ఖండించు నే
యనుమానంబును లేదు నీవికను వ్యర్థాలాపముల్ మానుమా!

గీ. ఇటుల నేల నీశక్తి నీ వెరుగకుండఁ
గుమతి వాచును ధీశక్తిఁగోలుపోయి
వదరెదవు జగత్కారణ ప్రబలశక్తి
యేదియో యట్టి శక్తిన్ జయింపఁగలవె ? 151

గీ. మదన బాధాగ్ని దందహ్యమానుఁడవుగ
మదిలి సద్ధర్మ భావంబు మాని నీవు
పరమసాధ్వినిఁ గోరుచుఁ బాపివైతి
భీతి లజ్జయు లేని కామాతురుఁడవు 152

సీ. శూరుఁడ మహాబలుండను ధీరుఁడనని
చెప్పుకొనుచుంటి వీరీతి సిగ్గులేక
ముందునిలువక శ్రీరాము మోసగించి
యపహరించితి పర్ధాంగినైన నన్ను
పిచ్చిపిచ్చిగఁ బ్రేలకు పిరికిపంద! 153

మ. సురలన్ గెల్చితి నష్టదిక్పతులతోఁ జోద్యంబుగా సేవలన్
బరితృప్తాత్ముఁడ నౌచుఁగొంటినని గర్వంబేలనో ధూర్త! యీ
ధరణీజాత పవిత్రసీత పతిపాదధ్యాన సచ్చిత్త ఛీ!
పరదారారతు మోముఁజూడదిక నీ పాపంబులున్ బండెగా. 154

కం. అనుచును జానకి పలుకగ
కని నిప్పులు మండిపడుచుఁ గన్నులరాలన్
ఘనరవమున గర్జించుచు
దనుజేశ్వరుఁడదరిపడుచుఁ గద్దయునలుకన్. 155

కం. పటపట పండ్లను గీటుచు
జటులములగు ముకుటముల సాగగ నూర్పుల్
కుటిలోద్వృత్త భ్రుకుటుల ది
క్తటములుఁ బగులనరచి వడితాడిత ఘణియై. 156

సీ. దరికిఁ బారుచు నుగ్రుఁడై ధరణిసుతను
గొట్టఁబోవంగ రావణుఁబట్టి పత్ని
ధాన్యమాలిని కౌగిలింతలను మధుర
సరసవచన రచనలఁ బ్రశాంతుఁ జేసి 157

సీ. మదనసుందరమోహనా! మదిని నింక
వల్పురాలగు దీనిపై నలుకమాను
సురగరుడ యక్షకిన్నర సుందరాంగు
లెందరో యుండ నీకేల నీ యవజ్ఞ 158

గీ. అధిప ! నీదు బాహుబల సమార్జితములు
నద్భుతములైన భోగంబు లనుభవింప
బ్రహ్మ వ్రాయంగలేదీ యభాగ్యనొసట
వలపు నీకేల యీనీచ వనితపైన ? 159

గీ. అనుచుఁ బ్రియసతి పలుకంగ నసురవిభుఁ
కోపమును వీడి శాంతించి కోమలాంగి
జానకినిఁగాంచి నీవు నా శాసనమును
దరుణి ! కాదన మరణమే శరణమింక 160

సీ. అడవుల పాలౌచు నిడుములఁ బడుచుండు
రాముండు నిన్ను బ్రోవ రాఁగలండె ?
తినగఁ దిండియులేక తిరిగెడి బడుగింక
సేనతో లంకను జేరఁగలఁడె ?
వల్కలంబులఁ గట్టి బహుదొడ్డవిల్ బట్టు
తాపసి జలధిని దాటఁగలఁడె
వడివచ్చి మానోట వడియమై పడిపోవు
వాఁడు నాతోడఁ బోరాడఁగలఁడె ?

గీ. వట్టి యాశల వదలుమో భాసురాంగి !
వ్యర్థవాదంబు సలుపకో వారిజాక్షి !
బక్కపీనుంగుపై మోజుఁబాసి యింకఁ
బతిగఁ బొందుము దానవ పతిని నన్ను. 161

గీ. నేటికి నశోకవనమున నిలిపి నిన్ను
పదినెలలు దాటె నేటికీ పాటులెల్లఁ
బ్రొద్దుపుచ్చెదవీరీతి బూటకముల
నింక సహియింపఁజాలనో యింతి చూడు. 162

గీ. ఇంక రెండునెలల్ గడువిత్తు నీకు
మరులు గొనుమింక మనసును మార్చుకొనుము
మేలుకొనవేల ? చలమేల ? బేల ! లేద
కంఠ కంఠలు ఖండించి వండితిందు 163

గీ. అనగనాక్రోశమున సీత వినగ బెదర
హెచ్చరించియు రోష రూక్షేక్షణముల
నసురకాంతలఁగాంచి మీ రవనిసుతను
సామదాన భేదంబులఁ జక్కఁబఱచి
యందుకొనుడు బహూకృతులనుచు వెడలె. 164

గీ. సతులతోఁగూడి రాక్షసపతి చనంగఁ
గావలినిఁగాయు దానవకాంతలెల్ల
నేకజట ద్విజట త్రిజట యింక వికట
హరిజట ప్రఘస దుర్ముఖి యనెడివారు 165

శా. సీతాకాంతను గాంచి పల్కిరిటులన్ శీఘ్రంబె స్వాంతంబునన్
భీతిన్ వీడుము రాక్షసేశ్వరుని సంప్రీతిన్ బ్రమోదంబుతో
నాతీ ! నాథునిగా గ్రహింపు సురగంధర్వాది నారీమణుల్
నీతో సాటియె సర్వసౌఖ్యముల నీ నేర్పొప్పగాఁ బొందుమా!

గీ. రాక్షసేంద్రుండు పట్టపురాణియైన
మహిత మండోదరీ సతిన్ మాని నిన్ను
సర్వసౌఖ్యంబులన్ దేల్చు సంతతంబు
ప్రీతిరాణివై రావణ ప్రియవుగమ్ము. 167

గీ. అసురకాంతల పరుషోక్తు లాలకించి
కనులఁగన్నీరు కారఁగఁ గమలనేత్రి
పలికెఁ బాపమా మీరిట్లు వదరవలదు
మనుజ కాంతలు గారాదు దనుజ సతులు. 168

సీ. దీనుండు సామ్రాజ్యహీనుండుగా నిండు
శ్రీరామచంద్రుండు సీత భర్త
రవిని సువర్చల ప్రమదంబుతో నింద్రు
సాధ్వి శచీదేవి సంతతంబు
శ్రేష్ఠమహర్షి వశిష్ఠు నరుంధతి
చంద్రుని రోహిణీ సతియుఁబతిగ
నయ్యగస్త్యునిఁ బవిత్రాత్మ లోపాముద్ర
చ్యవను సుకన్యయుఁ జంద్రవదన

గీ. సత్యవంతుని సావిత్రి సత్పవిత్ర
కపిలు శ్రీమతి నలుని నా కమలనయన
పత్ని దమయంతి వదలక భక్తిఁగొలుచు
నటుల రాముని సేవింతు ననుసరించి. 169

గీ. అనగ నాగ్రహోదగ్రులై యసుర వనిత
లా దశాస్యుని ప్రోత్సాహమాత్రనెంచి
నాలుకల తోడఁబెదవుల నాకు చంతఁ
బరశువులఁ బూని భయపించి పడతిఁ జేరి 170

గీ. దనుజ నాథున కీ భీత మనుజకాంత
పత్నిగా నుండఁ దగదని పలుకుచుండ
భయముతో జానకి యశోకపాదపమును
జేరి వణకుచు దీనయై చింతతోడ. 171

గీ. వినత యత్యుగ్రురాలౌచు ననియె నిట్లు
నరసతులకుఁ బాతివ్రత్య మరయఁదగును
భవ్యరావణ దివ్యవైభవ మెరింగి
పతిగఁబొందియు సుఖముఁ బడియుమమ్ము
మరణమును బొందు శ్రీరాము మఱచిపొమ్ము. 172

గీ. అంతఁ జండోదరి శూలహస్తయగుచు
దీనిఁ జంపియుఁ బ్లీహమున్ దిందు నేను
తలను హృదయమున్ మరియుఁ బ్రేగులను దినుమఁ
బీకఁ బిసికెద నంచును బిలిచె బ్రఘస. 173

గీ. చంపి దీని మాంసంబును సరిసమాన
ముగను బంచు డనుచు నజాముఖియుఁబలికె
మద్యలేహ్యంబులను దెండు మాంసమంతఁ
బ్రీతిగాఁ దిని నృత్యంబుఁ జేతమనుచు.
శూర్పణఖ నికుంభిళ తృప్తిఁ జూడఁగోరె. 174

మ. ధరణీజాత నశోకపాదపముపైఁదాఁ దాగి వీక్షించుచున్
బరితాపంబున సీత దుస్థితికి నిన్ స్వాంతంబునన్ గుందుచున్
స్థిరసంకల్పముఁ జిత్తశుద్ధి, వరపాతివ్రత్య సద్భావమున్
బరమానందము దోఁప మెచ్చుకొనియెన్ వాతూల
పుత్రుండొగిన్. 175

సీ. భగ్నమానసయాచుఁ బతిరాము దలచుచున్
దరుశాఖఁ గైకొని తరుణి యేడ్చెఁ
కన్నీరు కాల్వలై కారి పారుచునుండ
నురమంతఁ దడియగా నుస్సురనుచు
గాడ్పుచేఁ గూలిన కదళీ తరువువలెఁ
గడగడ వణకుచుఁ బడియెనవని
విపులమై కదలుచు వేయుఁ బొడవుగాఁ
బ్రాకెడి ఫణివోలెఁ బరగుచుండ

గీ. వేగ నిట్టూర్పులన్ గడు విడుచుచుండి
హృదయమునఁ బొంగిపొరలుచు నదుపుఁదప్పి
శోకమున లక్ష్మణా! రామా! సుందరాంగ!
హా సుమిత్ర! హా కౌసల్య! యనుచు నేడ్చె. 176

శా. శ్రీరామా! ప్రభు! లక్ష్మణా! వినుఁడు
నా క్షేమంబునున్ జూడరా
రారా! కావగ రాక్షసాంగనలు నా ప్రాణంబులన్ దీయగా
నారామంబున నున్నవారు కనరారా యంచు దుఃఖింప నా
యారావంబున మేల్కొనెన్ త్రిజటచయ్యన్ జేరి
యచ్చోటికిన్. 177

తే. ఏమి పోగాల మిట దాపురించె మీకు?
జనకుని ప్రియపుత్రి పవిత్రి సచ్చరిత్ర
దశరథాధిపు కోడలు ధర్మశీల
తినకు డీమెను వలయుచోఁ దినుడు నన్ను. 178

సీ. వినుపింతు వినుడింక వింతయౌ కలఁగంటి
శ్రీరామచంద్రుండు శిబికయందు
ధవళాంశుకంబుల ధవళమాల్యముఁదాల్చి
సౌమిత్రితోఁ గూడి చనగఁ గంటి
శ్వేతాద్రిపైనున్న సీతామహాసాధ్వి
దంతావళముపైన ధవుఁగూడి
లంకలో విహరింప లక్షణంబుగఁగంటి
వాగయోధ్యకును బోవంగఁగంటి

గీ. పుత్రమిత్రులతోఁగూడి పురము వీడి
తైలమును బూసికొంచును దనుజవిభుఁడు
రక్తవస్త్రంబు మాల్యంబు రహినిఁగట్టి
ఖరముపై దక్షిణంబున కరుగఁగంటి
మరి వరాహముపై నెక్కి తిరుగఁగంటి. 179

గీ. కుంభకర్ణుండు నొంటెపై గూరుచుండి
యింద్రజిత్తును మకరంబుపై నెక్కి పోవ
శైలమును ద్రాగి పాడెడి దానవులను
ద్రాగి యాడెడి దైత్యకాంతలను గంటి. 180

గీ. ఘోర రణమున రాముండు ధీరుడగుచు
రావణునిఁ జంపుఁ దథ్యంబు రమణి సీత
నింకఁ దిట్టక మరిబెదరింపకుండ
నభయమిమ్మని వేడుదమనుచుఁ బలుక. 181

గీ. దనుజ కాంతలు దరిఁజేరి ధరణిసుతను
గనుచుఁ గరుణింపుమో యమ్మ! కాంతుడింక
నెమ్మి గొనిపోవు నిన్ను మాయమ్మ వినుము
భయము వలదమ్మ! సీతమ్మ! వత్తుమమ్మ! 182

మ. అనుచున్ వారలు ప్రక్కనేగగను నా యజ్ఞాతి శోకించుచున్
నను రక్షించెడి నాథులెవ్వరిక నా నాథుండు రాడయ్యె హా
జనకా! రాఘవ! లక్ష్మణా! గడువికన్
సామీప్యమయ్యెన్ ననున్
దనుజుల్ చంపగ నేల? నేవిడుత నిత్యంబైన దేహంబునున్. 183

గీ. అనుచు విలపించుచున్ రాము నాత్మఁదలచి
శోకమూర్తియై చేరి యశోకతరువు
కేశపాశంబున మెడను గేలఁజుట్టి
సీత యురిఁబోసికొనఁ బోవఁజేరి హనుమ. 184

గీ. అంతయును జూచి చింతించి యనిలసుతుండు
బుద్ధిమంతుండు కావునఁ బుణ్యపురుషు
రాముఁ గీర్తించి జానకీ ప్రాణములను
మధురంబుగాఁ బల్కెఁ గొంత వినగ
మనుజ భాషలో స్పష్టమౌ మహిత గతిని 185

సీ. సత్కీర్తి ధుర్యుండు సద్గుణశ్రేష్ఠుఁడు
ప్రజ్ఞాన్వితుఁ డయోధ్యపాలకుండు
దశరథుండసమాన ధనధాన్యభరితుండు
వాని జ్యేష్ఠ సుతుఁడు పావనుండు
ధీరుండు వీరుండు శ్రీరామచంద్రుండు
జనకుని యానతి వనములకును
సతి సీత, భ్రాతయు సహచరులై రాగ
సంప్రీతితో నేగి సంచరించి

గీ. సాగి ఖరదూషణాదుల సంహరింప
నాగ్రహోదగ్రుఁడై రావణాసురుండు
కపట సారంగమును బంపఁగొంత కోర
రామలక్ష్మణుల్ పోవఁగా రయముగాను. 186

గీ. కపట యతియౌచు జానకీ కాంతనరసి
భిక్షుఁగోరంగ నాసతి పెట్టుచుండ
చేరి హరియించి లంకకుఁ జేర్చెనంత
వెదకుచును గపి సుగ్రీవ వీరుఁగాంచి. 187

గీ. స్నేహమొనరించి బలివాలి నిహతుఁజేసి
యతనిఁ గిష్కింధరాజ్యాధిపతిగ నిలిపెఁ
గపివిభుఁడు పంప వెదుకుచుఁగంటినమ్మ!
విటపి పైనుంటి నన్నింటి వింటినమ్మ. 188

గీ. అనగ వినుచును దరుశాఖలందు నొక్క-
చిన్నకోతిఁ గాంచియు సీతయంత
దనుజమాయల మదిలోనఁదలచి భీతి
గలదొ? మాయయొ? యంచును గలతచెందె. 189

గీ. పాదపాగ్రముపైనుండి పవనసుతుఁడు
క్రిందకును దూకి నిలుచుండి ప్రియము గూర్ప
వినయ వినమిత గాత్రుఁడై మనుజభాష
మధురముగఁ బల్కె- వనితతో మధువులొలుక. 190

మ. తరుణీ! యీ తరుశాఖపై నొదిగి యంతాకంటి నే వింటి దు
శ్చరితుండై యట రావణాసురుఁడు వాచాలుండునై వాగగాఁ
బరగన్ జూచితి దుష్టభూతమును నిన్ బాధించు దుష్టాంగనల్
బరుషోక్తుల్ పలుకంగఁ జూచితి మదిన్ భద్రాంగి! చింతించితిన్.

చం. భయపడకమ్మ! నమ్ముమిక పావని! రాముని దూతనమ్మ! నే
రయముగఁ రామలక్ష్మణులు రాజకపీంద్రుఁడునిన్నుఁజూడగన్
నయముగఁ బంప సాగరము నాతిరా! నైశము దాటివచ్చితిన్.
దయఁగనుమమ్మ! చూచితిని ధన్యుఁడనైతిని జానకీ సతీ! 192

మ. అనగా నమ్మక వాయునందనుని నా యబ్జాక్షి వీక్షించుచున్
నినునే నమ్మను రావణుం డనుపగా నీవిటు మోసంబుతో
ననెదో? మాయలమారి యా నధమదైత్యాధీశుగా నెంచెదన్
జనుమో నీచుండ! నిన్నుఁజూడనిక నీ చందంబునన్ గ్రొత్తయో?

గీ. రావణుండని నిందింప రమణి సీత
సూక్ష్మరూపంబు నందున సురుచిరముగఁ
బవనతనయుండు సద్భక్తి భావమొప్ప
జనక తనయకు మ్రొక్కుచు ననియె నిటుల 194

కం. అనుమానము వలదమ్మా !
వినుపింతును నే యదార్థ విషయంబులనున్
ఘన సుగ్రీవుని సచివుఁడ
హనుమంతుఁడనమ్మ ! నమ్ము మవనీ తనయా ! 195

సీ. మోసంబుతో నిన్ను మునివేషమున వచ్చి
దనుజుండు గొనిపోవ ననుజు తోడ
శ్రీరామచంద్రుండు చింతతో నడవుల
వెదకుచు వచ్చి కపికుల విభుఁడు
సుగ్రీవుతో మైత్రి శుభకరంబుగ సల్పి
వాలిని వధియించి పత్నిరుమను
రాజ్యలక్ష్మినిగూర్చి రమణిసీతను జూడఁ
గపులఁబంపెను దిశల్ గనగ వేగ

గీ. వానరుల్ ప్రోత్సహింపంగ వార్ధి దాటి
లంకిణినిఁ జంపివచ్చితి లంకయందు
వాడ వాడల వెదకి నీ జాడఁగనక
కనుల విందుఁ గనుగొంటి జనకతనయ ! 196

ఆ.వె. వ్రేలెడంత తోక వ్రేలాడుచుండగ
జేనెడంత వింత మేని తోడఁ
బాటలాననంబుఁ బటువైన హనుపును
నొప్పుచుండు కోతి నొనరఁ జూచె. 197

ఆ.వె. గొప్పలెన్నొ చెప్పుకో విదుండవు నీవు
నీదువిధము దెలుపు నెమ్మితోడ
రామ లక్ష్మణుల వరశుభలక్షణములఁ
దెలుపుమనిన హనుమ పలికె నిటుల. 198

సీ. శ్రీరామచంద్రుండు శ్రీమంతుఁ డనఘుండు
సుగుణాల యుఁడు శ్యామసుందరుండు
రాకేందు వదనుండు రాజీవనేత్రుండు
రమణీయ గాత్రుండు రఘువరుండు
సువిశాల వక్షుండు శుభకార్య దక్షుండు
దినకర తేజుండు దీప్తియుతుఁడు
కారుణ్య పూర్ణుండు కంబుసత్కంఠుండు
నాజానుబాహుండు రాజవరుఁడు

గీ. శుభకరుఁడు శుభలక్షణ శోభితుండు
నిత్యసత్యవ్రతుండగు నిర్మలుండు
నన్నిగుణముల నన్నింట నలరువాడు
లలిత సౌవర్ణవర్ణుండు లక్ష్మణుండు. 199

గీ. వారలపురూప సోదరుల్ వారిజాక్షి !
భ్రాతృవాత్సల్య పరిపూర్ణ భవ్యమతులు
రామలక్ష్మణు లరుదెంచి రమణి ! నిన్ను
వేగఁగానిపోవ నున్నారు విమతుఁ ద్రుంచి. 200

గీ. వాయుదేవునిఁ గూర్చి తపంబు సలిపి
అంజనాదేవి ననుగనె నవని తనయ !
మహితుఁడైన సుగ్రీవుని మంత్రివరుఁడ
నధిపుఁ డంపగ వచ్చిన హనుమనమ్మ ! 201

ఉ. వీనుల విందుగా వినుచు వచ్చిన కన్నుల నశ్రుబిందువుల్
మానుగ జారగా మరల మానిని పల్కఁగలేక కాంతులా
ననమందుఁ బూయగను హర్షమునందుచు శిల్పరూపమై
వానర వీరునిన్ గనుచుఁ బావనిగా మది విశ్వసింపగన్. 202

గీ. మరలఁ బ్రియదర్శన యగు నా మగువఁగనుచు
బలికెఁబావని "వానర వరుఁడనమ్మ!
రామచంద్రుని దూతను రమణి! యిదిగొ
రామనామాంకితంబైన రమ్యమైన
ముద్రికను స్వీకరింపుము ముదముతోడ" 203

గీ. అనుచు నంగుళీయకమును హనుమ యీయం
గనుల కద్దుకొనియె భక్తికమలనయన
అంతరంగంబునన్ బ్రేమ యతిశయముగఁ
గరిగి పారిస దన నీరు కనుల జారె. 204

మ. హనుమంతున్ గొనియాడి పల్కెసతి రోమాంచంబుతోఁ బ్రేమతో
ఘనుఁడా స్వామికి క్షేమమా! మరది సౌఖ్యంబె? కపీంద్రుల్ ముదం
బున సేవింతురె రామలక్ష్మణుల? రాముండీ ధరాపుత్రికన్
మనమందున్ దలపోయునే యెపుడు? ధీమంతా! సమీరాత్మజా

కనులఁగనలేక యున్నను గాంతునెపుడు
గనుదు జ్ఞాననేత్రంబున హనుమ! వినుము
హృదయ పీఠముపై నుంచి ముదమువీరఁ
బాదపద్మాల సేవింతు భక్తితోడ. 206

మ. నను బాధించుచు దుష్టరాక్షసులు "నానా హింసలన్ బెట్టినన్
హనుమా! నే సహియింతుస్వామివర పాదాబ్జంబులన్ గొల్చుచున్
మనమందా రఘురామ నామమును సన్మంత్రంబుగా భక్తితో
గనగన్ నే జపియిందాతుపసిగ లంకాద్వీపమధ్యంబునన్. 207

గీ. అసురుఁ డరుదెంచి పరుషోక్తులాడ నీవు
వింటివేకద! నాస్థితిఁగంటి విటుల
నంతయును దెల్పవే వేగఁ గాంతునింకఁ
గపులతోఁగూడి రమ్మను కరుణ నాదు
చెరను విడిపించికొని పోవ శీఘ్రముగను 208

మ. అనగాఁబావని సీతతోఁ దననె "నోయమ్మా! విచారంబిటుల్
మనమందేల? భయంబులేక యిక సంభావ్యంబుగా వీపుపై
నను గూర్చున్న మనోజవంబునను నీ నాథుండు హర్షింపగా
నిను గొంపోయెద నబ్ధిదాటి పతి సాన్నిధ్యంబునన్ జేర్చెదన్.

గీ. దైత్యసంహార మొనరింపఁదలచి తగిన
సత్ప్రయత్నంబు సల్పు కేశవుని రీతి
దనుజులను జంపఁగపులతో ననుజుఁగూడి
కార్యవిధమెంచు రామునిఁగాంచఁగలవు" 210

మ. అనినన్ జానకి మందహాసరుచి వక్త్రాబ్జంబునన్ దోపగా
హనుమన్ జల్లని చూపులన్ గనుచు నీవన్నట్లు గొంపోవుటే
వినగా నింపగుఁగాని సాధ్యమగునే? విజ్ఞుండవై తాకెదే
నను? దోషంబు పతివ్రతన్ దగులనా నాశంబునున్ బొందరే.

గీ. దనుజుఁడంటియుఁ దెచ్చిన తరుణమందు
దీననై నేను వివశనై దిక్కులేక
పొగులుచుంటిని పాపంబు పొందకున్నె?
సతుల నంటగరాదు సజ్జనులు జగతి. 212

సీ. నీవు వినువీధి ననుగొని పోవునపుడు
తనర వాయువేగమున కేఁ దాళలేక
జలధిఁ బడిపోనె? యంత నిష్ఫలముగాదె!
కడు బుడుత నీవు నను మోయంగలవె నింగి? 213

ఆ.వె. దొంగవోలె నన్ను దొంగిలించియుఁ దెచ్చె
రావణాసురుండు రాజె చూడ?
రణమునందు వైరి ప్రాణంబులను దీసి
ధైర్య మొప్పఁగొనగఁదగును పతికి. 214

కం. అనగా నగవుచుఁ బావని
ఇసీ! దనుజులు గనుగొన జాలనిరీతిన్
దనువును గుంచించితి నిన్
గనుగొంటిని ధన్యుఁడ నను గనుగొను మింకన్. 215

కం. అనుచును దనువును బెంచెను
హనుమంతుఁడు నింగి తగుల నందలి తారల్
వినుతింపగఁ దలపూవై
కనుపింపగ తఁగాంచెఁ గాంచన గాత్రున్ 216

గీ. చాలు చాలయ్య! మారుతి! స్పష్టమయ్యె
చారు భాసుర శుభ్రాంగ సౌష్టవంబు
కార్యదక్షత భవ్యసత్కార్య దీక్ష
భక్తిసౌజన్య భావంబు ప్రాజ్ఞతయును. 217

ఉ. రాముఁడు లక్ష్మణుండు కపిరాజును నీవును జాంబవంతుఁడున్
స్వామినిఁగొల్చు వానరులు సాగరమున్ వడిదాటి వచ్చి నా
క్షేమముఁగోరి రావణుని చంపినఁగాని నిల్వనే
భూమిని నాదుమాటలుగఁబొందుగఁదెల్పుము
రామమూర్తికిన్. 218

గీ. దేహమును బెంచి వానర ధీరుఁడంతఁ
జేరి చైత్యసౌధంబును జెలగియొక్క
స్తంభమును ద్రిప్పి విసరంగ సౌధమంత
దగ్ధమయ్యెను దనుజుల సంహరించె. 229

సీ. అసుర వీరులనెల్ల నాహవంబునఁ బట్టి
వనచరుండు వధించె ననుచుఁ దెలిసి
దానవేంద్రుఁడంతఁ దద్దయుఁగోపించి
ఘనునిఁ బ్రహస్తనందనుని బలుని
జంబుమాలినిఁ బంప శరచాపములఁదాల్చి
ఖరములు బూన్చిన యరదమెక్కి
వానరోత్తముఁగాంచి బాణముల్ గురిచూచి
శిరముపై ముఖముపైఁ బరగవేయ

గీ. హనుమ రక్తారుణాస్యుఁడై యాగ్రహించి
శిలను విసరంగ శరములఁ జీల్చె నతఁడు
మరల సాలంబు వేయంగ ధరణిఁగూల్చెఁ
బరిఘుఁ ద్రిప్పుచుఁబడవేసె వాయుసుతుఁడు. 230

గీ. జర్జరిత దేహుఁడై కూలె జంబుమాలి
తులువ కపితోడఁ బోరాడి కలనమడిసె
ననుచు వినినంతఁ గోపించి దనుజవరుఁడు
మంత్రిపుత్రులఁదగనేడు మందినంపె. 231

మ. సమరోత్సాహముతోడ వారలటు చాపంబులన్ దాల్చుచున్
విమతుండౌ హనుమంతుఁగాంచి శరముల్ వేవేగఁగుప్పించినన్
విమలాకాశము పై నఁడర్గుచు మహావీరుండు సంరంభియై
భ్రమపొందన్ దిగితన్ని వక్షములపై వాతూలపుత్రుండాగిన్.

గీ. అందుఁగొందర నఱచేత నంటిచరచెఁ
బొడిచెఁ బిడికిళ్ళఁ గొందరఁబొరలి పొలియఁ
గొందరిని ఱొమ్ముతోఁ గొట్టె గోళ్ళఁజీల్చె
గుదియతో మోఁద నేడ్వురు కూలి రవని. 233

గీ. అసురనాథుఁడుద్దండుఁడై హనుమపైకిఁ
బంచసేనాగ్రనాయక వరులఁబంపె
వరవిరూపాక్షు, యూపాక్షుఁ బ్రఘసుఘసుని
భాసకర్ణుని దుర్ధరుఁ బ్రబలువీరు. 234

గీ. వానరుఁడు గాడు భూతంబువాడు బలుఁడు
వాలి సుగ్రీవ నీలాది వానరులను
గాంచితిని వారికీ భీమగతియు, ధృతియు
శౌర్యజవసత్త్వముల్ లేవు సరగ పట్టి
వాని బంధించి తెండని పలికినంత. 235

సీ. రథగజ తురగముల్ రయమునఁ జనుదేరఁ
బంచసేనాపతుల్ బయలుదేరి
వనముఖద్వారంబుపై నున్న వానరుఁ
బరికించి లంఘించి పైబడందఁ
పర్వతాగ్రముపై నఁబనీ మండు పిడుఁగౌచు
దుర్ధరుపై దూకి దునిమెనంత
సాలవృక్షముఁగొంచు సాగి విరూపాక్ష
యూపాక్షులను జంపె యోధవరులఁ

గీ. ప్రఘస భాస కర్ణులనొక్క పర్వతమును
బట్టి కొట్టంగ మడిసిరి బాహుబలులు
తురగములఁ దురగంబులఁ గరులఁగరుల
నరదముల తోడరథముల హనుమ కూల్చె. 236

గీ. అసురనానాథుండు పంచసేనాగ్రహపతులు
మరణమొందంగఁ గోపించి మదినిఁగుంది
యెదిరి పడుచును గపియేమి యసురవరులఁ
బోర వధియించుచేమని పొగిలి పొగిలి. 237

చం. ఎనుబది వేల రక్కసుల నీతడు గూల్చెను జంబుమాలినిన్
వనచరుఁడొక్కఁడే తునిమెఁబాయకఁ జంపెనుమంత్రిపుత్రులన్
దనుజవరుల్ చమూపతులు ధైర్యముతో నెదిరించి చచ్చిరే
యనుచు మనఁబునన్ వగచి యక్షకుమారునిఁ
బంపెఁబోరగన్. 238

సీ. రత్నకాంచన రమ్య రథముపైఁ గూర్చుండి
కరితురగ బలంబు కదలిరాగ
నసమాన శౌర్యుఁడౌ నక్షకుమారుండు
ద్వారభాగము పైన వీరవరుని
వానరోత్తముఁగాంచి బాణవర్షంబును
గురిపింపఁ దనువంత గ్రుచ్చుకొనగ
హనుమంతుఁ డార్చుచు నాకసంబున కేగి
రయమునఁ దిరుగుచు రథము విరిచె

గీ. నశ్వములఁ జాపంబు నశినిఁదాల్చి
యక్షుఁడెగురుచుఁ బైదూక ననిలసుతుఁడు
సర్పమును బట్టు పక్షీంద్రు చందమునను
నింగిఁద్రిప్పుచు నుగ్రుఁడై నేల విసరె. 239

కం. ధరపైఁ గూలిన యక్షుఁడు
మరణింపగ నేల దూకి మారుతి యంతన్
స్థిరుఁడై దానవ సేనలఁ
బరి మార్చెను భీకరుఁ డగు ప్రళయాంతకుఁడై. 240

గీ. అక్షయుండును హతుఁడయ్యె ననుచుఁ దెలిసి
శోక సంతప్త హృదయుఁడై శూరవరుఁడు
సురపతినిఁ బోలు "ఇంద్రజిత్" సుతునిఁ గాంచి
పలికె నీ రీతి దానవ వల్లభుండు. 241

సీ. శస్త్రాస్త్ర విద్యా ప్రశస్త వీర కుమార!
అసమాన శౌర్య ధైర్యాభివంద్య!
వానరుం డొకఁడె వనమంత విరిచియు
వధియించెఁ గింకర వీర వరుల
జంబుమాలినిఁ జంపె సప్త సంఖ్యాకుల
మంత్రి పుత్రుల నెల్ల మడియఁ జేసె
పంచ సేనాగ్రాధిపతులను బరిమార్చె
నక్ష కుమారుని నవనిఁ గూల్చె.

గీ. నాయుధం బేది దాల్చక నసుర వీర
వరుల నెల్లరఁ గూల్చె నీ వనచరుఁడు
పోరగా సమర్థుండవు పోయి వేగ
వాని మదమణఁగింపు నీ బలముఁ జూపి? 242

మ. అని దైత్యేంద్రుఁడు పల్కఁగా
నతడు యుద్ధాసక్తితో నేస్గులన్

దనరన్ బూన్చిన స్యందనంబు పయి నుత్సా
హంబుతో దానవుల్
వెను వెంటన్ జను దేరి రాగఁజని వేవేగన్ గపిన్ ద్రుంచగా
ఘన చాపాంబకముల్ ధరించి ధృతి
సంగ్రామార్థ సంరంభియై. 243

గీ. రయమునన్ రథమెక్కి యార్భాట మొప్ప
వచ్చు నింద్రజిత్తును గాంచి పవన సుతుఁడు
పెద్దగా నరచి తనువుఁ బెంచె నతడు
పట్టి వింటిని సారించె భయము గొలుప. 244

మ. హనుమంతున్ గని పల్కె దైత్యవర
సంహారంబుఁ గావించితే
వినరా మూఢుడ! వానరాధమ! మహా వీరుండవే యైనచో
నను నిర్జింపుము నిన్నుఁ గూల్చెద నీవే
నారాచముల్ గాచుకొ
మ్మని చాపంబును బట్టివేసె శర విద్యాప్రౌఢి దీపింపగన్. 245

శా. వీరాగ్రేసరుఁడైన వాయు సుతుఁడా వీర్యాఢిఁ దాగాడుచున్
ఓరీ! క్రూర నిశాచరా! వినుము నీవుగ్రుండవై వాచాలతన్
గారుం కూతలఁ గూయఁజోకు మికఁ బ్రా
గల్భ్యంబు లింకేటి కిన్
రారా! చూడర బంధుమిత్రుల గతిన్
రమ్మంచుఁ గవ్వించుచున్. 246

గీ. వేగ నింద్రజిత్తు శరముల్ వేయుచుండఁ
దగుల కుండగఁ బ్రక్కకుఁ దప్పుకొనుచు
నింగి నిలుచుచు నెగురుచు నేర్పుతోడ
వివిధ విన్యాసము లొనర్చెఁ బవన సుతుఁడు. 247

సీ. గుఱిఁజూచి శరములఁ గుప్పింప నవియెల్ల
వ్యర్థమౌటకు మది వగచి వగచి
వానర వీరుని వధియింప సాధ్యంబు
తనకింకఁ గాదని తలచి తలచి
బంధించి కొనిపోవ బ్రహ్మాస్త్రమును వేయఁ
బావని కని బ్రహ్మవరము నెంచి
బ్రహ్మాస్త్ర మహిమంబు భావించి బంధింపఁ
బడుచు నిశ్చేష్టుఁడై పుడమి నిలిచె.

గీ. బ్రహ్మయు, సురేంద్ర వాయు నిర్జరులు తనను
గావ భయమేల నని యెంచి కదలకుండె
దనుజు లానంద మందుచు హనుమనంత
వల్కములఁ గొంచు బంధింప వచ్చి రటను. 248

గీ. జనుప నారల త్రాళ్ళతో హనుమనంతఁ
బట్టి బంధింప దానవపతియు వచ్చు
నంచు నెంచెను మదిలోన ననిల సుతుఁడు
వాని బంధింప బ్రహ్మాస్త్ర బంధ మూడె. 249

గీ. త్రాళ్ళతో గట్టిగాఁ గట్టి దానవాళి
వాయునందను దానవ భర్త కడకు

నీడ్చుకొని పోవుచుండగ నింద్రజిత్తు
వగచె నస్త్ర ప్రయోగంబు వ్యర్థమనుచు. 250

గీ. పుడమిపై నీడ్చి పిడికిళ్ళఁ బొడిచి పొడిచి
క్రూర దనుజులు గట్టులఁ గొట్టి కొట్టి
పొగుల హింసించుచును గొనిపోయి రపుడు
వాయునందను దానవ ప్రభువు కడకు. 251

ఉ. వానర వీరు నీడ్చుకొని వచ్చియు రాజ సభా స్థళంబునన్
దానవ వీరు లుంచగను దన్నుడు గొట్టుడు చంపు డుద్ధతిన్
వీనిని మ్రింగి వేయుడని భీకరు లా దనుజుల్ వచింపగన్
దానవ నాథుఁ డుగ్రుఁ డయి తానటఁ గాం
చెను వానరోత్తమున్. 252

గీ. వృద్ధులను మంత్రు లందరు వెంట నుండ
బలము దేజము శౌర్యముఁ జలముఁ గలిగి
తపనుఁడై వీరి వెలుగొందు దనుజ పతినిఁ
గనుచు నచ్చెరు వందె నా హనుము యంత. 253

గీ. అయ్యమాత్యులు దరిఁజేరి యనిల సుతుని
నెవడవుర నీవు వానర! ఏల యిటకు
వచ్చితీవన సుగ్రీవ వానరేంద్రు
డంప వచ్చిన దూతను హనుమ ననిన; 254

సీ. పంక్తి కంధరుఁ డంతఁ బవనాత్మజునిఁ గాంచి
సంశయాత్ముండౌచు సొంత మందుఁ

బరి పరి విధముల భావించె నీ రీతి
వాని తేజముఁ గాంచి బలము నెంచి
కైలాసమున నుండి ఖ్యాతితో నిరతంబు
నీశ్వరుఁ గొల్చు నందీశ్వరుండు
కపి యాచు వచ్చెనో? శపియించె నను మున్ను
బాణుఁడే వచ్చెనో వానరునిగ.

గీ. ననుచుఁ దలచుచు మంత్రి ప్రహస్తుఁ జూచి
వానరుండేల లంకకు వచ్చి యిటులఁ
బాడు చేసె నశోక సద్వనమునంతఁ
గారణం బెరుగు మనంగ ఘనునిఁ గాంచి. 256

శా. ఓరీ! వానరవీర! నీ వెవరవో? ఉద్యాన విధ్వంసకా
వీరీతిన్ సలుపంగ నేమి కతమో? ఉగ్రుండవై దేవతోఁ
బోరాడంగ నిమిత్త మేమొ? సురలే పొమ్మంచు నిన్ దానవా
నీ రూపంబునఁ బంపినారొ? విషయం బేవంత వాక్రుచ్చుమా.

గీ. ఆ ప్రహస్తుని పలుకల నాలకించి
వాయు తనయుఁడు దానవ పతినిఁ గాంచి
హరియు వరుణుఁడు ధనదుఁడు యముఁడు
పంపగా లంక వచ్చిన వాడఁ గాను నెవరు. 257

శా. శ్రీరామ ప్రభు ధర్మపత్ని యగు నాసీతా సతిన్ గోరి మా
యా రూపంబునఁ దెచ్చితీ విటకు నా
యజ్ఞాక్షినిన్ జూడగన్

బారావారము దాటి వచ్చితిని నే వాతాత్మజుండన్ గడున్
వీరుండౌఁ గపినాథు మంత్రి వరుఁడన్
వీరాంజనేయాఖ్యుఁడన్. 258

ఉ. రాముని దూతనై యిటకు రావణ! వచ్చితి సీతఁ జూచితిన్.
క్షేమముఁ దెల్పితిన్ దనుజ సేనలఁ గూర్చి బలంబుఁ జూపితే.
నా మహితాస్త్రమున్ విడిచె నాకుఁ
మందునె నిన్నుఁ జూచి శ్రీ
రాముని శౌర్యమున్ దెలిపి రాగల సేగినిఁ దెల్ప వచ్చితిన్.

చం. హితమును దెల్పెదన్ వినుము హీన
గుణంబుల మానుమింక నీ
హితునిగ నెంచుమా నను మహీతల మందున కాక నే
యితరములైన లోకముల నెవ్వరు లే రెదిరింప రామునిన్
సతిని ధరాత్మజన్నొసగి సద్గతి నుందుము ధర్మ బుద్ధితో. 260

గీ. సురల కసురల కెందు నెవ్వరికి నేని
పంచ ఘణముల సర్పంబు పడతి సీత
ధరణి సుతను నిర్బంధింపఁ దగునె? నీకు
నరుగునే విషాహార మెంతయినఁ గాని? 261

గీ. పరుల దారల నపహరింపంగ నీకు
భవ్య సత్తపః ఫలము నిష్ఫలము గాదె?
రామ సుగ్రీవ మైత్రిని రాక్షసేంద్ర!
తలచి సీత నర్పింపుము ధపున కింక. 262

మ. అనగాఁ గన్నుల నిప్పుకల్ చెదరఁ గ్రో
ధావేశముల్ పొంగగాఁ
గనుచున్ భగ్గున మండిపోవుచును
వేగన్ జారులన్ బిల్చి యా
దనుజేంద్రుండు గపీంద్రుఁ జంపుడనగా
దైత్యుల్ సమీపించినన్
విని తమ్ముండు విభీషణుండు జనివిన్నించెన్ విశిష్టోక్తులన్. 263

ఉ. అన్న! క్షమింపు మన! యిటు లాడగఁ గోపమదేల యన్న? నీ
కన్నియు ధర్మముల్ దెలియవా? కపి వీరుఁడు రాజదూతడౌ
నన్న! వధింప నీకుఁ దగదన్న! యితం డెదిరించి నిల్చినన్
బన్నగ వీని నిందనుపు వాడెగదన్న! వినంగ దండ్యుడౌ 264

గీ. అంగహీనునిఁ జేయుటో యటులఁ గాక
కశలఁ గొట్టించుటో కేశఖండనమును
జేసి పంపుటో యన్యమౌ శిక్ష లగును
దుష్కృతంబులు జేసిన దూతలకును. 265

చం. అనుజుని పల్కులన్ వినుచు నాగ్రహ
మున్ వడి వీడి రావణుం
డనియెను దోకపైఁ గపుల కన్నిటి కన్నను బ్రీతి మెండు మీ
రనువున వస్త్ర ఖండముల నచ్చటఁ జుట్టియు నూనెఁ బోసి ని
ప్పును రగిలించి త్రిప్పుడిక మూర్ఖునిఁ బట్టణ వీధులందునన్.

మ. దనుజేంద్రోక్తులు విన్న రక్కసులు
శ్రద్ధన్ వస్త్ర ఖండంబులన్

దసరన్ దెచ్చి కపీంద్రుతోకపయినంతన్ జుట్టి తైలంబుఁ జ
య్యానఁగారంగనుబోసియగ్ని నిడ వాలాగ్రంబులోదైత్యుఁన్
హనుమంతుండట మోదసాగె భువిపైఁ
బొర్లాడంగ భీతాత్ములై. 267

గీ. అసురు లంతట స్త్రీలను ముసలివారిఁ
బిల్లలను దెంట నిడుకొని వేడ్క మీర
వింతఁ జూడంగ గృహముల వీడి వచ్చి
ముందు మారుతి తోకనందుండి కనిరి
చారుఁ డంచును రాక్షసుల్ చాటుచుండ. 268

సీ. పవమాన తనయుండు బంధితుఁ డయ్యును
ధైర్యంబుతో మదిఁ దలచెనిట్లు
రాముని ప్రీతికై రాక్షస చర్యలన్
సహియించు చుంటిఁ బ్రశాంత మతిని
నీ నీచులిక నన్ను హింసింపఁ జాలరు
వీరెంత? బలమెంత? వీర్యమెంత?
సమరంబు నందున సంహారింపగ శక్తి
యుక్తుండనై మరి యూరకుంటి.

గీ. జనక తనయను వెదకుచు సంచరించి
రాత్రి కావున లంకాపురంబు నంతఁ
జూడనైతిని నేనికఁ జూచె దిటులఁ
బగటి వేళను బట్టణ వైభవమును. 269

మ. మరి బంధించి కపీంద్రుఁ బట్టుకొని సామర్థ్యంబు నూహింపకన్
బురమందంతటఁ ద్రిప్పుచున్
వివశులై పూరించుచున్ శంఖముల్
వీర భేరీ రవముల్ సెలంగఁ గరముల్ పైకెత్తి నర్తించుచున్
గర దీపంబుల నుత్సవం బసుర సంఘం బిట్లు చేయన్ గడున్.

మ. హనుమంతున్ గొని రాక్షసుల్
పురమునందంతన్ జరింపంగఁదాఁ
గనియెన్ సుందర సౌధ పంక్తుల నసంఖ్యాకంబులౌ వీధులన్
ఘన శృంగాటక రాజవీథులను విఖ్యాతంబు తాఁ గేహముల్
తన వాలంబున మంటలన్ గనుచు
నా దైత్యుల్ ముదంబందగన్. 271

గీ. బంధనంబులఁ ద్రెంచియుఁ బవన సుతుఁడు
పర్వతాకార మగుచును బారఁజూచి
పరిఘ తోర భాగంబుఁ బయినిఁ గాంచి
దానిఁ గైకొని మోదెను దానవులను. 272

కం. మారుతి లాంగూలాగ్రము
ఘోరంబుగ నుండెనంచు ఘోషింపంగాఁ
జేరువఁ జూచిన చెలియలు
ధారుణి సుత కంతఁ జెప్పఁ దల్లడ మందెన్. 273

గీ. పరమ పావన పతి పాద పద్మములను
భక్తిఁ దలచియుఁ బావకుఁ బ్రస్తుతించె

సీత "నే పతివ్రతను సౌశీల్య నేని
పవన నందను దహియింప వలదట"ంచు. 274

గీ. ఆంజనేయునకే యపాయంబు లేదు
చూడుమని సీతకే తాను జూపునట్లు
వాయు తనయుని తోకపైఁ బావకుండు
సరిగ మండెఁ బ్రదక్షిణ జ్వాల లొప్ప. 275

ఉ. మారుతి తోకపై నెగసి మండెడి పావకుఁ డల్లఁ జల్లనై
ధారుణి పుత్రి కోరిన విధంబునఁ జందన గంధ లేపమై
చేరియు హాయిఁ గూర్పగను జిత్తమునందున సంతసించుచున్
ధీరత వానరోత్తముఁడు తేజముఁ జూపుచు నింగిఁ బారుచున్.

గీ. పవన తనయుండు వాలంబు ప్రజ్వలింప
సాగి విద్యుద్విరాజిత జలదమట్లు
సౌధముల పైని దూకుచు సంచరించె
మరలి కాల్చుచు దానవ మందిరముల. 277

మ. పవమానుండన, సూర్యబింబమనగా వైశ్వానరుండో యనన్
జవసత్త్వంబులఁ గట్లు ద్రెంచుకొని
యా సౌధాగ్ర భాగంబులన్
బవమానాత్మజుఁ డెక్కి దూకుచును వాలంబునున్ ద్రిప్పుచున్
దివిఁ దాఁ దాండవ మాడుచున్ బురము
నున్ దీండ్రించి కాల్చెన్ వడిన్. 278

మ. పర లంకాపుర మంత కాలుచు మహాజ్వాలావళుల్ నిండఁగాఁ
బురవాసుల్ వడి మంటలన్ బడుచు
నిప్పుల్ ద్రొక్కుచున్, వస్త్రముల్
బరగన్ దేహము పైనఁ గప్పుకొనుచున్
బ్రాణంబు లందాశతోఁ
ద్వరగన్ బారిరి భీతిఁ బోవ సతి సంతానంబుఁ బల్దోవలన్.

గీ. మండుచును గొన్ని సౌధముల్ మహినిఁ గూలె
సగము కాలిన మేడల జాడలుండె
నంతిపురమంత భస్మమై యంతరించె
గగనమున నిల్చి మారుతి కాల్చుచుండు. 280

సీ. విను వీధి నెగురుచు వినతాత్మజుని వోలె
మంత్రి ప్రహస్తుని మందిరమును
నమ్మహాపార్శ్వుని యావాసమును వజ్ర
దంష్ట్రుని నిలయంబు దంష్ట్రు నిల్లు
నింద్రజిత్ సద్మంబు నింపైన రోమశ
బ్రహ్మ శత్రు పిశాచ వాసములను
కుంభకర్ణ కలాశ కుంభ నికుంభ సు
మాలి నరాంతక మత్త దనుజ

గీ. హస్తి ముఖ మకరాక్ష మహా గృహముల
బ్రహ్మ శత్రుని నిలయంబు వరుసఁ గాల్చె
నిటుల నొక్క విభీషణు నిల్లు దప్ప
మహిత బలవంతుఁడ హనుమంతుఁ డంత. 281

గీ. అగ్ని దగ్ధంబులౌ భవనాళి నుండి
కొప్పులూడంగ భువిఁబడు గోమలులను
జలదముల నుండి భువిపైన జారిపడెడి
నవ్య సౌదామిని మణులనంగఁ దోచె. 282

గీ. త్రిపురములఁ గాల్చు రుద్రుఁడై కపి వీరుండు
వేగవంతుండునై విను వీధిఁ దిరిగి
భస్మ మొనరించెఁ బురమంత బలయుతుండు
క్రింది కరుదెంచు గ్రహముగా నందుఁదోప. 283

గీ. పరశు కుంతల ప్రహరణ పాణులగుచుఁ
గ్రూర దానవులా కపి వీరు పయినిఁ
బడగ వారలఁ దునిమియుఁ బవన సుతుఁడు
వ్యోమవీధికి నెగిరెను బొలుపు మీర. 284

గీ. రథ గజంబులు దురగముల్ రాక్షసాళి
పక్షి సంఘంబు వృక్షముల్ భస్మ మగుచు
హనుమ కోపాగ్నిచే లంక యంత నిటుల
దగ్ధమైనట్లు దోచెను దక్షణమున. 285

శా. ఔరా! ఎంత విచిత్ర మీశ్వరుని మాయల్ దివ్యలీలల్ గనన్
బారావారము మధ్య సుందర సురావాస ప్రతీకాశమై
వీరాగ్రేసరుఁడైన రావణుని సద్విఖ్యాత ధామంబునై
సారంబౌ పురిలంక ధాత్రిపై భస్మంబౌచుఁ గూలెం గదా!

సీ. పురము నంతయుఁ గాల్చియుఁ బోయి హనుమ
ఆకసమున నగ్ని జ్వాల లతిశయముగఁ
బ్రజ్జ్వరిల్ల లాంగూలాగ్ర భాగమందు
భానుఁడన వెల్గెను త్రికూట పర్వతమున. 287

తే. దేవ గంధర్వ యక్షులు దివ్య మునులు
బవన తనయునిఁ గాంచుచుఁ బ్రస్తుతింప
నమ్మహాత్ముఁడటఁ గృతార్థుఁడగుచు మదిని
భవ్యరామ పదాబ్జముల్ భక్తిఁ దలచె. 288

చం. సరగ సమీర నందనుఁడు సాగియు సాగర నీరమందునన్
సరిగను ముంచి వాలమును జ్వాలల నెల్లను నార్పి యీపురం
బరయుచు 'నయ్యో! కాల్చితిని నాగ్రహ
మందుచు లంక నంతయున్
ధరణిజ క్షేమ మేమొ? యని తల్లడమందెను జిత్తమందునన్.

సీ. చారుకోమల గాత్రి యా జనక తనయ
తనదు దివ్య తేజంబునఁ దప్పకుండ
బ్రతికి యుండును దుల్యమహాఁ బావకునకు
నగ్ని దహియించునే మరే యగ్నినైన. 290

మ. అని చింతించెడి వాయు పుత్రునకు నంబాకాశ మధ్యంబునన్
వినిపించెన్ గడు చారణోక్తుల సురుల్ భీతాత్ములై పారగాఁ
గనిపించున్ బురమంత యేన్నుగతి దగ్ధంబయ్యెఁ బూర్ణంబుగా
ననలుం డాసతి సీతఁగాల్పఁ డిటులాశ్చర్య మయ్యెన్ గడున్.

గీ. అనెడి చారణ వచనంబు లాలకించి
శుభ శకునముల నెంచి విశుద్ధ చరితు
రాము మహిమంబుఁ దలచియు రమణి సీత
క్షేమ మంచును ముదమందెఁ జిత్త మందు. 292

కం. సీతా మాతను జూడగ
వాతాత్మజుఁ డశోక వనమున కెంతో
ప్రీతినిఁ జేరియుఁ "దల్లి!
భీతిల్లకు నిన్నుఁ జూడ వేడుక కలిగెన్. 293

గీ. అనుచుఁ బలికిన జానకి వినుచు "ననఘ!
యీ దినంబంత యెందేని నిందె యుండి
పొంది విశ్రాంతి, యటుపైనఁ బొమ్ము రేపు
అన్న! నీ వున్నఁ జింత కొంతయినఁ దొలుగు. 294

ఉ. వానర సేన తోడ నరపాలురు సాగర మెట్లు దాటి యీ
దానవ భూమిఁ జేరెదరొ? దాటగ శక్యమె యీపయోధి? యీ
భానుకులాబ్ధి చంద్రుఁ డిటు వచ్చియు రావణు గెల్చి నన్ను వేఁ
డాను బరిగ్రహింపఁ దగుఁ దథ్యముఁ
జేయుము పావనీ! యికన్." 295

గీ. అనుచు జనకజ పలుకంగ హనుమ యనియె
"నూరడిల్లుము తల్లి! నీవూరడిల్లి
కొంత కాలముఁ దాళుము గాంతుఁ డిటకు
వానరులఁ గూడి వచ్చి రావణునిఁ జంపు. 296

ఉ. వైరులఁ గూల్చి నిన్గొనుచు వైళమ రాముఁడయోధ్యఁ జేరు నీ
కోరిక తీరు కాలమిక కోమలి! చేరువ యయ్యె బాధలున్
దీరును దుఃఖమేల యిక? తెల్పెద నంతయు రామమూర్తికిన్
మారుతి రాముఁ జేరఁ జన మానిని! యాజ్ఞ
నొసంగుమా! యికన్. 297

గీ. అనుచుఁ బావని వందన మాచరించి
రామ సందర్శనాకాంక్ష రమణి సీత
యానతినిఁ గొంచు నుత్సాహ మతిశయింపఁ
జనుచుఁ గనె నరిష్ట వరిష్ట శైల మచట. 298

సీ. భాను కరములఁ బ్రభాతంబునను లేచి
ధాతునేత్రంబులఁ దనరుచుండఁ
బద్మక పాదప వస్త్ర భూషిత యూచు
శృగాగ్ర జలదోత్తరీయ మొప్ప
కరములఁ బైకెత్తి ఘనతప మొనరించు
మునియనఁ దరువున మునిగి వెలగ
జలపాత రవముల స్వరయుతంబుగను వే
దాధ్యయనము సల్పునట్లు దోప

గీ. గాన మొనరించు సెలయేటి ధ్వానములర
వింత మబ్బులలరి యావులింత లనగ
వివిధ ఫలవృక్ష భరితమై ప్రీతిఁ గూర్ప
నలరు నా యరిష్టాద్రిని హనుమ కనియె. 299

గీ. ఆ గిరీంద్రుని శోభకు నాత్మఁ బొంగి
కొండ నెక్కుచు బండలఁ బిండిచేసి
అబ్ధి దక్షిణ తీరంబు నందు నెగసి
చెలగి యుత్తర పాదంబుఁ జేరఁ దలచి. 300

గీ. పవన తనయుండు వడిగిరిపైకి నెక్కి
జలధినరయుచు మనమున జనక సుతను
శ్యాము సుగుణాభి రాము శ్రీరాముఁ దలచి
యబ్ధి లంఘింప నెంచి దేహంబుఁ బెంచె. 301

గీ. వేగ వినువీధి కెగురంగ వీరవరుఁడు
కిన్నరోరగ గంధర్వ కింపురుషులు
బెదరి గిరి విడిచి వెడల వృక్షములును
నేలమట్టము గాగ వేఁగూలె నగము. 302

గీ. అలలు తీరము నంటి భయంబు గొలుపు
లవణసాగరమును దాటఁ బవన సుతుఁడు
వేగ వినువీధికిని వాయువేగ మొప్ప
నెగిరె నాయాసమే లేక నగము నుండి. 303

కం. రామా! నీ దరిఁ జేరగ
వ్యోమంబున కెగిరినాఁడ బూనిక జలధిన్
క్షేమంబున వేదాటగ
స్వామీ! నీవే గతి యని సన్నుతిఁ జేసెన్. 304

గీ. ధవళ వస్త్రంబులను మేనఁ దాల్చినట్టి
పవన తనయుండు మబ్బులఁ దవిలి దూరి
బయలు వెడలుచుఁ బోవంగ వారిదముల
నలరు చారు శశాంకుఁ యనగడో నుండె. 305

మ. వినువీధిన్ బవమాన నందనుఁడు వేవేగన్ బ్రశాంతంబుగాఁ
జనుచున్ ముందుకు సింహ నాదముఁ
నాశ్చర్యం బొప్పఁ గావించుచున్
దన శౌర్యంబును దెల్పుచున్ జలధిపైఁ దారాడి మైనాకునిన్
గనుచున్ దాకియు జ్యావిముక్త శరవేగం
బొప్పగాఁ బోవుచున్. 306

సీ. వినువీధిఁ బయనించి వినతాత్మజుని వోలెఁ
బవమాన తనయుండు పరవశమునఁ
గనుజూపు మేరలోఁ గనుగొని ఘనమైన
యమ్మహేంద్ర గిరీంద్ర మబ్బురముగఁ
బర్జన్య రవమున బ్రహ్మాండమే నిండ
సింహ నాదంబును జేయ మిగుల
జాంబవంతుంతంత సంతోషభరితుఁడై
చింతించు కపులను జేరఁ బిలిచి

గీ. లంక కేగిన పావని చింత లేక
అవని జనుగాంచి కృతకృత్యుఁ డగుచు నిటుకఁ
దిరిగి యరుదెంచె నెట్టి సందియము లేదు
అడుగో హనుమన్న కనుడింక నడుగో అడుగో. 307

గీ. అనిన వినుచును వానరు లంద రచట
మిగుల నానంద మందుచు మింటి కెగసి
ఎగిరి దూకుచు వృక్షంబు లెక్కి పైకిఁ
గొమ్మలూపిరి కోలాహలమ్ముగాను. 308

ఉ. దూరము నందు నుండగను దోచెను బక్షిగ నాకసంబునన్
జేరువయైన కొద్ది పరిశీలన జేయగఁ జిన్నకోతియై
మారుతి కానుపించె నసమాన బలోన్నత భూరి దేహుఁడై
వారిధి తీరమందు గల వానరవీరులకున్ గ్రమంబునన్. 309

ఉ. మేరు సమాన దేహుఁడన మేయుఁడు ధీరుఁడు వాయుజుండటన్
జేరగవచ్చి వ్యోమమునఁ జేతులుఁ గొమ్మలుఁబట్టి యూపు నా
వీరకపీంద్రులన్ గనుచు భీకర రావములున్ జెలంగగా
ధారుణిఁ జేర నార్చుచును దద్గిరి శృంగముపైన వ్రాలగన్.

సీ. కపి పర్యు లంతట గంతులు వేయుచుఁ
గొమరొప్ప గుంపులు గుంపు లగుచుఁ
గిచకిచారావముల్ బచరించుచానంద
మందుచుఁ గందమూలాదులీయఁ
గరమొప్ప గ్రహియించి కాంచన గాత్రుండు
హనుమంతుఁ డంబరఁ గనుచుఁ బలికె
శీతాంశు ముఖియైన శ్రీరాము పత్నిని
సీతను జూచితి క్షేమ మరసి

గీ. వార్ధి దాటుచు రయమున వచ్చినాడ
ననుచుఁ బలుకంగ నంగదుఁ డనిల సుతుని
శౌర్య ధైర్య పరాక్రమ సాహసములఁ
బొగడి రాముండు సుఖములఁ బొందుననియె. 311

ఉ. మారుతి జాంబవంతునకు మానుగ వందన మాచరించి యా
వీర కుమారు నంగదునిఁ బ్రేమ మెలర్పఁగఁ బ్రస్తుతించియున్
జేరియుఁ గౌగిలించి యటఁ జిన్నలఁ బెద్దలఁ బేరు పేరునన్
గోరియుఁ బల్కరించుచున్ గూర్చొనె
శీఘ్రగ నింద్రుఁడో యనన్. 312

మ. పరమానందము తోడఁబల్కెనిటులన్ బ్రాగల్భ్యమొప్పారగా
గురుతుల్యుండగు జాంబవంతుఁడటు సంకోచంబు లేకుండ సా
గరమున్ దాటియు లంకఁ జొచ్చి తెటులన్ గల్యాణి సీతాసతిన్
వర లంకాపురి నెట్లుఁ జూచితివయా?
వాక్రుచ్చుమా యుంతయున్. 313

గీ. జాంబవంతుండు ప్రశ్నింప నంబరమునఁ
గపులు వికసిత నేత్రులై కనుచు వినగ
వేడ్కఁ జూపగ మారుతి ప్రీతిఁబలికె
మందహాసంబుఁ జేయుచు మధుర ఫణితి. 314

సీ. ఆర్యులారా! మీరలానందమున నన్ను
వీడ్కొల్పఁ దనువంత వేగఁ బెంచి

నీరధి లంఘింప నింగిలోఁ జనుచుండ
నన్నాపె మైనాక నగవరుండు
నాపైని నిలిచియు నయమొప్ప విశ్రాంతిఁ
బొందుచు నాతిథ్య మందుఁ డనగ
వానిని మెప్పించి వారధిపైఁ బోవ
నన్నుఁ బరీక్షింప నాగమాత

గీ. సురసనంపిరి సురలెల్ల సరభసమునఁ
జేరి శతయోజనంబులు నోరు తెరువ
నంత నంగుష్ట మాత్రుండ నగుచు దూరి
బయలు వెడలంగ దీవించి పంపె నన్ను. 315

సీ. వినువీథిఁ జనుచుండ వింతగా నానీడ
బలవంతమున వార్ధిఁబట్టి లాగు
సింహికన్ వీక్షించి శీఘ్రంబుగా మేను
పెంచితినదియును పెద్దగాను
వక్త్రంబుఁ దెఱచుచుఁ బట్టి మ్రింగగ నన్ను
వడిరాగ నణువంత వాడ నగుచు
దాని నోటను దూరి లోనంతఁ జీల్చియు
వక్త్రంబు మూయ లోపలనె వచ్చి

గీ. జలధిఁ గూలంగ సింహికన్ జావఁదన్ని
వ్యోమ వీథినిఁ బోవంగ వ్యోమచరులు
ప్రస్తుతించిరి పయనించి వార్ధి మధ్యఁ
జెలగి లంకాపురంబును జేరితేను. 316

సీ. సూర్యాస్తమయమైన సూక్ష్మ రూపంబున
లంకలో నికిఁ బోవ లంకిణియును
నన్నడ్డగింపగా నాతని వధియించి
పురమంత గాలించి తిరిగి తిరిగి
సీతఁ గానక నెందుఁ జింతించి వెదకుచు
నయ్యశోక వనము నరయఁ బోయి
జనకజన్ గనుగొంటి దనుజ కాంతల మధ్య
బరితపించుచు నుండఁ ఐతినిఁ బాసి

గీ. శింశుపా పాదపము పయిఁ జేరియుంటిఁ
గాంతలను గూడి దానవ కాంతుఁ డపుడు
వచ్చి కామింప మనుచును వదరి బెదరి
సీత చీకొట్ట వధియింపఁ జేయి యెత్తె. 317

గీ. ధాన్యమాలిని వారింప దనుజపతియు
మాసమే నీకు గడువిత్తు మాను మింకఁ
బతిగఁ బొందుము లేకున్నఁ బట్టి తిందు
ననుచు నరిగెను రావణుఁ డాగ్రహమున. 318

గీ. దనుజ కాంతలు బాధింపఁ దరుణి సీత
బాధ భరియింపఁ జాలకఁ బాదపంబు
క్రింది కేతెంచి విలపింపఁ ద్రిజట లేచి
చెలుల వారించి వినుడని కలను దెలిపె. 319

గీ. "రాముఁ డేనుగుపై నెక్కి రమణి తోడ
బ్రీతితో నయోధ్యాపురి వెడలఁగంటిఁ

దైలమును బూసుకొంచును దనుజ విభుఁడు
ఖరముపై నెక్కి దక్షిణ మరుగ గంటి. 320

గీ. రావణునిఁ జంపు రాముండు రణము నందుఁ
దిట్టకుడు మీరలికఁ దెల్విఁ దెచ్చు కొనుడు
వేగఁ గరుణింపు మని సతిన్ వేడు డనుచు
త్రిజట పలుకంగ నిదురింపఁ బ్రీతి జనిరి. 321

గీ. చెట్టు పై నుండి నేఁబోయి సీత కడకు
రామ ముద్రిక నిచ్చితి రాముఁ డింక
వానరులఁ గూడి వచ్చును దానవేంద్రు
దనుజులను గూల్చి నిను వేగఁ గొనుచు వెడలు. 322

గీ. రాముఁ డంపిన దూతను రమణి! నేను
వినుము వీరాంజనేయుండ విభుని విధము
దెలియుమో తల్లి! గుర్తుగా దేనినైన
నిమ్మనంగఁ జూడామణి నిచ్చె నాకు. 323

గీ. సీత దుస్థితి కెంతయో చింత కలుగఁ
బర్వతంబంత దేహామున్ బాగఁ బెంచి
వనము విధ్వంస మొనరింప దనుజ విభుఁడు
గుపితుఁడై పంప నసురులఁ గూల్చితేను. 324

గీ. ఇంద్రజిత్తు శరంబుల నెంతో వింతఁ
దగుల కండంగ నేనంతఁ దప్పు కొనగ

వేగ బ్రహ్మాస్త్రమున్ బైని వేయ నసురు
లంత బంధించి కొనిపోయి రథిపు కడకు. 325

గీ. నాదు వృత్తాంతమును దెల్పి నయముగాను
రాము విక్రమంబును గపిరాజు బలముఁ
దెలిపి సీతను బతికింకఁ దెచ్చియిమ్ము
వలదు వైరంబు రామ భూపాలు తోడ. 326

గీ. అనుచుఁ బలుకంగఁ గ్రుద్ధుఁడై దనుజనాథుఁ
డాగ్రహించి విభీషణుఁ డనిన పలుకు
లాలకించియుఁ దోకపై నగ్నినుంచ
లంక నంతయుఁ గాల్చితే శంక లేక. 327

సీ. కింకరాఖ్యుల నెల్లఁ గిమ్మన కుండగ
సంహరించితి నేను శౌర్య మొప్ప
జంబు మాలినిఁ బంప జర్జరి తాంగుగా
రణమున వధియింప రావణుండు
మంత్రి పుత్రుల నేడు మందినిఁ బంపగ
నవనిపైఁ గూల్చితి నాహవమునఁ
బంచ సేనాగ్రాధిపతులను బంపంగఁ
బరిమార్చితిని బాహుబలముఁ జూపి

గీ. ఆగ్రహోదగ్రుఁడై రావణాసురుండు
పుత్రు నక్ష కుమారునిఁ బోరనంప
సంహరించితి భీకర సమర మందు
వేగ నింద్రజిత్తును బంపె వీరవరుని. 323

గీ. రాము సేమంబుఁ దెలిపియు రమణి కిటుల
శాంతిఁగూర్చియు జానకీస్వాంతమునకుఁ
బత్ని సందేశమును గొంచుఁ బతికిఁ దెలుప
వార్ధి లంఘించి వచ్చితి వందనములు. 329

గీ. జనక తనయ కోపించిన దనుజ వరుఁడు
భస్మమై పోవు కాని యా పాప చరితుఁ
బతియె తా సంహారింపంగ వలయు ననుచు
పదలినది కాని లేకున్న బ్రతుకఁ గలడె? 330

గీ. అమ్మహా బలవంతుఁడౌ నసురపతిని
రాక్షసుల నెల్ల లంకాపురంబునంత
నాశనముఁజేయ లెక్కయే నాకుఁ జూడ
మీరు తోడున్నఁ జెప్పంగ వేరె యేల? 331

గీ. జాంబవంతుని తోఁబోల సాహసించు
వైరు లెవ్వరు దానవ వీరులందు
నంగదుఁడు నీలుఁడాపనసాది బలులు
మైందుఁడు ద్వివిదుఁ డుండగ మనకు భయమె? 332

గీ. అనుచుఁ గనులకుఁ గట్టిన యటులఁ దెలుప
వినుచు వీనుల విందుగ వివశులగుచు
సోలువారలు ముదమునఁ దేలువారు
లేచు వారలు చిత్రమై చూచువారు
మెచ్చువారలు నగుచును వచ్చిరటకు. 333

గీ. జాంబవంతుండు వృద్ధుండు జనక తనయ
విషయ మంత సాంతంబుగ వినుచు వినుచుఁ
గనులఁ గన్నీరు నించుచు జనని కెన్ని
కష్టములు గల్గెనంచును గనుచు వగచె. 334

మ. ఘనుఁడా పావనిపల్కులంగదుఁ డటాకర్ణించి పల్కెన్ [illegible]
వినుడీ! వానర వీరులార! జలధిన్ వేవేగ లంఘించి యా
దనుజాధీశ్వరుఁ జంప నేనొకడనే తథ్యంబుగా జాలు దిం
కను మీరందరు నున్న సీతఁ గొనిరాన్
గార్యంబు సౌలభ్యమా. 335

ఉ. వానరు లందరేల! యిక వారిధి దాటి [illegible]
దానవ నాథుఁ గూల్చి వడి ధాత్రిని [illegible]
మానుగ రామలక్ష్మణుల మన్నన [illegible]
పూనిక లంకకున్ మనము పోదము [illegible]

సీ. దక్షిణ దశయందు ధరణిజ [illegible]
సుగ్రీవుఁ డంపెను జూడ మనల
రాముండు మన కపి రాజేంద్రుఁ [illegible]
సీతను దెండని చెప్పలేదె!
వైరుల వధియించి వైదేహిఁ దేనన్న
రాఘవుండను గాను రహి నటంచుఁ
బ్రతినఁ జేసెను గాదె! రాముండు గపులతో
దాని వ్యర్థముఁ జేయఁ దగునె మనకు?

గీ. దైత్యులను గెల్చు ధైర్యంబు దక్షతయును
గలిగి యున్నను ప్రభువాజ్ఞ కలదె మనకు?
రామ సుగ్రీవులకు వేగ రమణి సీత
విషయమును దెల్ప మనమింక వెడలఁదగును. 337

గీ. అనుచు జాంబవంతుఁడు పల్క నచటి కపులు
బాగు బాగంచు వ్యోమంబు పయికి నెగిరి
చనుచు మధువనంబును గాంచి సంతసించి
మధువు గ్రోలియుఁ బోవుట మంచి దనగ. 338

గీ. నందనోద్యాన తుల్య మానందకరము
మధుర ఫల వృక్ష భరితమౌ మధువనంబుఁ
బ్రభువు నానతి లేక యెవ్వారు గాని
యందుఁ జూరరాదు దధి ముఖుం డరయుచుండ. 339

గీ. వారి యభిమతం బెఱిగియు వాలి సుతుఁడు
ప్రీతి నామోదమును దెల్పఁ గోతులెల్ల
దిగియు వృక్షంబు లెక్కియుఁ దేనెలాని
యాడి పాడుచు దూకుచుఁ గూడి రచట. 340

సీ. మధురసంబును గ్రోలి మత్తెక్కి వానరుల్
దూలుచు సోలుచుఁ దేలుచుండి
కాపులు ప్రేలుచుఁ గదిలించుచును గొమ్మ
లెక్కుచు దూకుచు నిక్కుచుండి
కమ్మని పండ్లను గడుపార భుజియించి
పాడుచు నాడుచుఁ బయినిఁ బడుచుఁ

గొమ్మల నూపుచుఁ గుప్పించి యెగురుచు
వెక్కిరించుచు నక్కి ప్రక్క కురికి

గీ. అల్ల తల్ల క్రిందులుగ వ్రేలాడుచుండి
తోక లెత్తుచు నవ్వుచు దొర్లుచుండి
పండ్లు గాయలు పిందెలు పత్రములను
బీకి పడఁద్రోసి దిశలకు విసరివేసి. 341

గీ. తరులతాగుల్మములఁ బీకి ధరను బఱచి
తేనె పట్టులఁ బట్టియుఁ దెంపి వేసి
తుంపలుగఁ జేసి నాకుచుఁ ద్రుంచి విసరి
వేడ్క విహరించి రా కపివీరులెల్ల. 342

గీ. వనము విధ్వంస మొనరించు వానరులను
గాంచి కోపించి వారింప నెంచి వచ్చె
దరికి వనపాల కుండగు దధిముఖుండు
ప్రముఖ వీరుండు వానర ప్రభువు మామ.
ప్రక్క వనపాల కులఁ గూడి వారికడకు. 343

గీ. అంగదాదులతోఁ గపివరు లాగ్రహించి
గోళ్ళ గీరుచుఁ బండ్లతోఁ గొఱకు చెగసి
కాళ్ళఁ దన్నుచుఁ గొట్టుచుఁ గరములెత్తి
వెక్కిరించుచు నవ్వుచు ధిక్కరింప
నధిపునకుఁ దెల్ప దధిముఖుం డరిగె వేగ. 344

సీ. రామలక్ష్మణులతో రాజు సుగ్రీవుండు
గూర్మి నాసీనుఁడై కూడి యుండ
వినువీధిపై నుండి వేగంబునన్ వచ్చి
పాదంబులను వ్రాలఁ బట్టి లేపి
కలత చెందగ నేల? కారణంబేమని
యడుగంగ దధిముఖుం డనియె నిట్లు
మీ తండ్రి మీయన్న మీరును బెంచన
యందాల మధువనం బంత నేడు

గీ. పవన నందనుఁ డంగద ప్రముఖులైన
వానరుల చేత ధ్వంసమై పాడువడియె
వారి వారింప నరిగిన పాలకులను
మమ్ములను గాయపఱచిరి మత్తులగుచు. 345

సీ. మధువన భంగంబు మర్కట కృత్యంబు
లన్నియు దధిముఖుం డనగఁ గనుచు
సౌమిత్రి సుగ్రీవు సరసకు నేతెంచి
వానర వీరుఁ డేల వచ్చె ననగ?
అంగదాది కపీంద్రు లానందమున వచ్చి
మధు పాన మత్తులై మధువనమున
విడిసిరంచును జెప్ప వేడుక కల్గెను
హనుమంతుఁ డవనిజ నరసి వచ్చు

గీ. ననుట తథ్యంబు ముదమున వనమునందు
మధువుఁ గ్రోలుచు నున్నారు మఱి మఱచుచుఁ

గార్య సాధకులై రంచుఁ గపి విభుండు
పలికె సంతసించుచు వనపాలుఁ గాంచి. 346

గీ. ఆహా! ఆనందమయ్యో మాకరయ మామ
వనమునకుఁ బోయి వేవేగఁ బవన తనయు
నంగదుని జాంబవంతుని నఖిల కపులఁ
గూడి రమ్మని తెలుపుము గోర్కె మీర. 347

గీ. కపుల క్షమియించి రమ్మని కబురు పంప
వినుచు దధి ముఖుండు దెలుప విభుని యాజ్ఞ
యంగదాది ప్లవంగము లచటి నుండి
కదలి వచ్చిరి యెగురు చాకాశమందు. 348

కం. రెక్కలు గల గిరులనగా
దిక్కలు దగులగ నెగురుచు శ్రీరఘురామున్
జక్కగ భజియించుచు వడి
దిక్కులు పిక్కటిల వచ్చి దిగిరచ్చోటన్. 349

గీ. గగనమును గప్పి కపులెల్ల గాలిచేత
గదలు పర్జన్యము లగుచు గర్జనలను
సాగి దిగి వచ్చి శ్రీరామ చరణములను
భక్తి వ్రాలి రానంద బాష్పములు రాల. 350

గీ. పవన తనయుఁడు రాముని పదము లంటి
భక్తి లక్ష్మణు సుగ్రీవు పాద యుగళిఁ

గొలిచి నిలుచుండ వరుసగాఁ గోతులెల్ల
నంజలి ఘటించి రాయంగ దాదులుండ. 351

ఉ. శూరుఁడు వాయు పుత్రుఁడనెఁ జూచితిఁ జూచితి జానకీ సతిన్
వారిధి దాటి రావణుని భవ్య పురంబును లంకఁ జూచితిన్
జేరియు వింటి బాధలను సీత సమస్తము విప్పి చెప్పగా
ధారుణి నామెఁ జూడుమనఁ దద్దయు లంకను గాల్చివచ్చితిన్.

గీ. అనుచుఁ బావని పలికిన నవియు వినగ
పత్పుథా సమమాచుఁ బ్రశాంతి గూర్ప
రామలక్ష్మణు లెంతయుఁ బ్రమదమంది
గౌరవంబునఁ జూచిరా వీరవరుని. 553

గీ. సీత లంకాపురంబున క్షేమమనుచు
రాముపైఁ గల గాఢానురాగమంత
నుడివి దనుజుండు వెట్టిన గడువుఁ దెలిపి
కపులు రామున కూరటఁ గలుగఁ జేయ. 354

సీ. శ్రీరామ చంద్రుండు సీతను స్మరియించి
జీవితేశ్వరియు సజీవ యనుచుఁ
దెలియంగఁ గపులెల్ల ధీమంతు హనుమంతు
నవనిజ వృత్తాంతమంతఁ దెలుపు
డంచును గోరంగ నాంజనేయుఁడు భక్తి
ధరణిజ గల దిక్కుఁ దిరిగి మ్రొక్కి
కాంచన మయ దివ్య కమనీయ మణి రాము
పాదార విందాల పయిని నునిచి

భక్తిఁ బ్రాంజలి యగుచును బలికె నిట్లు
స్వామి! జనకజఁ జూడంగ సాగరమును
వేగ లంఘించి లంకలో వెదకి వెదకి
జనకజన్ జూచితి నశోక వనము నందు. 355

పంక్తి కంఠుండు సీతతోఁ బలుకు పలుకు
లన్ని ములుకులై మదిలోన నంత మిగుల
గ్రుచ్చు కొనగను భీయని కుపిత యగుచు
దనుజు దూషింప వింటినిఁ దరువు నెక్కి. 356

సీ. ఆగ్రహోదగ్రుఁడై యా దుష్టుఁడు వధింపఁ
గరము లెత్తెను వేగఁ గాంత పయిన
ధాన్యమాలిని వానిఁ దగదంచు వారింపఁ
గామింప మాసమే గడువటంచు
భక్షింతు లేకున్న బాగనాలోచించి
నిర్ణయించుచు మరుచు నిష్క్రమించె
నామె నోదార్చి మీ యంగుళీయక మిచ్చి
క్షేమముల్ దెలిపియుఁ జింతఁ బాపి

గీ. వనము విధ్వంస మొనరింప దనుజ విభుండు
పంప వచ్చిన దనుజులఁ జంప మరల
నింద్రజిత్తును బంపంగ నెరిగి యతడు
వేసె బ్రహ్మాస్త్ర మును బట్టె వేగ నన్ను. 357

మ. నను బంధించియు దానవుల్ విభుని
చెంతన్ జేర్చ మీ శౌర్యమున్
వినిపింపన్ గడుఁ గ్రుద్ధుఁడై యతడు వేవేగన్ వధింపుండనన్
గని తమ్ముండు విభీషణుండు దగదీ కార్యం బనన్ దోకపై
ననలం బుంచుచు వస్త్ర తైలములతో నంటించి కొంపో వగన్.

ఆ.వె. మండు తోక తోడ మహి వీడి యెగురుచు
బురము నంతఁ గాల్చి యరులఁ గూల్చి
మంటలార్పుకొనియు మైథిలి యాజ్ఞతోఁ
బతికి వార్తఁ గొంచు వచ్చినాడ. 350

గీ. దనుజు లెంత బాధించినన్ జనక తనయ
ధీర కావున సహియించి కోరి మదిని
ధవుని నామంబు జపియించుఁ దపసివోలె
రామ పాదాబ్జముల్ గొల్చు రమణి యెపుడు. 360

మ. అనుచున్ బావని పల్కగా వినుచు
నేత్రాబ్జంబులన్ బాష్పముల్
జినుకన్ శోకము పొంగిపొర్ల మదిలో సీతాసతిన్ దల్చుచున్
ఘనుఁడా శ్రీరఘు రాముఁ డేడ్చెఁ
గనులన్ గన్నీరు మున్నీరుగా
దనరన్ గారగ బావురంచును సుమిత్రా సూతి శోకించినన్.

గీ. బాష్ప నేత్రుఁడై కపిరాజు పరితపించె
శోక దేవత లాచును జూడఁ గప్రులు

గనులఁ గన్నీరు కాల్వలై కారుచుండ
వెక్కివెక్కియు నేడ్చిరి వివశులగుచు.

మ. తన పాదంబుల వాయునందనుఁడు సీతాదేవి చూడామణిన్
గనగానుంచినఁగొంచు రాఘవుఁడు ప్రక్కన్ జూచి సుగ్రీవుతో
ననియెన్ మిత్రమ! దీని నిర్జర విభుండర్పించె మా మామకున్
జననాథుండు వివాహవేళ సుతకున్ సత్ప్రేమంబుతో నిచ్చినన్

గీ. కోరి జానకి దాల్చును గోమలాంగి
సీత ధరియించు నప్పుడే శ్రేష్ఠమయిన
మణికి సుందర శోభయు మాన్యతయును
గలుగు దీనినిఁ గనినంతఁ గాంత నిచటఁ
బ్రీతిఁ జూచిన యటులుండె వేడ్కయయ్యె. 364

గీ. ఓయి! పావని! యింకేమి యువిద తెలిపె?
వినగ నాసక్తి కలిగెను వీనులలర
మగువ పలుకులఁ దెలుపుము మరల మరల
మధుర జలములు దాహంబు మాపుఁగాదె! 365

గీ. సీతఁ జూడక లక్ష్మణా! చింతతోడ
సుదతి చూడామణిని నేడు చూచుచుంటి
నింతకన్నను మరి దుఃఖమేమి కలదు?
యింతిలేక క్షణంబు జీవింపఁజాల. 366

గీ. పావనీ! నీవు నాపత్నిఁ బరమ సాధ్వి
సీత నెచ్చోటఁ జూచితో చెలినిఁ జూడ

నన్నుఁ గొంపోవు మీ వేగ నాతి వదలి
నిలువఁజాలను నేనింక నిమిషమైన. 367

గీ. అసుర కాంతల మధ్యన నలమటించు
సీత చెప్పిన పలుకులఁ జెప్పు మింక
నౌషధంబుల జీవించు నాతురునిగ
వినుచుఁ బ్రాణంబులన్ నిల్పుకొనుదు నేను. 368

సీ. సీతా సతినిఁ గూర్చి చింతించు విభునితో
హనుమంతుఁ డతి భక్తి ననియె నిట్లు
"చిత్ర కూటంబునఁ జిత్రమై జరిగిన
వృత్తాంతమును దెల్పె విపులముగను
సీత యంకము పైన శిరముంచియును నీవు
నిదురింప నొక కాకి నిలిచి సతిని
స్తన భాగమున గీరి సారెసారెకు వచ్చి
పొడుచుచు బాధింపఁ బొగిలి యంత

గీ. రక్తమున నీవు దడువగా రమణి నిన్ను
నిదుర లేపంగ లేచియు నిక్కమెరిగి
కోపమున దాని శిక్షింపఁ గోరి యొక్క
దర్భపుల్లను మంత్రించి తగుల వేయ. 369

గీ. అంత బ్రహ్మాస్త్ర మౌచుఁ గాలాగ్ని పోలె
వాయసము వెంట నంటగఁ బారి పారి
తిరిగి ముల్లోకముల నెందు దిక్కు లేక
శరణుఁగోరుచు వచ్చె నీ దరికి రామ! 370

గీ. నీదు సన్నిధి శరణంచు నేల వ్రాలు
వాయసముఁ గాంచి కరుణించి వధ్యమైన
దాని రక్షించి బ్రహ్మాస్త్ర తత్త్వ మెఱిగి
దక్షిణాక్షినిఁ బోఁగొట్టఁ దలచితీవు. 371

గీ. వీరవరుఁడగు విభునకుఁ బ్రేమయున్న
వేగ లంకకు నరుదెంచి విమతుఁడైన
రావణునిఁ జంపియును సమరంబునందు
నెల్లరు నుతింప నన్ను రక్షింపవలయు. 372

గీ. కనులఁ గన్నీరుఁ గార్చుచుఁ గమల నయన
కరుణ కలుగఁగఁ బలుక దుఃఖంబు గలుగఁ
బలికితిని నేను తల్లి నీ పతియు మఱిది
పరితపించుచు నున్నారు పడతి! నిన్ను
గని నయోధ్యకుఁ గొనిపోవఁ గలరు వేగ. 373

గీ. అమ్మ! నావీపుపై నెక్కు మతిరయమునఁ
జలధి లంఘించి నీ పతి సన్నిధికినిఁ
జేర్చెదను విచారింపకు చిత్తమందు
ననగఁ దగదని వలదనె నవని తనయ. 374

గీ. పరులఁ దాకరు గద పతివ్రతలు సతులు
దానవుండంటి తెచ్చిన తరుణమందు
నిస్సహాయనై నిలిచితివి నిశ్చలముగ
వాని పాపంబుఁ బెరిగియుఁ బండకునె? 375

ఉ. వీరుల రామలక్ష్మణుల విజ్ఞుఁగపీంద్రుని మంత్రి సత్తమున్
ధీరుల వానరోత్తముల దివ్యగుణాత్ముల క్షేమముల్ సమా
చారము పృచ్ఛచేసితను స్వామిని శోకపయోధి నుండియున్
బారముఁ జేర్చఁగాఁ దగు నుపాయము
నెంచు మటంచుఁ దెల్పుమా! 376

ఉ. వానరవీర! నీవికను వారిధి దాటియు రాముఁ జేరి నే
దానవ కాంతలందుఁ గడు దైన్యముతో
వసియించు వైనమున్
దానవ నాథు దౌష్ట్యములఁ దప్పకఁ జెప్పుము నాదు కష్టముల్
దానెరుగంగఁ దెల్పుము ముదంబున
ముందుసుఁ బోయి రమ్మికన్. 377

గీ. రాముఁ డంబుధి దాటియు రాక్షసేంద్రుఁ
బురికి నేతెంచి సేనతోఁ బోరి వానిఁ
బట్టి కూల్చి యయోధ్యకు వైభవమున
నన్నుఁగొనిపోవ సత్కీర్తి వన్నె కలుగు. 378

గీ. సందియంబగుఁ బావని! సాగరమును
దనర ఋక్ష వానరవరల్ దాటఁగలరె?
రామలక్ష్మణుల్ లంకాపురంబుఁ జేర
వార్ధి లంఘింప సాధ్యమే వారికింక? 379

మ. అనినన్ జానకి తోడనంటె నిటులోయమ్మా! మహావీరుఁడౌ
ఘన సుగ్రీవుని మాటదాటకఁ గపుల్ గార్యంబు సాధింతురీ

వనధిన్ దాటుట యొక్క లెక్కయె. ధరన్ బల్మారులా కాశ వీ
థిని ధైర్యంబునఁ జట్టి వచ్చిరిటు ప్రీతిన్ వాయువేగంబునన్.

గీ. ఆ కపీంద్రుని సన్నిధి యందునున్న
వానరులలో నాకన్న బలము జవము
నధికముగఁ గల్గి వీరులై యలరువార
లెందరో కలరిక నల్పు లెవరు లేరు. 382

మ. పరితాపంబిక నేలనమ్మ జననీ! పాదోధినిన్ దాటి వా
నర వీరుల్ దృటిలోన వచ్చెదరు నీ నాథుండు సౌమిత్రినిన్
వర సుగ్రీవునిఁగూడి రాగ నిటకున్ వామాక్షి! వీక్షించుచున్
బరమానందముఁ బొందు వేళనిక సంప్రాప్తించు శీఘ్రంబునన్.

గీ. వినుమ! ఉదయార్క చంద్రులై వెలుగు వారిఁ
బురుష సింహుల వీరుల భూరి బలుల
రామలక్ష్మణులను నేను క్షేమనిటకు
వీపుపై నుంచుకొంచును వేగఁదెత్తు. 383

గీ. అరయ వీరులును, నఖదంష్ట్రాయుధులును
సింహ శార్దూల విక్రముల్ శిష్టగుణులు
శైల మేఘ సంకాశ ప్రశస్త కపులు
మలయగిరులను దిరుగుచు నలుకనరువ
వినెద వతి శీఘ్రమున వారి స్వనములింక. 384

గీ. అరుల మర్దించు శ్రీరాముఁ డసుర వీరులఁ
దునిమి వనవాసమును మాని యనుజు తోడ
నిన్ను గూడి యయోధ్యకు నేగు మీర

వచ్చి పట్టాభిషిక్తుండౌ ద్వరగ రమణి!
యనుచుఁ బలికితి స్వామి! సీతమ్మ తోడ. 385

గీ. జానకీ వియోగంబున స్వామి! నీవు
పరితపించుట విని శోకభరిత యగుచు
మిగుల విలపింప మైథిలిన్ మెల్ల మెల్లఁ
గూర్మి నోదార్చితినిఁ బ్రియోక్తులను జెప్పి. 386

## మాలిని

జయ జయ రఘు రామా! జానకీ నాథ రామా!
జయ జయ బలభీమా! సత్య సౌశీల్య ధామా!
జయ జయ శుభనామా! శాంతి సౌభాగ్య! శ్యామా!
జయ జయ వర రామా! సౌర వంశాబ్ధి సోమా! 387

# గద్యము

ఇది శ్రీ సీతారామచంద్ర కరుణా కటాక్ష సంప్రాప్త కవిత్వ, హృద్య విద్యా విచిత్ర, ఆపస్తంభ సూత్ర, కౌండిన్యస గోత్ర, పవిత్ర, లక్ష్మి నరసమాంబికా, వేంకయ శర్మ సుపుత్ర దేవులపల్లి వంశ పయః పారావార సంపూర్ణ పూర్ణిమా సుధాకర, సకల గుణ రత్న రత్నాకర, శ్రీభద్రాద్రి శ్రీరామచంద్ర సుప్రభాత, శ్రీశైల మల్లికార్జున శతక, ఆనంద సుధా లహరీ, శ్రీ మదాంధ్ర శివానంద లహరీ, శ్రీ రాఘవేంద్ర సుప్రభాతాది ప్రముఖ సద్గ్రంథ రచనా ప్రసిద్ధ, విద్వజ్జన విధేయ, చెంచు సుబ్బయ శర్మ నామధేయ ప్రణీతం బయిన "శ్రీమద్రామాయణ కథా సుధా లహరి" యను నిర్వచన హృద్యాన వద్య సత్పద్య కావ్యంబునందు సుందర కాండంబు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

# శ్రీ మద్రామాయణ కథా సుధా లహరి

# యుద్ధ కాండ

క౦. శ్రీకర! శుభకర! రఘువర!
కాకుత్స్థ కుమార తిలక! కల్యాణకరా!
సాకేత పురీపాలక!
రాకేందు సమాన వదన! రాజవరేణ్యా! 1

క౦. నారద మౌనీంద్రుండు సీ
తా రామ చరితము భక్తి తత్పరుఁడగుచున్
ధారాళంబుగ నొప్పగు
తీరున వాల్మీకి మునికిఁ దెలిపెను బ్రీతిన్. 2

శా. శ్రీమంతుండగు రామచంద్రుఁడిటులన్ సీతాసతీ క్షేమముల్
ధీమంతుండగు వాయునందనుఁడటన్ దెల్పంగ నాలించి మా
కీ మాన్యుండు మహాను భావుఁడగుగా నీతండు సామాన్యుఁడే
ప్రేమన్ జేసె నసాధ్య మద్భుతముగా విజ్ఞుండు సాధ్యంబుగన్.

సీ. పవన తనయుఁడు కర్తవ్య పాలనమును
సలిపి సుగ్రీవు ఘనకీర్తి జగతిఁ బెంచె
రఘు కులంబునకు నుపకారమును గూర్చెఁ
జెలఁగి ప్రత్యుపకారంబుఁ జేయఁ జాల. 4

గీ. అనుచు రాఘవుఁ డానంద మతిశయింపఁ
గదలి యానంద బాష్పముల్ గనుల జారఁ
బ్రీతి నాలింగనముఁ జేసె విమల చరితు
భక్తిఁ బావని చిత్తంబు పరవశింప. 5

గీ. మౌనముగ నుండి రాముండు మదిని సుదతి
సీతఁ దలచుచు సుగ్రీవుఁ జేరఁ బిలిచి
కదలి లంకఁ జేరంగ నగాధమైన
సాగరంబుండ దాటగ సాధ్య మగునె? 6

గీ. అనుచు రాముండు నిశ్చేష్టుఁ డగుచుఁ బలుకఁ
గపి విభుండుదాసీనతఁ గాంచి రామ
శక్తి సామర్థ్యముల్ గల సద్గుణుఁ డవు
వీర వరుఁడవు శోకంబు విడువు మింక. 7

ఉ. శ్రీరఘురామచంద్ర! స్థిర చిత్తముతోనికఁ గ్రోధమూర్తివై
ధీరత జానకీ సతినిఁ దెచ్చుటకై యిక లెమ్ము రమ్మికన్
వారిధి దాట వానరులు వారధిఁగట్ట సమర్థు లెంతయున్
గోరి ప్రయత్నమున్ సలుపఁ గొబ్బునఁ
గార్యము సాధ్యమయ్యెడున్. 8

గీ. అంత నాంజనేయుఁడు రాము ననునయించి
యటులఁ బ్రోత్సాహ పరుప నా యర్కతనయు
గాంచి యుత్తర ఫల్గుణీ కాంత సీత

జన్మ నక్షత్రమే నేడు సద్దినంబు
శుభ ముహూర్త మారంభింప శుభము గలుగు. 9

సీ. బాలురు వృద్ధులు బలహీనులగు కపుల్
మన వెంట రావలదనుడు మీరు.
కిష్కింధఁ గావంగఁ గీశ వీరుల నిందుఁ
గొందరి నుంచుడి కోర్కె మీర
వానర వీరుల వైళమ తరలించి
సమర సంసిద్ధుల సలుపు డింక
జాగరూకతతోడ శాత్రవ చర్యలఁ
గమనించి ముందు కేగంగ వలయు

గీ. గిరుల వనముల లోయల నరుగునపుడు
కందమూల ఫలంబులఁ గాంచు నపుడు
జలముఁ గొనునప్పు చూడంగ వలయు రిపులఁ
బొంచి యుందురు విషము నందుంచఁ గలరు. 10

గీ. కపుల నందర రావించి కపి వరుండు
లంకపై దండయాత్రకే శంక లేక
వెడల సంసిద్ధులను జేసె విభుఁడు వారి
నెంచి కార్యోన్ముఖులను గావించె నంత. 11

సీ. వసుధ యీనిన యట్లు వానర విస్తార
సేనా సువాహిని చేరి కదలె
నానందమున వారలాకాశ మంటుచు
సింహనాదంబులఁ జేయుచెగిరి

గంతులు వేయుచు వింతగా దూకుచుఁ
గోతి చేష్టలతోడఁగూడి పారఁ
బ్రభు నాజ్ఞ నీలుండు ప్రబలుఁడై యొక లక్ష
సైన్యంబుతో ముందు సాగిపోవ

గీ. వారి వెనువెంటఁ గపి యూథపతులు నడువ
హనుమ శ్రీరాము నంగదుఁ డతని యనుజ
భుజముపై నెత్తుకొంచును బోవ మధ్య
వెనుక జాంబవంతుఁడు గపి విభుఁడు నడువ. 12

గీ. పాదపంబులఁ గూల్చుచుఁ బర్వతములఁ
గొట్టి ముక్కలఁ జేయుచుఁగోతులెల్లఁ
గదలి కోలాహలంబుగఁ గడలిఁ జేర
నరుగుచుండగఁ గలకలం బంత రేగె. 13

గీ. భూమి వ్యోమము నొక్కటా పోల్కి ధూళి
పైకెగసి నిండ నటఁ బ్రబలి ధ్వనులు చెలగ
శుభ నిమిత్తంబులు విజయ సూచకములు
జయము తథ్యమటంచు భూజాని పలికె. 14

గీ. ఎచట నాగక నలసట యేమి లేక
సాగిపోవుచు వానర సైన్య మంత
వార్ధి తీరమున మహేంద్ర పర్వతమును
జేర నీలుండు వేయించె శిబిరములను. 15

ఉ. రావణుతో విభీషణుఁ రాజవరా! కపి వీరు విక్రమం
బీపటు చూచినావు వధియించెను వీరుల నెల్లఁ జాలకన్
దావడిఁగాల్చి బూడిదగ ధ్వంసముఁజేసెను లంక నంతయున్
నీవిక సీత రామునకు నెమ్మి నొసంగుచు మైత్రిఁజూపుమా.

గీ. అనుచుఁ బలికిన రావణుఁ డాగ్రహించి
వాడి బలమెంత? వాడెంత? వాడి సతిని
వాడి కర్పింపగఁ బిరికి వాడనేమి?
యనుచు సేనాధిపతులకు నంతఁ దెలిపి. 17

సీ. అవ్విభీషణుఁ గాంచి దురాత్మ! ఓరి
పగతురుల వద్ద క్రోధ సర్పంబు వద్ద
నెటుల నైనను బ్రీతి జీవింప వచ్చు
వైరి హితమును గోరెడి బంధు జనులఁ
గూడి యుండగ రాదనెఁ గుపితుఁ డగుచు. 18

గీ. రౌద్ర మూర్తియై పలుకంగ రావణుండు
విని విభీషణుఁ డటఁ దన యనుచరులను
నలువురను గొంచు నా మాటఁ దెలియ వీవు
నీ యధర్మము సహియించి నిలువ నిచట. 19

గీ. అని విభీషణుఁ డనుచరు లనుసరింప
సాగి వినువీధిఁ బయనించి జలధి దాటి
కపుల శిబిరంబులను జేరి "కాంత సీత
ధవుని కర్పింపు మనఁ బెడఁ జెవినఁ బెట్ట. 20

గీ. రావణుని వీడి రయమున రామచంద్రు
శరణుఁ గోరంగ వచ్చితే శంకవలదు
విభుని యనుజుండ నేను విభీషణుండ
వేగఁ బతికిఁ దెల్పుడు కపివీరులారా! 21

ఉ. వానర నాథుఁ డంతవిని వారలు రావణగుప్త చారులీ
దానవులున్ రహస్యములఁ దామెఱుగంగనువచ్చి యుందు రెం
తేని విరోధి బంధువుల నెప్పుడు నమ్మగరాదు వీరలన్
బూనిక మాకుఁ బట్టుకొనఁ బోలునటంచును దెల్పతేనికిన్ .22

సీ. వానర నాథుండు వాక్రుచ్చినట్లుగా
వారల బంధింప వలయు ననుచు
వానర వీరులు పల్కంగ వారల
వారించి రాముండు పలికె నిట్లు
మిత్రుఁడై వచ్చిన మేలగు వైర భా
వంబున్న మార్చంగ వలయు మనము
స్వార్థ సిద్ధిఁ గోరి యగ్రజునాశంబు
నాశించి రాఁదగునది నటంచుఁ

గీ. దమ్ములెల్ల భరతుని విధంబుగాను
బుత్రు లందరు నావలెఁ బుడమి యందు
మిత్రు లెల్లరు నీవలె మిత్రవర్య!
ఉందురా నెందయినఁ జూడనో కపీంద్ర! 23

సీ. మారు మాటాడక మర్కట నాథుండు
జని విభీషణు వాని యనుచరులను

రాముని చెంతకు రయముగఁ గొనిరాగఁ
ప్రభు వరుపదముల పయిని వ్రాలి
భక్తి సంప్రార్థించెఁ బాపాత్ముఁడైనట్టి
రావణు తమ్ముండ రామచంద్ర!
వాని దౌష్ట్యంబుల వారించి సైరింపఁ
జాలక నేను రాజ్యంబు వదలి

గీ. యనుచరులఁ గూడి యనుజుల నంత వదలి
తగలి నీదు పదంబులు శరణుఁ గోరి
వచ్చితిని శరణు కరుణావార్ధి! శరణు
శరణు శ్రీరామ! పావన చరణ! శరణు. 24

గీ. అనుచు శరణార్థియగు దనుజాధినాథుఁ
జెంతఁ జేర్చి ప్రసన్నుఁడై చింతఁ దీర్చి
సత్కరించి లంకా విశేషంబు లడిగి
యసుర వీరుల వివరంబు లడిగెఁ బ్రభువు. 25

సీ. ఆనంద బాష్పంబు లంఘ్రుల వర్షింప
వివరించె భక్తి విభీషణుండు
మాయన్న రావణుఁ డతుల పరాక్రమో
పేతుండు ఘనుఁడు త్రిభువనముల మ
హాద్భుత బలవంతుఁ డగు నన్న కుంభక
ర్ణుఁడు గడు సుప్రసిద్ధుండు జగతి
ఇంద్రజిత్తనుపేర నెంతయో కీర్తి మం
తుండయ్యె మేఘనాథుండు చూడ

గీ. రావణుని పుత్రుఁ డాతండు ప్రముఖ శూరుఁ
డా ప్రహస్తుండు వీర సేనాధిపుండు
పరగఁ గైలాసమున మణిభద్రు గెల్చె
నమ్మహోదరాదులు యోధులందుఁ గలరు. 26

గీ. సకల దానవ సైనిక శక్తి విన్న
రాముఁ డంతటఁ బల్కెను రాక్షసేంద్రు
దనుజ వీరుల నందర ధరణిఁ గూల్చి
శీఘ్రముగ లంక కధిపతిఁ జేతు నిన్ను. 27

గీ. అనగ రాముని పదముల నధిక భక్తి
శిరము నుంచి లంక జయింప సీతఁ దేగ
సహాకరించెద ననగ లక్ష్మణుని తోడ
జలధి జలములఁ దెప్పించి జలజ ముఖుఁడు
కపులు చూడ రాజ్యాభిషేకంబు జరిపె. 28

గీ. అబ్ధి నేరీతి దాటెద మనుచుఁ దలచి
కుశలపై మూడు దినములు గూరుచుండి
భావి కార్య మాలోచించి వార్ధి జలము
నింకి పోవంగఁ జేయగా నెంచి మదిని. 29

సీ. ధనువును ధరియించి దశరథ సుతుఁడు బ్ర
హ్మాస్త్రంబు సంధింప నబ్ధి యందు
భీషణ ఘోష వినిపింపగ విడిపోయె
వసుధ శాంతంబుగా వార్ధి తోచె

సాగరుం డరుదెంచి సద్భక్తి మార్గంబు
నీరంబుపైఁ జూప నీలుఁ డచట
వారధి నిర్మింప వాంఛింప రాఘవు
డనుమతిఁ దెలుపగా నతడు చేరి

గీ. "రామ! రామా!" యటంచును రాళ్ళు గిరులు
తెచ్చి పడవేయఁ గవులెల్ల దృఢముగాను
సమము, దీర్ఘంబు, వంద యోజనములున్న
విస్తృతంబగు సేతువు వేగఁగట్టె
నపర విశ్వకర్మయె నీలుఁ డనుచుఁ బొగడ. 30

ఉ. వారధిపై విభీషణుఁడు వారిధి దాటుచు లంకఁజేరియున్
వారధిఁ గాచుచుండగను వానరులెల్లరు సింహనాదముల్
గోరి యొనర్చుచున్ గదలఁ గుంభిని దద్దరిలన్ గడున్
జేరిరి రామలక్ష్మణులు చెల్వగు వేల సువేల శైలమున్. 31

గీ. పవన తనయుఁడా పర్వత వైభవమును
బూర్వ పరిచిత మగుటచేఁ బొగడి దీనిఁ
బిలుతురు త్రికూట మనియెడి పేరుతోడ
ననగ వినుచును ముదమంది యజ్ఞ ముఖుఁడు. 32

ఉ. వానరసేనలా నగముపై విడియంగఁ గపీంద్రుఁ గూడియున్
జానకి నాథుఁడేర్పరిచె సైన్య మహా శిబిరంబు లచ్చటన్
దానవభర్త వారల విధంబెరుగన్ శుక సారణాఖ్యులన్
వానరసేన చెంత కటుఁబంపె నమాత్యుల గూఢచారులన్.

ఉ. వారలు వానరాకృతుల వానర వాహినిఁ జేరి చూచుచున్
దారుల దాగి దాగి చని దగ్గరనుం విభీషణుం డటన్
జారులటంచు గుర్తెరిగి చయ్యన రాముని యొద్దఁ జేర్చినన్
వారలఁజూచి నవ్వి గుణవంతుఁడు రాముఁడు పల్కెనిట్టులన్.

ఉ. మీరిక మా బలంబులను మెల్లగఁ జూడగవచ్చు సర్వమున్
దీరికగాఁ బురిన్ బతికిఁ దెల్పగవచ్చు రహస్య మిందులో
వేరుగ నేమిలేదు రఘువీరు శరంబులు రేపు దైత్యులన్
బోరున వచ్చి గ్రుచ్చుకొను బొండన రావణుఁ జేరి చెప్పినన్.

సీ. శుక సారణులు పోయి సకలంబు వివరించి
వైరులఁ జూపించి పలికిరిటుల
నాశైల గాత్రుండు హనుమంతుఁ డాతండు
ధరనిల్చె మత్తమాతంగ మనగ
శౌర్య ధైర్య స్థైర్య సాహసోపేతుండు
రాముండు వానికిఁ బ్రక్క నుండెఁ
గాంచన వర్ణుఁడు గమనీయ గాత్రుండు
లక్ష్మణాఖ్యుఁడు శుభ లక్షణుండు

గీ. వెనుక నా ప్రక్కనుండె విభీషణుండు
దీవి హిమగిరి సముఁడు సుగ్రీవుఁ డతడు
ప్రముఖుఁ డంగదుఁ డాతండు వాలి సుతుఁడు
ప్రబల వానర వాహినా పయిని నుండె.

వారు వైరులఁ గీర్తింప భగ్నమనుచు
నుండి నాకడ నింక మీరుండ వలదు
మొగముఁ జూపకు డిప్పుడు మూర్ఖులార!
పొండు పొండన వారలు పోయిరపుడు. 37

చారులటు వచ్చి రాముని సైన్య శక్తిఁ
దెలుపఁ దల్లియు మామయుఁ దెలివి కలిగి
యింకనైనను సీత నర్పింపు మనగ
నరుల కడఁ దల వంచ నేననుచుఁ బలికె. 38

గీ. చెలగి చతురంగ బలముల సిద్ధ పఱచి
పురమునకు నాల్గువైపులఁబోరు సల్ప
వీర యోధుల నియమించి వీరవరుఁడు
యుద్ధ మొనరింప నంత సంసిద్ధుఁ డయ్యె. 39

సీ. శ్రీరామ చంద్రుండు సేనను విభజించె
నాల్గు దళములుగ నయముగాను
దాను లక్ష్మణుఁడును దగ విభీషణుఁడును
వాని యనుచరులౌ దానవులును
మానవాకృతి నుండ వానరాకృతిలోన
మిగిలిన సైనికుల్ మేల్మినుండ
వారి నాజ్ఞాపించి చేరి సువేలాద్రి
శిఖరంబు లంకలో సేనఁగాంచి

గీ. కోట గోడల మధ్యన గోడలనగ
బారులును దీర్చి నిలుచున్న వారి నరసి

శుభ ముహూర్తంబునను సేనఁ జుట్టఁగదలి
రాగ లంకపై దండెత్తె రఘువరుండు. 40

సీ. రాజ ధర్మానుసారంబు రాజులు సమ
రంబుఁ గావింప శాత్రవుల ముందు
పిలుచుట తగునంచుఁ బిలువంగ నంగదు
దైత్యేంద్రు కడకు దూతగను బంపె
"జానకి నర్పించి సద్భక్తి శరణంబుఁ
గోరుటే మార్గంబు కుమతికింక
నటులఁ గాదేని సంహార మొనర్చి వా
రల విభీషణు నేను ప్రభువుఁ జేతు"

గీ. ననుచుఁ దెల్పి రమ్మనగ నాయంగదుండు
వేగ వినువీథిఁ బయనించి భీతిఁ గొలుప
దనుజనాథుని సభలోన ధర్మమూర్తి
భవ్య సందేశమును దెల్పెఁ బ్రాజ్ఞుఁ డగుచు. 41

గీ. సీత నర్పించి భక్తితోఁ జేరి రాము
శరణుఁ గోరుము కారుణ్య జలధి యతడు
ప్రాణములపైని యాశయే పగిది నున్న
నిన్ను మన్నించు రావణా! నెమ్మితోడ. 42

గీ. అనుచుఁ బలికిన యంగదు నసుర విభుఁడు
క్రోధమున రక్తనేత్రుఁడై గ్రుడ్ల నురిమి
చూచుచును బండ్లు కొఱుకుచు లేచి వీని
పట్టి బంధింపు డంచును బలుక నపుడు. 43

చ. దనుజులు నల్వురుద్ధతినిఁ దాకుచు నంగదుఁబట్టగా నతం
డనుపమ విక్రముం డగుచు నంబరవీధినిఁ బైకి లేచియున్
ఘనమగు ముష్టిఘాతముల గర్వమణంచియుఁ గూలఁదన్ని తా
ననువుగ సౌధశృంగమును నంతటఁ ద్రుంచి పడంగ వేసినన్.

అదియు రావణుపైఁ బడ నసుర వరుఁడు
దిమ్మ తిరిగియు నేలపై దిటవుఁ దప్పి
పడగ నంగదుఁ డసురేంద్రుఁ బరిహసించి
విభుని కడకేగి వివరించె విషయమంత. 45

అంగదుని పల్కులాలించి యాగ్రహించి
సీత దుస్థితి కెంతయుఁ జింత చేసి
యుద్ధ మొనరింప విభుఁడు సంసిద్ధుఁ డగుచు
నదిరిపడ ధనుష్టంకారమంత సలిపె. 46

శంఖనాదంబుల సంగ్రామ సంరంభ
మున్ దెల్పిరా కపి ముఖ్యులెల్ల
రామలక్ష్మణ కపి రాజేంద్రులకు జయ
ము విజయం బను రవంబులు సెలంగ
నొక్కొక్క ద్వారంబు నొద్దను గోటి క
పీంద్రులు గదలి దండెత్తి నిలువ
శైల మంతయు నిండి జలధి పర్యంతమా
వానరుల్ వారధి పైన నిలువ

గీ. రాముఁ డొనరించినట్టి జ్యారవము వినుచుఁ
గపుల కోలాహలంబును గనుచు వగచి
యాప్తులను మంత్రివరుల సేనాధిపతులఁ
బిలిచి సమర ప్రయత్నముల్ సలుపు డనిన. 47

సీ. రాక్షసేంద్రుని యాజ్ఞ రణభేరు లటు మ్రోఁగ
సంసిద్ధులైరి రాక్షసగణంబు
రథనేమి రవములు రాణువ స్వనములు
గజ బృంహితము లశ్వగజపు హేష
లంతట వ్యాపింప నంఘ్రి ఘట్టనముల
బహు వర్ణ రజమంతఁ బయికి లేచెఁ
బుర బాహ్య భాగంబు గిరివన మధ్యంబు
రణభూమి యయ్యె వారలకుఁ జూడ

గీ. గదలు, పరిఘలు బాణముల్ ఖడ్గములను
గొనుచు యుద్ధంబు సలుపంగ దనుజు లచటఁ
గపులు పాషాణ శైల వృక్షములఁ బట్టి
విసరుచు రణంబుఁ జేసిరి భీతి గొలుప.

సీ. వానర దానవ సేనలు మార్కొని
బవరంబు సల్పిరి భయము గొలుప
రాక్షస వీరుల రథములఁ గపివరుల్
ధరఁ గూల్చి వేసిరి గిరుల విసరి
వారువంబుల నంతఁ బాదపంబుల మోది
చంపిరి కీశులు శౌర్య మొప్ప

దనుజుల గజములఁ దాకఁ బాషాణముల్
రువ్వుచుఁ జదిమిరాక్రోశమునను

గీ. కాలి నడకల వచ్చు రక్కసుల నంతఁ
గపులు లంఘించి పట్టుచుఁ గఱచి చఱచి
విఱచి వంచి ముంచి నుఱచి పిలిచి చీల్చి
కలచి కూల్చి రేఱులుగ రక్తంబు పార. 49

గీ. అంత సూర్యాస్తమయమైన నాగ కింక
రణము ఘోరమై యది కాలరాత్రి యయ్యె
రామలక్ష్మణు లరులపై రావణి యును
వానగాలపైన శరముల వానవోలె
ముంచి కురిపించి నిలిచిరి పూన్కితోడ. 50

సీ. శరములఁ గుప్పించి శౌర్యంబుఁ జూపించి
కపులను బాధింపఁ గనలి యంత
మేఘనాధుని తేరు మేదినిపైఁ గూల
బండరాళ్ళ విసరె వాలి సుతుఁడు
రావణి యాకాశ మందదృశ్యుఁ డగుచు
మాయాంబు దంబుల మాటు నుండి
వాడి బాణంబుల వర్షంబుఁ గురిపించె
రామలక్ష్మణులపై భ్రాంతిఁగొలుప

గీ. రాముఁ డటుఁ ద్రుంచె వాని నారాచముల
గగన మంతటఁ దానొచుఁ గపులఁ గూల్చె

నాహావమున హాహా కార మపుడు లేవ
నెంతొ వేధించె వారల నింద్రజిత్తు. 51

ఉ. పాయక రామలక్ష్మణులపైఁ దనుజేంద్ర తనూజుఁడుద్ధతిన్
వేయగ నాగపాశమును వీర కుమారులు పాశబద్ధులై
పాయుచుఁ జేతనత్వమును వ్రాలిరి ధారుణి వానరోత్తముల్
ధీయుతుఁడౌ విభీషణుఁడు దివ్యగుణాత్ములఁగాంచి యేడ్వగన్.

గీ. రామలక్ష్మణు లిరువురు రణమునందు
నిహతులైరంచు దనుజులు నింగిఁదాక
నెగిరి గంతులు వేయంగ నింద్రజిత్తు
కలచి కపి యూథపతులను గాయపఱచి. 53

గీ. తండ్రి కడకేగి వేగ నుత్సాహ మొప్ప
రాముఁడును లక్ష్మణుండును రణమునందు
మడిసి రంచును దెలుపంగ మదినిఁ బొంగి
తనయుఁ గౌగిట నలమెను దనుజ విభుఁడు. 54

ఉ. వీరుఁడు మేఘనాథుఁడని విక్రమ మొప్పగ రాము లక్ష్మణున్
బోర నొకండె కూల్చెఁ గపి ముఖ్యుల మూర్ఛఁబడంగఁ జేసెనీ
ధీరుఁడు శూరుఁడంచుఁ బురిఁ దెల్పగ వేగగఁ జాటఁబంపుచున్
ధారుణి పుత్రికిన్ మఱదిఁ దత్పతిఁ జూపుడటంచుఁ బంపినన్. 55

గీ. దానవాంగన లరుదెంచి ధరణి సుతను
గొంచుఁ బుష్పక మందునఁ గూరుచుండఁ

బెట్టుకొని పోయి చూపిరి విభుం[illegible]
సమర భూమినిఁ బడి యుండె చచ్చి [illegible] 56

గీ. చూచి యుల్లము ఝల్లన సుదతి సీత
వివశ యగుచును బడి లేచి విభునిఁగాంచి
ఏడ్చి ఏడ్చి నావలన నీకిట్టి స్థితియుఁ
గలిగె హా రామ! ప్రాణేశ! కనుమటంచు. 57

గీ. శోక సాగరమగ్నయౌ సుదతినంతఁ
త్రిజట యోదార్చి నీ పతి దేవుఁ [illegible]
బ్రతికి యున్నాడు పుష్పక వాహనంబు
నిన్ను భరియించు కతమున నిక్కమమ్మ. 58

గీ. మఱది ముఖకాంతి తగ్గదు ధరణి తనయ!
జీవితుం డాతఁడోయమ్మ! చింతవలదు
శోకమును మానుమంచు నశోకవనికిఁ
జేర్చె సీతను దానవ స్త్రీలతోడ. 59

కం. వానర వీరులు రాముని
వాని సహోదరునిఁగాంచి వగచుచు నుం[illegible]
డానటుఁ జూచుచుఁ బావని
పూనికఁ గ్రోధంబు తోడ ముం[illegible] 60

గీ. తిన్నగా రాముఁ డించుకఁ దెప్పిరిల్లి
ప్రక్క మూర్ఛిల్లి సౌమిత్రి పడుట నెఱిఁగి

"సీత వంటి సతియు నాకుఁ జిక్క వచ్చు
ధరణి నీ వంటి తమ్ముఁడు దొరకఁ గలడె? 61

గీ. సకల సుఖములఁ ద్యజియించి సతిని విడిచి
వచ్చితివి నీవు నా వెంట వనములరును
వచ్చెదను నేను ప్రాణముల్ వదలి యిచట
వేగ పరలోకమునకు నీవెంట నుండ. 62

చం. అని విలపించుచున్ మరలి యర్క తనూజునిఁగాంచి మిత్రమా
యనుజుఁడు లేనిచో నిలువ నంతయు శూన్యము లంక గెల్వగా
మనమున నాశ లేదనిని మానుఁడు పొండిక మీరు వెన్కకున్
దనుజ పురాధినాథునిగఁ దాల్మి విభీషణునెట్లు నిల్పెదో? 63

గీ. అనుచుఁ జింతాకుల స్వాంతుఁ డయిన రాముఁ
గాంచి మిగుల శోకించుచున్ గపి విభుండు
చేర్చు మింక కిష్కింధ సుషేణ! వీరి
దనుజులను జంపి కొనివత్తు ధరణి సుతను. 64

గీ. అని కపీంద్రుఁడు పల్కంగ నపుడు వాయు
వేగమున వచ్చె నాకాశ వీధి నుండి
వైనతేయుండు దృటిలోన వదలిపోయె
నంత నాగాస్త్ర బంధంబు అబ్బురముగ. 65

సీ. అమృత శీకరంబులఁజల్ల నతడు మునుపు
సమరమునఁ జచ్చిన కపులు చక్కగాను

నిదుర లేచిన రీతిని నిలిచి బ్రతుక
రామలక్ష్మణుల్ పొగడ నా ప్రబలుఁడరిగె. 66

గీ. గరుఁడుఁడరుగంగ నటనుండి గగన వీథి
దశదిశాంతరాళంబులు తాకి నిండ
నార్చి భేరీ మృదంగ భయంకరోరు
రవములు సెలంగఁ గపు లెల్ల రణ మొనర్ప. 67

సీ. ప్రాకార కుడ్యముల్ ప్రాకుచుఁ బై కెక్కి
గవనుల పై దూకి క్రమ్ముకొనుచు
సమర సన్నద్ధులై సంచరించుచు నార్వ
రావణుం డాలించి రాత్రి వేళఁ
జారులు దెలుపంగ సర్వంబుఁ దానెర్గి
రామలక్ష్మణులు సుప్రాణులనుచు
శాత్రవుల జయింప సైన్యాధినాథుగా
ధూమ్రాక్షు నంపనా దోర్బలుండు

గీ. దనుజ యోధులతోఁ గూడి తరలివచ్చి
కపులఁ గాలాభ్రభవమౌ రీతిఁ గలనఁదాక
మారుతాత్మజుఁ డసురుల మట్టుపెట్టి
చేరి ధూమ్రాక్షుఁ జంపంగ సేన పారె. 68

గీ. సమర మందు ధూమ్రాక్షుండు చచ్చె ననుచు
నసుర నాథుండు వినుచు మహాగ్రహమున
వజ్ర దంష్ట్రునిఁ బంప వేవచ్చె నతడ
పార వివిధ బలంబులు ప్రకర రాగ. 69

సీ. వజ్ర దంష్ట్రుండంత వానర బలముల
శూర సేనలఁ గూడి చుట్టుముట్టె
చండ తరోద్దండ సాయకంబుల
వనచర వీరుల వసుధఁ గూల్చ
తరులతో శిలలతో గిరులతో దనుజుల
గపివరుల్ చెండాడి గండడంచ
నంగదుండది గాంచి యసురుని యరదంబు
గరముల విసరుచు ధరణిఁ గొట్టె

గీ. వసుధ పైఁ బడి యెగిరెడి బంతి వోలె
నసురుఁ డంతట లంఘించి యా కపీంద్రు
ఖడ్గమునఁ జంపఁ బోవంగ కరము విఱిచి
పెరికి వజ్ర దంష్ట్రునిఁ ద్రుంచె వీరవరుఁడు. 70

మ. దనుజేంద్రుండపుడాగ్రహించిరణ విద్యా ప్రౌఢ శౌర్యోజ్వలున్
ఘను నత్యుగ్రునకంపనున్ బనుప సంగ్రామంబు సల్పంగ వేఁ
జని సైన్యంబులఁగూడి వానరులతో సంరంభియై పోరగన్
హనుమంతుం డెదిరించి నిల్చెనని రౌద్రాకార మొప్పారగన్

గీ. ప్రౌఢి దానవుఁ డుగ్ర శరంబు లాజి
వానరుల పైన వేయుచుఁ బవన తనయుఁ
గాంచి మార్కొను గిరులతోఁ కపివరుండు
గొట్టి సాలంబుతో మోది కూల్చె వాని. 72

గీ. అరిదులకు రాక్షసేశ్వరుఁ డాగ్రహించి
యంపెఁ బ్రబలుఁ బ్రధాన సేనాధినాథు
నాప్రహస్తుఁ గుంభహను, నరాంతకులును
మరి మహా నాథుఁడును వెంటఁ దరలి రాఁగ. 73

సీ. ఆప్రహస్తుని వెంట నార్భాట మొప్పంగఁ
జతురంగ బలములు సాగి నడువ
దుంధుభి ధ్వానముల్ దుములంబుగా మ్రోగి
వేవేగ దిక్కులు పిక్కటిల్ల
దానవ సేనల ధైర్యంబుతో నిల్పి
నీలుండు రుద్రుఁడై నిగిడిపోర
వానర వీరులు ప్రాణభీతినిఁ దిర్గి
బుద్ధిగాఁగాళ్ళకు బుద్ధిఁ జెప్పఁ

గీ. కపుల దుస్థితి కెంతయుఁ గలతఁ జెంది
నీలుఁడాప్రహస్తుని పైకి నేర్పుతోడ
వేగ లంఘించి ధనువును విఱిచి పట్టి
హయములను గూల్ప నలిగి ప్రహస్తుఁ డంత. 74

గీ. ముసలమును గొంచు నీలుని మోదనతడు
వృక్షమును బట్టి వానిని విఱుగఁ బాదె
దంద్వ యుద్ధంబు నందున వారు పోరి
యలసి సొలసిరి రక్తధారాంగులగుచు. 75

కం. వానర వీరుఁడు నీలుఁడు
దానవ సేనాధినాథు ధరణీ ధరమున్

బూని బలంబున విసరగ
మేనంతయు ముక్కలగుచు మేదినిఁ గూలెన్. 76

గీ. అసుర వీరులు హతశేషులైన వారు
పారి సర్వంబు దానవ పతికిఁ దెలుప
దిక్పతుల గెల్చినట్టి యీ ధీరవరుఁడు
కోతి మూకలచే భువిఁగూలె ననుచు. 77

గీ. ఆత్మఁ జింతించి సేన నాయత్తపఱచి
యుద్ధ సన్నద్ధుఁడై తానె యోధవరులఁ
గూడి యరదము పైనెక్కి కుపితుఁ డగుచు
రాగ నా విభీషణుఁగాంచి రఘువరుండు. 78

గీ. "మామమా! యిటు వచ్చు శూరులెవరో?
వెంట నరుదెంచు చతురంగ విపుల బలము
వేగ వివరింపు మెవరిదో విమతులెవరో?"
అనఁగఁ దెల్పె విభీషణుఁ డధిక భక్తి. 79

సీ. సింహ ధ్వజంబుతోఁ జెలగువాఁడా దైత్య
నాథసుతుఁడు మేఘ నాథుఁ డరయ
నతికాయుఁ డాప్రక్క నలరారు శూరుండు
విక్రమోపేతుండు వీరవరుఁడు
వృషభంబు పైనెక్కి వేడ్కఁ ద్రిశూలంబుఁ
ద్రిప్పువాఁడు ఘనుఁడు త్రిశిరుఁ డతడు

మాతంగ మెక్కి తామత్తుఁడై సింహ నా
దముతోఁ గదలు సహోదరుఁడు వాఁడు

గీ. వ్యాఘ్ర శకటంబువాఁడు దేవాంతకుండు
దివ్య రథమెక్కి భాస్కర దీప్తితోడ
ఘన హిమాచల సువిశాల కాయుఁడడుగొ
ప్రళయ కాలోగ్రుఁడై వచ్చె రావణుండు. 80

శా. శ్రీరాముం డసురేంద్రుఁగాంచి మదిలోఁ జింతించె నీరీతిగన్
"వీరుండీతని తేజమౌర! ఘనమౌ విభ్రాజితంబైన యీ
ధీరాగ్రేసరు వక్త్రి మద్భుతము మూర్తిన్
జూడ శక్యంబె? యీ
వీరున్ గెల్చుటె గొప్ప నాకు సరియౌ వీరుండు పోరాడగన్.

సీ. అసురాధిపతితోడ నాహవ మొనరింప
ధనువుల శరములఁ దనరఁదాల్చి
రామలక్ష్మణు లుండ రావణుఁ డరుదెంచి
యరి సేన పైఁబడి యాగ్రహమునఁ
గపిరాజు పైనొక్క బాణంబు వేసియుఁ
గాయంబు నంతను గాయపఱుప
నదిగాంచి వానరు లందరు పై దూక
బాణ వర్షముతోడ వారి నాపె

గీ. దైత్య నాథుని ధాటికిఁ దాళలేక
త్రాహి త్రాహి యటంచు దల్లడిల్లి

పారఁ గపివీరు లెల్లరు పవన సుతుఁడు
సింహనాదంబు జేయుచుఁ జేరి యగుట. 82

గీ. పంక్తి కంధరుని రథము పైకి నురికి
ప్రౌఢిఁ బిడికట రావణుఁ బట్టి గ్రుద్ద
యరద మదరంగ బడిపోయె నాక్షణంబ
దిమ్మ తిరుగంగ లేచియుఁ దిరిగి పడుచు. 83

గీ. ముష్టి ఘాతంబుతో వాయు పుత్రుఁ బొడిచె
మూర్ఛ నొందంగ నాతండు ముందు కేగి
చండతర కాండ మొక్క శౌర్య మొప్ప
బహుబలుఁడగు నీలుని పైని వేసె. 84

గీ. నీలుఁ డంతట మూర్ఛిల్లి నేల వ్రాల
వరుసఁ గపి యూధానాథులపైని గాల్చి
వానరులఁబట్టి దునుమాడి పౌరుషమున
రణము గావించె నుగ్రుఁడై రావణుండు. 85

ఉ. వానర వీరులిట్లు భువి వ్రాలగఁ జింతిలి లక్ష్మణుండు దా
దాన నాథుపైఁ గినిసి తల్లడమందగఁ గ్రూర బాణముల్
మానుగ వేయ రావణుఁ మాంక్కొనిపోరగ విల్లుఁ ద్రుంచినన్
దానటు త్రిప్పివైచె నొక తాప ధురీణ మహోగ్ర శక్తినిన్.

గీ. అమ్మహా శక్తి వక్షంబునందుఁ దగిలి
గాయ మొనరింపఁ జాపంబుఁ జేయిజార

మూర్ఛితుండయి పడెనడిఁ బుడమి పయిఁ
కపులు విలపింప రాముండు గలతఁ జెంద. 87

సీ. రావణుం డంత మునముతో రథము దిగుచు
వానిఁ గొని పోవ నరుదెంచి పట్టి యెత్తఁ
బోయి విఫలుఁడై పోవ నా వాయు సుతుఁడు
వానిఁ గ్రుద్ది యాలక్ష్మణుఁ బట్టుకొనుచు
మోసుకొని పోయి రాముని మ్రోల దించె. 88

సీ. వివశుఁడై పడియున్న యా వీరవరుని
వీడి రావణుఁ జేరెను వేగశక్తి
రథముపై నెక్కి కపులతో రణము సలుప
నార్చుచును వచ్చు దశకంఠు నరసి విభుఁడు. 89

సీ. ఎదుట సౌమిత్రి దుస్థితి కెంతొ వగచి
వచ్చు రావణుఁ గాంచి నీ పాప మింక
పండె నంచును భగన మండి పడుచు
నధమ! విడువనిన్ బ్రహ్మాదు లడ్డు పడిన. 90

చ. అనుచు సమీర పుత్రుని భుజాగ్రము లందునఁ గూరుచుండియున్
ఘనుఁడగు రావణుం డసుర కాంతునిఁ జేరఁగ రావణుండు చ
య్యన నిశితాంబకంబుల మహోత్కటి మారుతి పైన వేసినన్
దనువున రక్త మేరులయి ధారలు గట్టిన నిల్చె ధీరుఁడై. 91

చం. అరదము ముందుకున్ నడిపి యయ్యసురేశ్వరుఁ డుగ్రమూర్తియై
శరములఁ గప్పె రాఘవుని సాహస మొప్పగ రామభద్రుఁడా
యరి విశిఖంబులన్ దునిమి యంతఁ గిరీటముఁ
జాపముఁ దద్ధ్వజంబునున్
నిరుపమ విక్రమంబెసగ నేర్పుగఁ గూల్చెను సాయకంబులన్.

గీ. విశిఖములఁ గొట్టి యరదంబు విఱిచి విఱిచి
క్రుద్ధుఁడై వాని శరముల గ్రుచ్చి గ్రుచ్చి
చెలఁగి యొడలెల్ల జల్లెడఁ జేసి చేసి
రాక్షసేశ్వరు నోడించె రాఘవుండు. 93

ఉ. రావణుఁ గాంచి రాఘవుఁడు రాక్షస రాజ! పరాక్రమంబుతో
నీ విటుఁబోరి యోడి యిట నిల్వఁగ దేల? ధ్వజంబు గూలెగా!
నీ విలు విర్గె నీవలసి నేర్పుగ యుద్ధముఁ జేయఁ జాలవ
య్యా! వడిఁబోయి రమ్ము! దనుజాధిప!
నిన్నికఁ జంప నిప్పుడున్. 94

గీ. రాఘవుని తోడఁ బోరాడి రాక్షసేంద్రుఁ
డోడి పాఱుచు నుండఁగ నొక్క రీతి
నాగుమాగు మటంచును సపహాసించి
ఫక్కుమని నవ్వి కపులెల్ల వెక్కిరింప. 95

గీ. లజ్జతోఁ ఖిన్నుఁడై వేగ లంక కేగి
యాత్మ విశ్వాస మడుగంట నసుర నాథు

డధిక బలవంతుఁడై పట్టి యనుజు వీరుఁ
గుంభకర్ణునిఁ బిలువంగఁగోరి యపుడు. 96

గీ. మంత్రులను బంప వారలు మరలి వాని
శయన మందిరమున కేగి శ్రమను బొంది
నిదుర లేపి తిండిఁ గడుపునిండఁ బెట్టి
కల్లు ద్రాపంగ వాడటు కదలి వచ్చె. 97

ఉ. వచ్చియు మ్రొక్కి యన్నకటు "వానర సేనలఁగూడి రాముఁడే
వచ్చె రణంబు సల్ప"నని భ్రాతయుఁదెల్ప నెఱింగియంతయున్
జెచ్చెరఁబోయి రాఘవుని సేనలఁగూల్చెదనింక నీవనన్
మెచ్చగ నంచుఁ బల్కి మది మెచ్చుచుఁ
బంపెను వానిఁ బోరకన్. 98

సీ. కల్లోలితంబగు కడలివోలె నతండు
సింహనాదంబును జేయుచుండ
వికృతమౌ రూపంబు వీక్షించి కపులెల్ల
భయమున రయమునఁ బారుచుండ
వానర సేనల పై దూకి వారల
నూచకోతగఁ గోయుచుండఁ జూచి
యంగదుఁ డా నీలుఁ డాంజనేయుఁడు వాని
నాపగాలేకఁ బోరాడి యోడఁ

గీ. గాంచి సుగ్రీవుఁ డెదిరించి గాయపడగ
వాయు తనయుండు శూలంబుఁ బట్టి విఱచ
ముద్గరంబును జేఁబూని ముందునున్న
యనుగు దమ్ముని గాంచి యాయసురవరుఁడు. 99

గీ. "బ్రతుకఁ దలచిన నిలువకఁ బారిపొమ్ము!
పొమ్ము నేను క్రోధావేశ పూరితుండ
ననుజుఁడవు నిన్ను వధియింప ననుచఁ బలుక
వెడలెఁ గన్నీళ్ళు కార విభీషణుండు. 100

ఉ. పోరటు సాగ ఘోరమయి పోవుచు ముందుకుఁ గుంభకర్ణుఁడా
శ్రీరఘురాముఁగాంచి యికఁ జేయుము యుద్ధము విక్రమంబునున్
ధీరతఁ జూపుమా! యనుచుఁ దెల్పఁగ వాడి శిలీముఖంబులన్
వీరవరుండు రాఘవుఁడు వేయగ నాపెను ముద్గరంబునన్. 101

గీ. రామచంద్రుండు వాని దోర్దండములను
ధరను గూలగ ఖండింపఁ దన్ని త్రొక్కి
కపుల మర్దింపగా వాని కాళ్ళు నరికె
మ్రింగ నోరంతఁ దెఱచిన మేటి దనుజు
శిరము నింద్రాస్త్రమునఁ దున్మె సురలు పొగడ. 102

గీ. రక్కసుల సేన యఱచుచు నొక్క పెట్టు
వదలి రణరంగమును వేగఁ బారి పురినిఁ
జేరి దనుజేంద్రునకు నంతఁ జెప్ప నతఁడు
వానిఁ దలచుచు వాపోయె వసుధ దొరలి. 103

గీ. అంతనోదార్చ మంత్రులా యసుర విభుని
దుఃఖమంతయుఁ గ్రోధమై తోఁచ మదిని
నా మహోదయు నతికాయు నసురుఁ ద్రిశిరు
వేగ దేవాంతకాదులఁ బిలువఁ బనిచి. 104

గీ. సమర మొనరింపఁ బంపగా సాహసమున
నంగదుండు నరాంతకు ననిలసుతుఁడు
ప్రబలు దేవాంతకునిఁ జంపఁ బయికిఁ బోర
వచ్చు త్రిశిరునిఁ బావని వసుధఁ గూల్చె. 105

మ. అతికాయుం డతి దర్ప మొప్పఁ గపి సంహారంబుఁగావించుచున్
ధృతితో యుద్ధ మొనర్చుచున్ గపలి యూ
ధీరాత్ములన్ జేరియున్
ప్రతినల్ వల్కుచుఁ బోరరమ్మనుచు నారాచంబులన్ వేయగాఁ
ప్రతి బాణంబును ద్రుంచి లక్ష్మణుఁడు
దా బ్రహ్మాస్త్రమున్ వేసినన్. 106

గీ. శిరము దెగి యతికాయుండు ధరను గూలె
నస్త్ర శస్త్రంబులన్ వీడి యసుర సేన
పారిపోవంగ దానవ ప్రముఖులెల్ల
రణమునన్ జావ విలపించె రావణుండు. 107

చం. జనకునిఁగాంచి మ్రొక్కిడి చంపగ వైరుల మేఘనాథుఁడున్
మునుహవనంబుఁజేసి తగఁబూజలుసల్పియు శస్త్రముల్ వెసన్
దన పరమాస్త్రముల్ గొనుచుఁదాఁజని
పోరగఁ దండ్రి యానతిన్
వనచర సేనపై విశిఖ వర్షమునున్ గురిపించె నంతటన్. 108

గీ. వానరులు పోరఁజాలకఁ బారిపోయి
గుహల దాగుచు నిలువగఁ గోటరములఁ

గానుపింపకఁ గపులను గాయపఱచె
ముప్పు తిప్పలు పెట్టుచు మూడు చెఱువు
లందు నీళ్ళు ద్రాగించె నా యసురవరుఁడు. 109

గీ. రామలక్ష్మణుల పయిని రావణియును
వేయ బ్రహ్మాస్త్రమున్ వారు వివశు లగుచు
మూర్ఛపోవంగ ముదమునఁ బురికి వెడలె
విజయ గర్వంబుతో సేన వెంటరాగ. 110

గీ. వానరులు చచ్చి గుట్టలై పడిరి నాఁడు
ప్రముఖ వీరులు మూర్ఛిల్లఁ బవనసుతుఁడు
రాక్షసేంద్రుని యనుజుండు రాగ వెంట
దీపికలఁ గొంచు వెదకిరి తిరిగి కపుల. 111

సీ. నేత్రంబులన్ మూసి నేలపై మూల్గుచు
బాధపడెడి జాంబవంతుఁ గాంచి
వందన మొనరింప స్వరమును గుర్తించి
యా విభీషణు తోడ హనుమ నడిగి
యతఁడొక్కఁడే చాలు నసురుల గెలువంగ
నని పల్కఁ మ్రొక్కె నాయనిలసుతుఁడు
వానిని దీవించి వానర సేనల
రక్షింప హిమగిరి రయముగాను

గీ. పొమ్ము దివ్యౌషధంబులఁ దెమ్ము వేగ
నచట ద్రోణాద్రిపై నుండు ననుచుఁ దెలుప

వెడలి మొరసెడి వేళ్ళుండ వేగగిరినిఁ
బెళ్ళగించియుఁ గొని వచ్చె వీరహనుమ. 112

గీ. భవ్య దివ్యౌషధ ప్రభావంబు చేత
రామలక్ష్మణుల్ వానర ప్రముఖులెల్ల
ప్రమద మందుచు నారోగ్యవంతులైరి
లేచిరా కపుల్ నిద్దుర లేచునట్లు. 113

సీ. ఆ రాత్రి సుగ్రీవుఁ డందరఁ గపుల వే
దండెత్తి లంకపైఁ బొండనంగఁ
గందకంబులను ప్రాకారంబులను దాటి
కోటలోపలి కేగి కోతులెల్లఁ
గొరువుల ధరియించి పురమంతఁ గాల్చగాఁ
గోలాహలంబయ్యెఁ గోటలోన
నిదురించు రక్కసుల్ నెమ్మది మేల్కొని
యాశ్చర్య మందగ నసుర విభుఁడు

గీ. కుంభకర్ణుని పుత్రులఁ గోరి పంపె
నపుడు కుంభ నికుంభుల నధిక బలుల
వానరులతోడఁ బోరాడ వనచరులును
బెనగి చంపంగఁ బీనుంగు పెంటయయ్యె. 114

చం. అరదము లన్నిటన్ విఱిచి యల్లై గజాశ్వము లెల్లఁ జంపి వా
నరవర వీరులున్ రిపుల నాశనమున్ సలుపంగ నంత భీ
కరమయి పోరుసాగెఁ గపికాంతుఁడు గుంభుని వాయుపుత్రుఁడా
యరిని నికుంభునిన్ దునిమి రప్పుడు నిర్జరు లెల్ల మెచ్చగన్.

గీ. ఖరుని పుత్రుని మకరాక్షుఁగదనమునకు
దైత్యనాథుండు పంపనా దైత్యవరుఁడు
వెడలి తన తండ్రిఁ జంపిన వీరు రాము
ఘనత వధియించి పగఁ దీర్చు కొనగఁదలచె. 116

గీ. అసురుఁ డసుదెంచి శ్రీరాము నంబకములఁ
గొట్ట శ్రీరాముఁ డుగ్రుఁడై కోలలన్ని
మధ్యనే త్రుంచి యాగ్నేయ మహితమైన
యస్త్రమును వేయ దానవుఁ డవనిఁగూలె. 117

సీ. రణరంగమును వీడి రాక్షసుల్ పారిరి
పిక్కబలముఁ జూపి వెరచి వేగ
యజ్ఞంబు సల్పి శస్త్రాస్త్రంబులన్ గొల్చి
మేఘనాథుఁడు వచ్చి మింట నిలిచెఁ
గనుపింప కుండగ దనుజేంద్ర తనయుండు
మాయతో ఘోర సమర మొనర్ప
వివిధ శస్త్రాస్త్రముల్ వేయుచుఁ గపులను
బాధింప రాముండు భగ్గుమనుచు

గీ. మండిపడి వేసె వానిపై మహితమైన
యొక్క దివ్యాస్త్రమున్ దేరు ముక్కలయ్యె
బురికి నేగి మాయా సీత నరయ నొకతెఁ
దెచ్చి వధియించె వారలు దిగులు చెంద. 118

గీ. దనుజ తనయునితోఁబోరి యనిలసుతుఁడు
సీత మరణించె నంచును జింత తోడఁ

గపులతోఁ బోయి జానకీ కాంతునకును
దెలుప విలపించి వివశుఁడై పలుకకుండె. 119

గీ. అవ్విభీషణుఁ డరుదెంచి యరసి యంత
సీత జీవించియేయుండుఁ జింతవలదు
రావణుం డెట్టి హానిని రమణి కెపుడు
గలుగనీయడు మోసంబుఁ దెలియుఁ డనుచు. 120

గీ. విజయ యజ్ఞంబుఁ జేయగ వెడలియున్న
మేఘనాధుని కడకేగి మేమువాని
యజ్ఞమును భంగపఱచియు నతినిఁ జంపి
వేగవత్తుము లక్ష్మణ విభుని తోడ. 121

గీ. అనుచు లక్ష్మణుతోఁ గూడి యసుర విభుఁడు
గపులుఁ జనుదేర నడచి రాక్షసుల సేన
మధ్య నొక్క వృక్షము క్రింద సుహితనిష్ఠ
యజ్ఞ మొనరించు రావణి నచటఁ గాంచి. 122

ఉ. రక్కసి మూకలన్ దునుమ రాముని
తమ్ముఁడు వాడి బాణముల్
జక్కగఁ గుప్పినన్ గనుచు స్యందన మెక్కి
యు మేఘనాధుఁడా
ప్రక్క విభీషణుండు నిలువంబడఁ జూచి తిట్టియున్
గ్రక్కున సాయకంబులను గప్పెను వానర సేనపైఁ గడున్.

గీ. సాలమును బట్టి త్రిప్పుచు సంగరమున
రక్కసుల మోది చంపుచుఁ బ్రళయకాల
రుద్రుఁడై తాండవం బొనర్చుచుఁ బెనంగు
హనుమపై నస్త్రములు వేయ నతడు విరిచె. 124

గీ. మేఘనాధునిఁ గాంచి సౌమిత్రి పిలిచి
మూర్ఖ! శారద నీరదముగను నీవు
వ్యర్థముగ నేల గర్జింప భండనమున?
మోసమును వీడి యెదురుగాఁ బోరుమనిన. 125

గీ. జాంబవంతుండు భల్లూక సైన్యములను
హనుమదంగద వీరాదులచటి కపుల
వెంటనిడుకొని దైత్యుల నంటి మిగుల
వివిధ విధములఁ బోరిరి భీకరముగ. 126

సీ. రథహీనుఁడైనను రామానుజుండప్డు
రావణితోడఁ బరాక్రమమున
సమర మొనర్చుచు సారథిన్ వధియింపఁ
గపులు రథముఁ దురగములఁ గూల్చ
వేరొక రథమెక్కి వేగంబుగా వచ్చి
సౌమిత్రితోఁ బోరు సలుపనపుడు
వివిధాస్త్రముల్ వేసి భీకర సమరంబుఁ
గావించి రుభయులాగ్రహముతోడ.

గీ. నంత లక్ష్మణుఁడైంద్రాస్త్ర మతని పైన
వేయఁ దల తెగి ధరఁ గూలె విభుడుఁ జావఁ

బారి రసురులు వనచరుల్ ప్రమదమంది
చరిగి రంతట రామ భూవరుని కడకు. 127

గీ. మేఘనాధుని వధియించి మేటి కపులఁ
గూడి వచ్చిన లక్ష్మణుఁ గూర్మితోడఁ
గౌఁగిలించు కొనుచును లంకా జయంబు
దధ్యమంచు సుషేణునిఁ త్వరగఁ బిలిచి. 128

ఆ. వె. గాయపడిన వారి గాయంబులను మాన్పు
మంచుఁ దెలుప మంచి యౌషధముల
నిచ్చి మాన్పి యలుగు లెల్లను నెమ్మది
లాగి బాగు చేసె లక్ష్మణునకు. 129

మ. తనయుం దాహవమందుఁ జచ్చెనని సంతాపంబుతో నేడ్చుచున్
ధనుజాధీశుఁడు పంపె రాక్షసుల శస్త్రాస్త్రంబులన్ దాల్చి వా
రనిఁ బోరాడుచుఁ గూల్చి రాకపుల
దివ్యాస్త్రంబు శ్రీరాముఁడున్
ఘనతన్ వేయగ భ్రాంతిఁ జంపుకొనిరా కాకుత్స్థుఁ డత్యుద్ధతిన్.

గీ. అసుర సేనపైఁ బడి తన యాగ్రహాగ్ని
కాహుతులుగఁ జేయుచుఁ గూల్చెఁ గరుల సింగులఁ
దురగములఁ జంపె రథములు దొరల విఱిచెఁ
బారి రసురులు మిగిలిన వారు పురికి. 131

సీ. నేత్రముల్ మండుచు నిప్పుల గుండంబు
లై యుండ నధరంబు లదరుచుండఁ

గదిలెడి కనుబొమల్ గాలాహులై వడి
బుసఁగొట్టు గాలి నూర్పులను నిగుడఁ
బటపట మని పండ్లు పలుమారు కొఱుకుచు
సింహనాదంబులఁ జేయు చపుడు
చతురంగ బలములు సమరంబుఁ గావింప
వెనువెంటఁ జనుదేర దనుజ విభుఁడు

గీ. భయము గొలుపంగ రథమెక్కి భండనమునఁ
గాల యముఁడౌచుఁ దిరుగుచుఁ గపుల మిగులఁ
జండ బాణాగ్ని చేత భస్మంబు సలుప
నధిక కోలాహలంబయ్యె నాహవమున. 132

గీ. ఉభయ పక్షంబు లందున నుగ్రమగుచుఁ
సమరమటు పెక్కు దినములు సాగుచుండ
గ్రీష్మకాల కాసారంబు రీతి సేన
క్రమత క్షీణింప సుగ్రీవ కపివరుండు. 133

గీ. అసుర యోధు విరూపాక్షు నాహవమున
దునిమి దనుజుల పై దాకి కనలిపోర
సింహమును గాంచి పారెడి జింకలట్లు
పారి రఱచేతఁ బ్రాణముల్ పట్టుకొనుచు. 134

మ. పరిఘున్ గైకొని వానరేంద్రుఁడు మహాప్రాగల్భ్యమొప్పార భీ
కరుఁడై దైత్యమహోదరున్ గనుచు సంగ్రామంబుసల్పంగ వా
డురు ఖడ్గంబును బూని పోరవడి నత్యుద్ధండుఁడై వానినిన్
గరవాలంబున వాలిదమ్ముఁ డచటన్ ఖండించె నత్యుగ్రుఁడై.

గీ. అతి బలుండు మహాపార్శ్వుఁ డరుగుదెంచి
యంగదునిఁ గాంచి యుద్ధంబుఁ డగుచు మిగుల
సమర మొనరింప వానిని సాహసమున
వాలి తనయుండు పోరాడి వసుధఁ గూల్చె. 136

సీ. రాముని సేనపై రావణుం డంతటఁ
బ్రౌఢితోఁ దామసాస్త్రంబు వేయఁ
గపుల కాయంబులు దపియింప సౌమిత్రి
కోపించి వానిపైఁ గోలలేసె
వారి బాణంబులు వడిఁదాకి మండంగ
సంకుల భీషణ సమర మయ్యె
రాముండు వానిపై రౌద్రాస్త్రమును వేయ
నసురాస్త్రమును వేసె నసుర విభుఁడు

గీ. సారథినిఁ గూల్చి సౌమిత్రి చాప మొక్క
శరముతోఁ గొట్టి ఖండింపఁ దురగములను
వేగ గదఁ దాల్చి చంపె విభీషణుండు
గినిసి తమ్ముని దూషించె దనుజవిభుఁడు. 137

గీ. రావణుఁడమోఘ శక్తి విక్రమముదోడఁ
బూని లక్ష్మణు వక్షంబు పైన వేయ
నతడచేతనుఁడై పడె నగ్రజుండు
చేరి దానినిఁ దొలగించె శీఘ్రముగను. 138

గీ. రాముఁడరుదెంచి సౌమిత్రి మోముఁగాంచి
వింటి నటు పారవేసియు వెక్కి వెక్కి

యేడ్చుచు సుషేణుఁగాంచి యిట్టి ఘనుఁడు
దమ్మునిగ లభింపడు భువి ధన్యుఁడితడు. 139

గీ. బంధు మిత్రులఁ గాంతల వసుధఁ దిరిగి
పొందవచ్చును దమ్మునిఁ బొందఁగలమె?
తనయుఁడే డన నేనేమి తల్లికింకఁ
జెప్పగలనంచు నేడ్వ సుషేణుఁడపుడు. 140

గీ. రామునోదార్చుచును బల్కెఁ బ్రాణభయము
దమ్మునకు లేదు మనవాయు తనయుఁడరిగి
ఓషధీలతలను దెచ్చు నూర్ఛ డిల్లు
మనగ నౌషధీ నగమును హనుమ తెచ్చె. 141

గీ. అమ్మహౌషధంబులఁగొంచు నతని కిచ్చి
వాసనలఁజూప నారోగ్యవంతుఁడయ్యె
రావణుండంత దివ్యమౌరధము నెక్కి
రణముఁగావింపరాగ శ్రీరాముఁడపుడు. 142

గీ. అనుచరులఁగాంచి నేటి యీ యాహవమున
నసుర విభుఁడేని నేనేని యరయ నొకర
మింక జీవింపఁ గలవార మిటుల జరుగు
ననగ మాతలి యరుదెంచి యనఘుఁగాంచి. 143

శా. రామా! లోక హితార్థమై రధము
సుత్రాముండు బంపెన్ గడున్
క్షేమంబయ్యెడు నీకు దివ్య ధనువున్ శ్రేష్ఠంబులౌ బాణముల్

ప్రేమం బొప్పగ నంపె వీనిఁ గొనుమా! వీరత్వమున్ జూపుమా
స్వామీ! రావణుఁ ద్రుంపుమా! విజయ
మున్ సౌభాగ్యమున్ బొందుమా! 144

మ. అనగా నవ్వుచు రాఘవుండు రథమత్యంతోద్ధతిన్ దేవతల్
వినుతింపన్ గొని యెక్కి రావణునిపై వీరత్వ మొప్పారగా
ఘనుఁడై పోరగ దానవేశ్వరుఁడు ప్రాగల్భ్యంబునన్ దేరుఁజ
య్యన ఖండించియుఁ జంపి గుఱ్ఱముల
వేగన్ ద్రుంచె బాణంబులన్. 145

ఉ. రామునిఁగాంచి రావణుఁడు రమ్మికఁ బోరగ నాగుమాగుమా
నేమొనగాడనంచెపుడు నేర్పరివైనటు పల్కెదీవురా
రామరి విఱ్ఱవీగెదవు రమ్మికయంచును శూలమార్భటిన్
భీమముగాగ వేయ రఘు వీరుఁడు శక్తిని నేసి త్రుంచినన్. 146

గీ. అతడు వెంటనే వేరొక యాయుధమును
గొంచు రామునిపై వేయఁ గుపితుఁడగుచు
విశిఖ వర్షంబుఁ గురిపించి వీరవరుఁడు
పంక్తి కంధరు వడి గాయ పఱచె నపుడు. 147

గీ. రావణుఁడు మూర్ఛితుఁడు గాగ రథము వేగ
దూరముగఁ గొంచు సారథి తొలగిపోవ
నంతఁ జైతన్యవంతుఁడై యసుర విభుఁడు
రామునకు ముందుఁ ద్రోలుము రథమటంచు. 148

గీ. సాగి ముందుకుఁ జండ ప్రచండమైన
పావకాంబకంబుల వేయఁ బంక్తి ముఖుఁడు
మండుచును రాగ రాముండు మండిపడుచు
నాగ్రహమునఁ బర్జన్యాస్త్రమపుడు వేసె. 149

సీ. మెఱయు చుఱుముచు మబ్బులు మింటనిండ
మండి పిడుగులు గడువడి మహినిఁ బడగఁ
గుండపోతగ వర్షంబు గురియ నచట
నగ్నితూపులు చల్లారె నా క్షణంబ. 150

గీ. అగ్ని శర మారిపోయిన నసుర విభుఁడు
చాప మెత్తి కాలోరగ శరము వేసె
వానరుల మేన నురగముల్ ప్రాకుచుండఁ
గాంచి గరుఁడాస్త్ర మేసె రాఘవుఁడు ద్వరగ. 151

గీ. పుడమిపైనను దివిపైనఁ బులుగులెన్నొ
యెగురుచును రాగ సర్పంబులెల్ల వేగ
బొక్కలను దూరి జరజరఁ బోవ భీతి
రతనముల్ రాలెఁ బతికి నీరాజనముగ. 152

గీ. పులుగు దొరలెల్ల రఘువీరుఁ బొగడిపోగ
రాక్షసేంద్రుఁడు దామసాస్త్రంబు వేసెఁ
గ్రమ్మ చీకటుల్ దరువులఁ గరములందుఁ
బట్టి భువినూది నిదురింప వనచరాళి. 153

గీ. వారి వీక్షించి రాముఁడు సౌరశరము
రావణుని పైన వేయ విక్రమము దోడఁ

జిహ్మ చీకటుల్ పోయెను జెలగె వెలుగు
కపుల సమ్మోహ బంధముల్ గ్రమతఁ ద్రొలగె. 154

ఉ. రాముఁడు రావణుం డిటు పరాక్రమ మొప్పగ భీషణాకృతిన్
దామటుఁబోరి యుద్ధతి రథంబులఁ ద్రిప్పుచుఁ బెక్కు భంగులన్
వేమరు దివ్య శస్త్రముల వేయుచుఁ బల్కుచుఁ బౌరుషోక్తులన్
భూమి వడంక వార్ధులటు భోరున ఘూర్ణిల స్రుక్క దిక్కరుల్.

గీ. కపుల దనుజుల శవములా క్షణము నందె
గుట్టలై పడె గజములు గూలె ధరణి
వాజులును జచ్చి పడెను భీభత్స మయ్యె
రక్తమేరులై పారె సంగ్రామ భూమి. 156

గీ. వారలే డహోరాత్రముల్ పట్టు వదల
కిట్టులఁ దమకంబు నను బోరు చెంతో యలసి
యొకరి నొకరును జూచుచు నుండిరంత
నూరక శరప్రయోగంబు లుజ్జగించి. 157

గీ. సుర మునీంద్రోపదిష్టమౌ సూర్య హృదయ
మర్క వంశాబ్ధి చంద్రుఁ డత్యధిక భక్తిఁ
బఠన మొనరించి యస్త్రముల్ వైచి త్రెంచెఁ
దలలఁ గరముల మరల వే మొలిచెనవియు. 158

కం. కరములు శిరములు రఘువరు
శరములఁ దెగిపడి మరివడి సరిగను మొలవన్

మరిమరి విఱిచిన మొలచిన
సురవరు లదిగని పొగడిరి శుభకరుచలమున్. 159

గీ. దైత్య నాథుని కరములఁ దలలఁ ద్రుంచి
త్రుంచి విసిగిపోయిన రాము దోడనంతఁ
బలికె నా విభీషణుఁడు రావణుని నాభి
యందలి యమృతంబును గొట్టు ముంబకమున. 160

గీ. అనఘ నినకులేంద్రుఁడు దనుజాధినాథు
నగ్ని విశిఖంబుతో నాభి యందుఁ గొట్టి
నమృత మంతట నిర్మూల మయిన పిదప
నొక్క తల రెండు కరముల నొప్పె వాఁడు. 161

గీ. పరశు ముద్గర తోమర పట్టిసాది
బహు విధాయుధంబులఁ దాల్చి పౌరుషమున
శ్యామసుందరుఁ దాక నా యసుర విభుఁడు
వేగ వధియింపు డనియె విభీషణుండు. 162

గీ. అసుర నాథునిఁ జంప బ్రహ్మాస్త్ర మొకటె
తగునటంచును జూచి మాతలియుఁ దెలుప
వారి పలుకుల నాలించి వీరవరుఁడు
మదిని మరిమరి బ్రహ్మాస్త్ర మహిమ మెంచి. 163

గీ. సూర్యవంశాబ్ధి చంద్రుఁడు సూర్యతుల్య
దివ్య తేజో మయంబును భవ్యమధిక
వజ్ర తీక్ష్ణంబుఁ బటుశక్తి వంతముగ్ర
మైన బ్రహ్మాస్త్ర మంత వేయంగఁ దలచి. 164

శా. రాముండుజ్జ్వల చాపదండమున మహోగ్రంబైన బ్రహ్మాస్త్రమున్
భీమాంకారము తోడ రావణునిపై వేగంగ సంధించియున్
భూమిన్ గట్టిగ నూది పాదములఁ జూపున్ నిల్పి లక్ష్యంబుపై
శ్యాముం డేయ నురంబునన్ దగిలి దైత్యాధీశుఁ
డుర్విన్ బడెన్. 165

గీ. రథముపైనుండి వివశుఁడై రావణుఁడు
ధరణిపైఁబడి మరణింప సురలు పొగడి
రాఘవునిపైనఁ బుష్పవర్షంబు వేడ్క
సంతసంబునఁ గురిపించి తంత మిగుల. 166

గీ. విఱిగి ధరఁగూలి పడిన భూధరము మాడ్కి
రావణుండంతఁ బడి చావ రణమునందు
బరువు చేఁ గ్రుంగె ధరణి దిక్కరులు గ్రుంగెఁ
గుల గిరులు గ్రుంగెఁ గిటి క్రుంగెఁ గ్రుంగె నహియు. 167

గీ. రాక్షసేంద్రుని వధియింప రాఘవుండు
గరుడ గంధర్వ ఖేచర గణములెల్ల
బాధలను దొలగెనంచును బరవశమున
సాడి పాడిరి యానంద మందు చపుడు. 168

మ. తన నాథుండనిఁ గూలెనంచువిని సంతాపంబుతో యుద్ధభూ
మిని మండోదరి చేరి కాంచి పతినిన్ మేనన్ బడెన్ దీనయై
దనుజేంద్రుంగని పల్కె "నో యసుర నాథా! నీవు శ్రీరాముతో
ననికిన్ బోవల దంచుఁ జెప్పిన ప్రభూ! యాలింప కిట్లైతివే? 169

గీ. అనుచు ననుచర తరుణుల నతివ కూడి
పడుచు శిరము నురము నటు బాదు కొనుచుఁ
బొరలి హృదయ విదారకముగను నేడ్వ
జానకీ జాని వారల శాంత పఱిచె. 170

గీ. అవనిపైఁ గూలి పడియున్న యన్న శవముఁ
గాంచి పదములపై వ్రాలి కనుల నశ్రు
కణములును రాలగా విభీషణుఁడు మిగుల
బిట్టుగా నేడ్వ నోదార్చె విమలగుణుఁడు. 171

గీ. వెడలి రాముని యాజ్ఞ విభీషణుండు
విధి విధానంబుగా నగ్నివిధులు సల్పె
నన్నలకు వారి తనయుల కాప్పులకును
భ్రాతృ సంబంధ మిలస్థిర బంధమౌర! 172

సీ. రావణు వధియించి రాఘవుండీకీర్తి
విజయుఁడై వానర వీరవరుల
నానందమునఁ గూడి యభినందనంబుల
హార్దికంబుగఁ దెల్పి యందరకును
కపినాథు సుగ్రీవుఁ గౌగలించుకొనుచు
సాగి విభీషణు సత్కరించి
లక్ష్మణుఁ బిల్చియు లంకాధి నాథుగా
నవ్విభీషణుఁ జేయు మనుచుఁ బలుక

గీ. వేగ రాజ్యాభిషిక్తుఁ గావించె వాని
రామునానతి హనుమ ధరాతనూజ

కడకుఁ జేరియు మ్రొక్కుచుఁ గాంతుఁడంపు
భవ్యసందేశమును దెల్పె భక్తితోడ. 173

గీ. రావణాదుల మరణంబు రమణి సీత
వినుచు ముదమందఁ బంపె విభీషణుండు
సరమ మున్నగు సుదతుల జనక సుతను
విభుని కడకప్డు గొనిరాగ వేగ వేడ్క. 174

గీ. సతులు సీతను నిర్మల జలములోన
జలక మార్చి కౌశేయ వస్త్రంబులిచ్చి
వివిధ మణి భూషణంబుల వేడ్కఁ దొడిగి
యాందలంబునఁ గొనివచ్చి రథిపు కడకు. 175

గీ. పతిని శ్రీరామ చంద్రునిఁ బడతి కాంచి
పదములకు భక్తిఁ బ్రణమిల్లి భర్తనటులె
కనుచు నార్యపుత్రా యంచుఁ గలికి పిలిచి
యాపుకొనలేని బాధతో నతివ యేడ్చె. 176

మ. ధరణీ జాతనుగాంచి రాఘవుఁడు చిత్తంబందుఁ జింతించుచున్
బరమోదాత్తుఁడు గాన ధీరవరుఁడై
భామామణిన్ జూచుచున్
దరుణీ! నాసతివైన నిన్నుఁగొని యా దైత్యుండు పోవంగ భీ
కర సంగ్రామము లోనఁ గూల్చితిని
లంకన్ జేరి నిన్ గాంచితిన్. 177

గీ. సతినిఁ జెఱఁగొని పోయిన జాల్ముఁడయిన
యసురుఁ గెలువంగ లేనట్టి యధిపుఁడనెడు

నిందఁబోఁ గొట్టు కొంటి నా నీచుఁ జంపి
ఏగుమెటకైన గ్రహియింప నేను నిన్ను. 178

గీ. అనుచుఁ బలికిన పలుకులు జనక తనయ
మదిని ములుకులై నాటంగ నదరి పడుచు
వివశయై పడి నెమ్మది విభునిఁ గాంచి
భీత చిత్తయై పల్కెనా సీత యంత. 179

శా. స్వామీ! నీవిటులాడ న్యాయమగునే ? పాపంబు లేశంబు నీ
వేమైనన్ గనుగొంటివే ? హనుమతో నీతీతిగాఁ జెప్పినన్
స్వామీపాదము లానఁ బ్రాణములనే నిక్కంబుగా విడ్చి మీ
కామోదంబును గూర్చు దానఁగద!
యీ యాలశ్య మింకేటికిన్. 180

గీ. జనక సుతనని కులసతి ననుచుఁగాని
తలపకైతిరి నను నిను దలచు చెపుడు
నిన్ను జూడంగ జీవించి యున్న నన్ను
మదిని శంకించు చుంటిరీ మాడ్కి మీరు. 181

గీ. అనుచు జనకజ సౌమిత్రి నరసి నీవు
చితినిఁ బేర్చుము చాలింతు జీవితంబు
పతి తిరస్కృతనై యెట్లు బ్రతుకుదాన?
ననగ లక్ష్మణుఁ డటఁ జితి నపుడు గూర్చె. 182

సీ. సీతామహాసాధ్వి శ్రీరామునకు భక్తి
మ్రొక్కి ప్రదక్షిణంబులను జేసి

వానర వీరులు దానవ సంఘంబు
విప్రోత్తములు చేరి వింతగాను
వీక్షించుచుండగ వినువీధి బ్రహ్మాది
సురవరు లెల్లరుఁ జూచుచుండ
సూర్యుండు చంద్రుండు సురవరుల్ దిక్కులు
పంచభూతంబులు ప్రముఖమైన

గీ. సాక్షులగుఁ గాదె! నాశీల సత్యమెరుగు
నగ్ని దేవుండె ననుఁ గాచు ననుచుఁ బలికి
మండు చితిలోని కేగగ మంట నుండి
యనలుఁ డరుదెంచి ధరణిజఁ గొనుచు వచ్చి. 183

గీ. జనక నందన పరిశుద్ధ చరిత సాధ్వి
స్వీకరింపుము శ్రీరామ! సీత నింక
ననుచుఁ బలుకంగ నటులనే యంతరాత్మ
పలుక గ్రహియించె రామభూవరుఁడు సతిని. 184

గీ. అమరులగు మమ్ముఁ గావంగ నబ్జనేత్ర!
జననమంది యారావణు సంహరించి
లోకములఁ గాచినాడవు లోకవంద్య!
అనుచుఁ ద్రిదశులు వినుతించి రమ్మహాత్ము. 185

గీ. కలనఁ జనిపోయినట్టి యా కపుల నెల్లఁ
బ్రదుకు డంచు వరంబులఁ బ్రమద మందు
చయ్యమరులిచ్చి వినువీధి నరిగి రపుడు
హర్షమందుచు దశరథుఁ డంతఁ గనియె. 186

కం. సీతారాములఁ గనుగొని
చేతము హర్షమునఁ బొంగ శ్రీరామునకున్
సీతాసతికిని జయమని
ప్రీతిగఁ బల్కి రచటి కపివీరులు భక్తిన్. 187

గీ. విజయరాఘవు నాజ్ఞ విభీషణుండు
విజయకారకులౌ కపి వీరవరుల
కధిక సంప్రీతిఁ గూర్చుచు నరయనిచ్చె
భవ్య మణిరత్న కాంచన వస్త్రములను. 188

సీ. శ్రీరామచంద్రుండు సీతా సమేతుఁడై
సౌమిత్రితోఁగూడి సంతసమున
భక్తి సుగ్రీవుండు పవమాన తనయుండు
వివిధ వానరవర వీరులెల్ల
ఘన విభీషణ ముఖ్య దనుజేంద్ర సంఘంబు
తమ తోడఁ బుష్పకంబమర నెక్కి
చనుదెంచఁ బోవుచు వినువీధిఁ జూపించె
సతికి వింతల రణ స్థలముఁ జూపె.

గీ. సీత కోరికపైఁ గపి శ్రేష్ఠ సతుల
వెంటఁ గొనిపోవ కిష్కింధ వేగఁ జేరి
మరలఁ బోవుచు నడవులఁ దిరిగి నట్టి
పెక్కు స్థలములఁ జూపించెఁ బ్రియము గూర్ప. 189

సీ. పంపాసరోవర ప్రాంతంబుఁ జూపించె
నచ్చోట ఋష్యమూకాద్రిఁ జూపె

వాలినిఁ జంపిన ప్రాంతంబుఁ జూపించె
ధర జటాయువు పడ్డ స్థలముఁ జూపె
మాయా మృగంబును మట్టు పెట్టిన చోటు
ఖరదూషణులను సంగ్రామ మందు
వసుధఁ గూల్చిన చోటుఁ బ్రస్ఫుటంబుగఁ జూపె
పంచవటిని నంత బాగఁ జూపె

గీ. దండ కాటవిఁ జూపె గౌతమినిఁ జూపె
నత్ర్యగస్త్యాశ్రమంబుల నచటఁ జూపెఁ
జిత్ర కూటంబుఁ జూపించె సీత కపుడు
మహితమౌ భరద్వాజాశ్రమంబుఁ గనుచు 190

గీ. ఆ భరద్వాజ మునివరు నాశ్రమంబు
చెంతఁ బుష్పకంబును డిగ్గి సీత తోడ
భక్తిఁ బ్రణమిల్లి మునికి దీవనలఁ గొనుచు
రాముఁ డానంద మందెను రమణిఁ గూడి. 191

గీ. జానకీ జాని పావనిన్ సరగఁ బిలిచి
హనుమ! నీవు నంది గ్రామమతి రయమునఁ
జేరి భరతున కెఱిగింపు దారి మధ్యఁ
దెల్పి మన రాక గుహునకుఁ దిరిగి రమ్ము. 192

మ. అనినన్ బావని వాయువేగమున నాయాకాశ మార్గంబునన్
జని శీఘ్రంబునఁ జేరి గాంచె భరతున్ సౌజన్య సంశోభితున్

వినయం బొప్పగ మ్రొక్కి రాఘవుఁడు
దా వేడ్కన్ భరాజ[illegible]
జనుదెంచెన్ వినుమంచుఁ బల్కిన
మహా సంతోషమున్ బొందుచున్. 193

గీ. వీనులకు విందు సేయంగఁ బ్రీతి వినుచుఁ
గపి వశిష్ఠుని భరతుండు గౌరవించి
యగ్రజుని కుశలంబుల నడిగి యడిగి
కౌగిటను జేర్చె నశ్రువుల్ గనుల నిండ. 194

గీ. భరతుఁ డానంద భరితుఁడై భక్తితోడ
రాముఁ డరుదెంచె ననువార్త రయముగాను
దల్లులకుఁ దెల్పఁ బంపియుఁ దమ్ము నపుడు
వేడ్క సాకేతపురికంపె విమల గుణుఁడు
స్వాగతోచిత విధులను జక్కఁ బఱుప. 195

గీ. పవన తనయున కానంద భరితుఁ డగుచు
భరతుఁ డర్పించెఁ గన్యలఁ బద్మ ముఖుల
గ్రామములఁ బెక్కు గోవులఁగాను కలుగఁ
జెలగి శ్రీరామ శుభవార్తఁ దెలుపు కతన. 196

గీ. రామ సుగ్రీవ మైత్రియు రావణాది
దనుజ సంహార విషయంబు ననిల సుతుఁడు
భరతునకుఁ దెల్పి శ్రీరామ పాదపద్మ
సన్నిధికి వచ్చి యెరిగించె సర్వమంత. 197

సీ. రాఘవుం డారాత్రి రమణి జానకితోడ
నా భరద్వాజ మున్యాశ్రమమునఁ
బరివారమును గూడి పరమ సద్భక్తితో
స్నానపానంబుల సలిపి నిలిచి
మరునాటి ప్రొద్దున మహితుఁడౌ మునిచంద్రు
వీడ్కొని వినువీథిఁ బ్రీతితోడ
బుష్పకారూఢుడై పోవుచుఁ గనుగొనె
సురుచిర సాకేత పురవరంబు

గీ. భువికి దిగు చంద్ర సాదృశ్య పుష్పకంబుఁ
గనుచు రాముఁడు చనుదెంచె ననుచు జనులు
బిట్టుగ ముదానఁ గేకలు పెట్టుచుండ
భరతుఁ డంత విమానంబు పైకినెక్కె. 193

గీ. హర్షమున నన్న పదముల కధిక భక్తి
మొక్కి యశ్రువులఁ గడిగి మ్రోల వ్రాల
భరతునల్లనఁ గరములఁ బట్టిలేపి
గాఢమౌఁ బ్రీతి రాముఁడు గౌఁగిలించె. 199

గీ. పిదప సీతను లక్ష్మణుఁ బ్రీతిఁ గాంచి
వారి కుశలంబు లడిగియు వానరేంద్రు
నవ్విభీషణుఁ గపుల యూథాధిపతుల
కందఁజేసె భవ్యశుభాభినందనములు. 200

గీ. పత్నితోఁ గూడి రామభూపాలుఁ డంత
ననుజుఁడును రాఁగఁ బుష్పకంబౌనర డిగ్గి
మువ్వురమ్మల కతిభక్తి మ్రొక్క వార
లాదరంబున దీవించి రపుడు ప్రీతి. 201

గీ. జానకీరాముల నట లక్ష్మణునిఁ గాంచి
ముదముతోఁ జిత్త వారిధి పొంగి పొరల
రామ! జయరామ! జయము శ్రీరామ! యనుచు
వారు గోసియు సద్భక్తి బారి బైనఁ
బూల జల్లులఁ గురిపించెఁ బురజనంబు. 202

ఉ. భరతుఁడు రామ పాదుకల భక్తిఁ బదంబులఁ బట్టి తొడ్గి శ్రీ
చరణము లంటి పల్కె నిటు సమ్మది నేలితి నీదు రాజ్యమున్
మరల గ్రహించి యేలుఁడిక మన్నన లందుచు సోదరా! యనన్
గరములఁబట్టి యెత్తి యటుఁ గౌఁగిలిఁ జేర్చె విభుండు దమ్మునిన్.

గీ. పుష్పక విమానమున కప్డు పూజ సలిపి
సాదరముగఁ గుబేరున కంపిదాని
దానముల నిచ్చె మంగళస్నానములను
సలిపి గంధమాల్యంబులఁ జక్కఁదాల్చి. 204

గీ. వివిధ మణిభూషణంబుల వేడ్కఁదాల్చి
రమ్య నూతన చీనాంబరములఁ గట్టి
సోదరులఁ గూడి సతితోడ సుఖముగాను
రాముఁడా రాత్రి యుండెనా గ్రామమందు. 205

గీ. రథగజ తురంగములు వెంటరాగ వేడ్క
ఛత్ర చామరంబులు నొప్పఁ జిత్రముగను
శంఖభేరీ ధ్వనులు మ్రోఁగ సాగిపోయి
రామ విభుఁ డయోధ్య పురవరంబుఁ జేరె. 206 25

గీ. తనను జూడంగ వచ్చిన జనుల నెల్లఁ
బల్కరించుచుఁ జేరి భూపాల వరుఁడు
గురు వశిష్ఠునకును విప్రవరుల కొనర
వందనంబులఁ జేసె నానంద మొప్ప. 207

## మాలిని

కనక రుచిర రత్నఖ్యాత సింహాసనస్థ!
అనుజ సహిత రామా! హార కేయూరభూషా!
వనజనయన! రాజా! భవ్యకోట్యర్క తేజా!
ముని జన భయ దూరా! మోక్ష సౌభాగ్యదాతా! 208

# గద్యము

ఇది శ్రీ సీతారామచంద్ర కరుణా కటాక్ష సంప్రాప్త కవిత్వ
హృద్య విద్యా విచిత్ర, ఆపస్తంభసూత్ర, కౌండిన్యసగోత్ర
పవిత్ర, లక్ష్మీనరసమాంబికా వేంకయ శర్మ సుపుత్ర.
దేవులపల్లి వంశపయః పారావార సంపూర్ణ పూర్ణిమా
సుధాకర, సకలగుణరత్న రత్నాకర, శ్రీభద్రాద్రి
శ్రీరామచంద్ర సుప్రభాత, శ్రీశైల మల్లికార్జున
శతక, ఆనంద సుధాలహరీ, శ్రీ మదాంధ్ర
శివానందలహరీ, శ్రీ రాఘవేంద్ర సుప్రభాతాది
ప్రముఖ సద్గ్రంధ రచనా ప్రసిద్ధ, విద్వజ్జన
విధేయ, చెంచుసుబ్బయశర్మ నామధేయ
ప్రణీతంబయిన "శ్రీమద్రామాయణ
కథా సుధాలహరి" యను నిర్వచన
హృద్యాన పద్య సత్పద్య కావ్యంబు
నందు యుద్ధకాండంబు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

# శ్రీమద్రామాయణ కథా సుధా లహరి

## శ్రీరామ పట్టాభిషేకము

సీ. శ్రీరాము సీతతో సింహాసనంబున
విప్రవర్యులఁ గూడి వినతుఁ డగుచు
శిష్టుండు ఘనుఁడు వశిష్ఠుండు వారల
నాసీనులను జేసి యమర విభుని
నష్టవసువులెల్ల నభిషేక మొనరించు
నట్లు జాబాలి కాత్యాయనుండు
కాశ్యపుండును వరగౌతముండు సుయజ్ఞుఁ
డావాసు దేవుఁడ య్యానఘు లైరి

క. విజయుఁడును నుండఁ బరిమళ విమలజలము
కనకకలశంబు లందునఁ గొనుచువచ్చి
పురుష పుంగవుఁడౌ రాముఁ బుణ్యపురుషుఁ
గూర్మి నభిషేక మొనరి గొలిచిరెల్ల.

క. కదలి ఋత్విక్కులు ద్విజులు గన్యకలును
మంత్రి వర్యులు యోధులు మంత్రవిధిని
వరుస నభిషేక మొనరించి వారిజాక్షు
రాముఁ గొలిచిరి రాజలలాము శ్యాము.

క. పిదప వారలా యాకాశ పీఠినున్న
సకల సురలచే లోకపాలకులచేతఁ
దసర దివ్యౌషధీ రసధారలొలుక
నింపుగ నభిషేకంబుఁ జేయించి రట.

సీ. శత్రుఘ్నుఁడా రామ సార్వభౌమునకంత
ధవళాత పత్రమందముగఁ బట్టె
సుగ్రీవుఁ డతిభక్తి శుభకరంబుగఁ బ్రక్క
వింజామరను దాల్చి వీచెఁ బతికి
రాక్షసేంద్రుండతి రమణీయమైనట్టి
చామరంబును వీచె సరసనుండి
పవమానుఁ డింద్రుని పనుపునఁ గమనీయ
కమల మాలను నుంచెఁ గంఠసీమ

గీ. రమ్య మణిరత్న దివ్య హారంబు నిచ్చె
దేవ గంధర్వ గణమెల్ల దివినిఁ బాడ
నాట్యమాడిరి యచ్చరల్ నయముగాను
చెలగి శ్రీరామ పట్టాభిషేక వేళ. 4

గీ. ధరణి సస్య సమృద్ధమై పరిఢవిల్లె
దివ్యఫలభరితము లయ్యెఁ బాదపములు
పరిమళంబుల వెదఁజల్లెఁ బ్రసన వితతి
రామపట్టాభిషేకంపు రమ్యవేళ. 5

గీ. లక్షగోవులఁ దురగముల్ లక్షలిచ్చె
వంద యాంబోతులను గోటిస్వర్ణములను
వస్త్రముల నాభరణముల బ్రాహ్మణులకు
భక్తినర్పించె ముదమునఁ బ్రభు వరుండు. 6

గీ. సూర్యకిరణ సమాన సచ్ఛోభితంబు
వివిధ మణిరత్న సహితంబు విమలమైన

రత్నకాంచన మాలను రాముఁడిచ్చె
ప్రథిత సుగ్రీవ కీశాధిపతికి నపుడు. 7

గీ. వజ్రవైఢూర్య చిత్రసంభాసురముల
నంగదున కిచ్చె ఘనకాంచనాంగదముల
రమ్యసన్మణి రత్న విరాజితంబు
శ్రేష్ఠ మౌక్తిక హారంబు సీతకిచ్చె. 8

గీ. పతిముఖంబును గాంచి సౌభాగ్యవతియుఁ
జారు దరహాస శోభిత చంద్రవదన
సీత పరిశుద్ధ వస్త్రముల్ శ్రేష్ఠములను
హారములనిచ్చె సంప్రీతి హనుమకపుడు. 9

గీ. సీత తనకంఠహారంబు చేతఁబూని
పతినిఁ జూచుచు మరిమరి వానరులను
జూచుచుండగ రాముండు సుదతిఁగాంచి
యార్యుఁడగువాని కిమ్మన హనుమకిచ్చె. 10

గీ. చారు చంద్రికలను వెల్గు జలదపంక్తి
పైనిఁ గప్పగ నొప్పారు పర్వతముగ
జానకీ దత్తహారంబు మేనఁదాల్చి
వానరోత్తముఁ డలరారె భద్రమూర్తి. 11

గీ. ప్రమదమందుచు రామభూపాలుఁడపుడు
ద్వివిదమైంద నీలాదుల వీరవరుల
నాదరించి యభీష్టము లడిగి యడిగి
తీర్చి వారలనెంతొ సంతృప్తిపఱచె. 12

గీ. సరగ సుగ్రీవు హనుమంతు జాంబవంతు
వరవిభీషణుఁ గాంచి భూవరుఁడు కనక
రత్నమాణిక్య వస్త్రహారంబులిచ్చె
వారలానంద భరితులై ప్రస్తుతింప. 13

గీ. కానుకలనిచ్చి సంప్రీతి గౌరవింప
వానరులు మోదమందుచుఁ బద్మనేత్రు
సంస్తుతించుచుఁ జనిరి వాసంబులకును
ప్రీతితో లంకకేగె విభీషణుండు. 14

ఉ. వైరులఁ జంపి సద్యశము వైభవమొంది యుదారుఁడై కడున్
ధారుణినేలె రాఘవుఁడు ధర్మము తప్పక సత్యమూర్తియై
పౌరులు కన్నతండ్రిగను భావనచేయగ నెప్డు కొంగుబం
గారము నౌచుఁ బెన్నిధిగఁ గాచుచుఁ జూచెను గంటిరెప్పయై. 15

గీ. అనుజు లక్ష్మణుఁగాంచి యాయబ్జముఖుఁడు
పేర్మియువరాజుగా నుండఁ బిలుపనతఁడు
సమ్మతింపక వలదన సద్గుణుండు
రాముఁడా భరతుని యువరాజుఁ జేసె. 16

సీ. పౌండరీకంబుల వాజపేయంబుల
నశ్వమేధంబుల నాచరించె
సౌమిత్రి సంప్రీతి సహకార మొసరింపఁ
బాలించెఁ బదివేల వత్సరములు
రామరాజ్యంబున రమణులు వైధవ్య
శోకంబులేకుండ సుఖముఁగనిరి

సకలజీవులు దివ్యసౌఖ్యంబులందుచు
నిర్భయంబుగ భువి నిలిచియుండ

క. వైరములను మాని సౌభ్రాతృ భావమొప్ప
నఖిల ధర్మపరాయణులైరి జనులు
చోరులెవ్వరు లేరైరి చోద్యముగను
గష్టమెందు లేకుండె లోకంబునందు. 17

గీ. వ్యాధులును లేక మరియెట్టి వ్యధలు లేక
కష్టనష్టముల్ లేక సంతుష్టులగుచుఁ
బుత్రవంతులౌచు మనిరి భువిని జనులు
ప్రథితిఁ గాంచిరి శ్రీరామరాజ్యమందు. 18

క. రామరాజ్యంబు నందునఁ బ్రజలనోట
రామ! రామ! రామా! రామ! రామ! రామ!
యనెడి మాటలె వినఁబడు నఖిలజగము
రామమయముగ నుండెను రమ్యముగను. 19

సీ. భూరుహంబులు బాగఁబుష్పించి ఫలియించి
ముదమును గలిగించె భూజనులకుఁ
గ్రమము తప్పగను బర్జన్యముల్ వర్షించె
గ్రామమండలమున సకాలమందు
సస్యంబు లన్నియుఁ జక్కఁగాఁ బండెను
గాలివీచెను సుఖస్పర్శ కలుగ
బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రులు లోభ
రహితులౌచు స్వధర్మరతులునైరి

గీ. ధర్మమార్గాను వర్తులై ధరణి జనులు
సత్యవాదులు సౌచుఁ బ్రశస్తిఁగనిరి
భవ్యశుభలక్షణంబులఁ బరిఢవిల్లి
రమణకెక్కిరి శ్రీరామరాజ్యమందు. 20

గీ. లక్ష్మణ భరత శత్రుఘ్నుల సుచరితుల
భవ్యసద్భ్రాతృ భక్తిసంపన్నమతుల
సోదరులఁగూడి రాజ్యంబు శుభగుణుండు
పరగఁ బదునొక్కవేలేండ్లు ధరణినేలె. 21

గీ. శ్రీకరంబును కీర్తి సంక్షేమకరము
సుఖదమాయురారోగ్య సచ్ఛుభకరంబు
వివిధ విజయ ప్రదంబును విమలమైన
రమ్యరామాయణంబు గీర్వాణ భాష
మొదట రచియించె వాల్మీకి మునివరుండు. 22

గీ. ఆర్షమార్య వాల్మీకి మహర్షి రచిత
మైన రామాయణంబును నధికభక్తి
శ్రద్ధతోడను వినినంత శాంతముగను
సంతసము గల్గు దుఃఖమశాంతి తొలగు. 23

గీ. భవ్యరామాయణంబుసద్భక్తి వినిన
నధిక ధనధాన్యవృద్ధి వంశాభివృద్ధి
కలుగు సౌఖ్యంబు లబ్బు సత్కార్యసిద్ధి
కలుగు లభియించు నుత్తమకాంత సతిగ. 24

గీ. మహిత పావనమైన రామాయణంబు
వినినఁ జదివిన వ్రాసిన విమల మతిని
నైహికాముష్మి కార్థంబులంది మిగులఁ
బ్రీతిఁ గూర్తురు జానకీ విభునకెపుడు. 25

## మంగళ హారతి

పల్లవి. శ్రీరఘు రామా! శ్రితగుణధామా!
సీతారామా! మంగళము
మంగళము జయమంగళము
పావననామా! పావనరామా!
పట్టాభిరామా! మంగళము.
మంగళము – జయమంగళము.
జయ జయ రామా! జానకిరామా!
జగదభిరామా! మంగళము
రవికులసోమా! ఖండనభీమా!
భవహరరామా! మంగళము.
మంగళము జయ మంగళము.

చరణం. కౌసల్యా వరనందన రామా!
కౌశిక మునిమఖ రక్షకరామా!
శంకర కార్ముక భంజకరామా!
జానకి నాయక, కల్యాణరామా!
శ్రీరఘురామా! శ్రితగుణధామా!!

చరణం. భార్గవదర్ప వినాశక రామా!
భాసుర సుందర విగ్రహరామా!

దశరథ శాసన పాలక రామా!
దండక మునిజన పాలన రామా!
॥శ్రీరఘు రామా! శ్రితగుణ ధామా॥

చరణం. మారీచాధమ – మర్దన రామా!
మానిని సీతా న్వేషక రామా!
సుగ్రీవాభీష్ట దాయక రామా
శూరవాలి సంహారక రామా!
॥శ్రీరఘు రామా! శ్రితగుణధామా॥

చరణం. వాయునందన సంస్తుత రామా!
వానర సేవా సంయుత రామా!
దశముఖ దనుజ సంహారక రామా!
ధర్మరూప జయ దశరథ రామా!

పల్లవి. శ్రీరఘు రామా! శ్రితగుణ ధామా!
సీతా రామా! మంగళము
మంగళము – జయమంగళము
పావననామా! పావననామా!
పట్టాభిరామా! మంగళము.
మంగళము – జయమంగళము
జయజయరామా! జానకిరామా!
జగదభిరామా! మంగళము
రవికులసోమా! ఖండనభీమా!
భవహర! రామా! మంగళము
మంగళము – జయమంగళము.

—0—

29c
leno